

epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years


WWW.VAARTHA.COM

హైదరాబాద్ సిటీ

: fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-1-2018 శనివారం సంపుటి :23 సంచిక : 336 పేజీలు :16 వెల : 5.00



రైతుకు అంతా సౌభాగ్యమే



శుక్రవారం ప్రగతిభవన్‌లో వ్యవసాయంపై నిర్వహించిన సమీక్షలో సీఎం కెసిఆర్. చిత్రంలో ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని, ఆర్థికమంత్రి ఈటల తదితరులు

- మద్దతు ధర రాకపోతే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు
- రైతులకు ఇచ్చే రూ.8వేల విధానంపై అధ్యయనం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- ఈ ఏడాది నుంచే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్
- మొదటి దశ భూరికార్డుల ప్రక్షాళన పూర్తి
- ఎమ్మార్వోలకే భూముల మ్యుటేషన్ అధికారం
- వ్యవసాయంపై ప్రగతి భవన్‌లో సీఎం కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి5: రైతులకు వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం(ఇన్వెస్ట్‌మెంట్ సపోర్ట్ స్కీమ్) ఈ ఏడాదినుంచే అమలవుతుందని టిఆర్ఎస్ అధినేత, సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించారు. మే 15నాటికి మొదటి విడత ఏకరానికి రూ.4వేల చొప్పున పెట్టుబడి రైతులకు అందిస్తామన్నారు. వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకాన్ని ఎలా అమలు చేయాలి? రైతులకు డబ్బులు నేరుగా అందివ్వాలా? బ్యాంకుల ద్వారా అందివ్వాలా? సాగు చేస్తున్న భూములను గుర్తించడం ఎలా? ఏ ప్రాతిపదికన పెట్టుబడి అందించాలి? తదితర అంశాలను అధ్యయనం చేయడానికి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. ఈ కమిటీలో మంత్రులు ఈటెల రాజేందర్, టి.హారీష్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు, జగదీష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి సభ్యులుగా ఉంటారు. వ్యవసాయంపై ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం ప్రగతి భవన్‌లో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి పండించిన పంటలకు మద్దతు ధర అందించడానికి అవస రమైన అన్నిచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన ప్రకటించారు. రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో మద్దతు ధర రాకుంటే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసేవిధానం తీసుకురావాలని అధికారులకు చెప్పారు. సమైక్య రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేశారని, అందువల్ల రైతాంగం నష్టపోయిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి చేయడం కోసం ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని, చెరువులు పునరుద్ధరించామని, వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్నామని, ఎరువులు,విత్తనాల కొరత లేకుండా చేశామని,గోదాములు నిర్మించామని, ఎకరానికి ఏడాదికి ఎనిమిదివేల పెట్టుబడని ఈ ఏడాది నుంచే అందిస్తున్నామని,ప్రతీ 5వేల ఎకరాలకు ఒకరు చొప్పున వ్యవసాయ విస్తరణా ధికారులను నియమించామని, రైతులను సంఘటిత శక్తిగా మార్చామని, వ్యవసాయ యూనివర్సిటీని బలోపేతం చేశామని, భూరికార్డుల ప్రక్షాళనద్వారా వ్యవసాయ భూముల యాజమాన్య విషయంలో స్పష్టత వచ్చిందని, ఆ చర్యలతో పాటు రైతులకు పండించిన పంటకు మద్దతు ధర రావడమే లక్ష్యంగా ప్రభుత్వం విధానాన్ని రూపొందిస్తుందన్నారు. 'రైతులు సుస్థిరంగా ఉంటేనే రాష్ట్రం ప్రశాంతంగా ఉంటుంది. వ్యవసాయం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది. అందుకే రైతులు పండించిన ప్రతీ గింజకు ≫2



ఎమ్మెల్యే చెన్నమనేనికి ఊరట

పౌరసత్వం చెల్లదనే కేంద్ర నిర్ణయంపై హైకోర్టు స్టే

2లో

వేములవాడ టిఆర్ఎస్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. కేంద్రం ఉత్తర్వులపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇచ్చింది.



గజల్ శ్రీనివాస్‌కు చుక్కెదురు

బెయిల్ తిరస్కరించిన కోర్టు

2లో



ఫిబ్రవరి 1నే కేంద్ర బడ్జెట్

ఈనెల 29 నుంచి పార్లమెంట్ సమావేశాలు ఆరంభం

2లో

సీఎం కెసిఆర్‌కు బ్రాహ్మణమిత్ర అవార్డు

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు బ్రాహ్మణమిత్ర అవార్డుతో సత్కరిస్తున్నట్లు ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రధాన సలహాదారు కోట శంకరశర్మ తెలిపారు. శుక్రవారం నగరంలో సంఘం ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో శంకరశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక ప్రాధాన్యతతో కృషి చేస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణుల కోసం పది ఎకరాల స్థలంలో భవనం నిర్మించేందుకు పది కోట్ల నిధులు కేటాయించారని, అదే విధంగా రూ.100కోట్లతో బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారని తెలిపారు. సిఎం కెసిఆర్ సహకారం మరువలేనిదని, ఆయనను గౌరవంగా సత్కరించడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. శనివారం నగరంలో జరిగే ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రిని కలిసి అవార్డును ప్రధానం చేసి సత్కరిస్తామని వెల్లడించారు.

వారం - వర్జ్యం

6-1-2018 శనివారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం,పుష్యమాసం కృష్ణపక్షం
పంచమి సా. 5.09 పుబ్బ రా. 1.20
రా. ఉ. 9.00-10.30
యమ. మ. 1.30-3.00
వ. ఉ. 9.57-11.30

అంతా సౌభాగ్యమే

≫ మద్దతు ధర వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం' అని అన్నారు. మొదటి దశ భూరికార్డుల ప్రక్షాళన పూర్తయినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో 71,75,096 వ్యవసాయ ఖాతా లున్నట్లు తేలిందని, 1,42,12,826.17 ఎకరాల వ్యవసాయోగ్యమైన భూమి ఉన్నట్లు లెక్కతేల్చినట్లు సిఎం ప్రకటించారు. ఇప్పటి నుంచి భూముల క్రయ,విక్రయాలు జరిగిన వెంటనే ఆ వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద కూడా నమోదు కావాలనిచెప్పారు. భూముల మ్యుటేషన్ అధికారం కూడా ఎమ్మార్వోలకే అప్పగిస్తున్నామని, ఇక ఆర్డీవోల దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైతులను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి నిధుల కొరత లేదని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెడతామని ప్రకటించారు. రైతులకు పెట్టుబడిగా అందించే నిధులతో పాటు, మద్దతు ధరలందించడం కోసం కొంత నిధిని కూడా బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పారు. మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా మరింత ఉదారంగా వ్యవహరించాల్సి ఉంది. వరి, మక్కలకు ప్రస్తుతం ప్రకటించిన మద్దతు ధర పెరగాల్సి ఉంది. ఈ రెండింటికి రూ. 2వేల మద్దతు ధర ప్రకటించాలి. కొన్ని వ్యవసాయ ఉత్పత్తులకు అసలు మద్దతు ధరే లేదు. కాబట్టి దేశంలో పండే ప్రతీ పంటకు మద్దతు ధర ప్రకటించే విధానం కేంద్ర విధానం ఉండాలి. దీనికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతుంది. టిఆర్ఎస్ పార్టీ పరంగా పార్లమెంట్‌లో కూడా ఈ విషయం ప్రస్తావిస్తాం' అని ముఖ్య మంత్రి ప్రకటించారు. రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ఈ విషయంలో అత్యంత పట్టుదలతో, కృత నిశ్చయంతో ప్రభుత్వం వ్యవహరిస్తుంది. వరి,మక్కల లాంటి దిగుబడులకు ప్రస్తుతం కనీస మద్దతు ధరలభిస్తుంది. పత్తిలాంటి ఇతర పంటలకు మద్దతు ధర విషయంలో అనిశ్చితి నెలకొంటున్నది.



వ్యవసాయంపై జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్, మంత్రులు తుమ్మల, పోచారం, జగదీష్ రెడ్డి, జోగురామన్న, మహేందర్‌రెడ్డి తదితరులు

అంతర్జాతీయ మార్కెట్లు, కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపుతున్నాయి. సిసిఐ లాంటి సంస్థలు కొనుగోలు చేస్తున్నప్పటికీ కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించే వ్యూహం రూపొందించాలి. రైతు సమన్వయ సమితిల ద్వారా ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసి, తిరిగి అమ్మాలి. ఇలా చేయడం వల్ల ఏమైనా నష్టం వస్తే కూడా ప్రభుత్వమే భరించాలి. రాష్ట్రంలో పండిన ప్రతీ పంట మార్కెట్ నెట్‌లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో వివిధ పంటలకు మద్దతు ధర ఇచ్చే విషయంలో ఎలాంటి విధానం పాటిస్తున్నారో అధ్యయనం చేయడానికి అధికారులు మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో పర్యటించాలి. మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో అధికారుల బృందం దేశ వ్యాప్తంగా మద్దతు ధరలకు సంబంధించిన విధానాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి. సిఎం వద్ద జరిగిన సమీక్షలో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, మంత్రులు పోచారం శ్రీనివాస రెడ్డి, హరీశ్‌రావు, జగదీష్ రెడ్డి, ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వరరావు, జోగు రామన్న, మహేందర్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిసి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, సలహాదారు అనురాగ్ శర్మ, జెఎసి(ట్రాన్స్)కో సిఎండి ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థ సారధి, హార్టికల్చర్ కమిషనర్ వెంకట్రామ్‌రెడ్డి, వ్యవసాయ యూనివర్సిటీ వీసీ ప్రవీణ్‌రావు, సిసిఎల్ఏ డైరెక్టర్ వాకాటి కరుణ, సిఎంఓ ముఖ్య కార్యదర్శి ఎస్. నర్సింగ్‌రావు, రంగారెడ్డి,మేడ్చల్ కలెక్టర్లు రఘునందన్ రావు, ఎంవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇసుక మాఫియా నడుస్తోంది

అమాయకులు చనిపోతున్నారు

మందకృష్ణను అక్రమంగా అరెస్టు చేశారు: పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి

గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు



శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను కలుసుకుని వినతిపత్రం అందజేస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇసుక మాఫియా నడుస్తోందని, ఇసుక లారీలు, ట్రాక్టర్ల కింద అమాయకులు చనిపోతున్నారని, ఇది రాష్ట్రానికి, పర్యావరణానికి తీరని నష్టం కలిగిస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉత్తమ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రతినిధి బృంధం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహాన్‌ను కలిసి ఇసుక మాఫియా, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ అరెస్టుపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇసుక దోపిడీతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని అన్నారు. కామారెడ్డి జిల్లాలోని పిట్లంలో సాయిలు అనే వ్యక్తి ఇసుక ట్రాక్టర్ వల్లే చనిపోయాడని, ఆ గ్రామానికి ఎవరినీ ఎందుకు పోనివ్వడం లేదని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలని, దారుణంగా వ్యవహరించిన అధికారులపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులే బాధితులతో బేరసారాలు చేస్తున్నారని ఆరోపించారు.

బంగారు తెలంగాణలో సామాన్యులు ఇలా చావాలాఅని ఉత్తమ్ ప్రశ్నించారు. అంతర్జాతీయ విషయాలపై ట్విట్టర్‌లో స్పందిస్తారు కానీ, సొంత శాఖలో జరుగుతున్న ఘోరాలు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తూ వీటిపై ఎందుకు స్పందించరని విమర్శించారు. గతంలో రూ.15 వేలు ఉన్న లారీ ఇసుక ఇప్పుడు రూ.60వేలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఇసుక వల్ల లాభం కంటే నాలుగైదు వేల కోట్ల పంట నష్టం జరుగుతోందన్నారు. ఇసుక మైనింగ్ వల్ల ప్రజలకు శాశ్వతంగా నష్టం జరుగుతోందన్నారు. ఇసుక దోపిడీ జరుగుతుంటే ఎందుకు అధికారులు భయపడుతున్నారని అన్నారు. నేరెళ్ల సంఘటనలో ఇసుక మాఫియాకు అండగా ఉన్న ఎస్పీపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ కూడా చేయలేదని ఆరోపించారు. ఎమ్మార్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ గాంధేయ మార్గంలో తన సొంత కార్యాలయంలో దీక్షచేస్తే అరెస్టుచేయడం ఎంటని ప్రశ్నించారు. మందకృష్ణ అక్రమఅరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గద్వాల ఎమ్మెల్యే డికె అరుణ మాట్లాడుతూ ఇసుకతో ఆదాయమని చెప్పి ప్రభుత్వం దోపిడీకి పాల్పడుతోందన్నారు. ఆదాయం రూ.600కోటుల వస్తోందంటున్నారని ప్రజలుక ఏ ధరకు ఇస్తున్నారని ప్రశ్నించారు.

మాఫియాతో సామాన్యులకు ఇసుక అందుబాటులోలేకుండా పోయిందన్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళుతోందన్నారు. టిఆర్ఎస్ నాయకులే ఇసుక మాఫియాను నడుపుతున్నారని ఆరోపించారు. మాఫియా ఆగడాలపై తక్షణమే స్పందించి జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు.

గవర్నర్, కాంగ్రెస్‌ల మధ్య తీవ్రవాగ్వాదం

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గవర్నర్ నర్సింహన్ తీరుపై చాలా రోజుల నుంచి అసహనంగా ఉన్న కాంగ్రెస్ నేతలు గవర్నర్‌ను కలిసిన సందర్భంగా బహిరంగ గొడవకు దారి తీసినట్లు సమాచారం. గతంలో గవర్నర్‌పై మాజీ ఎంపి విహెచ్ బహిరంగ విమర్శలు చేయడం మినహా కాంగ్రెస్ నేతలు బహిరంగ ప్రకటనలు చేయలేదు. అయితే ప్రభుత్వ తీరును ఇసుక మాఫియా- అవినీతి, అగ్రనేతల భాగస్వామ్యాన్ని ఎండగడుతూ గవర్నర్‌కు వివరిస్తున్న కాంగ్రెస్ నేతలను నిలువరించే క్రమంలో ఈ వివాదం ప్రారంభమైనట్లు తెలిసింది. పైగా గవర్నర్ కూడా కాంగ్రెస్ నేతలపై ఎదురుదాడికి దిగడంతో వాగ్వాదం పెరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రంలో దళితులను మనుష్యులుగా చూడడం లేదని ఎందుకు స్పందించరని గవర్నర్‌పై కాంగ్రెస్ నేతలుఆగ్రహం వెలిబుచ్చినట్లు సమాచారం.

రాష్ట్రంలో ఇసుక మాఫీయా ఆగడాలపై చర్య తీసుకోవాలని, మందకృష్ణను విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర సమస్యలు, టిఆర్ఎస్ పార్టీ తీరుపై శుక్రవారం గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ నేతృత్వంలో జానారెడ్డి, షబ్బీర్‌అలీ, సర్వే సత్యనారాయణ, మల్లురవి, దాసోజు శ్రవణ్, వినోద్‌రెడ్డి, డికె అరుణ, సంపత్, దానం నాగేందర్, నేరెళ్ల శారద తదితర నేతలు రాజ్‌భవన్‌లో శుక్రవారం గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వీరి మధ్య పలు ఆసక్తికర అంశాలు చర్చ జరిగి వాగ్వాదానికి దారితీసినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇసుక మాఫియా ఆగడాలు మరింత పెరిగిపోయాయని దీనిపై చర్యలు తీసుకోవాలని, అలాగే ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను జైలునుంచి విడుదల చేసేందుకు చొవర తీసుకోవాలని గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. అయితే కొత్త సంవత్సరంలో ప్రభుత్వానికి సహకరించాలని కాంగ్రెస్‌నేతలతో గవర్నర్ వ్యాఖ్యానించడంతో కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించడంతో మాట మాట పెరిగి గవర్నర్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుందని తెలిసింది.

రాష్ట్ర గవర్నర్‌లా వ్యవహరించడం లేదని, టిఆర్ఎస్ నేతలా వ్యవహరిస్తున్నారని, అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకుంటున్నారా అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి గవర్నర్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో గవర్నర్ నరసింహన్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రాష్ట్రానికి గవర్నర్‌గా వ్యవహరించాలని, రాజకీయ నాయకుడిలా వ్యవహరించకూడదని కాంగ్రెస్ నేతలు చెప్పినట్లు సమాచారం. దళితులపై దారుణంగా వ్యవహరిస్తున్నా ప్రభుత్వానికి ఎలా సహకరిస్తామని గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది.

సోనియా దయతో మీరు గవర్నర్ అయ్యారని, పైరవీలు చేసుకుంటూ పదవి కొనసాగించుకుంటున్నారని సర్వే సత్యనారాయణ గవర్నర్‌పై మండిపడినట్లు తెలిసింది. మాల మాదిగలంటే ఇంత చిన్న చూపాగవర్నర్‌గా పనికిరారని సర్వే సత్యనారాయణ వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. దీంతో సర్వే సత్యనారాయణను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జానారెడ్డి సముదాయించారు.కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో దాదాపు గంటసేపు ఉండగా చివరి నిమిషయంలో గవర్నర్, కాంగ్రెస్ నేతల మధ్య 15నిమిషాల పాటు వాగ్వాదం జరిగినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

సంక్షేమనామ సంవత్సరంగా 2018-19

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలందరికీ సంక్షేమ పథకాలు

నేరుగా డబ్బు అందేలా ప్రణాళిక : మంత్రి ఈటల



శుక్రవారం సచివాలయంలో బిసి సంక్షేమంపై మంత్రుల బృందం సమావేశం జరిపిన దృశ్యం

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : 2018-19 ఆర్థిక సంవత్సరం సంక్షేమ నామ సంవత్సరమని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో బీసీ సంక్షేమంపై మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామనిచెప్పారు. విద్యాపరంగా ఇప్పటికే సిఎం కెసిఆర్ విప్లవాత్మక మార్పులు తెచ్చారని, పేద పిల్లలకు ఒక్క రూపాయి ఖర్చులేకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఎవరి కాళ్ల మీద వారు నిలబడేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గతంలో పేదలకిచ్చే పథకాలు బ్యాంకుల సహకారం లేకపోవడం వల్ల పేపర్లకే పరిమితం అవుతున్నాయని, ఒక వేళ మంజూరు అయినా మధ్య దళారుల చేతిలోకి వెళ్తున్నాయితప్ప అసలైనలబ్ధిదారులకు అందడం లేదని అందుకే బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా డబ్బు అందేలా ముఖ్యమంత్రి ప్రణాళికలు తయారు చేస్తున్నారని మంత్రి అన్నారు. ఇప్పటికే గొల్లకురుమలు, మత్స్యకారులకు పెద్ద ఎత్తున ప్రభుత్వసహాయం అందుతోందని, అదేవిధంగా బీసీలలోఉన్న అనేకకులాలకు ఏమిచేస్తే బాగు పడు తారు అనే అంశంపై ఇప్పటికి 50 సార్లు మంత్రి జోగురామన్న అధ్యక్షతన సమావేశమై చర్చించినట్లు తెలిపారు.

హైకోర్టుకు సంక్రాంతి సెలవులు

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : ఉమ్మడి హైకోర్టుకు సంక్రాంతి సందర్భంగా ఈ నెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సెలవులు ప్రకటించారు. ఈ సెలవుల సందర్భంగా 9, 11 తేదీల్లో వెకేషన్ కోర్టులు పనిచేస్తాయి. డివిజన్ బెంచ్ జస్టిస్ ఎస్వి భట్, జస్టిస్ యు దర్గాప్రసాద్ రావు ఆధ్వర్యంలో పనిచేస్తుంది. కాగా జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు నేతృత్వంలో సింగిల్ బెంచ్ ఈ రెండు రోజులు పనిచేస్తుంది.

ఫిబ్రవరి 1నే కేంద్ర బడ్జెట్

న్యూఢిల్లీ, జనవరి 5: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 29వ తేదీనే ప్రారంభం అవుతాయి. కేంద్ర బడ్జెట్‌ను ఖచ్చితంగా ఫిబ్రరి ఒకటవ తేదీనే పార్లమెంటులో ప్రవేశ పెడతారు. పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫారసుచేసింది. రాష్ట్రపతి కోవింద్ సంయుక్త సభలనుద్దేశించి జనవరి 29వ తేదీ ప్రసంగిస్తారు. ఆర్థికసర్వేకూడా అదేరోజు పార్లమెంటుకు వస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్ మీడియాకు తెలిపారు. మొదటిదశ పార్లమెంటు జనవరి 29నుంచి ఫిబ్రవరి 9వ తేదీవరకూ జరుగుతుంది. ఆ తర్వాత పార్లమెంటు మార్చి 5వ తేదీనుంచి ఏప్రిల్ ఆరవ తేదీవరకూ సమావేశం అవుతుందని అనంత్‌కుమార్ వెల్లడించారు.

వార్తాఫలం

మేషం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోవ్యధలకు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృషభం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. సౌఖ్యాలు కలుగును.

మిథునం: రుణాలు వసూలు చేయడంలో విఫలం చెందుతారు. సామాన్య ధనలాభాలను పొందుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. కావున వాహనం నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించడం మంచిది.

సింహం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మానసిక ఆనందాన్ని పొందుతారు. సుఖసౌఖ్యములు. ఆరోగ్యలోపం.

కన్య: దూరప్రాంత గమనం, శత్రువుపై విజయాన్ని పొందుతారు. ఆనందంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

తుల: కుటుంబ సౌఖ్యాలు పొందుతారు. ప్రమోషన్స్ పొందగలరు. దూరదేశప్రయాణాలు చేస్తారు. కీర్తి, సంఘగౌరవం.

వృశ్చికం: ధార్మిక చింతనతో గడుపుతారు. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి. వ్యాపారం తగ్గును.

ధనుస్సు: వృత్తివ్యాపారంలో స్వల్పధనలాభాలను పొందుతారు. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు. మిత్ర సందర్శనం చేస్తారు.

మకరం: గృహమునందు రుణాలు చేస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు. విందు వినోదాల్లో పాల్గొంటారు.

కుంభం: స్త్రీల వల్ల కొన్ని బాధలకు అవకాశం. ధనవ్యం చేస్తారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు. దూరప్రాంత గమనం.

మీనం: శారీరక శ్రమలకు అవకాశం. భార్యపుత్ర విరోధాలకు అవకాశం. బంధుదర్శనం. అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఎమ్మెల్యే చెన్నమనేనికి ఊరట

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: వేములవాడ టిఆర్ఎస్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌కు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. తొలుత విదేశీ పౌరసత్వం తీసుకున్నారని, ఆ తర్వాత నిబంధనలకు విరుద్ధంగా భారత పౌరసత్వం పొందినట్లు ఎన్నికల్లో ఆయనపై ఓటమిపాలైన ఆది శ్రీనివాస్ గతంలో ఫిర్యాదు చేశారు. ఈఫిర్యాదును పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం రమేష్ భారత్ పౌరసత్వం చెల్లందంటూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో కేంద్రం ఉత్తర్వులను సవాల్ చేస్తూ చెన్నమనేని రమేష్ రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం స్పందించిన ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వ ఉత్తర్వులను ఆరు వారాల పాటు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పూర్తి వాదనలు వింటామన్న హైకోర్టు..కౌంటరు దాఖలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ తిరస్కృతి

హైదరాబాద్,జనవరి 5 ప్రభాత వార్త: గాయకుడు గజల్ శ్రీనివాస్‌కు నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. మహిళాపై లైంగిక వేధింపుల కేసులో అరెస్టై చంచల్‌గూడా జైల్‌లో ఉన్న గజల్ శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై వాదనలు విన్న నాంపల్లి కోర్టు బెయిల్ పిటిషన్ తిరస్కరించింది.

ఇతనికి బెయిల్ ఇస్తే సాక్ష్యాలు తారుమారు చేస్తారని ప్రాసిక్యూషన్ న్యాయవాది చెప్పడంతో ఆయన వాదనతో ఏకీభవిం చిన న్యాయస్థానం బెయిల్‌పిటిషన్‌ను తిరిస్కరిస్తు తీర్పు ఇచ్చింది.

మద్యం సేవిస్తే భయంకర కేన్సర్లు



శరీరంలోని మూల కణాలన్నీ నాశనం

కొత్త రక్తం తయారీలో అడ్డంకులు

వార్త సైన్స్‌డెస్క్ : తాగినోడినోట నిజం తన్నుకొని వస్తాదన్నా... అంటూ ఓ పాత పాట ఉంది. తాగిని వాడి నోట నిజంతో బాటు ఏకంగా వంట్లో ఉన్న ఆరోగ్యం మొత్తం తన్నుకోని పోతుంది అంటున్నారు బ్రిటన్ శాస్త్రవేత్తలు. ఆల్కహాల్ వల్ల శరీరంలోని మూల కణాలు పూర్తిగా దెబ్బతిని వాటి కణ కేంద్రకాలలోని డిఎన్ఎల చుట్టూఉన్న ఏక్టాల్డిహైడ్‌అనేద్రవాన్ని, ఏయల్‌డిహెచ్.2 అనే ఎంజైమ్‌ను దెబ్బ తీస్తుందట. దీని వల్ల వివిధ శరీర భాగాలలోఉన్న మూలకణాలు నిస్తేజంగామారిపోయి చనిపోయినట్ల అయిపోతాయట. తత్ఫలితంగా పనిచేయాల్సిన అవయవాలకు శక్తి అందక, కావలసిన టిష్యూలు తయారవ్వక, శరీరంలోని అవయవవ్యవస్థలు వాటిలోని కణజాల వ్యవస్థలు ఒక్కసారిగా కుప్పకూలినట్లు అయిపోతాయట. దీనివల్ల శరీరంలో ఎక్కడబడితే అక్కడ కేన్సర్లువచ్చే ప్రమాదంఉందట. ఇప్పటి వరకూ అల్కహాల్‌వల్ల కొన్నిరకాలకేన్సర్‌లే వస్తాయని ఆధారాలున్నాయి.

పౌరసరఫరాల నిఘా బృందానికి చిక్కిన బియ్యం దొంగలు

సబ్సిడీ బియ్యం రీసైక్లింగ్ చేస్తున్న మిల్లర్ పట్టివేత - గోదాం ఇన్‌ఛార్జిపై వేటు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: పేదలకు అన్నం పెట్టేందుకు ఉద్దేశించిన సబ్సిడీ బియ్యాన్ని అమ్ముకుంటున్న మిల్లర్లు పౌరసరఫరాలశాఖ నిఘా బృందానికి చిక్కారు. రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే విక్రయిస్తున్న మిల్లర్‌ను పట్టుకున్న అధికారులు అతనిపై క్రిమినల్ కేసులకు ఉపక్రమించారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ అవుతుందని సమాచారం అందుకున్న పౌరసరఫరాలశాఖ కమిషనర్ సివి ఆనంద్ నేరుగా రంగంలోకి దిగి తనదైన శైలిలో బియ్యం దొంగలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గోదాం ఇన్‌ఛార్జిపై వేటువేశారు. బియ్యం నాణ్యత విషయంలో కమిషనర్ ఆనంద్ నేతృత్వంలో గత కొద్దిరోజులుగా అత్యంతగోప్యంగా పౌరసరఫరాలశాఖ నిఘా బృందాలు, సాంకేతిక సిబ్బందితో గోదాముల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో నాగంకర్నూల్‌తోపాటు సిరిసిల్ల జిల్లాల్లో అక్రమాలు వెలుగుచూశాయి. సిరిసిల్లలో కొంతమంది రైస్‌మిల్లర్లు నాణ్యత లేని సన్న బియ్యాన్ని అప్పగించిన విషయం బయటపడింది. నాగర్‌కర్నూలు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు సరఫరా చేసిన దొడ్డుబియ్యం నిల్వలు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని సిడబ్ల్యుసి గోదాములో ఉన్నాయని తెలిసి రెండు రోజులక్రితం పౌరసరఫరాల శాఖ సాంకేతిక సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్‌చేసి ప్రభుత్వానికి తిరిగి అమ్మిన విషయం బహిర్గతమయ్యింది. 1080 (50 కేజీల) బస్తాలు రేషన్ బియ్యంగా గుర్తించారు. దీని విలువ 15 లక్షల వరకూ ఉంటుందని అధికారులు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని శ్రీరాములుకు చెందిన శ్రీనివాస రైల్‌మిల్, మల్లేష్‌కు చెందిన వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ నుంచి రేషన్‌బియ్యాన్ని రీసైక్లింగ్‌చేసి అమ్మినట్లుగా అధికారులు గుర్తించారు. ఎవరికీ ఏమాత్రం అనుమానం రాకుండా పకడ్బందీగా పథకం ప్రకారం ఒక్కో లారీలో కొన్ని కొన్ని రీసైక్లింగ్ చేసిన బస్తాలను కలిపినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో లారీలో 400 నుండి 500 బ్యాగులు రవాణా చేస్తారు. ఈ బ్యాగుల్లో ఎవరికీ అనుమానం రాకుండా ఉండేలా ఎసికె నెం.131, 136, 137, 149, 163, 165లలో 1080 బస్తాలు రీసైక్లింగ్ చేసిన రేషన్ బియ్యాన్ని కలిపినట్లు తెలిపారు. ఈ రెండు రైస్ మిల్లుల యజమానులను కమిషనర్ తన కార్యాలయానికి పిలిపించినా.. వారు రాకపోవడంతో అధికారులు ఆ రెండు మిల్లుల కరెంటు బిల్లులు తనిఖీ చేశారు. ధాన్యం మిల్లింగ్‌చేయనట్లుగా గుర్తించారు. ఇంతకూ ఈ బియ్యం ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన రైస్‌మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ మిల్లులను బ్లాక్‌లిస్టులో పెట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మిల్లర్ల నుండి దొడ్డుబియ్యం, సన్నబియ్యం కొనుగోలును నిలిపివేశారు. రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తమ సభ్యులపై నిఘా ఉంచకపోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పేదల బియ్యాన్ని దిగమింగడానికి ప్రయత్నంచేస్తే సహించబోమని, అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లర్ల మిల్లింగ్ ఇతర ఛార్జీలను నిలిపివేస్తామని, మిల్లర్లపై క్రిమినల్ కేసులతోపాటు మిల్లులను సీజ్‌చేయడానికి ఏమాత్రం వెనుకాడబోమని హెచ్చరించారు. పౌరసరఫరాలశాఖ, మిల్లర్లమధ్య ఒకనమ్మకం, సమన్వయంతో కలిసి పనిచేస్తున్నప్పుడు మళ్లీ పాత తప్పులనే పునరావృతం చేయడం, మోసాలకు పాల్పడడం సహించరానిదని అన్నారు. ప్రజా పంపిణీ అవసరాల మేరకు ప్రభుత్వం వద్ద సరిపడినన్ని బియ్యం నిల్వలు లేకపోవడంతో ప్రతి ఏటా మిల్లర్ల నుండి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని, ప్రభుత్వ వసతిగృహాలు, మధ్యాహ్న భోజనం పథకంకోసం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని మిల్లర్ల నుండి కొనుగోలు చేస్తోంది. ఈ ఏడాది టెండర్ ప్రక్రియద్వారా మిల్లర్ల నుండి కొనుగోలు చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇపాస్ విధానం అమల్లోకి రావడంతో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలించడం సాధ్యంకాదన్న ఉద్దేశంతో, అంతకుముందు రేషన్‌డీలర్ల నుండి బియ్యాన్ని కొనుగోలుచేసి మిల్లర్లు నిల్వఉంచారు. బియ్యాన్ని రీసైక్లింగ్‌చేసిఅప్పగించినట్లుగా అధికారులుగుర్తించారు.

సిరిసిల్లలో సన్నబియ్యం రీప్లేస్‌కు ఆదేశం

సన్నబియ్యం నాణ్యతపై కమిషనర్ ఆదేశాల మేరకు సాంకేతిక సిబ్బంది తనిఖీలు చేపట్టగా సిరిసిల్ల జిల్లాలో నాణ్యత లేని సన్నబియ్యాన్ని అప్పగిస్తున్నారన్న విషయం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 శాతం మించి బ్రోకెన్ రైస్ ఉండకూడదు. కానీ ఇక్కడ 35 శాతం వరకూ ఉంది. ఈవిధంగా 11 వేల బస్తాలలో 35శాతం మేరకు బ్రోకెన్ రైస్ ఉందని గుర్తించారు. ఈ బియ్యాన్ని సరఫరా చేసిన మిల్లర్లను కమిషనర్ పిలిపించి మందలించారు. మరోసారి పునరావృతమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. ప్రమాణాల ప్రకారం 11 వేల బియ్యం బస్తాల స్థానంలో నాణ్యత కలిగిన బియ్యాన్ని ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై మిల్లర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడినా ఏమాత్రం ఉపేక్షించేది లేదని, చర్యలు కఠినంగా ఉంటాయని కమిషనర్ హెచ్చరించారు. తెలంగాణవ్యాప్తంగా పౌరసరఫరాల సంస్థకు సంబంధించిన బియ్యం నిల్వలు ఉన్న సిడబ్ల్యుసి, ఎస్‌డబ్ల్యుసి గోదాముల్లో ప్రత్యేక తనిఖీలను కొనసాగిస్తామన్నారు. అక్రమాలకు పాల్పడితే.. క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా పిడి చట్టంకింద జైలుకు పంపిస్తామన్నారు.

హెచ్‌సిఎ కార్యదర్శి శేష్‌నారాయణ్‌పై సస్పెన్షన్ వేటు



హెచ్‌సిఎ అధ్యక్షుడు జి.వివేకానంద్

ఉప్పల్, జనవరి 5, ప్రభాతవార్త: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శేష్‌నారాయణ్‌ను కార్యదర్శి పదవి నుంచి సస్పెండ్ చేసినట్లు హెచ్‌సి అధ్యక్షుడు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు జి.వివేకానంద్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌సిఎ కార్యదర్శిగా ఉన్న శేష్‌నారాయణ్ హైదరాబాద్ క్రికెట్ జట్టు ఎంపికలో అక్రమాలు, ఎపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించాడని, అందుకే కమిటీ ఆదేశం మేరకు ఆయనను పదవి నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారుల ఎంపిక ప్రకియలో కార్యదర్శి జోక్యాన్ని నిరసిస్తూ పలువురు సీనియర్ సెలెక్టర్లు రాజీనామా చేడయంతో ఆయనపై వేటు వేసినట్లు తెలిపారు. జస్టిస్ లోదా కమిటీ సూచనల ప్రకారం శేష్‌నారాయణ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహిస్తామని, దీనిని ఎపెక్స్ కౌన్సిల్ పంపిస్తామని, అక్కడ ఆయన వివరణ ఇచ్చుకోవచ్చని తెలిపారు. అంబుడ్స్‌మెన్‌కుకూడా 6 నెలల్లోగా తన అభిప్రాయాన్ని చెప్పవచ్చని తెలిపారు. ఇదిలా ఉండగా గత కొద్ది రోజులుగా హెచ్‌సిఎలో అంతర్గతంగా జరుగుతున్న విభేదాల వల్లే కమిటీలో నుంచి కార్యదర్శిపై వేటువేసినట్లు తెలిసింది. హెచ్‌సిఎ కార్యదర్శి శేష్‌నారాయణ్‌పై వస్తున్న ఆరోపణలపై ఛార్జిషీట్ వేసినట్లు తెలిపారు. మూడోసారి జరిగిన అపెక్స్ సమావేశంలో కార్యదర్శి శేష్‌నారాయణ్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అప్పటి వరకు అపెక్స్ కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. శేష్‌నారాయణ్ సస్పెన్షన్‌పై అంబుడ్స్‌మెన్ నివేదిక వచ్చే వరకూ ఎపెక్స్ కౌన్సిల్‌లో ఎవరో ఒకరు కార్యదర్శిగా వ్యవహరించవచ్చని తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలో టి-20 సిరీస్ ప్రారంభించినట్లు హెచ్‌సిఎ అధ్యక్షుడు జి.వివేకానంద్ తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నారని, కేవలం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే సుమారు వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకూ 40 మ్యాచ్‌లు అయ్యాయని, మిగతా మ్యాచ్‌లు పూర్తి అయ్యాక 10 జిల్లాల పరిధిలో హైదరాబాద్‌లో అంతర్ జిల్లా క్రికెట్ క్రీడాపోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్థాయి మ్యాచ్ విజేతలకు కప్‌తోపాటు, డబ్బులు అందజేయనున్నట్లు తెలిపారు. అయితే మ్యాచ్‌లకోసం సెలెక్టర్లు అన్ని జిల్లాలకు వెళ్లి క్రీడాకారులను ఎంపిక చేస్తారని, దీనిపై లోధా కమిటీ, అపెక్స్ కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. తక్కువ సమయంలో హెచ్‌సిఎ ఆధ్వర్యంలో ఇన్ని మ్యాచ్‌లు నిర్వహించడం హర్షనీయమని, క్రీడాకారులకు ఇంకా మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు సలహాలు తీసుకుంటామని తెలిపారు.

'ఐటి'లో మళ్లీ మొదలైన తొలగింపులు

- కొలువుపై భరోసా లేక సతమతమవుతున్న నిపుణులు - భయాందోళనలో ఐటీ ఉద్యోగులు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: నగరంలో మళ్లీ ఐటీ ఉద్యోగాల కోత మొదలైంది. దేశంలోనే హైదరాబాద్ నగరం ఐటీ రంగానికి అనువైన ప్రాంతం అని ఇప్పటికే పలు బడా సంస్థలు పేర్కొన్నాయి. దానికి తగ్గట్టుగానే గత పది సంవత్సరాల నుంచి నగరంలో ఐటీ రంగం అభివృద్ధి చెందుతూనే ఉంది. కానీ గత ఏడాది నుంచి ఐటీరంగం సంక్షోభంలోకి వెళ్తుంది. ముఖ్యంగా భాగ్యనగరంలో ఐటీ సంస్థలు కుదేలమవుతున్నాయి. గత ఏడాదిలో పలు ఐటీ సంస్థల నుంచి ఉద్యోగులను భారీగా తొలగించారు. ఇప్పటికే నాస్కామ్ మరో ఐదేళ్లలో ఐటీరంగం అంతమవుతుందని వెల్లడించింది. చాలా మంది ఉద్యోగులు ఈ విషయంపై గుబులు పెట్టుకున్నారు. అయితే ఈ విషయంపై పలు సర్వేలు చేసిన నిపుణులు, 2018లో తప్పకుండ ఐటీరంగం పుంజుకుంటుందని వెల్లడించారు. ఐటీ ఉద్యోగులంతా నూతన సంవత్సరంలో తమ బతుకులు భాగుపడతాయని ఆశించారు. కానీ కొత్త సంవత్సరం ఆరంభంలోనే నగరంలో ఓ సంస్థ దాదాపు 200 మంది ఉద్యోగులను కొలువులో నుంచి తొలగించి, అందరికి షాక్ నిచ్చింది. నగరంలో సుమారు 1500 ఐటీ సంస్థలు ఉన్నాయి. ఈ కంపెనీలలో దాదాపు 4.3 లక్షల మంది ఉద్యోగులు ప్రత్యక్షంగా ఉపాధిని పొందుతున్నారు. ప్రస్తుతం వీరి ఉద్యోగ భద్రతకు రక్షణ కరవైంది. ఇప్పటికే గత ఏడాది పలు సంస్థల్లో నైపుణ్యం, యాంత్రికరణ పేరిట ఉద్యోగుల తొలగింపులు పెంచేశాయి. కొందరిని నైపుణ్యం పేరిట తొలగిస్తూ, మరికొందరిని బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారు. కొన్ని కంపెనీల యాజమాన్యాలు కొంత మందికి పింక్ స్లిప్‌లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. కొన్ని కంపెనీలు లేఆఫ్ పేరిట 2,3 నెలలు అదనపు వేతనాలు ఇచ్చి తొలగిస్తున్నాయి. మరికొన్ని కంపెనీలు బెంచ్ మీద ఉన్న వారిని కూడా ప్రాజెక్టులు లేవని తీసివేస్తున్నాయి. సిటీలో తొలగించబడ్డ ఉద్యోగులు తీవ్ర కష్టాలు పడుతున్నారు. కొత్త ఉద్యోగాల దొరకక ఇబ్బందులు పడుతున్నారు. వారి నెలవారి ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు,కారు కిస్తీలు, ఇంటి ఖర్చులు చెల్లించలేక కష్టాలు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగం ఉన్నప్పుడు వెంటపడి లోన్స్ ఇచ్చిన బ్యాంక్‌లు కొలువు పోయాక మోహం చాటెస్తున్నాయి. పైగా లోన్స్ తీసుకున్న ఉద్యోగుల పరిస్థితి అర్థం చేసుకోకుండా ఈఎంఐలు కట్టాలని బ్యాంక్‌లు ఒత్తిడి తెస్తున్నట్లు ఇటీవలే ఓ ప్రముఖ కంపెనీ నుంచి తొలగింపబడ్డ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు అకస్మత్తుగా ఉద్యోగం ఊడిపోవడంతో మానసికంగా కుంగి పోతున్నారు. మరికొంత మంది, కుటుంబ భారాన్ని మోసేందుకు తక్కువ వేతనం వచ్చే ఉద్యోగాలకూ సిద్ధమవుతున్నారు. ఇటీవలే కాలంలో ఐటీ ఉద్యోగులు కొలువుల మీద కత్తి పెట్టినట్లే ఉంది. చాలా మంది సీనియర్ ఉద్యోగులు కూడా ఏం చేయ్యాలా తెలియని సందిగ్ధంలో ఉన్నారు. ట్రంప్ నిర్ణయాలు, ఆటోమేషన్‌తో చాలా ప్రాజెక్ట్‌లు కోల్పోయామని ఓ ప్రముఖ కంపెని సీనియర్ మేనేజర్ వెల్లడించారు. వాస్తవంగా కంపెనీలు తొలగింపు చేపట్టే సమయంలో అధిక వేతనాలు తీసుకునే వాళ్లనే టార్గెట్ చేస్తాయి. ఎందుకంటే ఓ సీనియర్ నిపుణుడు ఇచ్చే వేతనంతో ఇద్దరు కొత్త ఉద్యోగులకు వేతనాలు ఇవ్వొచ్చని యాజమాన్యాలు భావిస్తాయి. చాలా కంపెనీలు లక్షకు పైగా వేతనం ఉన్న ఉద్యోగులను తొలగించేశాయి. వారు మరో ఉద్యోగం కోసం స్నేహితులను వేడుకుంటున్నారు. మరి కొన్ని కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు కొలువు ఎప్పుడు పోతదో అని భయం దోళనలో ఉన్నారు. కంపెనీలు కార్మిక చట్టాలను కాగితాలకే పరిమితం చేస్తున్నాయి. ఒక ఉద్యోగిని తొలగించాలంటే ముందు నోటీసులు ఇచ్చి సదరు ఉద్యోగి అభిప్రాయం తీసుకోవాలి. ఒక వేళ తొలగింపు అనివార్యమైతే కారణాలు తెలుపుతూ పరిహారం చెల్లించాలి. కానీ ఐటీ కంపెనీలు ఇవేమి పట్టించుకోకుండా ఉద్యోగులను తీసివేస్తున్నాయి. అవసరమైతే బౌన్సర్లను బెదిరించి మరి ఉద్యోగులతో రాజీనామా చేయించడానికి కూడా వెనకడుగు వేయటం లేదు. ఐటీ ఉద్యోగులకు వేతనాలు ఎక్కువగా ఉంటాయని అంటుంటారు. నిజానికి వాళ్లకి వచ్చే నెల వేతనంలో మూల వేతనం తక్కువగా ఉండి, అలవెన్స్‌లు ఎక్కువగా ఉంటాయి. యాజమాన్యాలు చెల్లించిన ఈపిఎఫ్ వాటా కూడా ఉద్యోగి నుంచే వసూల్ చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. కార్మికశాఖ కార్యాలయంలో ఇప్పటికే తొలగింపబడిన ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు ఉన్నప్పటికి, వారు వాటిని పట్టించుకోకుండా న్యాయస్థానాలను ఆశ్రయించాలని ఉద్యోగులకు ఉచిత సలహాలు ఇస్తున్నారని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు.

తాజాగా మరో సంఘటన


మాదాపూర్ పరిధిలో ఐటీ కారిడర్‌లో తాజాగా ఓ సంస్థ సుమారు 200 మది ఐటీ ఉద్యోగులను తొలగించిన సంఘటన ఐటీరంగంలో తీవ్రంగా కలకలం రేపుతుంది. తమని భయపెట్టి మరి, కొలువు నుంచి తొలగించారని వారు ఆరోపిస్తున్నారు. వాస్తవంగా ఆ కంపెనీ యాజమాన్యం 2017 డిసెంబర్ 12, 13, తేదిల్లో మీటింగ్ రూమ్‌కు ఒక్కొరిని పిలిపించి తాము ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు సంతకాలు చేయాలని, ప్రింటెడ్ పేపర్లు తమ ముందు ఉచిందని ఆ ఉద్యోగులు వాపోతున్నారు. అప్పటికే ఆ గదిలో బౌన్సర్లతో హెచ్‌ఆర్ మేనేజర్ కూడా ఉన్నారని తెలిపారు. ఇందుకు కోంత సమయం కావాలని తాము అడగగా హెచ్‌ఆర్ మేనేజ్‌మెంట్ నిరాకరించిందని, రాజీనామా పత్రాలపై సంతకం పెట్టడం తప్ప మరో మార్గం లేదని తేల్చి చెబుతూ బౌన్సర్లకు మేనేజ్ మెంట్ సైగలు చేసిందని, ఆ తర్వాత తమను కదలనీయకుండా బౌన్సర్లు అదిమిపెట్టారని ఆ ఉద్యోగులు భావోద్వేగానికి గురైనారు. తమను మానసికంగా, భౌతికంగా హింసించి రాజీనామా పత్రాలపై సంతకాలు తీసుకున్నారని, తమంతగా తాము రాజీనామాలు చేయలేదని వివరించారు. అనంతరం బౌన్సర్లు, సెక్యూరిటీ సిబ్బంది తమను కార్యాలయం నుంచి బయటకు గెంటేశారని, కనీసం తమ సొంత వస్తువులు తీసుకొనేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తొలగించటం బాధాకరం

కంపెనీలు ఈ విధంగా తొలగించటం భాధకరం. తప్పకుండ ప్రతి ఉద్యోగి అప్‌డేటెడ్ టెక్నాలజీని నేర్చుకోవాలి. ప్రతి సంవత్సరంలో ఇంజీనీరింగ్ పూర్తి చేసి దాదాపు 80 వేల మంది ఐటీరంగంలోకి వస్తున్నారు. దాంతో కంపెనీలు కూడా సీనియర్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. భవిష్యత్ రోజుల్లో ఐటీరంగం కొలుకొంటుందని ఆశిస్తున్నానని తెలంగాణ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ కుమార్ ముక్తాలా అన్నారు.

అగర్తలా నుంచి బెంగళూరు కంటోన్మెంట్‌కు హాంసఫర్ ఎక్స్‌ప్రెస్

ప్రారంభించిన కేంద్ర మంత్రి రాజన్ గోహైన్



అగర్తలా స్టేషన్‌లో హాంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభ సందర్భంగా మాట్లాడుతున్న రైల్వే సహాయ మంత్రి రాజన్ గోహైన్

మాలిగావ్, జనవరి 5: అగర్తలా, బెంగళూరు కంటోన్మెంట్ మధ్య వారం వారం నడిచే హాంసఫర్ ఎక్స్‌ప్రెస్‌ను కేంద్రరైల్వేశాఖ సహాయ మంత్రి రాజన్ గోహైన్ శుక్రవారం అగర్తలా రైల్వేస్టేషన్‌లో లాంఛనంగా ప్రారంభించారు. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రిమాణిక్‌డే, లోక్‌సభ ఎంపి శంకర్‌ప్రసాద్ దత్తా, త్రిపుర ఎమ్మెల్యే దిలీప్ సర్కార్, రైల్వే నార్త్‌ఫ్రాంటియర్ రైల్వే జిఎం చాహతే రామ్ ఎన్‌ఎఫ్‌రైల్వే నిర్మాణరంగ జిఎం ఎంకెప్రసాద్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి రాజన్ గోహైన్ మాట్లాడుతూ ఈశాన్య ప్రాంతంలో గడచిన మూడేళ్లలో రైల్వేలపరంగా ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పూర్తిస్థాయిలోప్రాజెక్టులు కొనసాగుతున్నాయని నిధుల కొరత వంటి సమస్యలను పరిష్కరించామని, కొత్త ప్రనాళికలు ఈప్రాంతానికి వస్తున్నాయని గోహైన్ అన్నారు. త్రిపురకు డెమూ ట్రైన్‌ను సత్వరమే ప్రవేశపెడతామని రైల్వే మంత్రి వెల్లడించారు. అగర్తలా, ఆనంద్‌విహార్(న్యూఢిల్లీ)రాజధాని ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టడం, త్రిపురనుంచి జార్ఖండ్‌కు కొత్త రైలును సైతం ప్రవేశపెడుతున్నట్లు మంత్రి వివరించారు. జిపిఎస్ ఆధారిత ప్యాసింజర్ సమాచార వ్యవస్థ, ప్యాసింజర్ అనౌన్స్‌మెంట్, అగ్నిప్రమాదం, పొగలు రావడాన్ని గుర్తించడం, సిసిటివి, అనుకూలమైన సీటింగ్, మొబైల్ ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పాయింట్లు, బ్రెయిలీ డిస్‌ప్లే, అగ్నిప్రమాదరహిత కర్టెన్లు ఇతర వసతులు ఎన్నో ఏర్పాటుచేసామని జిఎం చాహతేరామ్ వెల్లడించారు. ప్రస్తుతం నడుస్తున్న హాంసఫర్ ఎక్స్‌ప్రెస్ పూర్తి ఎసి రైలు అని, ఎసి 3టైర్ సూపర్‌ఫాస్ట్,మెయిల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు కూడా కొన్ని వస్తాయన్నారు. బెంగళూరు కంటోన్మెంట్‌కు 3542కిలోమీటర్ల దూరం ఉంటుందని, 64 గంటల్లో ప్రయాణం ఉంటుందని, 28 స్టాపేజ్ పాయింట్లు ఉంటాయన్నారు. అలాగే ఉదయ్‌పూర్ గార్జీ సెక్షన్‌లో ఒక ప్యాసింజర్‌రైలును సైతం ప్రారంభించారు. ఉదయ్‌పూర్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలోమంత్రిప్రారంభించారు. రైల్వే కన్‌స్ట్రక్షన్ జిఎం ఎంకె ప్రసాద్‌మాట్లాడుతూ గార్జీనుంచి బెలోనియాసెక్షన్‌లో అగర్తలా ఉదయ్‌పూర్, సబ్రూమ్ కొత్త బ్రాడ్‌గేజ్ లైను ఈ ఏడాది చివరికి ప్రారంభిస్తామని చెప్పారు. త్రిపుర అటవీగ్రామీణ అభివృద్ధి మంత్రి నరేష్ చంద్ర జమాతియా, త్రిపుర ఎమ్మెల్యేలు మాధవ్ చంద్రసాహా, ప్రణజిత్ సింఘారాయ్, లోక్‌సభ ఎంపి శంకర్‌ప్రసాద్ దత్తా తదితర ప్రముఖులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

బేగంపేట కౌన్సెలింగ్ సెంటర్ వద్ద యాంకర్ ప్రదీప్ రాకకోసం మీడియా పడిగాపులు

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన నాటినుంచి శుక్రవారం వరకు కౌన్సెలింగ్‌కు హాజరుకాని ప్రదీప్



మీడియాతో మాట్లాడుతున్న అదనపు ట్రాఫిక్ డీసీపీ అమర్ కాంత్‌రెడ్డి

బేగంపేట, జనవరి 5, ప్రభాతవార్త: సెలబ్రీటీ ఏ పని చేసినా సెన్సేషన్ అవుతుంది. ఇందుకు ఉదాహరణే నూతన సంవత్సరం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ సోదాలలో బుల్లి తెర నటుడు,యాంకర్ ప్రదీప్ మోతాదుకు మించి మద్యం సేవించి తన వాహనాన్ని నడుపుతూ వచ్చి పోలీసులకు దొరికి పోయారు. ఈ తనిఖీలలో ప్రదీప్‌ను పరిక్షించిన ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలంలోనే ప్రదీప్ కారును సీజ్ చేసారు. అయితే ఆయన తన కుటుంబసభ్యులతో కల్సి బేగంపేట లోని ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్‌లో నిర్వహించే కౌన్సిలింగ్ కు హాజరు కావాలంటూ పోలీసులు సూచించారు.అయితే ఘటన జరిగి నాలుగైదు రోజులు అవుతుంది. ప్రదీప్ శుక్రవారం కూడా బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న పోలీస్ కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. అయితే ప్రదీప్ విచారణకు ఎప్పుడు హాజరవుతారనే విషయం తెలియక మీడియా నాలుగు రోజులుగా ట్రయినింగ్ సెంటర్ వద్దే పడిగాపులు కాస్తుంది. అయితే ప్రదీప్ మాత్రం శుక్రవారం కౌనిస్లింగ్ సమయం ముగిసే సమయానికి కూడా రాలేదు. అయితే మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టు బడిన వారికోసం బేగంపేట, గోషామహల్‌లలో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. డిసెంబరు 31వ తేదీన డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ మందుబాబులకు ఇప్పటి వరకు 500మందికి పైగా బేగంపేట కౌనిస్లింగ్ సెంటర్ లో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

ప్రదీప్ పది రోజులకైనా కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిందే: అదనపు ట్రాఫిక్ డిసిపి అమర్‌కాంత్‌రెడ్డి

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన బుల్లి తెర నటుడు ప్రదీప్ పది రోజుల వరకైనా ఖచ్చితంగా కౌన్సిలింగ్‌కు హాజరు కావాల్సిందేనని అదనపు ట్రాఫిక్ డీసీపీ అమర్ కాంత్‌రెడ్డి తెలిపారు.సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రదీప్ నుంచి ఎలాంటి సమాచారం లేదని పోలీసులు తెలిపారు. ప్రదీప్ కాకుండా ఎవరైనా కౌనిస్లింగ్ కు హాజరు కాని పక్షంలో అలంటి వారిపై కోర్టులో ఛార్జిషీట్ వేయాల్సి వస్తోందని తెలిపారు.

కుటుంబసభ్యులతో కలిసి కౌన్సెలింగ్‌కు వచ్చిన యువకులు

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన యువకులు వారి కుటుంబసభ్యులతో కల్సి శుక్రవారం పెద్ద సంఖ్యలో బేగంపేట కౌనిస్లింగ్ సెంటర్‌కు హాజరయ్యారు. దీంతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసరాలు కోలాహలంగా మారింది.వీరికి ముందుగా కౌనిస్లింగ్ నిర్వహించి అనంతరం కోర్టుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిరుద్యోగ యువత, రైతులపక్షాన జెఎసి నిరంతర ఉద్యమాలు: కోదండరామ్



శుక్రవారం చౌటుప్పల్ మండలంలో వరిపైరును పరిశీలిస్తున్న కోదండరామ్

నల్లగొండ, జనవరి 5, ప్రభాతవార్త: సీమాంధ్ర ప్రాంతానికి చెందిన పారి శ్రామికవేత్తలతో కాలుష్య నియంత్రణ అధికారులు లాలూచిపడి ఈ ప్రాంతాన్ని కాలుష్య కోరల్లోకి నెట్టివేస్తుందని తెలంగాణ రాజకీయ జెఎసి చైర్మన్ ఆచార్య కోదండరామ్ ఆరోపించారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని దోతిగూడెం, కొయ్యలగూడెం గ్రామాల్లో పర్యటించారు. కొయ్యలగూడెంలోని చేనేత కార్మికుల గృహాలను సందర్శించారు. వారి స్థితి గతులు, ఆదరణ తదితరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన రసాయన పరిశ్రమల మూలంగా చోటు చేసుకుంటున్న కాలుష్యం, నిరుద్యోగ సమస్యలను తెలుసుకున్నారు. వ్యవసాయ బోరు మోటార్ల వద్ద కలుషితమైన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన జెఎసి నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. సీమాంధ్ర పారిశ్రామిక వేత్తలు విచ్చల విడిగా పరిశ్రమలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని పూర్తిగా కాలుష్య కోరల్లోకి నెట్టివేస్తూ సీమాంధ్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. దీంతో ఈ ప్రాంతం కాలుష్యం కావడంతో పాటు నిరుద్యోగ యువత తీవ్ర అన్యాయానికి గురౌతుందన్నారు. యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో జెఎసి నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ వస్తే నీరు, నిధులు, నియామకాలు జరుగుతాయని భావించిన యువతరం నేడు తెలంగాణ ప్రభుత్వం చేతిలో గోసపడుతుందన్నారు. రైతాంగం, యువత పక్షాన జెఎసి ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టి.జెఎసి కో-చైర్మన్ ఇ.పురుషోత్తం, స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా జెఎసి చైర్మన్ పూస శ్రీనివాస్, ఓయు జెఎసి అధ్యక్షులు లింగస్వామి, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేశపాక శ్రీనివాస్, జిల్లా కో-కన్వీనర్ బోరెం ధర్మేందర్‌రెడ్డి, చౌటుప్పల్ మండల కన్వీనర్ అరిగె లింగస్వామి, టివివి రాష్ట్ర నాయకులు పల్లె వినయ్, సంతోష్, అరిగె శ్రీను, రాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఇసుక, లిక్కర్ మాఫియాతో సర్కారు దోపిడీ: గద్దర్



జగిత్యాల, జనవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఇసుక, లిక్కర్ మాఫియాతో దోచుకుంటు అడ్డు వచ్చినవారిని హతమార్చడం సరికాదని గద్దర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లాలోని పద్మనాయక కళ్యాణ మండపంలో టిమాస్ ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న గద్దర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికులు, రైతులు ఆత్మహత్యలు పరంపర కొనసాగుతున్న ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డాడు. ఆత్మహత్యలు ఆపి పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించుకునేలా మహిళలు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ ఎబివిపి సంస్థలను రద్దు చేయాలని మోడి ప్రభుత్వం దళితులపై దాడులు చేయడం సరికాదన్నారు. గోరక్షక్ పేరుతో మోడి ప్రభుత్వం సొమ్ము చేసుకుంటు దళితులు ముల్లింలపై పాల్పడడం సరికాదన్నారు. టిమాస్‌రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యురాలు తిరుమలక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాని సామాన్యులు రైతులు, కార్మికులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. ఇసుక, లిక్కర్, రియల్ మాఫియా తెలంగాణ రాష్ట్ర పరిపాలన తలపిస్తుందన్నారు. మధ్యపాన నిషేదానికి మహిళలు పోరాడాలన్నారు. రెండు నాలుకల ధోరిని ప్రభుత్వం అవలంబిస్తుందని, ఓపెన్ కాస్ట్ వద్దన్న ప్రభుత్వమే ఎందుకు ప్రోత్సహిస్తుందని సమాధానం చెప్పాలని మండిపడ్డారు. ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

విశాఖపట్నం - కొల్లం ప్రత్యేక రైళ్ల నిర్వహణ

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: ప్రయాణీకుల రద్దీ నేపథ్యంలో విశాఖపట్నం నుంచి కొల్లం వరకు ప్రత్యేక రైళ్ల నిర్వహణను దక్షిణ మధ్య రైల్వే చేప ట్టింది. ఎనిమిది ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విశాఖపట్నం - కొల్లం (08 567) బై వీక్లీ రైలు 10, 13, 17, 20 తేదీలలో విశాఖపట్నంలో 23 గంటలకు బయలుదేరి రెం డవ రోజు 3.45 గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (08568) రైలు 12, 15, 19, 22 తేదీలలో కొల్లంలో 5.45 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 12.30 గంటలకు విశా ఖపట్నం చేరుకుంటుంది. ఎసి టు టయర్, ఎసి త్రీ టయర్, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్, లగేజీ బోగీలతో దువ్వాడ, సామర్లకోట, రాజ మండ్రి, నిడదవోలు, ఏలూరు, విజయవాడ, తెనా లి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కట్‌పాడి, వినియంబాడి, జోలార్‌పేట, సేలం, ఏరోడ, తిరువూరు, కోయంబత్తూర్ జంక్షన్, పల క్కాడ్, త్రిసూర్, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, తిరువల్లా, చెంగనూర్, కలయాన్‌కులం స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

వార్త

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు అవసరం.

-ఐ.జాన్సన్

పేదరికం చిరాయువు

దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న అనేక పథకాలు ఆశించిన రీతిలో ఫలితాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా భారతదేశంలోపరిస్థితి రానురాను అత్యంత ప్రమాదకరంగా తయారవుతున్నదేమోననిపిస్తున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్థులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం, గోదుమలు,తదితర ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను పేదలకు ప్రయోజనకరంగా మార్చేకంటే రాజకీయ ప్రయోజనాలను ఆశించిఓట్ల రూపంలో మార్చుకునేందుకే రాజకీయనేతలు ప్రయత్నిస్తుండడంతో లక్ష్యం నెరవేరడం లేదు. రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులపంపిణీ కానీ, ఇతర సబ్సిడీలుకానీ బడుగువర్గాలకు అందడం అంతంతమాత్రంగానే మారిపోతున్నది. ఒకపక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్లరూపాయలు ఖర్చుపెట్టివారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషిచేస్తున్నట్లు అంకెలతోసహా వివరిస్తున్నా పెరుగుతున్న సబ్సిడీకార్డుల సంఖ్య చూస్తే నిధులు ఏమైపోతున్నాయనే ఆందోళన కలగకతప్పదు. మూడు దశాబ్దాల క్రితం వరకు ఆయా దేశాలు ఆకలి, అనారోగ్యం,అసౌకర్యం తప్పించి మరో విషయం తెలియక ప్రజలు జీవచ్ఛవంలా గడిపిన రోజులున్నాయి. తూర్పు ఆసియా దేశాల్లో ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేసిన పథకాలు నూతన ఆర్థిక పారిశ్రామిక వ్యవసాయ విధానాలు ఆయా దేశాలను పేదరికం నుంచి చాలా వరకు విముక్తి పొందేందుకు వీలుకల్పించాయి. తూర్పుఆసియా దేశాల్లో కొన్ని అనూహ్యమైన ఆర్థికాభివృద్ధి సాధించాయి. 1990 ప్రాంతంలో ఆ దేశాల్లోని జనాభా అరవై శాతం మంది ప్రజలు నిరుపేదలు. ఇప్పుడది నామమాత్రంగానే ఉంది. ప్రస్తుతం అక్కడ పేదలు కేవలం మూడున్నర శాతానికి మించి లేరని అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ దేశాలు పేదరికాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న ఫలితంగా ప్రపంచం మీద పేదరికం భారం తగ్గిందనే చెప్పొచ్చు. 2012తో పోలిస్తే పేదరికం2013లో దాదాపు పన్నెండు కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు విముక్తులైనట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది.ప్రపంచంలో పేదలు అధికంగా ప్రస్తుతం దక్షిణాసియా, సబ్‌సహరన్ ఆఫ్రికా దేశాల్లో ఉన్నారు.1990తో పోల్చిన దేశాల్లో జనాభాతో పాటు పేదల సంఖ్య కూడా అనూహ్యంగా పెరిగినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.పేదరికాన్ని తగ్గించేందుకు అనేకదేశాలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి పేదరికాన్ని మూడు శాతం కంటే కూడా దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి చెప్తున్నది. సంపదను సమాజంలో సరైన రీతిలో పంపిణీ అయ్యే విధానాలు అమలు చేస్తేనే పరిష్కారం లభిస్తుందని పలువురు ఆర్థికరంగనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఇక పేదరికంపై భారతదేశం ఎన్నో దశాబ్దాలుగా పోరాటం చేస్తూనేఉంది.ఎన్నో పథకాలు రూపొందించింది. ఆ పథకాలకు ఏటేటా కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తూనే ఉంది.కానీ ఫలితాలు మాత్రం ఆశించిన మేరకు దక్కడం లేదు. అందులో భాగంగానే ప్రజాపంపిణీ వ్యవస్థ ఏర్పాటు అతిపెద్దదయిందని చెప్పొచ్చు. ఐసిడిఎస్ (ఇంటిగ్రేటెడ్ చైల్డ్‌డెవలప్‌మెంట్ సర్వీసెస్) పథకం బాలింతలు, పిల్లలు ఆరోగ్యపరిరక్షణ కోసం పన్నెండో పంచవర్ష ప్రణాళికలో లక్షాఇరవైమూడువేల కోట్లు కేటాయించినా అంతకు ముందు పెద్దఎత్తున నిధులు సమకూర్చినా ఫలితాలు అంతంత మాత్రమే. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే అదికేవలం కాగితాలకే పరిమితం అవుతుంది. ప్రభుత్వాలు,ముఖ్యంగా పాలకులు ఈ విషయంలో ఎంతో కీలకమైన పాత్రపోషించాలి.ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తే తప్ప ఈ పేదరికం తగ్గే అవకాశాలు లేవు.జాతీయ ఆహార భద్రతాచట్టాన్ని అనేక రాష్ట్రాలు నేటికీ అమలు చేయడం లేదని చెప్పవచ్చు. లబ్ధిదారుల ఎంపిక రాజకీయంగాజరుగుతున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులు ప్రయోజనం పొందలేకపోతున్నారేమోననిపిస్తున్నది. ఈపథకాల్లో అవినీతి కూడా తారాస్థాయిలో ఉందని చెప్పొచ్చు. అందుకే భారతదేశంలో ఎన్ని పథకాలు రూపొందించినా,ఎన్ని నిధులు విడుదల చేసినా పేదరికాన్ని పారద్రోలలేకపోతున్నారు. పేదల ఎంపికలోనే అవకతవకలు జరుగుతున్నాయి. నిర్దిష్టమైన విధానాలు ఉన్నా వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. అందుకే కొందరుపెద్దలు కూడా పేదల ముసుగులో వారికి అందుతున్న సబ్సిడీలను నిరాటంకంగా భోంచేయగలుగుతున్నారు. ఇప్పటికైనా దేశ, రాష్ట్ర నేతలు మనస్సుపెట్టి ఆలోచించాలి. పేదరికం నిర్మూలన కోసం వ్యయం చేస్తున్న లక్షలాదికోట్ల రూపాయలు అక్రమార్కులకు చేరకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాదు రాజకీయ అవసరాల కోసం ఈ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి సహాయసహకారాలు అందించాలి. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ నిరుపేదల పేర్లమీద పెద్దలు దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఆకలిని, పేదరికాన్ని భారత గడ్డ మీద నుంచి తరమికొట్టాలన్న పట్టుదల, దీక్ష నేతల్లో ఉండాలి. దురదృష్టవశాత్తు మన దేశంలో దానికే దారిద్ర్యం దాపురించింది.

తమతమ రాజకీయ అజెండాలపై ఒత్తిడి తీసుకురావడం కోసం పదేపదే సభకు అవాంతరాలు కల్పిస్తూ వాయిదా పడేలా చేయడం సబబేనా అనేది అన్ని పార్టీలు ఆత్మశోధన చేసుకోవాలి.



వెంకయ్యనాయుడు
రాజ్యసభ ఛైర్మన్

హిందీని అధికారిక భాషగా ప్రకటించడంతో భవిష్యత్తులో తమిళనాడు లాంటి హిందీభాష మాట్లాడని రాష్ట్రాల నుంచి వచ్చే ప్రధానులు,మంత్రులు ఇబ్బందిపడే అవకాశం ఉంది.



శశిథరూర్
కాంగ్రెస్ నాయకుడు

ప్రజావాక్కు

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏర్పాటు

వాహనాల ద్వారా వెలువడే కాలుష్యాన్ని నియంత్రించి వాతావరణ సమతుల్యతను కాపాడటం కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డులను ఏర్పాటు చేశారు. రహదారుల మీద భారీగా పొగ వదులుతూ అసంఖ్యాకంగా తిరుగుతున్న వాహనాలను గమనిస్తే కాలుష్య నియంత్రణ కేంద్రాలు ఎంత మేరకు సక్రమంగా పనిచేస్తున్నాయన్న సందేహం తలెత్తుతోంది.స్వచ్ఛమైన వాతావరణాన్ని నెలకొల్పాలన్న ఆశయం నీరుగారిపోకుండా చూడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉంది. వాహనాల ఇంజన్ పూర్తి కండిషన్‌లో ఉందన్న నిర్ధారణకు వచ్చిన తరువాతే అధికారులు పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్‌ను ఇవ్వాలి. వాహనాల యజమానులు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.కాలుష్యాన్ని తగ్గించడానికి వాహనయజమానులు తీసుకోవాల్సిన చర్యలగురించి ప్రభుత్వం కూడా ప్రచారం చేయాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ప్రజల ప్రాణాలకు ముప్పు

దేశంలో ఏటా విషపూరిత క్రిమిసంహారిణుల కారణంగా దాదాపు ఇరవై వేల మంది మరణిస్తున్నారని, లక్షలాది మంది పరోక్షంగా అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజా నివేదికలో పేర్కొన్న అంశాల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించాలి.అన్ని నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి రక్షణలు లేకుండా ఈ తరహాలో పురుగుమందుల వినియోగం జరుగుతోందంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం, నియంత్రణా చర్యల లేమి ఏస్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. అలాగే క్రిమిసంహారిణుల మిశ్రమాలు, మోతాదులు, రసాయనాల వినియోగంలో రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ పూర్తిగా విఫలమైంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

మొదటి ఐదు స్థానాలలో భారత్

ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకుపైగా మొబైల్స్, యాభై కోట్ల ఇంటర్నెట్ వినియోగదారులతో భారతదేశం మొదటి అయిదు స్థానాలలో వుంది.ఈ సామాజిక, సాంకేతిక విప్లవాన్ని ఆధారంగా చేసుకొని దేశంలో వివిధ టెలికాం సంస్థలు విభిన్న ధరలవిధానం తెచ్చి వినియోగదారులపై పెనుభారం మోపే ప్రయత్నాలకు అడ్డుగోడకడుతూ నూతన టెలికాం పాలసీని తీసుకు రావడం శుభపరిణామం.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

బస్సుల కొరత

పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న నాగార్జున సాగర్ నుండి తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు సరైనన్ని బస్సు సర్వీసులు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగర్ చుట్టుపక్కల 21 తండాలు, 15 గ్రామాలు ఉన్నాయి. వేలసంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు సాగర్‌లో నివాసముంటున్నారు.ఇక్కడి నుండి ఆంధ్రకులేక రాష్ట్రంలోఇతర ప్రదేశాలకు తగినన్ని బస్సుసర్వీసులులేవు. నల్గొండ, విజయవాడ, హైదరాబాద్‌కు హైటెక్‌బస్సు సర్వీసులు ఉన్నా అవి సామాన్యులకు అధిక ధరలకారణంగా అందుబాటులో ఉండడం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

చైనా వస్తువులను బహిష్కరించాలి

ఇరుగు పొరుగు దేశాలన్నీ సఖ్యతతో మెలగుతూ ఒకరినొకరు సహాయసహకారాలు అందించుకుంటే బాగుంటుంది.కానీ పొరుగు దేశమైన చైనా మనలను ఎన్నోరకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నది. అందుకే చైనా దేశాన్ని నమ్మవద్దు. ఆ దేశం పట్ల మనం కఠినంగా వ్యవహరించాలి. ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలి. చైనా వస్తువులలో లోపాలున్నా వాటిని ప్రజలుకొంటున్నారు.ప్రజలంతాఈ వస్తువులను బహిష్కరించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

గ్రంథాలయాలలో సదుపాయాలు

గ్రంథాలయాలువిజ్ఞాన భాండాగారాలు.గ్రంథాలయాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టించుకోవాలి. చాలా గ్రంథాలయా లకు సొంత భవనాలులేవు. కొన్ని గ్రంథాలయాలకు సొంత భవనాలు ఉన్నప్పటికీ సరైన సదుపాయాలు లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. చాలా గ్రంథాలయాలకు గ్రంథపాలకులు లేరు. ప్రభుత్వం ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్, గద్వాల జిల్లా

పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వం ఏ ప్రాజెక్టు పనులనైనా ప్రతిపాదన సమయంలోనే కాంట్రాక్టర్లతో కలిసి వ్యయాన్ని అధికంగా పెంచి వారికి సంబంధించిన కాంట్రాక్టరుకు ఆ పనులు వచ్చేలా నియమనిబంధనలు రూపొందించి అనుకున్నట్లు కమిషన్ తీసుకోవడం అధికారులకు మామూలైపోయింది. పెరుగుతున్న అవినీతిని తగ్గించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధిలో పనిచేయాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

రాజకీయ తెరపై రంగుల వి'చిత్రాలు'

దామెర్ల సాయిబాబ

కడుపు చించుకుంటే కాళ్లమీద పడ్డట్టుగా ఉంది కొందరి రాజకీయ నాయకుల పరిస్థితి. మింగలేక కక్కలేక వారిలోవారు మానసికంగా నలిగిపోతున్నారు. రాజకీయాల్లో మితిమీరిపోతున్న సినిమా గ్లామర్‌ను నివారించ లేక, నియంత్రించలేక సతమతమవుతున్నారు. సినిమా గ్లామర్ ముందు తమ రాజకీయ అనుభవం,సేవా, ప్రజాసంబంధాలు అన్ని దిగదుడుపుగా తయారవుతున్నాయనే ఆందోళన చాలా మంది నేతలో కన్పిస్తున్నది.మారిన కాలానుగుణ పరిస్థితుల కు అనుగుణంగా రాజకీయాలకు అర్థంకూడా మారిపోయింది. రాజకీయ పదవుల పరమార్థం లక్ష్యం రూటూ మారిపోయింది. ఎంత సంపాదించారో అనేది చూస్తున్నారే తప్పఎలా సంపాది స్తున్నారనే విషయం పట్టించుకోవడం లేదు. పార్టీ నేతలు కూడా టిక్కెట్టు ఇస్తే ఎంత ఇస్తావు? ఆ తర్వాత ఎన్నికల్లో ఎంత ఖర్చు పెట్టుకుంటావు? ఇలా ఆర్థిక అంగబలాన్ని చూస్తున్నారే తప్ప ప్రజలకు చేసిన సేవ, ప్రవర్తన తదితర అంశాలను పరిగణనలోకి తీసుకునే రోజులు ఎప్పుడో మారిపోయాయి. పెట్టుబడి టిక్కెట్టు సంపాదించడం,ఎన్నికల్లో నెగ్గడం,తిరిగి అంతకు రెట్టింపు సంపాదించడం మళ్లీ పెట్టుబడి, మళ్లీ సంపాదన ఇలా ఒక విషవలయంగా రూపాంతరం చెందింది. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతున్నదనేదే ప్రజాస్వామ్యవాదుల ఆందోళన, ఆవేదన. అందుకే లక్ష్మీపుత్రులు పార్టీలకువస్తుంటే ఆహ్వానంపలికి వారు కోరిన టిక్కెట్టు ఇచ్చి అందలం ఎక్కించే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా సినిమా గ్లామర్ విజృంభించడంతో దిక్కుతోచడం లేదు. మొన్న జనసేన నేత ప్రముఖ సినిమానటుడు పవన్ కళ్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలవడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవంగా వారు ఇరువురు ఏమి మాట్లాడుకున్నారో ఏమో కానీ రకరకాల ఊహాగానాలతో విమర్శలు కూడా రాజకీయ నాయకులు సంధిస్తున్నారు. అలా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిని కలవడంలో తప్పుపట్టాల్సిన అవసరంలేదు. ఆయన గతంలో ప్రధాన మంత్రిని కూడా కలిసి తన అభిమానులను 2014ఎన్నికల్లో టిడిపి, బిజెపి పొత్తుకు మద్దతు తెలపాల్సిందిగా కోరారు. కొన్ని బహిరంగ సభల్లో కూడా తన మద్దతు ఆ రెండు పార్టీలకు ఇస్తున్నట్టు బహిరంగంగానే ప్రకటించి తన అభిమానులను ఆ పార్టీ గెలుపునకు కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

రాజకీయాల్లో సినిమా గ్లామర్ కొత్తగా ఈ రోజు ప్రారంభం కాలేదు. మనరాష్ట్రానికి సంబంధించి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకతను తన గ్లామర్‌తో కలగలిపి ప్రజాభిమానాన్ని సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు. అంతకుముందు ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీనటుడు కొంగర జగయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనిగించారు. సాహితీ రంగంలో ఆయనకున్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నాయకులు కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్టు కేటాయించారు. ఆయన రాజకీయ ప్రవేశం పట్ల కూడా ఆనాడు పెద్ద హంగామా జరగలేదు. అలాగే పదవీ కాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు.తన వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరినీ ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు.ఇప్పుడు ఆ పరి స్థితులు మారిపోయాయి. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో క్రేజ్ ఉన్న చిన్నచిన్న నటులను కూడా ఆకర్షించేందు కు ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయపార్టీలు ఉండటం దురదృష్టకరం. సినిమాయాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడ దని, రాారదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగప్రవేశం చేయవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోదవిజ్ఞానాలు విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ తాము చేస్తున్న కళా సేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి వేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. వారేస్వయంగా పోటీకి దిగితే ఓట్లు అభ్యర్థించడంలో ఒక అర్థం ఉంది. వారే రాజకీయ పార్టీ పెడితే కూడా అర్థం చేసు కోవచ్చు. వారి ఆలోచనా విధానాలు నచ్చినవారు వారిని అనుస రించడం సమంజసమే. కానీ తామేదో పార్టీకి మద్దతు ఇస్తున్నా మని ఆ పార్టీ జెండా మోయమని తమ అభిమానులను నిర్దేశిం చడం, పత్రికా విలేకరుల సమావేశాలు పెట్టి మరీ ఆదేశించినట్లు మాట్లాడటం మాత్రం ఏ కోణంలో చూసినా సమంజసం కాదనిపి స్తున్నది. వారి అభిమానుల్లో అన్ని పార్టీలకు చెందిన వారుంటా రు. ఒక పార్టీకి పని చేయమని చెప్పడం వల్ల ఒక రకంగా చూస్తే ఆ నటుడికే నష్టం కలుగుతుంది. గత ఎన్నికల్లో కానీ, అంతకు ముందు కానీ కొందరు నటులు చేసిన విజ్ఞప్తిని వారి అభిమానులే ఖాతరు చేయలేదు. బహిరంగంగానే వ్యతిరేకించారు. అభిమానుల మధ్య విభేదాలు తలెత్తాయి కూడా. ఇవి చిలికి చిలికి గాలివానగా మారి ఆవేశాలు పెరిగి శృతి మించి వీధిపోరాటాలుగా మారే అవకాశాలు కూడా లేకపోలేదు. శాంతిభద్రతలకు కొత్త సమస్య ఎదురైన సంఘటనలు కూడా ఉన్నాయి. అంతేకాదు లోపల ఎలా ఉన్నా పైకి స్నేహం సుహృద్భావ వాతావరణంలో ఉన్నట్లు కనిపిస్తున్న సినిమారంగం ముక్కలు ముక్కలుగా వర్గాలుగా గ్రూపులుగా విడిపోక తప్పదు. ఇప్పటికే అంతర్గతంగా ఎన్నోగ్రూపులుగా విడిపోయి రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. సినిమా ఇండస్ట్రీ కూడా మారినపరిస్థితుల్లో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటు న్నది. ఇక నియోరిచ్ ప్రవేశంతో రాజకీయ రూపురేఖలు మారితే సినిమా గ్లామర్ రాజకీయాలను మరింతకలుషితం చేయక తప్పదు. బయటకు చెప్పలేకపోయినా కొందరు నేతలు లోలోపల ఇబ్బందులు పడుతున్నారు.అంతెందుకు కెసిఆర్ పవన్‌కళ్యాణ్‌కు అంత ప్రాముఖ్యత ఇవ్వడం పట్ల కూడా టిఆర్‌ఎస్ వర్గాలే అతలాకుతలం అవుతున్నాయి. వారికి ఉన్న కారణాలు వారికి ఉన్నాయి. ఇక కెసిఆర్‌ను వ్యతిరేకించేవారు పాత సంగతులను గుర్తు చేస్తూ ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెడుతూ ప్రాజెక్టులనునిర్మిస్తూ ప్రజాభిమానం తమవైపే ఉందని ఘంటాపదంగా చెప్పుకుంటున్న సుదీర్ఘచరిత్ర కలిగిన పెద్ద పెద్ద పార్టీలు సైతం రాబోయే ఎన్నికల కోసం ఇప్పటి నుంచేసినిమా నటులకోసం గాలం వేస్తున్నాయంటే ఏమనుకోవాలి? ఒకప్పుడు తెలుగుదేశంపార్టీ ప్రచారం తన భుజస్కందాలపై వేసుకొని రాత్రింబవళ్లు విజయానికి కృషి చేసిన ప్రముఖ నటుడు తారకరామారావు (జూనియర్ ఎన్టీఆర్) ఇప్పుడు ఆ పార్టీతో అంటీముట్టనట్టు ఉండటంతో తమవైపు ఆకర్షించేందుకు ఒక పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమా చారం. అలాగే ఇంకా గత ఎన్నికల్లో గుంటూరు జిల్లావరకే పరిమితమై తమ సమీప బంధువుకు ప్రచారం చేసిన మహేశ్‌బాబును రాబోయే ఎన్నికల్లో ఉపయోగించుకునేందుకు కొందరు నేతలు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లు చెప్తు న్నారు. ఇలా ఎక్కడ, ఏ సినిమా నటుడు ప్రాబల్యం ఉందో అభిమానుల అండదండలున్నాయో వారిని తమ వైపు తిప్పుకునేం దుకు ఇప్పటి నుండే రాజకీయనాయకులు ప్రయత్నాలు ఆరంభించారు.ఈ మధ్య ఒక ప్రముఖ సినిమా నటుడిని ఢిల్లీ తీసుకుపోయి తమ అధినేతతో మాట్లాడించారు.ఆ నటుడు తమకు ప్రచారం చేస్తే ఆయన కులానికి సంబంధించిన వారితో పాటు అభిమానులు పెద్దఎత్తున తరలివస్తారని తదితర విషయాలు వివరించే ప్రయత్నం చేసినట్టు కూడా ప్రచారం జరుగుతున్నది.

తమిళనాడులో అయితే ఏనాడో పరిస్థితులు మారిపోయాయి. సినిమానటులచుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. రాజకీయమే ప్రధాన వ్యాపకంగా జీవనం సాగించే రాజకీయ నాయకులు క్రమేపి కనుమరుగై పోతున్నారు.కోట్లాది రూపాయలు ఆర్జించిన నియోరిచ్ కుబేరులు ఆ ఆస్తులను కాపాడుకోనేందుకో, లేక తమ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించేందుకో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పార్టీలు కూడా వారికి రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నాయి.ఎన్నికల సమయంలో టిక్కెట్టు కేటాయింపులో వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు దాదాపు అన్నీ పార్టీలు అదే బాటలో పయనిస్తున్నాయి. మొన్న జరిగిన గుజరాత్ ఎన్నికల దగ్గర నుండి ఏ ఎన్నికలనైనా తీసుకోండి పోటీ చేసిన అభ్యర్థుల్లో ఎనభైశాతంపైగా కోటీశ్వర్లే. ఇప్పుడు ఇక సినిమా నటులు కూడా వచ్చి అగ్రస్థానాలు ఆక్రమిం చుకుంటుంటే ఒళ్లు ఇళ్లు మరచి రాత్రనక పగలనక పార్టీ కోసం పనిచేసిన తమ పరిస్థితి ఏమిటనేది కార్యకర్తల ఆవేదన.ఇక ప్రజాసేవ, పార్టీ సేవకంటే ఏదో రకంగా లక్ష్మీకటాక్షం పొందో, లేక సినిమా గ్లామర్ పెంచుకొనో, తద్వారా రాజకీయాల్లోకి వచ్చే రోజులు ఇంకెంతో దూరం లేవు.

జగ్గయ్య సినిమా గ్లామర్ ఉపయోగించుకొని రాజకీయ రంగంలోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని ఆయన పద్యరూపంలో తెనిగించారు. సాహితీ రంగంలో ఆయనకు ఉన్న ప్రావీణ్యతను విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నాయకులు కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యంతో టిక్కెట్టు కేటాయించారు. ఆయన రాజకీయ ప్రవేశం పట్ల కూడా ఆనాడు పెద్ద హంగామా జరగలేదు. అలాగే పదవీ కాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తన వారసుడిగా తన కుటుంబ సభ్యులను ఎవ్వరినీ ఆ ప్రాంత ప్రజలపై రుద్దేందుకు జగ్గయ్య ప్రయత్నించలేదు. అంతేకాదు తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో క్రేజ్ ఉన్న చిన్న చిన్న నటులను కూడా ఆకర్షించేందుకు ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయపార్టీలు ఉండటం దురదృష్టకరం. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగ ప్రవేశం చేయవచ్చు.అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోదవిజ్ఞానాలు విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదు.

ఒక్క మాట

చెరువుల్లో విస్తరిస్తున్న బాక్టీరియా

కె.అమర్



భాగ్యనగరంలోని చెరువులు తెల్లని నురగలు కక్కుతున్నాయి. ఇలా జరగడానికి బ్యాక్టీరియా విస్తరించడమే కారణమని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సిఐ) అధ్యయనంలో బయటపడింది. చాలా చెరువులలో ఫిలమెంటస్ బ్యాక్టీరియా కమ్ముకొంటోందని అధ్యయనం వివరించింది. ఇఎస్‌సిఐ ఇటీవలనే తన అధ్యయన నివేదికను తెలంగాణ కాలుష్యనియంత్రణ మండలికి సమర్పించింది. రుతుపవనాల సమయంలో నురగ మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని అందువల్ల దీన్ని నిరోధించడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కాలుష్యనియంత్రణ మండలికి ఇఎస్‌సిఐ సూచించింది. తక్షణం తగిన చర్యలు తీసుకోకుంటే హుస్సేన్ సాగర్, హిమాయత్‌సాగర్, వంటిసరస్సులకు ఈ బ్యాక్టీరియా విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించింది.హుస్సేన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లకు ఎగువన పెర్కి,పటేల్ చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల్లో నురగను నిరోధించలేకుంటే హుస్సేన్ సాగర్, హిమాయత్‌సాగర్‌ల్లోకి బ్యాక్టీరియా విస్తరిస్తుంది. చెరు వుల్లో నురగ విస్తరించడం ఎవరికీ క్షేమంకాదు. పర్యావరణం దెబ్బతినడమేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఆరోగ్యం దెబ్బతింటుంది. బెంగళూరులోని బెల్లందూర్, వర్థూర్ చెరువుల్లో బ్యాక్టీరియా నురగలపై ఇఎస్‌సిఐ ఇదే విధంగా కొన్నాళ్ల క్రితం అధ్యయనం చేసి అక్కడి పరిసరాల పర్యావ రణం, వాతావరణం మార్పులను విశ్లేషించింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నగరంలోని చెరువుల్లో విస్తరిస్తున్న బ్యాక్టీరియా నురగలు, దానివల్ల ఎదురయ్యే అనర్థాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించింది. నాచారం చెరువు, పటేల్ చెరువు, ఆర్‌కెపురం చెరువుల్లో బ్యాక్టీరియా ఉనికిపై ఇఎస్‌సిఐ అధ్యయనం చేసింది. నగరంలో దాదాపు అన్ని చెరువుల్లో ఆర్‌కెపురం, పటేల్ చెరువులు, దుర్గం చెరువు ఎస్‌టిపి కాలువల్లో ఫిలమెంటస్ బ్యాక్టీరియా విస్తరిం చడాన్ని గమనించింది. చెరువుల్లో ఒక్క శాతం వరకు ప్రామాణి కంగా ఉండాల్సినదానికి భిన్నంగా 2నుంచి5.9శాతం వరకు ఉన్నట్లు స్పష్టం చేసింది. డై,షాంపులు, డిటెర్జెంట్లు వినియోగించడం కూడా చెరువులు నురగ తేలడానికి కారణంగా టిఎస్ పిసిబి సభ్యకార్యదర్శి సత్యనారాయణరెడ్డి చెప్పారు. వట్టివేరు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను వెంటనే చెరువుల్లో ప్రవేశ పెట్టాలని ఇఎస్‌సిఐ సూచించింది. కోకోదూలాలను నీటిపై తేల్చడం, సోలార్ ఎయిరేటర్లను వినియోగించడం,కొబ్బరి పీచు చాపలను, వట్టివేరును నీటిపైన గట్లపైన పరచడం ద్వారా నురగను నివారించవచ్చున ని ఇఎస్‌సిఐ సూచించింది. నీటిలో విస్తరించిన నాచుమొక్కలను,తీగలను, గుర్రపుడెక్కలను తొలగించరాదని, ఇఎస్‌సిఐ ప్రత్యేకంగా సూచించడం గమనార్హం. నీటిలోని నైట్రేట్‌లను, ఫాస్ఫరేట్లను, భారీ లోహాలను, గ్రహించే శక్తి నీటి మొక్కలకు ఉందని అందుకనే వాటిని పూర్తిగా తొలగించరాదని ఇఎస్‌సిఐ సూచించింది.ఈ అధ్యయనానికి పెర్కిచెరువు, నాచారం చెరువు, నల్ల చెరువు,పటేల్‌చెరువు,ఇబ్రహింబాగ్ చెరువులను ఎంచుకున్నారు. ఇళ్ల నుంచివెలువడే షాంపులు,డిటెర్జెంట్లు వ్యర్థాలు,ఇతర వ్యర్థాల కారణంగా చెరువుల్లో నీరు నురగలా మారడం సాధా రణంగా జరిగేదేఅయినా బ్యాక్టీరియాను విస్తరింపచేయడానికి ఇంకాతీవ్రస్థాయిని చేరడానికి దోహదపడుతోంది. సిఒడి, బిఒడి, నైట్రేట్లు, ఫాస్ఫేట్లు అత్యధికస్థాయిలో ఉండడమేకాక నీటిలో ప్రాణవాయువు పూర్తిగా ఈ చెరువుల్లో శూన్యం కావడం కనిపించింది.

అనుత్పాదక సబ్సిడీలతో వ్యవస్థకు ముప్పు



శిరందాసు నాగార్జున
సీనియర్ జర్నలిస్టు

ఏ ప్రభుత్వమైనా అనుత్పా దక (ఉత్పత్తి ఏమీ జరగని) సబ్సిడీలు అధికంగా ఇవ్వడం మంచిదికాదు. ఆ రకమైన సబ్సిడీల వల్ల భవిష్యత్‌లో సామాజిక, ఆర్థిక వ్యవస్థలకు నష్టంకలుగుతుంది. రాష్ట్రంలోని పేద ప్రజలకు తిండి, గుడ్డ, గూడు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ఆబాధ్యత నిర్వర్తించడంలో భాగంగా ప్రజల సామాజిక, ఆర్థికపరిస్థితుల దృష్ట్యా,వివిధ పథకాల ద్వారా ఓటర్లను ఆకర్షించడానికి ఒకస్థాయి వరకు ఇటువంటి పథకాలను అనుమతించవచ్చు. సంక్షేమ పథకాల పేరిట స్థాయికి మించి అశాస్త్రీయంగా వస్తువులు, నగదుపంపిణీ చేయడం ప్రభుత్వ ఆర్థికస్థితిని దెబ్బతీయడమేకాక సమాజానికి చెడు సంకేతాలను అందిస్తుంది. ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టడంలో తమిళనాడు ముందుంటుంది. రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవడంతోపాటు పేదలకు ఉపాధి అవకాశాలు, వారి జీవ నం మెరుగుపడటం కోసం ఉత్పత్తితో కూడిన సబ్సిడీలు ఇవ్వడం అన్ని విధాల మంచిది. వారికి వివిధ రకాల పనులు కల్పించి వస్తు ఉత్పత్తిని పెంచడం ద్వారా ఆర్థిక వ్యవస్థపటిష్టపడటంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ఆ విధంగా చేస్తే వారికి పని లభిస్తుంది. శ్రమవిలువ తెలుస్తుంది. వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. ఈ రకమైన పథకాలు గతంలో అమలు చేశారు. ఇప్పుడూ అమలు చేస్తున్నారు. అటువంటి పథకాలనే విస్తృత స్థాయిలో మరిన్ని ప్రవేశపెట్టాలి గానీ ప్రజాకర్షణ, ఓట్లకోసం తక్కువ వయసుకే పెన్షన్ లాంటి హామీలు ఇవ్వడం మంచి పద్ధతి కాదు. తగిన కారణాలు చూపకుండా అందరినీ ఒకేగాటన కట్టివేసి ఏదో ఒక పేరుతో ప్రభుత్వం ప్రజలకు డబ్బు ఇవ్వడం అంటే వారికి సోమరితనం నేర్పినట్లే అవుతుంది. కష్టపడి పనిచేయడం ద్వారా డబ్బు సంపాదించాలనే తత్వం వారికి నేర్పాలి. ఉపాధికి అనేక మార్గాలు ఉన్నాయి. ఉపాధి కల్పించే అంశాలలో వారికి సంపాదన మార్గాలు చూపించడంలో ప్రభుత్వం సహాయపడాలే గానీ, వేలం వెర్రిగా, విచ్చల విడిగా సంక్షేమం పేరుతో అధికంగా పథకాలు, కార్యక్రమాలు చేపట్టడంవల్ల ప్రయోజనం ఉండదు. కొన్ని సందర్భాలలో వాటి పేర్లు అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా చెప్పలేనన్ని ప్రవేశ పెడుతుం టారు. ఉదాహరణకు చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహిం చండి.సబ్సిడీ ఇవ్వడం వంటి చర్యల వల్ల వాటి అమ్మకాలతోపాటు డిమాండ్ పెరుగుతుంది. ఆవిధంగా ఉత్పత్తి ప్రక్రియ జరగడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. చేనేత అంటే దానికి అనుబంధంగా 10-15రకాల వృత్తుల వారు ఉపాధి పొందే అవకా శంఉంది. పత్తి పంట ద్వారా వ్యవసాయదారులు, నూలు వడకడం, ఆసుతోడటం, పడుగులు వేయడం, రంగుల అద్దకం, కుంచెలు, లాకలు తయారు చేసేవారు, మగ్గాలు రాట్నాలు వంటివితయారు చేసే వడ్రంగులు, చివరకు వస్త్రాలఅమ్మకం ఇలా అనేకమందికి ఉపాధి దొరుకుతుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ రోడ్లు, అంగన్ వాడీ భవనాల వంటి వాటి నిర్మాణం,పాఠశాలలు, స్మశానాలు, చెరువులు, కాలువలు వంటి వాటి మరమ్మతులు చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా ఒకపక్క గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. మరో పక్క ఉపాధి లభిస్తోంది. గ్రామీణ చిన్నతరహా పరిశ్రమలతోపాటు బుట్టలకు, తట్టలకు చీపుర్లకు కొవ్వొత్తులకు, చాక్‌పీస్‌లకు సబ్సిడీ ఇచ్చినా అక్కడ ఉత్పత్తి ప్రక్రియ జరుగు తుంది. ఉపాధి లభిస్తుంది.

ప్రజాకర్షణ పేరుతో ఒకరికొకరు పోటీపడి ప్రజలకు డబ్బు ఇచ్చే పథకాలు ప్రవేశపెట్టడం ఎంతమాత్రం మంచిదికాదు. దానికి బదులు ఓ పలుగు, పార ఇవ్వండి. మట్టి తవ్వే పని చేసుకొని బతుకుతారు.గతంలో ఆదరణ పేరుతో కులవృత్తులు, చేతి వృత్తిపనులకు సంబంధించిన పరికరాలు ఇచ్చారు. ఇస్త్రీపెట్టె, బార్బర్ షాపు సామాగ్రి,సన్నాయి డోలు, చేపలు పట్టే వలలు, కొలిమి సామాను, కుండలు,బొమ్మలు తయారు చేసే సామాగ్రి లాంటివాటిని ఇచ్చారు. ఇప్పుడు సామాజిక పరిస్థితులలో మార్పులు వచ్చాయి. డ్రైక్లీనర్, బార్బర్, గాజులు, ఫ్యాన్సీ షాపులు, బ్యూటీ పార్లర్, హోట ళ్లు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి కుటీర పరిశ్రమలకు విస్తృత స్థాయిలో రుణాలు ఇవ్వవచ్చు. చేసే వ్యాపారం, ఉత్పత్తి ఆధారంగా రూ. 10వేల నుంచి లక్ష రూపాయల వరకు రుణాలు, సబ్సిడీలు ఇవ్వడం ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చు. ఆ ఇచ్చేరుణాలు ప్రచారార్భాటంగా కాకుండా ఆచరణలో సాధ్యమయ్యే విధంగా ఉండాలి. బ్యాంకుల ఇష్టానికి వదిలివేస్తే మంజూరు చేసినవాటిలో సగం కూడా ఇవ్వరు. కొన్ని బ్యాంకులు 30 శాతం కూడా ఇవ్వవు. అలా కాకుండా ప్రభుత్వమే హామీ ఉండి రుణాలు ఇప్పిస్తే ప్రయోజనం ఉంటుంది. బ్యాంకుల ద్వారా రుణాలు పొం దడానికి పేదలు పడే పాట్లు తగ్గించవలసిన అవసరం ఉంది. వృత్తుల పరమైనవాటికి అతి తక్కువ మొత్తంలో రుణాలు ఇవ్వడం ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించవచ్చు. భూస్వాములు, వ్యాపారవేత్తలు, అప్పులపాలైన పేద రైతులను ఒకే గాటన కట్టి రుణ మాఫీ చేయడం కూడా సరైన చర్య కాదు. ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వ (ప్రజల)ధనం అధికంగా వ్యయమై పేద రైతులతో పాటు ధనవంతులు కూడా లబ్ధిపొందుతారు.ఇటువంటి చర్యలు సమసమాజ నిర్మాణానికి విఘాతం కలిగిస్తాయి.ఇటువంటి పథకాలు ప్రవేశపెట్టేటప్పుడు పేదలకు, అట్టడుగువర్గాలకు మాత్రమే ప్రయోజనం కలిగే విధంగా విధివిధానాలు రూపొందించాలి.దానికంటే వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా చర్యలు తీసుకుంటే రైతులకు మేలు చేసినవారవుతారు. ఉదాహరణకు టమోటాలు ప్రస్తుతం కిలో రూ.3లకు రైతులు అమ్ముకోవలసి వస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేయడానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈరంగంలో పెట్టుబడులు ఆకర్షించడానికి అనేక రాయితీలు ఇస్తోంది. పేద విద్యార్థులు కూడా ఉన్న చదువులద్వారా ఉపాధి అవకాశాలు పొందాలన్న ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా గతంలో తిరిగే ధనవంతుల పిల్లలు కూడా లబ్ధిపొందారు. ఇటువంటి వాటికి అడ్డు కట్టవేయాలి. మన రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన 32కులాలలో యాచక వృత్తి చేసుకునేవారు ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వారి బతుకు దుర్భరంగా ఉంది.తమకు రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు అప్పు ఇప్పిస్తే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని బతుకుతామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలోనేవారు అధికారులను అడిగారు. ప్రభుత్వం రుణ మాఫీలను, ఉచితాలను తగ్గించాల్సిన అవసరం ఉంది.

రెవెన్యూ విభజనతో జోరుగా డిప్యూటీ కలెక్టర్ల పైరవీలు

ఇక జిల్లాస్థాయిలో కీలకపోస్టుల్లో నియామకం
డెప్యుటేషన్ల అధికార్లంతా ఇక మాతృశాఖలకే

అమరావతి, జనవరి3, (ప్రభాతవార్త) ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పునర్విభజన చట్టం అమల్లోకి వచ్చి మూడున్నర సంవత్సరాలైన ఉమ్మడి రాష్ట్రంల్లో పనిచేస్తున్న రాష్ట్రస్థాయి అధికారులకు డిప్యూటీ కలెక్టర్లు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల విభజన ఎట్టకేలకు మూడురోజుల క్రితం అమల్లోకి రావడం వారిలో పరపతి కలిగిన అధికారులు కీలకపోస్టింగ్ సంపాదనకు జోరుగా రాజకీయ పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఉమ్మడి రాష్ట్రంలో 536మంది రాష్ట్రస్థాయి అధికారులను విభజనలో ఆంధ్రప్రదేశ్‌కు 322మందిని కేటాయించారు. వీరందర్ని రాష్ట్రంలో సర్దుబాటు చేయాలంటే ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది.డిప్యూటీ కలెక్టర్లను జిల్లాస్థాయిలోనికి కీలకశాఖలో నియామకం చేయాలి.ప్రస్తుతం రా ష్ట్రంలో పలుశాఖల్లో వివిధ శాఖలనుంచి అర్హతలు ఉన్నా అర్హత లేకపోయినా ప్రభుత్వం నుంచి మినహాయింపు పొంది జిల్లాస్థాయి అధికారులుగా పనిచేస్తున్నారు.ప్రస్తుతం విభజనలో వచ్చిన అధికారులకు డిప్యుటేషన్లపై వచ్చిన అధికార్లను మాతృశాఖలకు పంపనున్నట్లు తెలిసింది.వారిలో చాలామంది కార్పొరేషన్లు, సొసైటీ,వివిధ శాఖలనుంచి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు తమ మాతృశాఖలకు వెళ్ళే జిల్లా స్థాయిలో చలామణి తిరిగి సాధారణ ఉద్యోగులుగా పనిచేయడానికి తమమాతృశాఖలకు వెళ్ళడానికి సుముఖంగా లేనట్లు తెలిసింది.ప్రస్తుతం 13జిల్లా ల్లో 50రెవెన్యూ డివిజన్లు ఉండగా వాటిలో తూర్పుగోదావరి జిల్లాలో ఏడు,విజయనగరం జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు ఉండగా మిగిలిన జిల్లాలో మూడు చొప్పున డివిజన్లు ఉన్నాయి. చిత్తూరు,విశాఖపట్నం,గుంటూరు,విజయ వాడ తదితర జిల్లాల్లో పెద్దపెద్ద రెవెన్యూ డివి జన్లలో అసిస్టెంట్ కలెక్టర్లుగా ఐఎఎస్ అధికారులను నియామకం చేయడం.మిగిలిన రెవెన్యూ డివిజన్లలో ఆర్డీవో క్యాడర్ కలిగిన డిప్యూటీ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియామకం చేస్తారు.ప్రస్తుతం రాష్ట్రంలోని 50రెవెన్యూ డివిజన్లలో ఆర్డీవో లున్నారు.ప్రస్తుతం రాష్ట్రానికి కేటాయించిన 322మంది అధికారులను జిల్లా కేంద్రంలోని డిఆర్‌డిఏ,డ్వామా,ఐసిడిఎస్,ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్సీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్లలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు లాంటి పోస్టుల్లో నియామకం చేసిన 100మందిలోపు అధికార్లను నియామకం చేయవచ్చును.మరో 30నుంచి 40మందిని వివిధ ప్రాజెక్టు నిర్వాసితుల నిమిత్తం భూసేకరణ అధికార్లుగా నియామకం చేయవచ్చు.మరో 15నుంచి 20 మంది వరకు జిల్లా రెవెన్యూ,స్పెషల్ కలెక్టర్లుగా సీనియర్ అధికార్లను నియామకం చేసినా వందమంది అధికారులు మిగిలిపోయే అవకాశం ఉంది.వారందరినీ ఏ పోస్టుల్లో నియామకం చేస్తా రో అంతుపట్టడం లేదు.అయితే దేవాదాయ శాఖ, రాష్ట్రస్థాయి కార్పొరేషన్లు,సొసైటీల్లో పోస్టులున్నా సంబంధిత పోస్టులకు డిప్యూటీ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పనిచేయడానికి సుముఖంగా లేరు..ఇక అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్న అధికార్లను బదిలీ చేయడానికి జిల్లా కలెక్టర్లు వారిని జిల్లా నుంచి సాగనంపడానికి ఇప్పటికే సీసీఎల్ఎ ,ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ,రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీలకు నివేదికలను పంపినట్లు తెలుస్తోంది.



శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్న ఏపిసిసి చీఫ్ రఘువీరారెడ్డి

జన్మభూమి పండుగ కాదు దండగ...

ఏపిసిసి చీఫ్ రఘువీరారెడ్డి

విజయవాడ, జనవరి5 ప్రభాతవార్త: రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న కనకదుర్గమ్మ దేవాలయంలో తాంత్రిక పూజలు ప్రభుత్వం పెద్దల ప్రమేయంతో జరిగాయని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి తెలియజేశారు. విజయవాడలోని ఏపిసిసి కార్యాలయంలో ఏపి యువజన కాంగ్రెస్ సంస్థాగత సభ్యత నమోదు ప్రక్రియను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతర నిర్వహించిన విలేకరుల సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూజన్మభూమి పండుగగా చేయాలని పిలుపు నిచ్చిన కార్యక్రమంలో పోలీసుల పహారాలో జరగడం విడ్డూరంగా ఉందన్నారు. గత నాలుగు జన్మభూమిల్లో ఇచ్చిన అర్జీలకు దిక్కులేదన్నారు. లక్షలాది అర్జీలు మూడున్న రేళ్ళుగా పేరుకుపోతున్నాయన్నారు. నేను ప్రాతిని ధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే లక్షా 20వేల మంది అర్జీ దారులున్నారన్నారు. రాష్ట్రంలో స్థలం లేనివాళ్లు చాలా మంది ఉన్నారని, మరుగుదొడ్లు కట్టుకోవడానికి స్థలం లేదంటే తెల్లరేషన్‌కార్డును లాగేసుకుంటున్నారని, కార్డు మీద బియ్యం మాత్రమే ఇస్తున్నారని, దానిని కూఆ లాగేసు కుంటున్నారన్నారు.

కిడ్నీ రాకెట్‌లో కాసుల గలగల

చేతులు మారిన లక్షల రూపాయలు

నరసరావుపేట, జనవరి 5 ప్రభాతవార్త : నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో వెలుగులోకి వచ్చిన కిడ్నీ రాకెట్ మొత్తం పెద్ద స్కామ్‌గా భావిస్తున్నారు. తాజాగా వెలుగులోకి వచ్చిన అంశాలు కొన్ని మాత్రమేనని, దీనికి సూత్రదారులు బయటకు రావాల్సిన అవసరం ఉందని చెప్తున్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి రెండు నెలల క్రితం కిడ్నీ మార్పిడికి సంబంధించి అనుమతి పత్రాలు లభించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం విషయం పొక్కి స్వయంగా తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంపై అనుమానాలు వస్తున్నాయి. పోలీస్ అధికారులు చెప్తున్న మాటలకు, చేస్తున్న ప్రకటనలపై సైతం విచారణ ఎటుపోతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దాదాపు కిడ్నీ రాకెట్‌లో తాజాగా వచ్చిన ఉదంతంతో పాటు గత ఐదారు నెలల కాలంలో మరికొన్ని జరిగి ఉంటాయని భావిస్తున్నారు. అదే విధంగా ఒక్కొక్క అనుమతి పత్రాన్ని రెవిన్యూ కార్యాలయం నుండి తీసుకునేందుకు భారీగానే ముడుపులు తీసుకున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. డబ్బు కోసం ఏం చేసేందుకైనా సిద్ధమయ్యే పరిస్థితి స్థానికంగా నెలకొందని చెప్తున్నారు.

లక్షల్లోనే భారీ స్కామ్...

కిడ్నీ రాకెట్ ఉదంతం ఆషామాషీగా జరుగుతున్న వ్యవహారం కాదని వెలుగుచూసిన కొన్ని అంశాలతోనే స్పష్టమౌతుంది. సక్రమంగా, సంపూర్ణంగా ఈ కేసును దర్యాప్తు చేస్తే గత కొంతకాలంగా నడుస్తున్న ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. కిడ్నీకి కావాల్సిన వారి నుండి పక్కాగా వైద్యశాల నిర్వాహకులు రూ.25 లక్షల నుండి రూ.30 లక్షలకు పైగానే వసూలు చేస్తున్నారు. దీనిలో కిడ్నీ దాతకు అందరూ ఆశ్చర్యపోయే విధంగా ఇచ్చేది కేవలం రూ.2లక్షల నుండి రూ.3లక్షల్లోపే ఉంటుంది. కిడ్నీ దాతను వైద్యశాల వరకు మాయమాటలతో తీసుకువచ్చే మధ్యవర్తులకు, బ్రోకర్లకు విధిలించే పైసలు రూ.లక్ష లోపే ఉంటా యి. ప్రభుత్వానికి సంబంధించి రెవిన్యూ, పోలీస్ శాఖ అధికారులు చూసిచూడనట్లు వ్యవహారిం చేందుకు సంబంధిత అనుమతిపత్రాలు జారీ చేసేం దుకు ఒక లకారం వరకు వ్యయం చేస్తున్నారు. ఇక మిగిలింది మొత్తం వ్యవహారాన్ని సూత్రదారులుగా ఉండి నడిపిస్తున్న వైద్యుల ఖాతాల్లోకి వెళ్లిపో తుంది. ఈ లెక్కన చూస్తే దాత నుండి వసూలు చేసే మొత్తంలో కేవలం రూ.5లక్షల నుండి 6 లక్షల వరకు మాత్రమే వైద్యశాల నిర్వాహకులకు ఖర్చవుతుంది. సుమారు రూ.20 లక్షలకు పైగానే ఒక్క కిడ్నీ మార్పిడికి లభిస్తుంది. ఇంత భారీగా సొమ్ములు లభిస్తుండటంతో నిబద్ధతతో ఉండే వైద్యులు సైతం ఇటువంటి వాటికి మొగ్గు చూపుతున్నారు. గడిచిన ఐదారు నెలల కాలంలో కనీసం నాలుగైదుకు పైగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరిగాయని, రూ.కోటికి పైగానే నిర్వాహకులకు ఆదాయం లభించిందని చెప్పుకుం టున్నారు. అయితే ప్రస్తుత తాజా సంఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు వైద్యశా లలో అసలు ఇటువంటివి చోటు చేసుకున్నాయా లేదా, జరిగివుంటే ఎన్ని శస్త్రచికిత్సలు జరిగా ఉంటాయి, ఇందుకు సహకరించిన వారు ఎవరో తేలాల్సి వుంది. అదే విధంగా పల్నాడు ప్రాంతంలోని మారుమూల పల్లెలను, తండాలను లక్ష్యంగా చేసుకొని బ్రోకర్లుగా వ్యవహరిస్తున్నావారు ఎంతమంది అనేది బయటకు రావాల్సి ఉంది.


కిడ్నీ అనుమతిపత్రాలు జారీ చేసిన నరసరావుపేట తహశీల్దార్ కార్యాలయం

సూత్రదారులు ఎవరు...

కిడ్నీల వ్యవహారం కలకలం రేగడంతో దీనిలో బయటకు వచ్చిన పాత్రదారులతో పాటు అసల సూత్రదారులు ఎవరనేది తేలాల్సి వుంది. గతం లోనూ పల్నాడు నుండి కిడ్నీలను సేకరించేందుకు కొందరు వ్యక్తులను ముంబాయ్, బెంగుళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు కొన్ని ముఠాలు తరలించాయి. ఆ ముఠాలు చేసే కార్యకలాపాలు అప్పట్లోనే మూలాలదాకా వెళ్ళి ఆట కట్టించి ఉంటే తిరిగి ఇటువంటి దందాలకు అవకాశం ఉండేదేకాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

.పల్నాడే అడ్డాగా భారీగా అక్రమాలు...

ఒకటి కాదు రెండు కాదు ఎన్నో అవినీతి కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పల్నాడు అడ్డాగా కొనసాగుతున్నాయి. మనుష లతో, వారి ప్రాణాలతో, జీవితాలతో చెలగాట మాడుతున్నారు. ఇటీవలనే నకిలీ మందుల తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇతర రాష్ట్రాల నుండి ప్రారంభమైన గొలుసు నరసరా వుపేట వరకు వచ్చింది. ప్రజల ఆరోగ్యాలతో పాటు వారి జీవితాలపైన తీవ్రమైన ప్రభావాన్ని నకిలీ మందులు చూపుతున్నాయి. అదే విధంగా రేషన్ మాఫియా భారీగా ఇక్కడ జరుగుతుంది. క్రికెట్ బెట్టింగ్‌కు మూలాలు సైతం ఇక్కడే బయట పడ్డాయి. దీంతో పాటు ఆహారంలో తీసుకునే నూనెలను కల్తీ చేయడం, మృత పశువుల కొవ్వు తో, ఎముకలతో ఆయిల్ తయారీ పెద్ద ఎత్తున జరుగుతూ ఇక్కడే పట్టుబడింది. చివరకు పసిపిల్లలు తాగే పాలను సైతం విషపూరితంగా తయారు చేసే భయంకర కేంద్రాలు ఇక్కడే వెలిశాయి.

జన్మభూమికి బొజ్జల డుమ్మా

అనారోగ్యమే కారణమంటున్న కుటుంబసభ్యులు

తిరుపతి,జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి మంత్రి పదవి పోయిన తరువాత, తెలుగుదేశం పార్టీపై అసంతృప్తిని వీడలేదని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కొంత కాలంగా ఆయన ప్రజా కార్యక్రమాలు,పార్టీ కార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయన అనారోగ్యంతో ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఇటీవల ఆయన కాటరాక్ట్ ఆపరేషన్ చేసుకున్నట్లు కూడా చెబుతున్నారు. కారణాలు ఇవే అంటున్నా, నియోజకవర్గ ప్రజలు మాత్రం తన కుమారుడు సుధీర్ రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకుని వచ్చేందుకు ఆయన తనకు తానుగా ఇంటికే పరిమితమయినట్లు పేర్కొంటున్నారు. అయితే సుధీర్ రెడ్డి కూడా పార్టీ కార్యకలాపాల్లో ఆశించినంత స్థాయిలో పాల్గొనడం లేదు. దీంతో పార్టీపై ఆయన అలక వీడలేదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈనెల రెండవ తేదీ నుంచి జన్మభూమి కార్యక్రమం జరుగుతుండగా, సుధీర్ రెడ్డి గురువారం జరిగిన జన్మభూమిలో మాత్రమే పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, గోపాలకృష్ణారెడ్డికి మంత్రి పదవి నుంచి తొలగించిన తరువాత, ఆయనకు గౌరవమైన పదవి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయన కూడా తనకు తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) ట్రస్టు బోర్డు చైర్మెన్ పదవి వస్తుందని ఆశించినట్లు తెలుస్తోంది.

చంద్రబాబు పాలనకు చరమగీతం

వైఎస్సార్సీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రోజా

నెల్లూరురూరల్, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలో చంద్రబాబు పాలనకు చరమగీతం పాడాలని సినీ కథానాయిక, నగిరి శాసన సభ్యురాలు, వైకాపా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు రోజా పిలుపునిచ్చారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని పురమందిరంలో వైకాపా జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహి ంచిన యువజన సదస్సుకు ఆమె ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపి విజయం తధ్యమని జ్యోస్యం చెప్పారు. అధికార పార్టీ చేస్తున్న మోసాలు త్వరలో బయటపెడతామని హెచ్చరించారు. వ్యవసాయంమీద అవగాహన లేని మంత్రి సోమిరెడ్డి ఒక సోదిరెడ్డి అని అభివర్ణించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కలెక్షన్ కింగ్‌గా మంచి పేరు తెచ్చుకున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణకు డిపాజిట్టు రాకుండా ఓడించి నెల్లూరు నగరంలో ఎమ్మెల్యే అనిల్‌ను మళ్ళీ గెలిపించాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్రలో యువత జగన్‌వె ంటే ఉండాలన్నారు. జగన్ పాదయాత్రను ఎక్కడ పట్టినా యువతే విజయవంతం చేస్తోందన్నారు. బాబు వస్తే జాబు వస్తుందంటూ యువతను ముఖ్యమంత్రి నమ్మించి మొండిచేయి చూపారని విమర్శించారు. తండ్రి, కొడుకులు మాత్రమే జాబు తెచ్చుకున్నారని విమర్శించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రత్యేకహోదా వంటి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూడేళ్ళ అధికార పార్టీ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.

పోలవరం పనులకు మరో అడ్డంకి

మూడు యంత్రాలు సీజ్ చేసిన దీనా బ్యాంకు అధికారులు
ప్రధాన గుత్తేదారు ట్రాన్స్‌ట్రాయ్ బకాయిలు తీర్చని పర్యవసానం

ఏలూరుప్రోలవరం,జనవరి 05,ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న పోలవరం ప్రాజెక్టు పనులకు మరో అడ్డంకి ఏర్ప డింది. 2018 చివరి నాటికి పనులు పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీరు ఇస్తామని, 2019 నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం, అక్కడ కేంద్రం ప్రభుత్వం నుంచి వస్తున్న పెద్దలు ఊదరగొడుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన పోలవరానికి కేంద్రం నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే వేల కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ మేరకు కేంద్రం నుంచి నిధులు రాష్ట్రానికి రావలసి ఉంది. అయితే తాజాగా మరో వివాదం చెలరేగింది. పోలవరం ప్రాజెక్టు ప్రధాన గుత్తేదారు ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ దీనా బ్యాంకు నుంచి రుణం తీసుకుని తిరిగి చెల్లించకపోవడంతో వ్యవహారం కోర్టుకు వెళ్లింది. కోర్టు ఆదేశాల మేరకు దీనా బ్యాంకు అధికారులు ముగ్గురు శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా పోలవరం ప్రాజెక్టు ప్రదేశానికి వచ్చారు. ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించారు. మూడు యంత్రాలను సీజ్ చేసారు. ఫలితంగా పనులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించేందుకు వస్తున్నారు. ఈ తరుణంలో ఇలా జరగడం విశేషం. ప్రధాన గుత్తేదారు ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీకి చెందిన మిషన్లను బకాయి చెల్లించలేదని దీనా బ్యాంకు అధికారులు సీజ్ చేయడం ఈ ప్రాంతంలో కలకలం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా భావించి, ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అన్నీ అడ్డంకులే ఎదురవుతున్నాయి. దీనా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజరు పి.ప్రకాశరావు ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ప్రాజెక్టులో స్పిల్‌వే, స్పిల్ ఛానల్, డయాఫ్రం వాల్ పనులతో పాటు మొత్తం ప్రాజెక్టు ప్రాంతం అంతా తిరిగారు. డయాఫ్రం వాల్ వద్ద పని చేస్తున్న రెండు 700 హార్స్‌పవర్ కెపాసిటీ గల వాల్యూం మెకింగ్‌లను, స్పిల్ ఛానల్ దగ్గర గల కొండ ప్రాంతంలో పని చేస్తున్న 400 హార్స్‌పవర్ కెపాసిటీ గల మిషన్‌ను సీజ్ చేసారు. ఈ సందర్భంగా బ్యాంకు డిజియం ప్రకాశరావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో పని చేస్తున్న మూడు మిషన్లను సీజ్ చేసినట్లు స్పష్టం చేసారు. మిషన్‌లను సీజ్ చేసి తాళాలను బ్యాంకు అధికారులు వద్ద ఉంచుకున్నారు. సమాచారం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం ఆర్‌డిఓ మోహన్‌కుమార్, ఇరిగేషన్ ఇఇలు యం.వి. సుధాకర్, ఎస్.ఎ.హుస్సేన్‌లు సీజ్ చేసిన మిషన్ల వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో ఆర్డీఓ మాట్లాడుతూ ఇది జాతీయ ప్రాజెక్టు అని, ప్రభుత్వ అనుసంధానంలో ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. అందువల్ల మిషన్‌లు సీజ్ చేయడం సరి కాద న్నారు. సీజ్ చేయాలంటే కలెక్టర్ అనుమతులు తీసుకోవలసి ఉందని స్పష్టం చేసారు. దీనికి బ్యాంకు డిజియం మాట్లాడుతూ బ్యాంకుకు చెల్లించవలసిన రుణం విషయం నాలుగైదు సంవత్సరాలుగా కోర్టులో వ్యాజ్యం నడుస్తుందని, వివరించారు. అయినప్పటికీ కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లి వస్తామని, అప్పటివరకు మిషన్ల పని చేయకూడదని చెప్పి వెళ్లారు.


పోలవరం ప్రాజెక్టు ప్రదేశంలో శుక్రవారం ట్రాన్స్‌ట్రాయ్‌కు చెందిన యంత్రాన్ని సీజ్ చేసిన దీనా బ్యాంకు అధికారులు


శుక్రవారం పాలకొల్లులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మట్లాడుతూన్న మంత్రి లోకేష్

పశ్చిమలో తాగునీటి అవసరాలకు రూ.800కోటు

మంత్రి నారా లోకేష్ వెల్లడి

పాలకొల్లురూరల్, జనవరి 5, ప్రభాతవార్త: ఎపిలో ఇకపై ప్రతి గ్రామపంచాయితీకి టెన్‌స్టార్ రేటింగ్(10నక్షత్రాల గుర్తింపు) ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రపంచాయితీరాజ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పశ్చిమగోదా వరిజిల్లా పాలకొల్లు మండలం పాలకొల్లురూరల్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ దొడ్డా శేషారత్నం అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మావూరు సభలో మంత్రి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరై మాటా డారు. 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామానికి మొదటి నక్ష త్రం గుర్తింపు, పూర్తిగా ఇళ్లన్నిటికి విద్యుత్ కనెక్షన్‌లు ఉంటే రెండో నక్షత్రం, కుటుంబాలన్నిటికి గ్యాస్ కనెక్షన్‌లు ఉంటే మూడో నక్ష త్రం,తాగునీటి సౌకర్యంకు నాలుగు,చెత్త ప్రాంగణ సౌకర్యం ఉంటే ఐదు,రోడ్ల సౌకర్యం ఉంటే ఆరు,ఫైబర్‌నెట్ సౌకర్యం ఉంటే ఏడు, ప్రతికుటుంబం రూ.10వేలు సంపాదిస్తే ఎనిమిది,విద్యలో ముందంజలో ఉంటే తొమ్మిది, ఆరోగ్యం వసతులు ఉంటే పది నక్షత్రాల గుర్తింపు లభిస్తుందన్నారు. ఇలా గుర్తింపు పొందిన గ్రామాలకు ప్లాటినం, బంగారం, వెండి, ఇత్తడి బహుమానాలు కూడా ప్రకటించడం జరుగు తుందని తెలిపారు. వచ్చే జూన్,2018 నాటికి ఇంటింటికి కుళాయి నీరు అందించే విధంగా పశ్చిమగోదావరిజిల్లాలో తాగునీటి అవసరాలకు రూ.800కోట్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. పశ్చిమలో 2019నాటికి నూటికి నూరుశాతం సమస్యలన్నీ పరిష్కరించేలా కృషిచేస్తానని పశ్చిమలో కష్టపడి పనిచేసే ఎమ్మె ల్యేలు, అధికారులు ఉన్నారని అందువల్ల అనుకు న్న లక్ష్యాలు పూర్తిచేస్తారనే నమ్మకం తనకుంద న్నారు. రాబోయే కాలంలో వినూత్న పద్ధతిలో దోమలపై దండ యాత్ర పథకంలో భాగంగా 157 నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భూగర్భ మురుగు డ్రైన్లు నిరి ్మంచేందుకు కృషి చేస్తాన్నారు. రాబోయే కాలంలో 1000కిలో మీటర్ల సిమెంట్ రహదారులు 2019మార్చినాటికి పూర్తయ్యేలా నిధులును మం జూరు ఎకు బాధ్యత తీసుకుంటామన్నారు.

కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై
క్షేత్రస్థాయిలో పరిశీలించిన మెకాన్ ప్రతినిధులు

కడప, జనవరి 5 ప్రభాతవార్త: కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్ర గనుల శాఖ నియమించిన సలహా సంస్థ మెకాన్ ప్రతినిధులు శుక్రవారం కడపకు రావడం జరిగింది. జిల్లాలో ఉక్కు పరిశ్రమకు కావలసిన మౌలిక వసతులపై పరిశీలించారు. కడప కలెక్టరేట్‌లో మంత్రితో పాటు వివిధ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మెకాన్ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలోనే మైలవరం, కొప్పర్తి ప్రాంతాలతో పాటు అనంతపురం జిల్లాలోనే ఓబులాపురం మైనింగ్‌ను పరిశీలించినట్లు వారు తెలిపారు. ఉక్కు కర్మాగారానికి కావాలసిన నీటి వసతి, భూమి, కరెంట్, రవాణా సౌకర్యాలైన రైల్వే, జాతీయ రహదారులు, ఎయిర్‌ఫోర్ట్ ముడిసరుకులను వారు పరిశీలించినట్లు తెలుస్తోంది. గతంలో కేంద్ర బృంధం పంపిన ప్రతినిధుల నివేదికకు దీనికి ఎటువంటి సంబంధం లేదని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి లేఖ రావడం జరిగిందని వివరించారు. త్వరలో మా పరిశీలన సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. కడప నుంచి అమరావతికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమవుతామని వారు తెలిపారు. ఉక్కు కర్మాగారం జిల్లాలో ఏర్పాటుపై శుభవార్త వింటారని వారు సూచన ప్రాయంగా తెలిపారు.

అందరి నోటా ఒకేమాట:

పార్లమెంట్ సాక్షిగా రాష్ట్ర విభజన సందర్భంగా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి విభజన చట్టంలో పొందు పరిచిన ప్రభుత్వ రంగంలో భారీ ఉక్కుపరిశ్రమ స్థాపన ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నాలుగైదు సంవత్సరాలు కావస్తున్నా ఉక్కుఫ్యాక్టరీ స్థాపన జరగలేదు. కడప ప్రజల సంకల్పం ఉక్కుఫ్యాక్టరీ అన్నారు. నిత్య కరువుకాటకాలతో అల్లాడుతున్న కడప జిల్లాలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించడం ఎంతైనా అవసరం ఉందన్నారు. కర్మాగారంకు కావలసిన అన్ని వసతులు ఇక్కడ ఉన్నాయన్నారు. ఇటీవలె ఉక్కు శాఖా మంత్రిని ఢిల్లీలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుతో పాటు తెలుగుదేశం, బిజెపి పార్టీ చెందిన నాయకులు, మంత్రులు, ఎంపిలు కలిసి ఉక్కు కర్మాగారంపై చర్చించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. జనవరి మొదటి వారంలో మెకాన్ ప్రతినిధులను పరిశీలనకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వారు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం కేంద్రంకు పంపిన మెకాన్ ప్రతినిధులు రావడం జరిగింది. వారు జిల్లాల్లో వివిధ ప్రాంతాలకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలోనే మీకోసం హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, మంత్రిలతో పాటు బిజెపి, టిడిపి, వామపక్షాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు. అందరి నోటా ఒకే మాట అనే చందంగా జిల్లాలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏర్పాటు చేసిన సంతోషమేనని నేతలు తెలిపారు. కాలయాపన లేకుండా త ్వరితగతిన నివేదికను సమర్పించి తగు నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.

ఎన్టీఆర్ జలసిరి పథకంలో విద్యుత్ ఫలాలు రైతులకందించండి

సిఎండి హెచ్.వై. దొర ఆదేశం

విశాఖపట్నం(ప్రభాతవార్త): ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ జలసిరి పథకంలో భాగంగా సోలార్ పంపుసెట్లను రైతులకు అందిం చేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర అధికారులకు ఆదేశాలిచ్చారు. జలసిరి పథకంలో రైతులకు రాయి తీ పద్దతిలో సోలారు పంపుసెట్లను అందించే కార్య క్రమంపై ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్‌డిస్ట్రిబ్యూషన్ కంపెనీ,ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీల అధికారుల సమీక్షా సమావేశం ఇక్కడి కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ ఈ పథకంసోలార్ ప్రయోజనం గురించి రైతులకు వివరించి రాయితీ పథకాన్ని వారు సద్వినియోగం చేసుకునేలా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈస్టర్న్ పవర్ పరిధిలో ఇప్పటి వరకు సుమారు 4100 మంది రైతులుసోలారు పంపుసెట్లు కోసం నగదు చెల్లింపులు చేశారన్నారు. అయితే ఇంత వరకు 2721 పంపుసెట్లు అర్హులైన రైతుల కోసం అమర్చడం జరిగిందన్నారు. ఈ మాసాంతంలోగా మిగిలినవి పూర్తిచేయడానికి ప్రణాళికలను రూపొం దిస్తున్నామన్నారు. నెడ్‌క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు మాట్లాడుతూ రైతులకు ఎంతో ప్రయోజకరమైన ఈ పథకంపై మరింత అవగా హనను పెంపొందించాల్సి ఉందన్నారు.విద్యుత్ అధికారులు నెడ్‌క్యాప్ అధికారులు తగిన సమన్వయంతో వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేసేలా కృషిచెయ్యాలన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సైతం ఈ ఎన్టీఆర్ జలసిరి పథకాన్నిఅర్హులైన రైతులం దరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా సమీక్షా సమావేశాలను ఏర్పాటు చేసి తెలియజ ేస్తున్నారన్నారు. ఎస్పీడిసిఎల్ సిఎండి ఎం.ఎం. నాయక్ మాట్లాడుతూ ఛానల్ పార్టనర్స్, సప్లయర్స్ తమకు ఇచ్చిన గడువులో లక్ష్యాలను సాధించేందుకు తోడ్పడాలన్నారు. ఈ కార్య క్రమంలో రైతులకు అవసరమైన సహాయ సహకా లను విద్యుత్ అధికారులు అందించాలన్నారు.

డెప్యూటీ సి.ఎం కాన్వాయ్ జీపు మంటల్లో
ఆహుతి-తృటిలో తప్పించుకున్న సిబ్బంది

మాకవరపాలెం జనవరి 5 ప్రభాతవార్త : డిప్యూటీ సి.ఎం చినరాజప్ప కానా వ్యాయ్‌కు తృటిలో ప్రమా ధం తప్పింది. ఈమేరకు శుక్రవారం మండలంలోని కొండలఅగ్రహారం సమీపం నల్లమారమ్మ గుడి సమీపంలో జరిగిన ప్రమాధనంలో సెక్యూరీటి సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో జరుగుతున్న జన్మభూ మి-మాఊరు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న డిప్యూటి సి.ఎం చినరాజప్ప కాన్వాయ్ జీప్ ప్రమాదానికి గురైయ్యింది. సర్పానది సమీప నల్లమారమ్మ గుడి వద్దకు వచ్చిన కాన్వాయ్ నుంచి పొగలు రావడం గమనించిన స్థానికకులు కేకలు వేసారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే జీపు నుంచి దిగారు.

విభజన హామీలను వెంటనే నెరవేర్చండి

ప్రధాన్ని కలిసిన టిడిపి మంత్రులు-బిజెపి ఎంపీలు..

న్యూఢిల్లీ, జనవరి 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ ఎంపీలు శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిశారు. విభజన చట్టం హామీలు, పోల వరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు, ఇతర పెం డింగ్ అంశాలను ప్రధాని వద్ద ప్రాస్తవించారు. కష్టా ల్లో ఉన్న నవ్యాంధ్రను ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం కేంద్ర మంత్రి సుజనా చౌదరి మీడియాతో మాట్లాడారు. కాల పరిమితితో కూడిన రాష్ట్ర పెండింగ్ అంశాల పరిష్కారానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయాలని తా ము ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి విజ ్ఞప్తి చేశా మని ఆయన తెలిపారు. ఏపి విభజ న సమస్యల పరిష్కారానికి ప్రధాని సానుకూలంగా స్పందిం చారన్నారు. టిడిపి రాజ్యసభ ఎంపీలు సిఎం రమేష్, జెపి అధ్యక్షులు హరిబాబు, ఉన్నారు.

రూ.2971.09 కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి

- ఇప్పటికే రూ.1414.80 కోట్ల పనులకు టెండర్లు పూర్తి

- త్వరలో మరో 1556.29 కోట్లతో కొత్త ఎన్‌హెచ్ పనుల మంజూరు



హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ లేనంతగా జాతీయ రహదారులను (ఎన్‌హెచ్)ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే రూ.2971.09 కోట్లతో గతంలోని ఎన్‌హెచ్‌లను విస్తరించడం..కొత్త వాటికి ప్రతిపాదనలు పంపి..కేంద్ర ప్రభుత్వం నుంచి వాటిని మంజూరు చేయించుకోవటంలో ఆశాఖ ఉన్నతాధికారులు సఫలమయ్యారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాల్సిన ఈపనుల్లో అప్పటికే మంజూరైన రూ.1414.80 కోట్ల విలువైన ఎన్‌హెచ్‌ల పనులకు టెండర్లను పూర్తి చేశారు. ఇవికాకుండా మరో 1556.29 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు రూపొందించిన ఆర్‌అండ్‌బి (ఎన్‌హెచ్)ల విభాగం అధికారులు కేంద్రానికి పంపారు. త్వరలోనే వీటికి మంజూరు రావచ్చని అర్‌అండ్‌బి ఇఎన్‌సి గణపతిరెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో 26 జిల్లాల్లో కొత్త కలెక్టర్ కార్యాలయాలను నిర్మించేందుకు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. వీటిలో 18 కలెక్టర్ కార్యాలయాల నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్, వరంగల్ అర్బన్, రంగారెడ్డి (శంషాబాద్), సిద్దిపేట, భద్రాద్రి-కొత్తగూడెం, కామారెడ్డి, మెడ్చేల్, వికరాబాద్, జనగాం, యాధాద్రి-భువనగిరి, సిరిసిల్ల-రాజన్న, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వర్ధన్నపేట, జగిత్యాల, కొమరమ్ భీమ్ (అసిఫాబాద్)లలో కొత్త జిల్లా కార్యాలయాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని గణపతిరెడ్డి పేర్కొన్నారు. అలాగే మరో 8 జిల్లాల్లో ఇంకా భూసేకరణ పూర్తి కాలేదని..అది పూర్తయి తమ శాఖకు అప్పగిస్తే వెంటనే టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఇందులో నిర్మల్, మంచిర్యాల, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్, మెదక్, సూర్యాపేటల్లో ఇంకా భూసేకణ కాలేదన్నారు. ఇక రాష్ట్రంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు ఎమ్మెల్యేల కార్యాలయాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని గణపతిరెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాలను మినహాయించారని..ఇవిపోనూ రా ష్ట్రంలో మొత్తం 104 ఎమ్మెల్యేల నివాస, ఆఫీసు కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించగా. .ఇందులో ఇప్పటికే 15 పూర్తయ్యాయన్నారు. మరో 75 వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వీటిలో 14 భవనాలు ఈనెలఖరుకు, 9 ఫిబ్రవరి నాటికి, 24 మార్చి నాటికి, 8 ఏప్రిల్ నాటికి, 7 మే నాటికి, 4 జూన్ నాటికి, 1 జులై నాటికి, 8 ఆగస్టు నాటికి పూర్తి చేయాలని సంబంధిత అర్‌అండ్‌బి అధికారులకు లక్ష్యంగా నిర్ణయించామని అర్‌అండ్‌బి ఈఎన్‌సి గణపతిరెడ్డి వివరించారు.

సాయిలు వీఆర్‌ఏ కాదు

ఆయన మృతికి ఇసుక ట్రాక్టర్ కారణం కాదు: కామారెడ్డి కలెక్టర్, ఎస్‌పి

కామారెడ్డి, జనవరి 5,ప్రభాతవార్త: కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం కారేగావ్ గ్రామంలో గురువారం ఇటుక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా సాయిలు అనే వ్యక్తి మృతిచెందాడని కామారెడ్డి జిల్లాకలెక్టర్ సత్యనారాయణ, జిల్లాఎస్‌పి శ్వేతలు తెలిపారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సాయిలు మృతికి ఇసుకట్రాక్టర్ కారణం కాదని వారు వెల్లడించారు. శుక్రవారంఉదయం తాము గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులను, రైతులను విచారించిన తర్వాత ఈ నిర్ధారణకు వచ్చామని వారు వివరించారు. సాయిలు పత్రికలలో పేర్కొన్నట్లుగా వీఆర్‌ఏ కాదని వారు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఇటుక ట్రాక్టర్‌డ్రైవర్‌ను అరెస్టుచేశామని వారుతెలిపారు. ఆ గ్రామం సమీపంలోని కాకివాగులో ఇసుక క్వారీ లేదని కూడా వారు తెలిపారు. సాయిలు ప్రమాదంలో మృతిచెందడానికి ఇసుక మాఫియాకు సంబంధమే లేదని అసలు ఇసుకే లేనప్పుడు మాఫియా ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు. అయితే గ్రామస్తుల అనుమానాల దృష్ట్యా సాయిలు మృతికి దారితీసిన కారణాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.



శుక్రవారం కారేగావ్ గ్రామంలో విచారణ చేస్తున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీశ్వేత. ఇన్‌సెట్- మృతి చెందిన సాయిలు

నేరెళ్ల వరకు సాగనున్న పాదయాత్ర

- ❖ అనుమతితో సంబంధం లేకుండా యాత్ర నిర్వహణ
- ❖ స్పష్టం చేసిన వామపక్షాలు, ప్రజా సంఘాలు
- ❖ సిద్దిపేట నుంచి పాదయాత్ర ప్రారంభం

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: నేరెళ్ల ఘటనను రాజకీయ ఉద్యమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వామపక్షాలు, తెలంగాణ రాజకీయ జేఏసీ, పలు ప్రజా సంఘాలు వెల్లడించాయి. అందుకనుగుణంగానే ముందుకు సాగాలని ఆయా పార్టీల నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు నిర్ణయించారు. నేరేళ్ల ఘటనపై గతంలో రూపొం దించుకున్న కార్యాచరణ ప్రణాళికను ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే శనివారం సిద్ధిపేట నుంచి నేరేళ్ల వరకు పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనుమతితో సంబంధం లేకుండా ఈ పాదయాత్ర సాగుతుందని ఆయా పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు సికింద్రాబాద్ క్లాక్‌టవర్‌లోని అమరుల స్థూపం వద్ద నివాళ్లుర్పించి అక్కడ నుంచి నేరుగా సిద్ధిపేటకు చేరుకుంటారు. ఆ తర్వాత సిద్ధిపేట నుంచి నేరళ్ల వరకు పాదయాత్ర సాగుతుందని నేతలు వివరించారు. ఈ సందర్భంగా సీపీఐ ప్రధాన కార్యాలయం ముఖ్ధూంభవన్‌లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి మాట్లా డుతూ రాష్ట్రంలో ఇసుక మాఫియా ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కామారెడ్డిలో వీఆర్‌ఏ హత్యే ఇందుకు ప్రత్యక్ష నిదర్శమన్నారు. ఈ ఘటనలో రాష్ట్రంలోని రెవెన్యూ యంత్రాంగం ఆందోళనకు గురవుతుందని ఆవేదన వెలిబుచ్చారు. పాదయాత్రకోసం రాజన్న - సిరిసిల్ల జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులకు మూడు రోజుల కిందట లేఖలు ఇచ్చామన్నారు. కానీ ఇప్పటి వరకు పాదయాత్రకు అనుమతి లభించలేదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా చూస్తే చంపుతారాని మండి పడ్డారు. గతంలో ఇఅంటి ఘటనలు ఎప్పుడు జరగలేదని తెలిపారు. టీఆర్‌ఎస్ పాలనలో మాఫియాలు పేట్రేగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియా ఆగడాలకు బలైన వీఆర్‌ఏ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషి యా చెల్లించాలని చాడ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇసుక హత్యలు పెరుగుతుండడంతో దీనికో సమగ్రమైన పాలసీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం అఖిలపక్షంతో సమావేశాన్ని ఏ ర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇసుక వల్ల చాలా లాభాలు వస్తున్నాయని చెప్తున్నా ఆ శాఖ మంత్రి కేటీ.రామరావు ఇసుక హత్యలను మాత్రం చెప్పకపోవడం విచారకరమన్నారు. లాభాలను పక్కనపెడితే హత్యలు ఎప్పుడూ జరగలేదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇసుక రవాణా దందాగా మారిందని ఆరోపించారు. ఈ దందాను నిర్వహిస్తున్న వారు అట్టడుగు వర్గాల వారిని అణచివేతకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నేరేళ్ల ఘటనలో దళితులపై దాడులు జరగడం దారుణమన్నారు. కేం ద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయ కత్వంలోని ఏన్డీయే అధికారాన్ని చేపట్టిన తర్వాత ఈ తరహా దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సైతం సమర్థిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం తీసుకునే అన్ని అంశాలను సమర్థించే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కూడా ఆయా వ ర్గాలపై దాడులు మరింత విపరీతంగా సాగుతున్నాయని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే హక్కులను కూడా పాలకులు కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. శాంతి యుత ఆందోళనల నిర్వహణకు అనుమతుల కోసం కోర్టులకెళ్ళాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు. ప్రశ్నించే వారి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మందకృష్ణ అరెస్టే ఇందుకు ప్రత్యక్ష నిదర్శమన్నారు. అణచివేత దోరణులకు స్వస్తి చెప్పేందుకు సమైక్య ఉ ద్యమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులురాలు రమాదేవి, ఆర్‌ఎస్‌పీ నాయకులు జానకిరాములు, టీ జేఏసీ ప్రతినిధి వెంకట్‌రెడ్డి మరింత మంది నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి లక్ష్మారెడ్డితో నూతన ముఖ్య కార్యదర్శి శాంతికుమారి భేటీ

అధ్యయన యాత్రలో గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు



మంత్రి లక్ష్మరెడ్డితో భేటీ అయిన ముఖ్య కార్యదర్శి శాంతికుమారి

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డిని ఆ శాఖ నూతన ముఖ్యకార్యదర్శి శాంతికుమారి శుక్రవారం కలిశారు. కొత్తగా పదవీ బాధ్యతలు తీసుకున్న ఆమె సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో కొద్దిసేపు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖలో అమలవుతున్న తాజా పథకాలు, కార్యక్రమాలు, వాటి ప్రాధాన్యతలను మంత్రి లక్ష్మారెడ్డి ఆమెకు వివరించారు.

అభద్రతా భావంలో బడుగు, బలహీన వర్గాలు: బివి.విజయలక్ష్మి


హైదరాబాద్, జనవరి, 5, ప్రభాతవార్త: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఏన్డీయే ప్రభుత్వంలో దేశంలోని బడుగు, బలహీన, మైనార్టీలపై దాడులు పెచ్చుమీరుతున్నాయని ఎఐటీయుసీ బీవీ.విజయలక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా వర్గాల వారంతా అభద్రతా గురవుతున్నారని మండిపడ్డారు. ఎఐటీయుసీ రాష్ట్ర కార్యాలయంలో సత్యనారాయణరెడ్డి భవన్‌లో రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా హాజరైన విజయలక్ష్మి మాట్లాడుతూ సనాతన ధర్మాలు, ఆచార వ్యవహారాల ముసుగులో మోడీ ప్రభుత్వం ఈ దాడులను కొనసాగిస్తోందని ఆరోపించారు. దేశంలో కార్మికుల పరిస్థితి రోజు రోజుకు మరింత దిగజారుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కనీస వేతనాలు అమలు చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తోందన్నారు.కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలు చేపడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తు ఒదన్నారు. ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాం కు, బీఎస్‌ఎన్‌ఎల్, రక్షణ, రైల్వే లాంటి సంస్థలను ఎఫ్‌డీఐలను తీసుకురావడం. జాతీయ కనీస వేతన విధానాన్ని అమలు చేయకపోవడం, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక బాధ్యత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ స్కీం లలో పనిచేసే వర్కర్లకు కనీస వేతనం 18వేలు, పెన్షన్‌ను మూడు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు మాట్లాడుతూ సమావేశంలో నివేదికను సమ ర్పించారు. ఆనంతనంర ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను కొనసాగిస్తోందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కనీసం ధర్నాలు, ప్రదర్శనలు, మీటింగులకు కూడా అనుమతి లేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాల జీవో కాల పరిమితి ముగిసినప్పటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవోలను సవరించి విడుదల చేయడం లేదన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరముందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చే ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని ఉపయోగపడే విధంగా రోడ్ ట్రాన్స్ పోర్టు సేఫ్టీ బిల్లు 2017ను తీసుకురావడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని. రాష్ట్రంలో మూసివేసిన సిరిపూర్ పేపర్‌మిల్లు, నిజాం షుగర్స్, బిల్టుతో పాటు మధ్య, చి న్న తరహా పరిశ్రమలను ఆదుకోవాలన్నారు. ఇందుకోసం ఎఐటీయుసీ పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే అన్ని జిల్లాల సమావేశాలను జరిపాలని నిర్ణయించారు. జనవరి 17న స్కీం వర్క ర్లకు దేశవ్యాప్తంగా సమ్మెను చేపడుతున్నట్లు చెప్పారు. జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజీల్ ఉత్పత్తులను తీసుకొచ్చి పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో పలువురు ఎఐటీయుసీ రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి

అవకాశాలు కల్పించేలా న్యాక్‌ను తీరిదిద్దాలి

జిల్లాకో న్యాక్‌ను ఏర్పాటు చేయాలి

ఇప్పటివరకు 7959 మందికి శిక్షణనిచ్చింది: మంత్రి తుమ్మల



శుక్రవారం సచివాలయంలో న్యాక్ అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏజెన్సీగా న్యాక్‌ను తీర్చిదిద్దాలని అర్‌అండ్‌బి శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రైవేటు సంస్థలను పిలిచి సమన్యాయం బాధ్యతలకే పరిమితం కాకుండా నేరుగా నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ తీసుకున్న వారికి దేశ, విదేశాల్లో ఉద్యోగాల కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన నిర్దేశించారు. సచివాలయంలో తన చాంబర్‌లో న్యాక్‌పై మంత్రి ఆశాఖ అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఈసందర్భంగా తుమ్మల మాట్లాడుతూ న్యాక్‌లో శిక్షణ తీసుకున్న వారంటే ఆరంగంలో అత్యుత్తమంగా రాణిస్తారని ఉద్యోగాలిచ్చే సంస్థలు భావించాలన్నారు. అంటే సెంటర్ ఆఫ్ ఎక్సలెంస్ సంస్థగా పెరుగాంచిన సూచించారు. జిల్లాలో ఉన్న న్యాక్ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎన్‌ఏసి యొక్క పనితీరు అద్భుతంగా ఉండి, 2017-18 సంవత్సరానికి జాతీయ నిర్మాణ సంస్థ (న్యాక్) 7959 మందిని ఇప్పటివరకు శిక్షణనిచ్చిందన్నారు. ఈఏడాదిలో కార్యకలాపాలను విస్తరించడానికి కొత్త కార్యకలాపాలను ప్రవేశపెట్టిందన్నారు. న్యాక్ ఔట్‌సోర్సింగ్ ఆధారంగా జిహెచ్‌ఎంసిలో సైట్‌ఇంజినీర్లుగా పనిచేయడానికి 350 సివిల్ ఇంజినీర్స్ యొక్క పారదర్శక పద్ధతిలో ఎంపిక, నియామకం జరిగిందన్నారు. ప్రాతిపాదిత 15 అంతస్తుల దిగ్గజ భవనం కోసం అర్కిటెక్చర్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను న్యాక్ అందిస్తుందని తుమ్మల పేర్కొన్నారు. దిగువ ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ టవర్స్ ప్రణాళికలు ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ఆమోదం కోసం సమర్పించామన్నారు. శిక్షణల నాణ్యతను మెరుగుపర్చడానికి న్యాక్ అనేక నిపుణుల సంస్థలు, శిక్షణా అభివృద్ధికి ప్రఖ్యాత ప్రైవేటు రంగ సంస్థలతో ఎంఓయూ కుదర్చుకుందని ఆయన తెలిపారు. న్యాక్ గతేడాది సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించే హైదరాబాద్‌లో గల ప్రముఖ కన్సల్టెన్సీ స్మార్ట్ ఇంస్పెస్‌తో ఎంఓయూ కుదుర్చుకుందని నాగేశ్వరరావు వెల్లడించారు. ఈసమావేశంలో న్యాక్ ఛైర్మనైనా మంత్రితోపాటు వైస్ ఛైర్మన్-చీఫ్ సెక్రెటరీ ఎస్‌పి సింగ్, అర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ, న్యాక్ డైరెక్టర్ కె. బిక్షపతి, అర్‌అర్‌బి చీఫ్ ఇంజనీర్ లింగయ్య, ఇరిగేషన్ ఈఎన్‌సి సుగుణాకర్‌రావు, బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్, న్యాక్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



శుక్రవారం హైదరాబాద్‌లో రిజర్వాయర్‌ను ప్రారంభించిన అనంతరం సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో నగర మేయర్ రామ్మోహన్, ఎమ్మెల్యే కృష్ణయ్య తదితరులు

దేశంలోనే నం.1 తెలంగాణ

- గల్లీ ప్రజలదే అంతిమతీర్పు, అభివృద్ధి చేస్తే గెలిపిస్తారు..లేదంటే ఓడిస్తారు..

- దారిన పోయే దానయ్యలకు సమాధానం చెప్పం: మంత్రి కెటిఆర్

హైదరాబాద్ (మన్సూరాబాద్), జనవరి 5, ప్రభాతవార్త: తమకు అధినాయకత్వం ఢిల్లీలో లేదని, గల్లీలో ఉన్న ప్రజలకే తాము జవాబుదారులం తప్పితే దారిలో పోయో దానయ్యలకు తాము సమాధనం చెప్పాల్సిన అవసరం లేదని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో బాగంగా నగరంలో రూ. 2000 వేల కోట్ల నిధులతో నిర్మించిన మంచినీటి రిజర్వాయర్ల ప్రారంభోత్సవంలో భాగంగా ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ సాహెబ్‌నగర్‌లోని హైద్రాబాద్ వాటర్ వర్క్స్ స్థలంలో నూతనంగా నిర్మించిన రిజర్వాయర్లను శుక్రవారం నగరమేయర్ బొంతు రామోహన్, జిల్లా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ఆర్,కృష్ణయ్య, తీగల కృష్ణారెడ్డిలతో కలిసి మంత్రి కేటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో నగరంలో వేసవి కాలం సమీపిస్తున్నకొద్ది ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం వద్ద పెద్దఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో దర్నాలు నిర్వహించేవారని, ఆనాటి ప్రభుత్వాలు ఆ సమయంలో అసెంబ్లీ నిర్వహించాలన్న భయపడే దుస్థితి ఉండేదన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ పక్కా వ్యూహంతో ముందుకు వెళుతూ ఓ ప్రక్క విద్యుత్ సమస్యలు అధిగమించి మరో ప్రక్క నగరజీవులకు మంచినీటి సమస్యను తీర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆనాడు పలువురు ముఖ్యమంత్రులు తెలంగాణ వస్తే కరెంటు రాదని, అభివృద్ధి జరగదని పదే పదే చెప్పారని,కానీ నేడు దానికి భిన్నంగా దేశంలోనే వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చి రైతన్నలకు దన్నుగా నిలబడి అందరికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని,దానికి కారణం కేవలం సిఎం కేసిఆర్ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఇలాకాగా గుర్తింపు ఉండి అన్ని రంగాలలో నెంబర్‌వన్‌గా ఉన్న గుజరాత్ రాష్ట్రాన్ని సైతం వెనక్కి నెట్టి అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా సాగుతూ నెంబర్‌వన్ రాష్ట్రంగా గుర్తింపు తెచ్చుకున్నది తెలంగాణ అని పేర్కొన్నారు. జిహెచ్ ఎంసిలో విలీనమైన శివారు మున్సిపాలిటీలలో ఉన్న ప్రతి ఇంటికి నీరు అందించాలనే లక్ష్యంతో సుమారు రూ. 2 వేల కోట్లు నిధులు వెచ్చించి అనుకున్న సమయంలోపే రిజర్వాయర్లు పనులు పూర్తిచేసినందుకు కృషి చేసిన జలమండలి ఎండి దానకిశోర్‌తో పాటు ఇతర ఉద్యోగులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అదేవిదంగా నగరంలో విద్యుత్ సమస్యలను అధిగమించామని అందుకు చిన్నతరహా, మద్యతరహా పరిశ్రమలు, నగర ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటూ అధిక రాబడి సంపాదించుకుంటున్నారన్నారు. అదేవిదంగా ఇంటింటికి నీరు కూడ పూర్తవుతుందని, రాబోయో రోజుల్లో ఔటర్ రింగ్‌రోడ్ చుట్టు ఉన్న గ్రామాలను సైతం విలీనం చేసి ప్రతి గ్రామానికి మంచినీరు అందిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఎల్‌బినగర నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ల సమస్యను ఈనెల 12 లోపు కాలనీవాసులు, కార్పొరేటర్లతో కలిసి ఉపముఖ్యమంత్రి మహ్మద్ అలీతో సమావేశం అయి ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఎల్‌బినగర్‌లో రోడ్ల సమస్య, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, అందుకే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్ బ్రిడ్జ్‌లు నిర్మిస్తున్నామని ఈ ఏడాది జూన్ వరకు అవి అందుబాటులో కి వస్తే కొంతమేర ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. రాబోయో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లోపు మియాపూర్ నుండి ఎల్‌బినగర్ వరకు మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులు మొదలుపెడుతామని ఆయన ఎల్‌బినగర్ ప్రజలకు హామి ఇచ్చారు.ఎల్‌బినగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్లు సైతం నిర్మాణంలో ఉన్నాయని అందరికి దశలవారిగా ఇళ్లు కేటాయిస్తామన్నారు. అభివృద్ది అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని, కొద్దిగా ఓపిక, వెంటపడి పనిచేయించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. దశలవారిగా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.

గల్లీ ప్రజలదే అంతిమతీర్పు..

వారికే మేము జవాబుదారులం..

ఎన్నికలలో చేసిన ప్రతి వాగ్దానం గుర్తుందని దశలవారిగా వాటిని పరిష్కరిస్తామన్నారు. తాము చేసిన పనులు మంచివి అయితే ప్రజలు గెలిపిస్తారని, లేకుంటే ఓడగొడుతారని పేర్కొన్నారు. తమకు నాయకత్వం ఢిల్లీలో లేదని, గల్లీ ప్రజలకు మాత్రమే తాము జవాబుదారులమన్నారు. ప్రజలు తలుచుకుంటే హెమాహెమీలు ఎన్నికల్లో ఓటమి పాలైనారని తమ పాలనకు ప్రజలే అంతిమతీర్పు చెపుతారన్నారు. విద్యుత్, మంచినీటి వసతి వంటి ఎన్నో అభివృద్ధి పనులతో శరవేగంగా తెలంగాణ సిఎం కేసిఆర్ సారథ్యంలో ముందుకు పోతుంటే పనికిమాలిన చేష్టాలతో అభివృద్దిని చూసి ఓర్వలేని ఈ కాంగ్రెస్ ప్రతిపక్షం దేశంలో ఎక్కడా లేదని దుయ్యబట్టారు. తాము దారిన పోయో దానయ్యలకు సమాధానం చెప్పలేమని చురకలింటించారు. దేశంలోనే వ్యవసాయం కోసం 24 గంటల విద్యుత్ ఇస్తున్న కేసిఆర్ ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిలో కలిసిరావాలి కానీ కడుపుమంటతో అడ్డుపడడం భావ్యం కాదన్నారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే ఆర్,కృష్ణయ్య తమ పార్టీ వ్యక్తి కానప్పటికి అభివృద్ధిలో సహకరిస్తూ ఎల్‌బినగర్‌ను ముందుకు తీసుకవెళుతున్నారని, వారి లాంటి వ్యక్తి సైతం సిఎం కేసిఆర్‌ను అనితర సాధ్యుడు అని మెచ్చుకోవడం గొప్ప కితాబు అన్నారు.

రామనర్సింహగౌడ్‌లాంటి

ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

ఉద్యమానికి ఊపిరిపోసి మలి దశ ఉద్యమకారులను ఎంతోమందిని తయారుచేసిన గడ్డ ఎల్‌బినగర్ అని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన శ్రీకాంత్‌చారి ఆత్మ బలిదానాన్ని తాము ఎప్పటికి గుర్తుపెట్టుకుంటామన్నారు. ఈ గడ్డపై నుండి ఎంతోమంది ఉద్యమకారులు వచ్చారని అందులో రాంనర్సింహగౌడ్, జహీర్‌ఖాన్ వంటి ఉద్యమ కారులకు త్వరలోనే న్యాయం చేస్తామన్నారు. ఎల్‌బినగర్ రుణం తీర్చుకోలేనిదని, ఈ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకత ఉందని మంత్రి కేటిఆర్ కొనియాడారు. అనంతరం మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు శివారు ప్రాంతాలు కూడ శరవేగంగా అభివృద్ధి జరుగు తుందని ప్రతి ఒక్కరికిమంచినీటి వసతి కల్పించి తీరుతామన్నారు. కాగా కేటిఆర్ ప్రసంగం ముగించుకుని వెళ్తున్న సమయంలో వాటర్‌వర్క్స్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమకు న్యాయం చేయాలని, తమ జీతం పెంచాలని కోరుతూ ప్లెకార్డులు ప్రదర్శించి మంత్రి కాన్వాయ్‌కు అడ్డు తగిలారు. దీంతో పోలీసులు వారికి అడ్డుపడి ప్రక్కకు తీసుకవెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్, ఎంబిసి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, గడ్డిఅన్నారం ఛైర్మన్ పుటం పురుశోత్తం రావు, కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్, సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, పద్మానాయక్, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, సామతిరుమల్‌రెడ్డి, సామ రమణారెడ్డి, ఎల్‌బినగర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీలు ముద్దగౌని రామోహన్‌గౌడ్, కొత్త మనోహర్‌రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్, కాంగ్రెస్‌నేతల వాగ్వాదంపై రాజ్ భవన్ వర్గాల వివరణ

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదంపై రాజ్‌భవన్ వర్గాలు వివరణ ఇచ్చాయి. కాంగ్రెస్ నేతలతో సుహృద్భావ వాతా వరణంలో సమావేశం జరిగిందని వెల్లడించాయి. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలిస్తామని గవర్నర్ నరసింహన్ హామీ ఇచ్చారని చెప్పాయి. రాజ్‌భవన్ తన గౌరవాన్ని కాపాడుకుంటూనే హుందాగా వ్యవహరిస్తుందని పేర్కొన్నాయి. ఇరు రాష్ట్రాల ప్రజల సంక్షేమాన్ని గవర్నర్ కాంక్షిస్తున్నాయని రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.

శిక్షణ తరగతులతో మంత్రులుగా ఎదిగారు..మీరు ఎదగాలి..!

విజయవంతంగా ముగిసిన టిడిపి మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు: ఎల్.రమణ

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: ఆనాడు టిడిపి ప్రారంభించిన మొదటి శిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారు ఆనాడు మంత్రులుగా ఎలాగైతే ఎదిగారో అలాగే తెలంగాన రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రారంభమైన శుక్రకవారం ముగిసిన తాజా శిక్షణా తరగతుల్లో మొదటి బ్యాచ్‌లో పాల్గొన్న నాయకులు కూడా ఎదగాలని టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ ఆకాంక్షించారు. శుక్రవారం టిడిపి-టిఎస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌భవన్‌లో నాయకత్వ శిక్షణా తరగతుల్లో రెండోరోజు సోషల్ మీడియా పట్ల అవగాహన, టిఆర్‌ఎస్ హామీలు, వైఫల్యాలు, ఎస్సీ,ఎస్టీ, బిసి. మైనార్టీ వికలాంగుల సంక్షేమం రిజర్వేషన్లు మిథ్యేనా? జాతీయ రాజకీయాల్లో టిడిపి పాత్ర వంటి అంశాలపై సీనియర్ నాయకులు అవగాహన కల్పించారు. మొదటి బ్యాచ్ నాయకత్వ శిక్షణా తరగతలు ముగింపు సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రజలకు సేవా చేయాల్సిన శ్రేణులకు నిరంతరం విజయ పరిజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరముందని నమ్మిన ఎన్టీఆర్‌లో 1982లోనే శిక్షణా తరగతులను ప్రారంభించారని గుర్తు చేశారు. నాటి ఎన్టీఆర్ స్ఫూర్తితో మనపార్టీ జాతీయాధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో శిక్షణా తరగతులు తొలిసారి ప్రారంభించామన్నారు. సామాజిక న్యాయం కోసం పాటుపడిన పార్టీ టిడిపియన్నారు.

పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి మాట్లాడుతూ తెలంగాణలో టిడిపి లేదనేది అపోహ మాత్రమేనన్నారు. ప్రజల గుండెలోల టిడిపి ఉందన్నారు. హామీల అమల్లో టిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్గిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా టిడిపి ముందుండాలని. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈశిక్షణా తరగతుల అనంతరం రాష్ట్ర పర్యటనకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని, టిఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి, నాయకులు బక్కని నర్సింహులు, నన్నూరి నర్సిరెడ్డి, శోభారాణి, బుచ్చిలింగం, ఈగ మల్లేశం, డి. శ్రీశైలం, బిఎన్‌రెడ్డి, తాజుద్దీన్, బొట్ల శ్రీనివాస్, నాయకత్వ శిక్షణా తరగతుల నిర్వహణ కన్వీనర్ సిలివేరు కాశీనాథ్, ఆజ్మీరా రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మీ వారికి బాధ్యతలు తెలిసేలా చేయండి


డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

★ మేడమ్ నేను బి.కామ్ చదివాను. నాకు మా ఆయనతో చాలా సమస్యగా ఉంది. ఆయన ఒక సంవత్సరంలో 6నెలలు జాబ్ చేస్తే ఇంకొక ఆరు నెలలు ఖాళీగా ఉంటారు. ఎక్కడా అయిన ఎడ్జెస్ట్ అవట్లేదు. పెళ్లయిన 14సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఇలాగే చేస్తున్నారు. డ్రింకింగ్ హేబిట్ కూడా ఉంది. ప్రతి రెండురోజులకు ఒకసారి డ్రింక్ చేస్తారు. డ్రింక్ చేసినపుడు చాలా దురుసుగా మాట్లాడతాడు. వారి స్నేహితులెవరైనా డబ్బు అడిగితే మనీ తన దగ్గర లేకపోయినా వేరే వారి దగ్గర నుంచి ఎడ్జెస్ట్ చేసి ఇస్తారు. ఇలా ఎంతకాలం భరించమంటారు. మాకు ఒక బాబు కూడా ఉన్నాడు. నాకు మంచి సలహా ఇవ్వండి. మా ఆయనను ఎలా మార్చాలి.

- బిందు, నల్గొండ



మీ సమస్య చెప్పినదాన్ని బట్టి మీ భర్త బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిసింది. అందువల్ల, మీరు మీ కుటుంబబాధ్యతను మీరు తీసుకోవాల్సి వస్తుంది. మీరు చదువుకున్నారు కాబట్టి ఉద్యోగం చేసి మీ పిల్లవాడిని బాధ్యతగా పెంచి పెద్ద చేయవచ్చు. మీరు మీభర్త కోపంగా ఉన్నప్పుడు మీరు వెనక్కి తగ్గాలి. ఆయన కోపంగా ఉన్నప్పుడు మీరు కూడా కోపం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.

అందువల్ల మీరు ఆయన నిదానంగా, సమన్వయంగా ఉన్నప్పుడు మీ కుటుంబ సమస్యలను చర్చించి ఆయనకు అవగాహన చేయించుకోవాలి. అంతేకానీ ఆయన తీవ్ర కోపోద్రిక్తుడైనపుడు మీరు కూడా ఉద్రేకపడితే చాలా అనర్థాలు జరుగుతాయి. అందువల్ల ఈ విషయంలో మీరు జాగ్రత్తగా ఆలోచించి మంచి అవగాహనతో నిర్ణయాలు తీసుకోవాలి. ప్రేమానుబంధాలతో, కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవాలే తప్ప పోట్లాటలు, అపార్థాలతో కాదు.

మీ భర్తకు అప్పుల గురించి కూడా నిదానంగా తెలియచెయ్యండి. అప్పుల వల్ల ఎన్ని బాధలు పడాలో తెలియచెప్పండి. ఎప్పుడైనా అవతలి వ్యక్తిని ఆయన కోణం నుంచి అర్థం చేసుకోవాలి. అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయి. అర్థం చేసుకోలేక ఆవేదనపడితే సమస్యలు పెద్దవవుతాయి.

అందువల్ల ఈ విషయం మీరు ఆలోచించి, అవగాహన పెంచుకుని సరైన పరిష్కారమార్గం వెతుక్కోవాలి. మీరు వ్యతిరేక ఆలోచనలు మానుకోవాలి. సానుకూల దృక్పథంతో ఆశావహ ఆలోచనలతో సమస్యను పరిష్కరించుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. అప్పుడు మీకు అనేక మార్గాలు కన్పిస్తాయి. మీ భర్త కూడా మీకు సహకరిస్తారు. దీనికి కావలసిందల్లా మీపై మీకు విశ్వాసము, ధైర్యం, సానుకూల ఆలోచనలు మాత్రమే. మీరు తప్పక చక్కని జీవితాన్ని అనుభవించగలరు.

మనస్విని

★ కోపాన్ని ఎలా అధిగమించగలను?

మేడమ్ నా పెళ్లయి 8 సంవత్సరాలైంది. మాకు ఒక పాప. నా సంసారం ఏమీ బాగోలేదు. మా ఆయనకు ఎప్పుడు కోపం వస్తుందో నాకే తెలియదు. ఎక్కువ కోపం వస్తే నన్ను కొడతాడు కూడా. నాకు చాలా దిగులుగా ఉంది. వదిలేద్దామంటే నాకు మా అమ్మవాళ్ల ఆధారం కూడా లేదు. నేను ఒక చిన్న ఉద్యోగం చేస్తున్నాను. నాకు విడాకులు తీసుకోవాలని ఉంది. కానీ నాకు వేరే దిక్కు లేదు. ఏం చేయాలో తెలియటం లేదు. నన్ను కొట్టినప్పుడు మాత్రం నాకు పిచ్చి ఎక్కినట్లయి మంచానపడతాను. రెండు, మూడు రోజుల తర్వాత మరల మామూలుగా అవుతాను. నేను ఏం చేసి, జీవితాన్ని సరిదిద్దుకోగలను?

- పద్మావతి, నల్గొండ

మీరు చెప్పినదాన్ని బట్టి, మీరు తీవ్రమైన మానసిక వేదనతో ఉన్నారని తెలుస్తోంది. ముందుగా మీరు "క్రైసిస్" కౌన్సిలింగ్ తీసుకోవాలి. ఆ చికిత్స ద్వారా మీరు మరల మామూలు స్థితిలోనికి రాగలరు. కానీ అశ్రద్ధ చేయకూడదు. అశ్రద్ధ చేస్తే, మీరు శారీరక సమస్యలు కూడా వస్తాయి. ఆరోగ్యంగా ఉండాలంటే మీరు ముందుగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి. మీరు ముందుగా మీ భర్తతో అనుబంధాన్ని పెంచుకోవాలి.

ఆయనకు ఇష్టమైన పనులు చేసి మెప్పించాలి. ఆయనకు కోపం రాకుండా చూసుకోవాలి. ఆయనకు కోపం వచ్చే పనులు మీరు ఎప్పుడూ చేయకూడదు. ప్రేమ అనుబంధాల వల్ల మీ వివాహ జీవితం బావుంటుంది. అనివార్య పరిస్థితిలో మాత్రమే మీరు విడాకులు తీసుకోవాలి. ఏపనైనా వాటి పరిణామాలని బట్టి మంచో, చెడో తెలుస్తుంది.

మీ భర్తతో జీవితం నరకం అని మీకు అనిపిస్తే తప్పక విడిపోవచ్చు. కానీ విడిపోయే ముందు మీ పాప భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మీరు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలి. ధైర్యాన్ని తెచ్చుకోవాలి. మీకున్న వనరులను మీరు గుర్తించాలి. మీరు ప్రయత్న పూర్వకంగా, శ్రద్ధ వహించి మీరు సానుకూల ఆలోచనలతో, ఆశావహ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. ఎట్టిపరిస్థితిలోనూ, ఆత్మవిశ్వాసాన్ని పోగొట్టుకోకూడదు.

వ్యతిరేక ఆలోచనలను ప్రయత్న పూర్వకంగా పారద్రోలాలి. దీని పై మీరు కౌన్సిలింగ్ తీసుకోవచ్చు. ❐



క్యాబేజీ బోండా

కావలసినవి

క్యాబేజీ తరుగు-రెండు కప్పులు, బంగాళాదుంప-ఒకటి
పెసరపప్పు-అరకప్పు, మిర్చి-నాలుగు
ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు
కొబ్బరితురుము-రెండు చెంచాలు
గరంమసాలా-చెంచా, కరివేపాకు-నాలుగు రెబ్బలు
శనగపిండి-రెండు కప్పులు, వంటసోడా-చిటికెడు
వాము-అరచెంచా, నూనె-వేయించడానికి సరిపడినంత

తయారుచేసే విధానం

బంగాళాదుంపను కుక్కర్‌లో రెండు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక పొట్టుతీసి చేత్తో మెత్తగా మెదిపి పక్కన పెట్టుకోవాలి. పెసరపప్పును నానబెట్టి ఉంచాలి. తరువాత బాణలిలో నాలుగు చెంచాల నూనె వేసి కరివేపాకు, పచ్చిమిర్చి, కొబ్బరి తురుము, ఉప్పు, పసుపు వేయాలి. కొద్దిసేపటికి క్యాబేజీ తరుగు, పెసర పప్పు వేసి కలియతిప్పాలి. అందులో కాసిన్ని నీళ్లు పోసి మూతపెట్టాలి.

ఐదు నిమిషాలయ్యాక బంగాళాదుంప మిశ్రమం, కొత్తిమీర, గరంమసాలా వేసి పక్కన దించేయాలి. చల్లారాక ఉండలుగా చేసి పక్కన పెట్టుకోవాలి.

ఓ గిన్నెలో శనగపిండి తీసుకుని అందులో వంటసోడా, ఉప్పు, వాము చేర్చి బజ్జీలా పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె పోసి పొయ్యిమీద పెట్టాలి. వేడయ్యాక ముందు సిద్ధం చేసి పెట్టుకున్న ఉండల్ని శనగపిండిలో ముంచి వేయాలి. బంగారు వర్ణంలోకి వచ్చేవరకూ వేయించి తీస్తే క్యాబేజీ బోండా సిద్ధం. వీటిని టమాటసాస్‌తో తింటే బాగుంటాయి. ❐

సౌందర్య సాధనాలు

ఇంట్లో వాడే పండ్లు, కూరగాయలు అన్నీ సౌందర్యానికి సాధనాలే. అలా ఇంట్లో దొరికిన వాటితో ఫేస్‌ప్యాక్స్ వేసుకుని ఈ ఎండాకాలాన్ని చల్లగా ఆహ్వానించండి. మీ ముఖాన్ని మరింత అందంగా మెరిసేట్లు తయారుచేసుకోండి.

★ కప్పు పాలల్లో బియ్యంపిండి, బొప్పాయి గుజ్జు వేసి కలిపి ముఖానికి రాయాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. దీనివల్ల నల్లమచ్చలు మాయమవుతాయి.

★ క్యారెట్ తురుము, వేపాకులు చేర్చి మెత్తగా రుబ్బాలి. దీనికి శనగపిండి, రోజ్‌వాటర్ కలిపి ముఖానికి రాయాలి. ఇది చర్మానికి మంచి క్లెన్సర్‌లా పనిచేస్తుంది.



★ తాజా పాలకూరను మిక్సీ చేయాలి. ఈ పేస్ట్‌లో శనగపిండి, నిమ్మరసం, మీగడ కలిపి ముఖానికి మెడకూ ప్యాక్ వేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.

★ నిమ్మరసంలో కీరరసం, పసుపు కలిపి మెడ, మోచేతులకు రాయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే నలుపు క్రమక్రమంగా తగ్గుతుంది.

★ ప్రతిరోజు ముఖానికి క్యారెట్ రసం రాస్తే మచ్చలు పోతాయి.

★ పుచ్చకాయ రసం, కమలాపండు రసం, దోసకాయ గుజ్జు ఇలా వేటితోనైనా ముఖాన్ని మసాజ్ చేసుకోవచ్చు. అయితే జిడ్డుచర్మానికి పుల్లటిపండ్లు పొడిచర్మానికి తీయని పండ్లు వాడాలి.

★ బంతి, చేమంతి, గులాబీ వంటి పూలరెక్కలను మెత్తగా రుబ్బి ముఖానికి ప్యాక్ వేస్తే చర్మం నునుపుగా అవుతుంది.

అయితే చామంతి పూలల్లో కొన్ని రసాయనాలు ఘాటుగా ఉంటాయి. కాబట్టి ఈ పూలను టీనేజ్ దాటిన వాళ్లు మాత్రమే వాడాలి.

★ ఎర్ర గులాబీరేకులను పాలలో కలిపి పేస్ట్ చేసుకోవాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. దీంతో ఎండలో వాడిపోయిన చర్మం యధాస్థితికి వస్తుంది.

★ వేడికి చర్మం కమిలిపోయినట్లయితే వెన్నను నీటిలో కలిపి ముఖానికి రాస్తే ముఖం తేటుగా అవుతుంది.

★ పుదీనా రసాన్ని ప్రతిరోజు ముఖానికి, మెడకు రాయాలి. అరగంటల తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇది చర్మానికి చల్లదనాన్నిస్తుంది. ❐

గర్భిణులకు నిద్ర పట్టకుంటే...!

ఇంట్లో గర్భిణులు ఉన్నపుడు ఆ గృహస్థులు కొత్త ఇల్లు లేదా ఫ్లాట్స్ వంటి వాటిని కొనుగోలు చేయడం, కట్టడం వంటివి కూడదని వాస్తు నిపుణులు అంటున్నారు. గృహ నిర్మాణ పనులు చేపట్టినప్పుడు అక్కడ వాతావరణము దుమ్ము, ధూళి వంటి వాటివలన కాలుష్యమౌతుంది కనుక కచ్చితంగా గర్భిణులను, పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వాస్తుశాస్త్రం చెబుతోంది. శిశువు పుట్టిన తర్వాతే కట్టడాల నిర్మాణాలు, ఫ్లాట్స్ కొనడం వంటివి చేయాలని వాస్తునిపుణులు సలహా ఇస్తున్నారు. అలాగే నిద్రలేచిన వెంటనే గర్భిణులు పచ్చటి ప్రకృతి, జలపాతాలు వంటి దృశ్యపటాలను ప్రొద్దునే నిద్రలేస్తూనే చూడటం మంచిది. నిద్రలేచిన వెంటనే దేవుడు పటాల్ని చూడటం ద్వారా రోజంతా శుభదాయకంగా ఉంటుంది. గర్భిణులు ఉండే ఇళ్లలో గృహస్థలం దక్షిణం వైపున ఖాళీ స్థలాన్ని వదిలిపెట్టి ఉత్తరం వైపున ఇల్లు ఉండకుండా చూడాలి. ఇటువంటి స్థలం గర్భిణులనే కాకుండా స్త్రీలకు బాధలను కలిగిస్తాయని వాస్తు నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తు ప్రకారము దక్షిణమున విశాల ప్రదేశమున్నట్లయితే రాత్రులు యమకింకరులు తిరుగుతారని నమ్మకము. మరోవైపు గర్భవతికి ఆరుమాసములు నిండిన తర్వాత గృహారంభం, గృహ ప్రవేశం చేయకూడదని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. కొత్త వాతావరణము కడుపులో బిడ్డ మానసిక స్థితిపై ప్రభావము ఉంటుంది. దీంతో పాటు సముద్ర ప్రయాణము, భర్త దూరముగా వలస వెళ్లుట, గర్భవతి శ్రాద్ధాన్న భోజనం చేయుట వంటివి చేయకూడదు అని అంటారు.

ఇంకా గర్భిణులు భర్త పుణ్యతీర్థములు సేవించుట, శవమును మోయుట, శవము వెంట నడుచుట వంటివి చేయకూడదు. గర్భిణులైతే నదీస్నానము, శవం మీద దీపమెలిగించడం, రక్తాన్ని చూడటం, శ్మశాన దర్శనం చేయడం శిశువుకు మంచిది కాదు. అంటువ్యాధులు వచ్చే ప్రమాదం, బిడ్డ మానసిక పెరుగుదలపై ప్రభావము చూపుతాయి. అలాగే గర్భిణులు ఉండే ఇంటి నిర్మాణంలో మార్పులు, చేర్పులు చేయడం శ్రేయస్కరం కాదని జ్యోతిష్య నిపుణులు అంటున్నారు. ఆ సమయంలో గర్భిణులకు ప్రశాంతత కరువవుతుందనే వాదన ఉంది. గర్భిణులలో మానసిక ఒత్తిడి ప్రభావం అనుభవిస్తే ఆ ప్రభావం కడుపులోని బిడ్డపైనా పడుతుంది. దీనిపై వైద్యరంగం ఎప్పటినుంచో రకరకాల అధ్యయనాలు చేస్తోంది. తాజాగా వెల్లడైన అంశమేమంటే..గర్భం దాల్చిన తర్వాత తొలి మూడు మాసాల్లో తల్లి తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురయితే ఆమెకు పుట్టే బిడ్డకు రక్తహీనత, ముఖ్యంగా ఇనుము లోపం బారినపడే అవకాశాలు ఎక్కువ. దీనివల్ల బిడ్డ మానసిక, శారీరక ఎదుగుదల ప్రభావిత మవుతుందని ఇజ్రాయెల్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఇనుము బిడ్డ శారీరక అవయవాల ఎదుగుదలకు, ముఖ్యంగా మెదడు వికాసానికి చాలా కీలకం. తల్లుల్లో ఇనుము లోపం, మధుమేహం, గర్భం దాల్చిన తర్వాత పొగతాగటం వంటివి పిల్లల్లో ఇనుము లోపాన్ని పెంచుతాయి. అలాగే నెలలు నిండకముందే పుట్టిన బిడ్డల్లో కూడా ఇనుము లోపించే అవకాశాలు ఎక్కువ. వీటన్నింటికి తోడు గర్భిణి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనా కూడా పిల్లల్లో ఇనుము లోపం తలెత్తవచ్చని తాజా అధ్యయనంలో వెల్లడవటం ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ❐

గర్భిణులు కంటినిండా నిద్రపోవటం ఎంతో అవసరం. అయితే గర్భం ధరించినపుడు శరీరంలో జరిగే మార్పులు నిద్రలో కొన్ని సమస్యలు సృష్టిస్తుంటాయని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రాత్రిపూట హాయిగా నిద్రపోవటానికి వీలుంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అవేమిటంటే...

★ పగలు సాధ్యమైనంత ఎక్కువగా ద్రవాలు తీసుకోవాలి. అయితే రాత్రిపూట వాటిని పరిమితం చేయాలి. లేకపోతే ఎక్కువసార్లు మూత్రవిసర్జన నిద్రలేమికి దారితీస్తుంది.

★ కారం తక్కువగా ఉండే పదార్థాలు తినాలి. ఛాతీలో మంట పుట్టించే మసాలా ఆహారాన్ని మానెయ్యటమే మంచిది. ఛాతీలో మంట నిద్రరానివ్వదు.

★ పడుకునేటప్పుడు గర్భిణుల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన దిండ్లు వాడుకోవాలి.



22వ పాశురం

అంగణ్ మా జ్ఞాలత్త రశర్ అభిమాన
బంగమాయ్
వన్దు నిన్ పళ్ళక్కట్టి ట్కీళే
శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్
కింగిణివాయ్ చ్చెయ్‌త
తామరైప్పూప్పోలే
శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్
విళియావో తింగళు
మాదిత్తియను మెళున్దాఱ్పోల్
అంగణిరండుంగొ ణ్డెంగళ్ మేల్ నోక్కు తియేల్
ఎంగళ్‌మేల్ శాబమిళిన్దేలో రెమ్బావాయ్॥
ఇరవై రెండవ పాట



తిరుప్పావై

సర్వము తామని సర్వేషు తామని
అవని అంతయు తమ దన్న అహము చేత
విర్రవీగెడు రాజాధిరాజులంత
వచ్చిదూరిరి
సర్వలోకైకనాధ నీపాదపీటకింద
అల్లనల్లన
శశిసూర్యులవతరించినయట్లు
మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి
చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ
జలకమాడాలి మనమంత జగన్నాథ
జన్మజన్మాల మా పాపమంతరించ
మేమునోచిన మానోము పంటపండ.

భావం: సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖమువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్లమెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము.


సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగిపోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు !

ఫలం: అహంకారం నశిస్తుంది. ❐

బిపి మందులతో కేన్సరా?

కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్టుంది ఈ వ్యవహారం. ఒక వ్యాధిని తగ్గించుకోవడానికి వాడే మందులు మరో రోగాన్ని తెచ్చే ప్రమాదముందా...అంటే ఉందనే చెబుతున్నారు పరిశోధకులు. బ్లడ్‌ప్రెషర్‌ను తగ్గించుకోవడానికి మందులు వాడితే వాటివల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మనలో ఎక్కువమందికి బ్లడ్‌ప్రెషర్ ఉంటుంది. దీన్ని అదుపులో ఉంచుకోవడానికి మందులు వాడుతుంటాం. వీటిలో ఫెజర్ నార్వేస్క్ మందును వాడడం వల్ల కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మహిళలకు ఇది ఎక్కువగా బ్రెస్ట్ కేన్సర్ రూపంలో ఎటాక్ అయ్యే అవకాశం ఉందంటున్నారు.

ఈ వ్యాధి మహిళల్లోనే ఎక్కువగా కనిపించడానికి కారణాలను పరిశోధకులు విశ్లేషించారు. దీనికి కారణం బ్లడ్‌ప్రెషర్‌ను అదుపులో ఉంచడానికి వాడే మందులేనని ఈ విశ్లేషణలో తేలింది. ఈ మందును పదేళ్లకాలం కన్నా ఎక్కువ కాలం వాడే వారికి ఈ కేన్సర్ వచ్చే ప్రమాద ముందని జామా ఇంటర్నేషనల్ మెడిసిన్ మేగజైన్‌లో ప్రచురించారు.



ఈ అధ్యయనంలో 1960 మంది రొమ్ము కేన్సర్ ఉన్న మహిళలను, 891 మందికి రొమ్ము కేన్సర్ లేని మహిళలను చేర్చారు. వీరు ఎంతకాలంగా బ్లడ్‌ప్రెషర్ మందులను వాడుతున్నారో తెలుసుకున్నారు. వీరిచ్చిన వివరాల ప్రకారం పదేళ్లకు మించి కాల్షియం వాడుతున్న వారిలో రెండు రెట్లు రొమ్ము కేన్సర్ వచ్చినట్టుగా పరిశోధకులు గుర్తించారు. అయితే బ్లడ్ ప్రెషర్‌ను నివారించేందుకు ఉపయోగించే ఇతర వైద్య చికిత్సల వల్ల ఎలాంటి రొమ్ము కేన్సరు రాలేదని తెలడం కాస్త ఉపశమనమనే చెప్పాలి. ❐

ముత్యాల ముగ్గు




హాసిత ఉన్నవ
విద్యానగర్
హైదరాబాద
11 చుక్కలు
1 వరకు


సి.రాజ్యలక్ష్మి
ఎ.ఎస్.రావ్‌నగర్
హైదరాబాద్
16 చుక్కలు 6 వరుసలు
6 వరకు
సరిచుక్క



రవితేజ కొత్త చిత్రం




రాజా ది గ్రేట్ లాంటి గ్రాండ్ సక్సెస్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్స్ బ్యానర్‌లో రామ్ తాళ్లూరి నిర్మాతగా తొలిచిత్రం తెరకెక్కుతోంది.. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. మాళవిక శర్మ హీరోయిన్‌గా ఎంపికైంది.. ముకేశ్ కెమెరామెన్.. ఈ సందర్భంగా నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, ఎస్ ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మొదటి చిత్రంగా మాస్ మహరాజ్ తాళ్లూరి మాట్లాడుతూ, మా బ్యానర్‌లో మొదటి చిత్రంగా మాస్ హీరో రవితేజ హీరోగా, కళ్యాణ్ కృష్ణభవితే చిత్రం, అంటే అన్ని వర్గాలప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. ఇపుడు సక్సెస్‌లో ఉన్న వీరిద్దరి కాంబినేషన్‌లో చిత్రం రావటం క్రేజీ కాంబినేషన్‌గా ట్రేడ్‌వర్గాల్లో బజ్‌కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.. మాళవిక శర్మ, వి.హీరోయిన్‌గా ఎంపిక చేశామన్నారు.. మరిన్ని విషయాలు త్వరలో

రూ.10 కోట్ల పారితోషికం!



మాజీ మిస్‌వరల్డ్ ఐశ్వర్యారాయ్‌కి ఇప్పటికే బోలెడంత ఫ్యాన్ బేస్ ఉందనే చెప్పాలి.. తన అందం, అభినయంతో కోట్లాది మంది అభిమానులను కూడగట్టుకున్న ఈ నీలికళ్ల సుందరి. ఇప్పటికే తన రేంజ్ చాటుతూనే ఉంది.. 2016లో ఏ దిల్ హై ముష్కిల్ తర్వాత కొంత బ్రేక్ తీసుకున్న ఐష్..ఇపుడు వరుసగా సినిమాలు చేస్తోంది.. ఫన్నేఖాన్ అనే చిత్రంలో నటిస్తున్న ఈ బ్యూటీ మరోవైపు ఇంకా పేరు పెట్టని ఓ థ్రిల్లంలో కూడ యాక్ట్ చేస్తోంది.. వీటితోపాటు 1967 నాటి రాత్ ఔర్ దిన్ రీమేక్‌లో కూడ నటించేందుకు యాక్సెప్ట్ చేసిందట.. అప్పట్లో నర్గీస్‌దత్ చేసిన పాత్రను ఇపుడు ఐష్‌తో చేయించనున్నారు మేకర్స్.అయితే ఈసినిమా కోసం ఐశ్వర్య ఏకంగా రూ10 కోట్ల పారితోషికం ఇవ్వనున్నారని టాక్..

క్లారిటీ వచ్చేసింది



సౌత్‌లో నార్త్‌భామలు మంచిక్రేజ్ అందుకుంటున్న సంగతి తెలిసిందే.. అయితే ఈ మధ్యకాలంఒల వారికి ఏకంగా మలయాళీ ముద్దుగుమ్మల నుంచి పోటీ తీవ్రత ఎక్కువ అవుతోంది.. నార్త్‌స్టార్ హీరోయిన్స్ ఆఫర్స్ చివరి నిముషంలో లాగేసుకునే పరిస్థితి ఏర్పడింది.. ఎక్కువగా ప్రస్తుతం ప్రేమమం భామలు చాలా భయపడుతున్నారట.. అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి పేర్లుబాగా విన్పిస్తున్నాయి.. ఇక అసలు విషయానికొస్తే.. ఇటీవలే సాయిపల్లలి, రకుల్‌ప్రీత్‌సింగ్ చాన్సుకే టెండర్ పెట్టిందని అంటున్నారు.. మొత్తానికి చివరి నిమిషంలో ఆ బ్యూటీ రకుల్ ఆఫర్‌ను కొట్టేసిందని అంటున్నారు.. సెల్వా రాఘవన్ దర్శకత్వంలో సూర్య హీరోగా నటిస్తున్న సినిమాలో ముందు నుంచి రకుల్ పేరు విన్పిస్తున్న సంగతి తెలిసిందే.. అయితే ఇటీవల ఆమె స్థానంఒల సాయి పల్లవి పేరు విన్పిస్తోంది.రీసెంట్‌గా కాస్ట్యూమ్స్ డిజైనర్ నీరజా కోన ట్వీట్‌ని బట్టి చూస్తే ఆ సినిమాలో రకుల్ స్థానం అలాగే ఉందని తెలుస్తోంది.. సనిమాలో రకుల్‌తోపాటు సాయిపల్లవి కూడ నటిస్తుందని ఒక క్లారిటీ వచ్చేసింది.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.




'అమీర్‌పేట్ టు అమెరికా'



రాధా మీడియా బ్యానర్‌పై శ్రీమతి స్వప్న కొండూరి సమర్పించు ఎ టు ఎ అమీర్‌పేట్ టు అమెరికా చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫసివుద్దీన్ కూడ పాల్గొ న్నారు.. చిత్రానికి కర్త, కర్మ, క్రియగా ఉన్న రామ్‌మోహన్ కమండూరి ఈ పోస్టర్‌ను వినూత్నంగా డిజైన్ చేశారు. బ్రహ్మానందం, మణిచందన, సమ్మెట గాంధీ, రజని, వేణుగోపాల్, వేణుమాధవ్, తదితరులు ప్రధాన తారాగణం. ఈచిత్రానికి దర్శకుడు చల్లా భానుకిరణ్.

ప్రేక్షకులను థ్రిల్ చేసే కథాంశం



మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి హీరోగా నటించిన చిత్రం స్ట్రీట్ లైట్స్.. ప్లే హౌస్ పిక్చర్స్ ప్రై.లి. నిర్మాణంలో శ్యామ్ దత్ వైమద్దీన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని రూపొందించారు.. విభిన్నమైన కథల్ని ఎంచుకునే మమ్ముట్టి ఈసారి కూడ ఆడియెన్స్‌ని థ్రిల్‌కు గురిచేసే కథాంశంతో స్ట్రీట్ లైట్స్ చిత్రంతో రానున్నారు.. ఈచిత్రం టీజర్‌ను రిలీజ్ చేశారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథ ఉందన్నారు. తెలుగు, తమిల్, మలయాళం భాషలతోపాటు తెలుగులో కూడ అదేపేరుతో విడుదల చేయనున్నామన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, మమ్ముట్టికి తెలుగు రాష్ట్రాల వీరాభిమానులున్నారు.. ఆయనకున్న క్రేజ్ దృష్ట్యా స్ట్రీట్‌లైట్స్ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. స్ట్రీట్‌లైట్స్ తెలుగు టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. దర్శకుడు శ్యామ్ దత్ చెప్పిన కథ, కథనం అడియెన్స్‌ను మెస్మరైజ్ చేస్తుందన్నారు.. క్రైం థ్రిల్లర్‌గా సాగే ఈ కథ మెప్పిస్తుందన్నారు.. మమ్ముట్టి గారి కెరీర్‌లో మరోమైలు రాయిగా నిలిచే చిత్రంలా ఉంటుందనే నమ్మకం ఉందన్నారు.

సుహానా సందడి



ఇటీవలే ముంబై లో జరిగిన ఒక మ్యారేజ్ వేడుకలో తన ఫ్యామిలీ తో సహా వచ్చిన షారూ ఖ్ ఖాన్ కన్నా తన కూతురు క్కువ సందడి చేయటం వచ్చిన వారందరి దృష్టి అటువైపు మళ్లేలా చేసింది. చేతుల నిండా గోరింటా కు పెట్టుకుని ఖరీ దైన సాంప్రదాయ లేహంగా ధరించి చెంగుచెంగు మంటూ సుహానా ఖాన్ తిరుగుతూ ఉంటే షారూఖ్ ఖాన్ ఊరికే ఉంటారా.. వెంటనే ఆ జ్ఞాపకాలను ఫొటోల రూపంలో తీసు కోవటం మొదలుపెట్టారట.. త్వరలో బాలీవుడ్ ఎంట్రీ కోసం సుహాన ఖాన్‌నుసిద్ధం చేస్తున్న షారూఖ్‌ఖాన్ వచ్చే ఏడాది నాటిని తనను హీరోయిన్‌గా చూసే ప్రయత్నాల్లో ఉన్నట్టుబాలీవుడ్ మీడియా కథనంగా ఉంది.

పుస్తక రూపంలో కథ

ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ జర్నలిస్టు అసీ చాబ్రా త్వరలో ప్రియాంక చోప్రా జీవితం ఆధారంగా ఓ పుస్తకం రాయనున్నట్టు ప్రకటించారు.. గతంలో బాలీవుడ్ నటుడు శశికపూర్ జీవిత కథను 'శశి కపూర్' ద హౌస్ హోల్డర్..ద స్టార్ అనే పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఇపుడు తాను రాయనున్న ప్రియాంక చోప్రా జీవిత కథలో కేవలం ఆమె ఎదుగుదల గురించి మాత్రమే వివరించనున్నట్టు పేర్కొన్నారు. ఓ చిన్న పట్టణానికి చెందిన బాలిక, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మహిళగా ఎలా ఎదిగిందన్న అంశాలను ఈ పుస్తకంలో పొందుపొరుస్తానని, అంతే మినహా ఆమె ఇతర వ్యవహారాల జోలికి వెళ్లే ప్రసక్తి లేదని ఆయన వివరించారు.. ఈ ఏడాది చివరలోగా ఈ పుస్తకం విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈ పుస్తకానికి ఇంకా పేరు నిర్ణయించలేదట.



దృష్టంతా ఇక్కడే

తెలుగు తెరకు మరోకన్నడ సోయం రాబోతోంది. పేరు రషీకా దత్.. ఈ బ్యూటీ మిస్ రాజస్థాన్ కాంపిటీషన్‌లో రన్నరప్‌గా నిలిచింది.. ప్రస్తుతం తెలుగులో ' నీ వేనా నను పిలిచింది' అనే రొమాంటిక్ హారర్ చిత్రంలో మెయిర్ లీడ్ చేస్తోంది.. ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిప్లొమో చేసిన అమ్మడు శనివారం తన బర్త్‌డే సందర్భంగా తన కెరీర్‌ను తెలుగులోనే మలచుకోవాలని అనుకుంటుందనాన్నని చెప్పింది.. ఆ విశేషాలు..నేను పుట్టింది పెరిగింది బెంగళూరులో..అక్కడేచదువుకున్నాను.. రాజస్థాన్‌లో గ్రాడ్యుయేషన్ చేశాను. అపుడే మిస్ రాజస్థాన్ పోటీలో రన్నరప్‌గా నిలిచాను.. ఆ తర్వాత ముంబైకి వెళ్లాను. రంగ్ రసియా థియేటర్ ఆర్ట్స్‌లో యాక్టింగ్‌లో శిక్షణ తీసకున్నాను.. థియేటర్ ఆర్ట్స్‌లో ఉన్నపుడే కొన్ని యాడ్స్ ఆఫర్స్ వచ్చాయి.. నేను చేసిన యాడ్స్ అన్నీ చాలా గుర్తింపు తెచ్చాయి.. అదేటేమ్‌లో హిందీ టివి సీరియల్‌లో అవకాశం వచ్చింది.. నేను మెయిన్ లీడ్‌లో నటించిన ఆసీరియల్ పేరు ట్విస్ట్ వాలా లవ్.. ఈసీరియల్‌తో పాటు కొన్ని సౌత్ యాడ్స్‌లోనూ నన్ను చూసిన తెలుగు ఫిల్మ్ మేకర్స్ నన్ను అప్రోచ్ అయ్యారు. కథ నచ్చటంతోపాటు ఎప్పటి నుంచో తెలుగులో నటించాలన్న నా కోరిక కూడ నెరవేరుతుందని ఆ ప్రాజెక్టుకు ఓకే చెప్పాను. నిజానికి దీనికంటే ముందే పెద్ద ప్రాజెక్టులో ఆఫర్ వచ్చింది.. ఆ టైమ్‌లో స్టడీస్ చేస్తున్నాను.. అలాగే యాడ్స్‌లోనూ బిజీగా ఉన్నాను.. దీంతో ఆ ప్రాజెక్టు మిస్ అయ్యింది.. అయితే ఇకపై పెద్ద ప్రాజెక్టుల్లోనే నటించాలన ుకుంటున్నాను.. నాకు హైదరాబాద్ చిన్నప్పటి నుంచి తెలుసు.. ఇక్కడ నాకుచాలా మంది ఫ్రెండ్స్ ఉన్నారు. బెంగళూరు నుంచి వచ్చిన అమ్మాయిగానే కాదు కానీ, నాకు అనుష్క అంటే చాలా ఇష్టం ..ఆమెలా మంచి నటి అన్న ఇమేజ్ తెచ్చుకోవాలను కుంటున్నాను.. కథ డిమాండ్ చేస్తే గ్లామరస్ పాత్రలూ ఓకే.. నేను తెలుగు పరిశ్రమలోనే సెటిల్ కావాలను కుంటున్నాను.. ప్రస్తుతం నా దృష్టంతా ఇక్కడే ఉంది. ఓ ట్యూటర్ సాయంతో తెలుగు నేర్చుకుంటున్నాను.. ప్రస్తుతం ఓ పెద్ద హీరోతో సినిమాకు సంబంధించిన డిస్కషన్స్ నడుస్తున్నాయి.. త్వరలోనే అందుకు సంబంధించిన మంచి శుభవార్తతో మీకు ముందుకు వస్తా..

మిడిల్ క్లాస్ క్యారెక్టర్



గత ఏడాది రారండోయ్ , హలో వంటి సూపర్‌హిట్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, తాజాగా రాజ్‌తరుణ్ హీరోగా చిత్ర శుక్లా హీరోయిన్‌గా శ్రీరంజనినిదర్శకురాలిగా పరిచయం చేస్తూ నిర్మిస్తున్న చిత్రం రంగుల రాట్నం.. ఈచిత్రం ప్రస్తుతం సెన్సార్ జరుపుకుంటోంది.. ఈనెల 14న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. హీరో రాజ్‌తరుణ్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..

రంగుల రాట్నం సినిమా గురించి? కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఈసినిమా. మదర్ సెంటిమెంట్ బాగా వర్కవుట్ అయ్యింది..

సినిమా నేపథ్యం? అందరికీ కనెక్ట్ అయ్యే కథ ఇది.. లవ్‌స్టోరీ తోపాటు చిన్నచిన్న ఎమోషన్స్ ఈ సినిమాలో బాగా పండాయి..

మీ పాత్ర? ఒక మిడిల్ క్లాస్ అబ్బాయి క్యారెక్టర్ నాది.. బాధ్యతలు తక్కువ ఉన్న పాత్ర ఇది.. నాలుక్ ఈ సినిమాలో సహజంగా ఉంటుంది. అందరిలా సరదాగా కన్పిస్తాను.

అన్నపూర్ణ బ్యానర్ గురించి? ఇంత పెద్ద బ్యానర్‌లోరెండోసారి వర్క్ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నేను తప్ప ఈ సినిమాలో నటించిన ఇతర నటీనటులు దాదాపు కొత్తవారే.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మించారు..

మీ సినిమా సంక్రాంతికి రావటం గురించి? ప్రతి సంక్రాంతికి మూడునాలుగు సినిమాలు విడుదల కావటం సహజం.. పండక్కి కుటు ంబం అంతా కలిసి చూడదగ్గ సినిమా మాది.. మా సినిమా వేరే సినిమాలకు పోటీ అని నేను భావించను..

కథలో మీకు నచ్చిన అంశం? అబ్బాయిలకు, అమ్మాయిలకు ఈసినిమా ఎక్కడో ఒకచోట కనెక్ట్ అయ్యేలా ఈసినిమా ఉండబోతోంది.

రంగుల రాట్నం టైటిల్? జీవితం రంగుల రాట్నంలా తిరుగుతూ ఉంటుంది.. మా సినిమాలో హీరో జీవితం కూడ అంతే..

డైరెక్టర్ గురించి? మా సినిమా లేడీ డైరెక్టర్ చేసినా అబ్బాయి మనస్తత్వం అంత బాగా అర్థం చేసుకుని సినిమా తెరకెక్కించారు.సెల్వ రాఘవన్ వద్ద దర్శకత్వ శాఖలో వర్క్ చేశా రామె..

బోర్ ఫీల్

తన సినిమాలతోనే కాకుండా సోషల్ మీడియాలో తన వివాదాస్పద పోస్టులతో నిత్యం వార్తల్లో నిలికే విలక్షణ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తాజాగా ట్విట్టర్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. గత ఏడాది మేలో ట్విట్టర్‌కు టాటా చెప్పే స్తున్నట్టు ప్రకటించిన వర్మ



కొంతకాలంగా తన ఫేస్‌బుక్ పేజీలో యాక్టివ్‌గా ఉంటూ కాంట్రవర్షియల్ పోస్టులతో నెటిజన్లను తెగ ఎంటర్‌టైన్ చేస్తున్నారు. అజ్ఞాతవాసి స్ఫూర్తి పొంది మళ్లీ ట్వీటటానికి వచ్చానంటూ జనవరి 2న నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిసిన సంగతి తెలిసిందే.. తాజాగా ఓ మీడియాలో ఇంటర్వ్యూలో తన ట్విటర్ రీ ఎంట్రీతోపాటు విషయాలు వెల్లడించారు.. ట్విటర్ పై బోర్‌కొట్టి ట్వీట్స్ చేయటం అపేశానని, ట్వీట్స్ చేయకపోతే బోర్ కొట్టటంతో మళ్లీ ట్విట్టర్‌లోకి వచ్చానని బదులిచ్చారు

ఆర్థికవృద్ధి 6.5% మాత్రమే..!


కేంద్రం ముందస్తు అంచనాలు


న్యూఢిల్లీ, జనవరి 5: దేశ స్థూలదేశీయోత్పత్తి ఈ ఆర్థిక సంవత్సరంలో 6.5శాతం మాత్రమే ఉంటుందని కేంద్ర అర్థ గణాంకశాఖ ముందస్తు అంచనాలను విడుదలచేసింది. 2016-17లో ఆర్థిక వ్యవస్థ 7.1శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓవైపు ఆర్థికశాఖ బడ్జెట్ సమర్పించేందుకు కసరత్తులు చేస్తున్న దశలో ఈ ఆర్థికగణాంకాలు కొంతమేర కలవరం కలిగించాయి. 2017-18 ఆర్థికసంవత్సరంలో జిడిపి వృద్ధి 6.,5శాతంగా ఉంటుందని అంచనావేసింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే కొంతమేర తగ్గుతుందని కూడా అర్థగణాంకశాఖ అంచనాలువేసింది. జాతీయాదాయం ముందస్తు అంచనాలను విడుదలచేసిన గణాంకశాఖ వాస్తవ స్థూల విలువలజోడింపు ఈ ఆర్థికసంవత్సరంలో 6.1శాతం ఉంటుందని, అంతకుముందు సంవత్సరం 6.6శాతంతో పోలిస్తే తక్కువేనని అంచనావేసింది. వ్యవసాయం, అటవీ శాఖ, మత్స్యశాఖల్లో వృద్ధి2.1శాతంగా ఉంటుంది. అంతకు ముందు ఏడాది 4.9శాతం నమోదయింది. ఉత్పత్తిరంగంలో 4.6శాతం మాత్రమే వృద్ధి ఉంటుందని అర్థగణాంకశాఖ అంచనావేసింది. అంతకుముందు ఏడాదిలో ఉత్పత్తిరంగం 7.9శాతం వృద్ధిని సాధించింది. సెప్టెంబరుత్రైమాసికంలో 6.3శాతం నమోదయింది. ఏప్రిల్, జూన్‌త్రైమాసికంలో 5.7శాతం నమోదయింది. ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో మూడేళ్ల కనిష్టానికి దిగజారిన ఆర్థికవృద్ధి ఇటీవలే రికవరీ బాటలో ఉన్నట్లు అంచనావేసింది. జిఎస్‌టి అమలు, పెద్ద నోట్ల రద్దు వంటి వాటిప్రభావంతో జిడిపి వృద్ధి ఇపుడిపుడే కొనసాగుతోంది. డిసెంబరునెలలో ఫ్యాక్టరీ వృద్ధి ఐదేళ్ల గరిష్టానికి చేరింది. ప్రైవేటురంగ సర్వేలే వీటిని రుజువు చేసాయి. కొత్త ఆర్డర్లు రావడంతో ఉత్పత్తిరంగం వృద్ధి నమోదుచేసింది. ఇక సేవలరంగం కూడా కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ఎనిమిది కీలక రంగాలు 6.8శాతం వృద్ధి నమోదుచేసాయి. 13నెలల్లో గరిష్ట వృద్ధి ఇదేనని అంచనా. రిఫైనరీ, ఉక్కు, సిమెంట్‌రంగాల్లో మంచి పనితీరు నమోదు కావడంతో వృద్ధిపెరిగిందని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. 2018-18 ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రికవరీ బాటలోనే ఉంటుందని, వచ్చే నాలుగునుంచి ఆరు త్రైమాసికాలకు వృద్ధి సాధారణ స్థాయినుంచి క్రమేపీ పెరుగుతుందని అంచనావేసారు. 2018లో అంతర్జాతీయ వృద్ధికి అనుగుణంగా భారత్‌వృద్ధి కూడా విస్తరిస్తుందని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. ఇక స్థూల ఆర్థిక వ్యవస్థపరంగా ద్రవ్యోల్బణం, ముడిచమురుధరలు కొంతమేర కలవరం కలిగిస్తున్నాయి. అలాగే ఆర్థికలోటు కూడా మరింతపెరుగుతుందన్న కలవరం వ్యక్తం అవుతోంది. స్థూలదేశీయోత్పత్తి 2011-12 ధరల ప్రామాణికంగాచూస్తే 129.85 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. వార్షిక పద్ధతిలో చూస్తే 6.5శాతంగా ఉంటుందని గత ఏడాది 7.1 శాతంతో పోలిస్తే తక్కువేనని విశ్లేషకుల అంచనా. ఇక 2018రెండో అర్ధభాగంలో మాత్రం వృద్ధి ఏడుశాతంగా ఉంటుందని ముఖ్య గణాంకవేత్త టిసిఎ అనంత్ వెల్లడించారు. గతంలో నమోదయిన మూడేళ్ల కనిష్ట వృద్ధి 5.7శాతం నుంచి ఆర్థికవ్యవస్థ రికవరీ అయిందని అనంత్ వెల్లడించారు. జూన్‌త్రైమాసికం నుంచి క్రమేపీ పెరుగుతూ సెప్టెంబరు త్రైమాసికంలో 6.3శాతానికి వచ్చింది. వ్యవసాయరంగం వృద్ధి 2.1శాతంగా ఉంటుంది. అదే గత ఏడాదిలో 4.9శాతం ఉన్నట్లు వెల్లడించారు.



చాక్లెట్ గోధుమరంగులో రూ.10నోట్లు

ముంబై, జనవరి 5: భారతీయ రిజర్వుబ్యాంకు పదిరూపాయల నోట్లను కొత్తరంగుల్లో ముద్రిస్తోంది. వమాత్మాగాంధీ సిరీస్‌లోనే వస్తున్న ఈ నోట్లు ఆర్‌బిఐ గవర్నర్ డా.ఉర్జిత్ ఆర్‌పటేల్ సంతకంతో వస్తాయి. సూర్యదేవాలయం, కోణార్క్‌చిహ్నంతో ఈ నోట్లు ఉంటాయి. వెనుక భాగంలోదేశ సంస్కృతి, చారిత్రకతను చాటిచెప్పేటట్లు చిహ్నాలుంటాయి. ఈ నోట్ల ప్రాథమికంగా చాకొలేట్ రంగుల్లో ఉంటాయి. జియోమెట్రిక్ పరంగా ఇతర డిజైన్లలో కూడా ఉంటాయని ఆర్‌బిఐ వెల్లడించింది. అంతకుముందు సిరీస్‌లో విడుదలచేసిన నోట్లు కూడా చెలామణీ అవుతాయని ఆర్‌బిఐ శుక్రవారం వెల్లడించింది. 63 మిల్లీమీటర్ల వెడల్పు, 123 మిల్లీమీటర్ల పొడవు ఉంటాయి. కొత్త పది రూపాయల నోట్లు సీత్రూ రిజిష్టర్‌తో ఉంటాయి. దేవనాగరి లిపిలో కూడా భాష ఉంటుంది. మహాత్మాగాంధీ చిత్రం మధ్యలో ఉంటుంది. సూక్ష్మస్థాయిలో ఆర్‌బిఐ, భారత్, ఇండియా 10 గణాంకాలు ఉంటాయి. డీమెటల్ సెక్యూరిటీ దారం ఉంటుంది. ఆర్‌బిఐ గుర్తుతో పాటు గవర్నర్ సంతకం కూడా మహాత్మాగాంధీ చిత్రానికి కుడివైపున ఉంటాయి. ముందుభాగంలో అశోకస్తంభం కూడా ఉంటుంది. ఎలక్ట్రోటైప్ వాటర్ మార్కులు కూడా కనిపిస్తాయి. నంబరు ప్యానెల్‌లోచిన్న సంఖ్యనుంచి పెద్ద సైజుకు వెళ్లేటట్లు ఉంటాయి. వెనుకవైపున నోట్లముద్రణ సంవత్సరం ఉంటుంది. వెనుక వైపు స్వఛ్‌భారత్ లోగో, నినాదం కనిపిస్తాయి. పదిరూపాయల నోట్లలో భాషా ప్యానిల్, సూర్యదేవాలయం, కోణార్క్ చిహ్నం ఉంటుంది.





లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఐడియా	115.65	10.67
లూపిన్	899.15	2.47
డాక్టర్‌రెడ్డీస్	2467.35	2.40
ఎస్‌బ్యాంకు	333.05	5.03
రిల్‌ఇన్‌ఫ్రా	577.50	2.06
అపోలోటైర్స్	281.50	3.95
టైటాన్	909.05	1.95
గ్రాసిమ్	1211.30	3.88
భెల్	102.45	1.69
భారతీఎయిర్‌టెల్	540.00	3.36
ఐఒబి	24.25	4.75

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

ఒఎన్‌జిసి	197.70	-0.83
ప్రెస్టీజ్	335.70	-0.74
జిందాల్‌స్టీల్	239.30	-1.97
విప్రో	309.75	-0.56
ఇన్‌ఫ్రాటెల్	372.65	-1.43
ఇండిగో	1198.45	-1.25
నెస్లేఇండియా	7840.35	-0.38
బాటాఇండియా	764.20	-0.37
హిండాల్కో	276.85	-1.05
ఇన్ఫోసిస్	1012.10	-0.32
ఐటిసి	383.70	-0.89

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	86
డ్రెస్స్‌డ్	(Dressed)	108
విత్ స్కిన్	(with skin)	157
స్కిన్‌లెస్	(Skinless)	178

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (6 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	395	Hyderabad
(రిటైల్ ధర రూ.4.55)		(Retail Price Rs.4.55)
విజయవాడ	393	Vijayawada
గోదావరి	393	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	437	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	427	Kolkata
బెంగళూరు	395	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	5 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29960	30080
22 క్యారెట్లు (10గ్రా)99.5	28080	28200
వెండి .999 (కేజి)	41915	41928
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29950	30050
22 క్యారెట్లు (10గ్రా)99.5	28070	28170
వెండి .999 (కేజి)	41924	41915
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజి)	41912	41944
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29990	30100
22 క్యారెట్లు (10గ్రా)	28110	28220
వెండి (కేజి)	41927	41956
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29940	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28060	28190
వెండి .999 (కేజి)	41915	41928
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజి)	41915	41928

145.46 మిలియన్ల డిజిటల్ లావాదేవీలు

ఎన్‌పిసిఐ యుపిఐయాప్‌కు పెరుగుతున్న ఆదరణ

కోల్‌కతా, జనవరి 5: భారత్‌లో రిటైల్ చెల్లింపులకు మాతృసంస్థగా నిలిచిన జాతీయచెల్లింపుల సంస్థ (ఎన్‌పిసిఐ) డిసెంబరు నెలలోనే 145.46 మిలియన్ల లావాదేవీలు జరిగినట్లు లెక్కించింది. డిజిటల్‌యయూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ)ద్వారానే ఎక్కువ లావాదేవీలు జరిగాయని అంచనావేసింది. గత ఏడాది జనవరిలో జరిగిన 4.15 మిలియన్ల లావాదేవీలతో పోలిస్తే మరింతగా పెరిగినట్లు వెల్లడించింది. ఈ లావాదేవీల విలువ కూడా రూ.1568కోట్లనుంచి రూ.13,144కోట్లకు పెరిగాయి. ఇక యుపిఐ లావాదేవీలు గతఏడాది జూలై తర్వాత భారీగా పెరిగాయి. నెలవారీగా పెరుగుతూ నూరుశాతం పెరిగాయి. ఆనాడు 11.44మిలియన్లు ఉన్న లావాదేవీలు సెప్టెంబరు అక్టోబరునెలల్లోచూస్తే భారీగా పెరిగాయి. ఒక్కనవంబరు డిసెంబరునెల్లోనే 40 శాతం పెరిగినట్లు అంచనావేసారు. ఎన్‌పిసిఐ ఆధ్వర్యంలోని యుపిఐ యాప్ భీమ్(భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ) మాత్రం కేవలం 9మిలియన్ల లావాదేవీలు జరిగినట్లుఅంచనా. ఎన్‌పిసిఐ అధికారులు డిజిటల్ లావాదేవీలను మరింతగా ప్రోత్సహించేందుకు రూ.25 ప్రోత్సాహకాన్ని ప్రకటించాయి. బ్యాంకులు ఇతర ఆర్థికసంస్థలు ఎన్‌పిసిఐ యుపిఐ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించుకుని డిజిటల్‌చెల్లింపులు చేసేందుకు మరింతగా మద్దతిస్తున్నాయి. బ్యాంకు డిటైల్స్ చెప్పనవసరం లేకుండా నేరుగా డిజిటల్ చెల్లింపులు చేసేందుకు వీలవుతుంది. మొత్తం బ్యాంకులు ఎన్‌పిసిఐ యుపిఐ ప్లాట్ ఫామ్‌పైకి వచ్చాయి. ఈ సంఖ్య డిసెంబరు చివరినాటికి 67గా ఉంది. యుపిఐ ఆధారిత యాప్‌లు కూడా కస్టమర్లకు బ్యాంకు ఖాతాలను లింక్ చేసుకునేందుకు సౌకర్యం కల్పిస్తున్నాయి.



ఎయిర్‌ఇండియా కొనుగోలుకు విస్తారా, టాటాగ్రూప్!

న్యూఢిల్లీ, జనవరి 5: టాటాగ్రూప్ సింగపూర్ ఎయిర్‌లైన్స్ ప్రభుత్వరంగంలోని ఎయిర్ ఇండియాను కొనుగోలుచేసేందుకు విలువలు మదింపు కసరత్తులుచేస్తున్నాయి. విస్తారా సిఇఒ లెస్లీ థాంగ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కొనుగోలు ప్రక్రియ సంయుక్తంగా జరుగుతుందా లేక టాటా గ్రూప్, సింగపూర్‌ఎయిర్‌లైన్స్ విస్తారా ఆధ్వర్యంలో జరుగుతుందా అన్నది చెప్పలేమని అన్నారు. ఇద్దరు ప్రమోటర్లు కూడా ఎయిర్‌ఇండియాకు బిడ్లు దాఖలు చేసేందుకు విలువలు మదింపు చేస్తున్నారు. ఎయిర్ ఇండియా 1930లో టాటాగ్రూప్ ఆధ్వర్యంలోనే ప్రారంభించారు. 1953లో జాతీయం అయ్యేంతవరకూ టాటాగ్రూప్ ఆధ్వర్యంలోనే నడిచింది. అయితే ప్రభుత్వరంగంలోని ఈఎయిర్‌లైన్స్‌కు 8.5 బిలియన్ డాలర్ల రుణభారం వెంటాడుతోంది. అంతేకాకుండా నిర్వహణ వ్యయం కూడా పెరిగిపోతోంది. టాటాగ్రూప్ ఎయిర్ ఇండియా కొనుగోలుకు ఆసక్తిచూపిస్తోంది. సంస్థ గ్రూప్‌ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ ఈ అంశం వెల్లడించారు. అలాగే విస్తారా కూడా విడిగా బిడ్లు దాఖలుచేస్తోంది. విస్తారా మరో ఐదు ఎ 320 నియో ఎయిర్‌క్రాఫ్ట్‌లను ఈఏడాది జూన్‌నాటికి అద్దెకు తీసుకుంటుందని సిఇఒ థింగ్ వెల్లడించారు.



చైనాబ్యాంకు దివాలాపిటిషన్ ఉపసంహారణ

ఆర్‌కామ్‌కు భారీ ఊరట

న్యూఢిల్లీ, జనవరి 5: చైనా అభివృద్ధిబ్యాంకు తాను దాఖలుచేసిన దివాలా పిటిషన్‌ను ఉపసంహారించుకోవడంతో అనిల్ అంబానీ నేతృత్వంలోని ఆర్‌కామ్‌కు కొంత ఊరట లభించింది. చైనాలో అతిపెద్ద విదేశీ రుణపరపతి బ్యాంకు అయిన చైనా డెవలప్‌మెంట్ బ్యాంకు బకాయిలు రాబట్టేందుకుగాను రిలయన్స్ కమ్యూనికేషన్స్‌పై దివాలా పిటిషన్ దాఖలుచేసింది. చైనా సిడిబికి చెందిన న్యాయవాది ఎన్‌సిఎల్‌టి ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. చైనా బ్యాంకు తన పిటి షన్‌ను ఉపసంహా రించుకుంటున్నద ని, ట్రిబ్యునల్ కూడా సిడిబి అభ్యర్ధనను మన్నించిందని న్యాయవాది వెల్లడించారు. సిడిపికి ఆర్‌కామ్ సుమారురెండు బిలియన్‌డాలర్లు రావాల్సి ఉంది. మరో రెండు ఇతర చైనా బ్యాంకులు సైతం నవంబరులో దివాలా పిటిషన్‌ను దాఖలు చేసాయి. భారీ మొత్తాలు అసలు, వడ్డీచెల్లింపులు బకాయిపడినట్లు వెల్లడించాయి. ఆర్‌కామ్‌రుణ తగ్గింపు ప్రణాళిక తర్వాత ఆర్‌జియోకు ఆస్తుల విక్రయం వంటివాటిని గతవారంలో ప్రకటించింది. అందువల్లనే సిడిబిఆర్‌కామ్‌తో సంప్రదింపులు జరిపి తన పిటిషన్‌ను ఉపసంహారించుకున్నట్లుగా బ్యాంకు వార్తా సంస్థలకు సైతం వివరణ ఇచ్చింది.



సెన్సెక్స్, నిఫ్టీ ఆల్‌టైమ్ రికార్డ్..!

టెక్, రియాల్టీల్లో కొనుగోళ్ల జోరు

ముంబయి,జనవరి 5: స్టాక్‌మార్కెట్లు రెండు కూడా మరోసారి రికార్డు సృష్టించాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 34,154 పాయింట్ల రికార్డును చేరితే నిఫ్టీ కూడా 10,550 పాయింట్లను తాకింది. వినియోగరంగం, టెక్, రియాల్టీ సూచీల్లో మరింతగా కొనుగోళ్లు జరగడంతోపాటు అంతర్జాతీయమార్కెట్ ధోరణులు పెరగడంతో విదేశీ నిధుల రాకను మరింతపెంచాయి. 30షేర్ సెన్సెక్స్ 184.21 పాయింట్లుపెకరిగి 34,153.85 పాయింట్లకు చేరితే ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 54.05 పాయింట్లుపెరిగి 10,558,85 పాయింట్లకు చేరింది. ఈ వారంలో మొత్తం 0.3శాతం పెరిగాయి. 30షేర్ సెన్సెక్స్ ప్రారంభంలోనే పటిష్టంగా ఉంది. 34,188.85 పాయింట్లను తాకింది. అంతకుముందు రోజు 34,137.97 పాయింట్లను ఇంట్రాడేలో నమోదుచేసిన సెన్సెక్స్ శుక్రవారం భారీవృద్ధిని నమోదు చేసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 10,566.10 పాయింట్లను తాకింది. అమెరికా ప్రైవేటు రంగ ఉపాధి 2.50 లక్షలకు పెరగడంతో ఆసియా మార్కెట్లు కూడా కొంతమేర పెరిగాయి. డౌజన్స్ పారిశ్రామిక సగటు 25వేల మార్కును మొదటిసారి నమోదు చేసింది. ఎస్అండ్‌పి500, నాస్‌డాక్ కాంపోజిట్ కూడా రికార్డుస్థాయిలోముగించాయి. దేశీయమార్కెట్లలో ఆయిల్‌అండ్‌గ్యాస్, పిఎస్‌యు మినహాఇతర అన్నిసూచీలు కూడా వృద్ధిని నమోదు చేసాయి. వినియోగరంగ సూచి 1.25శాతం, టెక్ 0.89శాతం, రియాల్టీ 0.75శాతం, ఎఫ్ఎంసిజి 0.74శాతం, పెరిగాయి. ఇక ఆయిల్‌అండ్‌గ్యాస్ సూచి 0.39శాతం, పిఎస్‌యు 0.24శాతం దిగజారాయి. సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలు పొందిన సంస్థల్లో ఎస్‌బ్యాంకు 5.03శాతం, అదానిపోర్టులు 3.71శాతం, భారతి ఎయిర్‌టెల్ 3.36శాతం, ఇండస్‌ఇండ్ బ్యాంకు 3.26శాతం, డా.రెడ్డీస్ 2.4 శాతం, పెరిగాయి. ఇతర నష్టాలసంస్థలను చూస్తే ఒఎన్‌జిసి 0.83శాతం, ఐసిఐసిఐబ్యాంకు 0.7 శాతం, భారతీయస్టేట్‌బ్యాంకు 0.6శాతంవిప్రో 0.56శాతం, సన్‌ఫార్మా 0.39శాతంచొప్పున పెరిగాయి. బ్యాంకింగ్‌రంగ షేర్లు 80వేల కోట్లమూలధనీకరణ ప్రణాళికామోదం పొందడంతో భారీ ర్యాలీతీసాయి. ఎస్‌బ్యాంకుమరింతగా లాభపడింది. నిఫ్టీ పిఎసు బ్యాంక్‌సూచి 1.1శాతంపెరిగింది. నిఫ్టీ మెటల్‌సూచి కూడా 1.7శాతం భారీ స్థాయిలో పెరిగింది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు రెండున్నరేళ్ల గరిష్టానికి పెరిగి 63.31గా చెలామణి అయింది. మార్కెట్లలో నగదు లభ్యత పెరగడం, విదేశీ నిధులు రాకపెరగడం దేశీయసంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోళ్లు పెంచడం వంటివి ఇందుకు ఊతం ఇచ్చాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ పార్లమెంటులో రూ.80వేల బ్యాంకుల మూలధన ప్రణాళికను ప్రవేశపెట్టడంతో బ్యాంకింగ్ రంగషేర్లు ర్యాలీతీసాయి. బాండ్లద్వారా ఈ నిధులు సమీకరించాలని తలపెట్టింది. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ముందురోజు 212.05 కోట్ల వాటాలను కొనుగోలుచేస్తే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.325.24 కోట్లు పెట్టుబడులుపెట్టారు. ఆసియా పసిఫిక్ షేర్లు జపాన్ బైట ప్రాంతంలో 0.2శాతం ప్రారంభంలోనే పెరిగాయి. బెంచ్‌మార్క్ సూచీలు ఆస్ట్రేలియా, దక్షిణకొరియా మార్కెట్లలో 0.5శాతం పెరిగాయి. మోర్గాన్ స్టేన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ సూచి 591.5 పాయింట్లకు చేరింది. జపాన్‌నిక్కీ కూడా 0.5శాతంపెరిగి 26ఏళ్లగరిష్టానికిచేరింది. డోజోన్స్ పారిశ్రామికసగటు 25వేల మార్కును దాటింది. 152.45పాయింట్లు పెరిగి 25,075.13పాయింట్లకు చేరింది.ఎస్అండ్‌పి 500 10.93పాయింట్లు పెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్ 12.38 పాయింట్లు పెరిగి 7077.92 పాయింట్లకు చేరింది.



'ఆధార్'తో అక్రమంగా మనీ విత్‌డ్రా

న్యూఢిల్లీ, జనవరి 5: ఆధార్ నంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు అకౌంట్లు చోరి మరింత పెరిగింది. కస్టమర్ల ఆధార్ డేటా వాడుతూ రెండు ప్రభుత్వరంగ బ్యాంకుల్లో నగదు విత్‌డ్రా చేసినట్లు వెల్లడైంది. ఇలా మొత్తం ఐదు కేసుల వరకు నమోదయ్యాయి. కస్టమర్లకు కనీసం సమాచారం లేకుండా ఆధార్ వివరాలు వాడుతూ, రూ.4,20,098విత్‌డ్రా అయినట్లు ఆంధ్రాబ్యాంకులో నాలుగు కేసులు నమోదుకాగ,సిండికేట్‌బ్యాంకునుంచి రూ.1,21,500 విత్‌డ్రా అయినట్లు మరో కేసు నమోదైంది. ఈ కేసులు మాత్రమే కాక, 2015 నుంచి ఆధార్‌తో లింక్‌అయి ఉన్న బ్యాంకుఅకౌంట్ల నుంచి రూ.7.65 లక్షలు మోసపూరితంగా విత్‌డ్రా అయినట్లు మొత్తం 20 ఫిర్యాదులు బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్‌కు వెల్లువెత్తాయి. ఈ 20 కేసులు కూడా ఐదు బ్యాంకులకు చెందినవి మాత్రమే. ఇండియన్ ఓవర్‌సిస్ బ్యాంకులో గరిష్టంగా 15 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో రెండు కేసులు, యుసిఒ బ్యాంకులో ఒక కేసు నమోదయినట్లు కేంద్రప్రభుత్వం లోక్‌సభకు చెప్పింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మొత్తంగా రికార్డైన 25 కేసుల్లో ఆధార్‌తో లింక్ అయి ఉన్న బ్యాంకు అకౌంట్ల నుంచి అక్రమంగా రూ.13.06లక్షలు విత్‌డ్రా అయినట్లు తెలిసింది. అయితే ఇలా పోయిన నగదును బ్యాంకు తన కస్టమర్లకు 10 రోజుల్లో క్రెడిట్ చేయనున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారు. ప్రస్తుతం ఆధార్‌ను అన్నింటికీ ఆధారం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. బ్యాంకు అకౌంట్లకు, ఇన్యూరెన్స్ పాలసీలకు, పాన్ వంటి వాటికి కేంద్రం ఆధార్‌ను తప్పనిసరిచేసింది. 2017 డిసెంబరు 15 నాటికి 106.41కోట్ల కరెంట్ అకౌంట్, సేవింగ్స్ అకౌంట్, 82.47కోట్ల అకౌంట్లు ఆధార్‌తో లింక్ అయి ఉన్నాయి. ఆధార్ డేటా లీకొందని వస్తున్న వార్తలపై యుఐడిఎఐ గట్టిగా స్పందిం చిన సంగతి తెలిసిందే. ఆధార్ డేటా చోరి చేయడానికి వీలులేదని, ఈ దొంగతనం జరుగలేదంటూ కొట్టిపారేసింది.



కెనరాబ్యాంకు రూ.3500 కోట్ల నిధుల సమీకరణ

సింగపూర్,జనవరి 5: ప్రభుత్వరంగంలోని కెనరా బ్యాంకువాటాల విక్రయంద్వారా రూ.3500 కోట్లు నిధులు సమీకరిస్తోంది. ఇందుకోసం ఎడెల్విసిస్, జెఫరీస్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్‌ను సలహాదారులు, లీడ్‌మేనేజర్లుగా నియమించుకుంది. సంస్థాగత అర్హులైన ఇన్వెస్టర్లకు ఈ వాటాలను జారీ చేస్తుందని అంచనా. మార్చి31వ తేదీలోపు ఈప్రక్రియను పూర్తిచేస్తుంది. కెనరాబ్యాంకు డైరెక్టర్ల బోర్డు కూడా ఈ వాటాల విక్రయాన్ని ఆమోదించింది. మొదటిశ్రేణి మూలధనవనరులు సమీకరించుకునేందుకు ఈ వాటాల జారీని చేపట్టింది. ప్రభుత్వరంగ బ్యాంకులు తమ ఆస్తి అప్పుల పట్టీల సంతులనం కోసం నిరర్ధక ఆస్తులను కట్టడిచేసి బ్యాంకులను లాభాలవైపునకు మళ్లించేందుకు నిధులు సమీకరిస్తున్నాయి. కెనరాబ్యాంకు స్థూలరాని బాకీలు 10.51శాతంగాఉన్నాయి.అంతకుముందు మూడు నెలల క్రితంచూస్తే 10.56 శాతంగా ఉన్నరానిబాకీలు స్వల్పంగాతగ్గాయి. బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, పంజాబ్‌నేషనల్ బ్యాంకు, సిండికేట్‌బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు కూడా రూ.8400 కోట్లు నిధులు సమీకరించాయి. గతేడాది వాటాల విక్రయం ద్వారానిధులు సమీకరించాయి. కెనరాబ్యాంకుషేర్లు 41శాతం పెరిగాయి.

30 నెలల గరిష్టస్థాయికి రూపాయి

న్యూఢిల్లీ, జనవరి 5: డాలరుతో రూపాయి మారకం విలువలు 30 నెలల గరిష్టస్థాయికి చేరి 63.32గా కొనసాగాయి. 2018లో మార్చివరకూ ఇదే తీరు కొనసాగుతుందని కరెన్సీ మార్కెట్ నిపుణుల అంచనా. రూ.63.32 రూ.6342ల మధ్యరూపాయి ఎక్కువగాట్రేడ్ అయింది. గురువారంనాడు 63.40 రూపాయలవద్ద ముగిసిన మార్పిడి విలువలు శుక్రవారం మరింతగా పెరిగాయి. ఈక్విటీ మార్కెట్లు గరిష్టస్థాయిలో పెరగడం కూడా రూపాయి విలువలను పెంచాయి. సెన్సెక్స్ నిఫ్టీ రెండూ కూడా శుక్రవారం రికార్డుస్థాయికి పెరిగాయి. కరెన్సీ మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. ఇతర మేజర్ కరెన్సీలతో నీరసించిన డాలర్ కూడా కొంతమేర రూపాయి విలువలకు కలిసొచ్చింది. అమెరికా కార్మిక మార్కెట్ పటిష్టం కావడం, అంతర్జాతీయంగా డాలర్ కొంత నిలకడగా నడిచింది. మూడునెలల కనిష్టానికి మాత్రమే మేజర్ కరెన్సీలతో పోలిస్తే కొంత తగ్గింది. డాలర్‌సూచి 91.877వద్ద నిలిచింది. అంతకుముందు మంగళవారం నాటి మూడునెలల కనిష్టం 91.851వద్ద తచ్చాడింది. డాలర్ సూచి అంటే ఇతర పెద్దదేశాల కరెన్సీలతో డాలర్‌కు కొలమానంగా పరిగణిస్తారు. శుక్రవారం ట్రేడింగ్‌లో డాలర్ నీరసించినట్లు కనిపించింది. అమెరికా దీర్ఘకాలిక బాండ్ల రాబడులు తక్కువగా ఉన్నాయి. ఫెడ్ రేట్లు పెంపు చేసినా బాండ్లరాబడులు తగ్గినట్లు సీనియర్‌కరెన్సీ వ్యూహకర్త మసాషి మురాటా వెల్లడించారు. పదేళ్ల అమెరికా ట్రెజరీ రాబడులు 2.460 శాతంగా ఉంది. ఏడునెలల గరిష్టం 2.504శాతం కంటే తక్కువగా ఉంది. ఏడాదిక్రితంనాటి ధరలను పోలిస్తే కొంతభిన్నంగా ఉన్నాయి. ఫెడ్‌టిజర్వు వడ్డీ రేట్లను గత ఏడాది మూడుసార్లు పెంచింది. 2018 లో కూడా మరో మూడుసార్లు పెంచుతుందని నిపుణుల అంచనా. అమెరికా దీర్ఘకాలిక బాండ్ల రాబడులు ద్రవ్యోల్బణ తీరుతెన్నుల ఆధారంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. వేతనవృద్ధి కూడా తక్కువగానే ఉంది. 2007-08నాటి ఆర్థికసంక్షోభం కాలంనాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని నిపుణులు చెపుతున్నారు. ఇక భారత్‌రూపాయి కూడా ఈ వారంలో తాజా ఆర్థిక గణాంకాల ఆధారంగా కొంతమేర ఊతం లభించింది. భారత్ ఫ్యాక్టరీ కార్యకలాపాలు శరవేగంగా పెరిగాయి. డిసెంబరులో ప్రైవేటు రంగసర్వే చూస్తే కొత్త ఆర్డర్లు, రావడంతో ఉత్పత్తి పెరిగింది. దీనివల్ల సంస్థలు ధరలు పెంచుతున్నాయి. ఇక సేవలరంగంలో కూడా స్వల్పవృద్ధి కనిపించింది. గతనెలలో తగ్గిన డేటా డిసెంబరులో పెరిగినట్లు ప్రైవేటు సర్వేలు చెపుతున్నాయి. రానున్న కాలంలో రూపాయి మరింత బలపడుతుందని ఆర్థికవేత్తలు చెపుతున్నారు. 2018 మొదటి త్రైమాసికంలో రూపాయి స్వల్ప సానుకూలదిశగా ఉంది. రాను రాను 63రూపాయల వరకూ చేరుతుందని ఫారెక్స్ సలహా సంస్థఐఎఫ్ఎ గ్లోబల్ వెల్లడించింది. ఇక స్టాక్ మార్కెట్లపరంగాచూస్తే సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ కూడా రికార్డుస్థాయికి చేరాయి. గ్లోబల్ ధోరణ/లు మార్కెట్‌లకు కలిసొచ్చాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు పెరిగి కొత్తగా 34,188 పాయింట్లకు చేరితే నిఫ్టీ 10,566పాయింట్లకు చేరింది. సెన్సెక్స్ 34,153 పాయింట్లకు పెరిగింది.తాజాగా 184 పాయింట్లు పెరిగితే నిఫ్టీ 10,558 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఆసియా మార్కెట్లలో కూడా ఎక్కువ శాతం గరిష్టస్థాయిలోనే స్థిరపడ్డాయి. అమెరికా ఉపాధి గణాంకాలు, ప్రపంచ ఆర్థికవృద్ధి ఇందుకు దోహదంచేసిందని అంచనా. అమెరికా జాతీయ ఉపాధినివేదిక గురువారం విడుదలచేసింది. అమెరికా ప్రైవేటు యాజమాన్యాలు డిసెంబరు నెలలో 2.50 లక్షలమందికి కొత్తగా ఉపాధి కల్పించారు. మార్చి తర్వాత ఇదే భారీసంఖ్యలో ఉపాధి కల్పించినట్లు తేలింది. ఆర్థికవేత్తలు 1.90 లక్షలు మాత్రమే అంచనావేస్తే తాజా గణాంకాలు 2.50 లక్షలుగా చూపిస్తున్నాయి. డౌజోన్స్ పారిశ్రామిక సగటు 25 వేల పాయింట్ల మార్కును మొదటిసారి అధిగమించింది. ఎస్అండ్‌పి 500 0.40శాతం పెరిగింది. నాస్ డాక్‌కాంపోజిట్ 0.18శాతం పెరిగింది. రెండు సూచీలు కూడా రికార్డుస్థాయిలో పెరిగాయి. ఇక దేశీయస్టాక్ మార్కెట్లపరంగాచూస్తే ఆర్థికవేత్తలుప్రభుత్వ జిడిపి గణాంకాల ముందస్తు అంచనాలపై కన్నేసారు. కేంద్ర అర్థగణాంకశాఖ ఈవివరాలనువెల్లడించాల్సి ఉంది.



మమతపై అసోంలో కేసులు నమోదు

- ఎన్ఆర్‌సి రిజిస్టరుపై వ్యాఖ్యల ఫలితం - మమత దారిలోనే కాంగ్రెస్


పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

గౌహతి, జనవరి 5: అసోం పోలీసులు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కేసు నమోదు చేసారు. జాతీయ పౌరసత్వ అప్‌డేట్ సంబంధించి ఆమె చేసిన ప్రసంగం ఉద్రిక్తతలు రెచ్చగొట్టేదిగా ఉందని చెబుతూ అసోం పోలీసులు కేసులు నమోదు చేసారు. ఈశాన్య రాష్ట్రంలో నేషనల్ రిజిష్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్‌సి)ని రాష్ట్ర ప్రభుత్వం అప్‌డేట్ చేసింది. భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వం మమతచేసిన వ్యాఖ్యలపై తీవ్రనిరసన వ్యక్తం చేసింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అసోంలో నివసిస్తున్న 12.5 బిలియన్ల బెంగాలీయులను తొలగిస్తోందని, అప్‌డేటింగ్ నెపథ్యంలో తొలగింపులు చేస్తోందని అన్నారు. గతంలో బెంగాల్‌లో జరిగిన బొగాల్ ఖేదా 50 వేల మంది శరణార్థుల తొలగింపును చేపట్టినట్లే అస్సాం ప్రభుత్వం చేస్తోందన్నారు. అయితే అసోం ప్రభుత్వ పరిశ్రమల మంత్రి చంద్రమోహన్ పటోవారి మమతా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఎన్ఆర్‌సి ఆధునీకరణ కసరత్తులు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా టేబుల్ చేస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గానే వ్యవహరిస్తుందని అన్నారు. తమ ప్రభుత్వం సజావుగా సాగేందుకు వీలైన అన్ని కసరత్తులు చేపట్టామని, మమతా బెనర్జీ, ఆమె అనుయాయులుమాత్రం అసంతృప్తితో ఉన్నారని, వీటిపై ఎలాంటి మతపరమైన ఉద్రిక్తతలు కాని, కులాల చిచ్చుకానీ లేదని ఆయన అన్నారు. అస్సాం ప్రభుత్వం ఎన్ఆర్‌సి ముసాయిదాలో 19 మిలియన్ల పౌరులను గుర్తించిందని అన్నారు. ఇక సామాజిక కార్యకర్త కైలాశ్‌కర్మ, న్యాయవాది శైలేంద్రనాథ్ దాస్‌కూడా మమతా బెనర్జీపై వేరు వేరుగా పోలీసు ఫిర్యాదులు చేసారు. ఇక రాష్ట్ర బిజెపి కూడా సుప్రీంకోర్టులో మమతపై కేసులుదాఖలు చేయాలని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు విజ్ఞప్తి చేసింది. బెంగాలీభాష మాట్లాడే పౌరులను టిఎంసివైపు ఆకర్షించేందుకు మమత ఈ ప్రకటనలు చేస్తున్న ఆనరని, ప్రస్తుతం బెంగాల్‌లో బిజెపి పుంజుకుంటున్నదని అన్నారు. అస్సాంలో బెంగాలీలకు ఎన్ఆర్‌సితో ఎలాంటి సమస్యలు లేవని, అయితే మమత మాత్రం ప్రమాదకరమైన వ్యూహం అనుసరిస్తున్నారని కోర్టు ధిక్కార కిందికిసైతం వస్తుందని బిజెపి అధ్యక్షుడు రంజీత్‌కుమార్ దాస్ వెల్లడించారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఎన్ఆర్‌సి 1951 రిజిష్టరును అసోంలో అప్‌డేట్ చేస్తున్నారు. రాష్ట్రంలో వాస్తవంగా నివసిస్తున్న వారిని గుర్తించి ఈ రిజిష్టరులోకి ఎక్కిస్తారు. అంతేకాకుండా అక్రమ వలసలనుసైతం నివారించేందుకు ఉపకరిస్తుంది. ముసాయిదాను గత నెల 31 అర్ధరాత్రి ప్రకటించారు. అఖిలభారత సమైక్య ప్రజాస్వామ్య కూటమి కూడా బెనర్జీని దునుమాడింది. ఇక కాంగ్రెస్ పార్టీ పరంగా మాస్నే ఆరోపణ లేఖరాస్తూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించింది.

13 జిల్లాల్లో 208 ఎన్ఆర్‌సి దస్త్రాలు ఎన్ఆర్‌సి పరిశీలిస్తోంది. ఈ జిల్లాల్లో బార్పేట, ధుబ్రి, గోల్‌పారా, నాగాంవ్, మోరిగాన్, కర్బింగంజ్, హైలాకంది వంటివి ముస్లిం ఆధిపత్యంలో ఉన్నాయి. గత నెల 31 అర్ధరాత్రి ముసాయిదాను ప్రకటించిన తర్వాత 208 కేంద్రాల్లో కేవలం కొన్ని దరఖాస్తులను మాత్రమే పరిశీలించారని, కేవలం పది శాతం మంది జనాభా మాత్రమే హాజరైనట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రిపున్ బోరా ఆర్‌జిఐకు రాసిన లేఖలో విమర్శించారు. ఈ 13 జిల్లాల్లో మతపరంగా మైనార్టీ, భాషాప్రయుక్త మైనార్టీ ప్రజలు ఎక్కువమంది ఉన్నట్లు స్పష్టమైంది. అందువల్ల మరింత శ్రద్ధచూపించాల్సిన అవసరం ఎంతో ఉందని బోరా అన్నారు. మైనార్టీలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాల్లో 90 శాతం మందికి పైగా ఎన్ఆర్‌సిలో చేరాల్సి ఉందని, అందువల్ల సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు.

లాలూ శిక్ష ఖరారు నేటికి వాయిదా


లాలూప్రసాద్

రాంచి, జనవరి 5: దాణా కుంభకోణం కేసులో శిక్ష ఖరారుచేయాల్సిన సిబిఐ ప్రత్యేకకోర్టు తన తీర్పును మళ్లీ శనివారానికి వాయిదా వేసింది. రిమ్స్ హాటల్‌లోనూ లేక వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా శిక్షను ప్రకటించాలా అన్న అంశంపై జడ్జి శివపాల్‌సింగ్ తర్జనభర్జనలు చేసి చివరకు శనివారానికి వాయిదావేసారు. తనకు ఆర్‌జెడి అధినేత అనుయాయుల నుంచి బెదిరింపు కాల్స్ ఎక్కువ వస్తున్నాయని ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు లల్లూప్రసాదుకు విధించే శిక్షను ప్రకటిస్తారని లల్లూ న్యాయవాది చిత్తరంజన్ సిన్హా వెల్లడించారు. అయితే తమ నాయకుడు లల్లూప్రసాద్ అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. లల్లూజీకి మధుమేహం, బిపి ఉన్నాయని, ముందురోజు కోర్టువద్ద దాదాపుగా స్పృహతప్పినంతపనైందని న్యాయవాది వెల్లడించారు. అంతకుముందు యాదవ్ న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ ఆర్‌జెడి అధినేతకు తక్కువ శిక్షను వేయాలని, ఆరోగ్య కారణాలపై శిక్షను తగ్గించాలని అభ్యర్థించారు. ఈ కుంభకోణంలో నా ప్రమేయం ప్రత్యక్షంగా లేదని, కనీసం తక్కువశిక్షను వేసేలా చూడాలని తన వయసు, ఆరోగ్యం పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థించారు. ఆర్‌జెడి అధినేత, మరో 14 మంది కోర్టు విచారణలో దోషులుగా తేలారు. బీహార్‌మాజీ సిఎం జగన్నాథ్ మిశ్రాతోపాటు ఏడుగురు నిందితులపై కేసులు కొట్టివేసారు. దాణా కుంభకోణంపై అనేక కేసుల్లో లల్లూప్రసాద్ విచారణ ఎదుర్కొంటున్నారు. మొత్తం రూ.900 కోట్లవరకూ బీహార్ నిధులకు కళ్లెంపడిందని సిబిఐ దర్యాప్తులుచేసి కోర్టుకు దాఖలుచేసింది.బీహార్ విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ జనతాదళ్ నేత జగదీష్ శర్మ, బీహార్ మాజీ డిజిపి డిపి ఓఝాలు ఈ కుంభకోణంలో కీలకంగా మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించారని కోర్టు అభిప్రాయపడింది.

సరిహద్దుల్లో చైనా 600 మీటర్ల రోడ్డు నిర్మాణం


ఇండోచైనా సరిహద్దు ప్రాంతం

గౌహతి, జనవరి 5: అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులో చైనా 600 మీటర్ల నిడివికలిగిన రోడ్డును నిర్మించింది. మాజీ ఎంపి తాపిర్ గావో ఈ అంశాన్ని వెల్లడించారు. డిసెంబరుచివరిలోనే చైనా సైనికులు ఎగువ సియాంగ్‌జిల్లాలోనికి ప్రవేశించారు. నిర్మాణ యంత్రసామగ్రితో సహా దిగిరావడాన్ని భారత్‌సైనికులు తీవ్రంగా ప్రతిఘటించారు. అయినా సరే చైనా దేశం సరిహద్దుల్లో 600 మీటర్ల రోడ్డును భారత ప్రాదేశిక ప్రాంతంలో నిర్మించింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ రోడ్డు నిర్మించిందని మాజీ ఎంపి అరుణాచల్‌బిజెపి అధ్యక్షుడు తాపిర్ గావో వెల్లడించారు. ఈరోడ్డును ఒక నిర్మాణ సంస్థ చేపట్టిందని అన్నారు. ఇద్దరు స్థానిక యువకులు ముందు చైనాదేశీయులను గుర్తించారని, రెండు ఎక్స్‌కవేటర్లు కూడా నిర్మాణం కోసం తీసుకురావడాన్ని గుర్తించినట్లు తెలిపారు. వెంటనే వెనక్కువచ్చి పోలీసులకు తెలిపారని, తదనంతరం ఈ ఇద్దరు యువకులు ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ సహకారంతోను సైన్యం సహకారంతో చైనాదేశస్తులు వచ్చినప్రాంతానికి వెళ్లారన్నారు. ఇద్దరు ఎక్స్‌కవేటర్ల డ్రైవర్లు అక్కడ లేరని, ఇద్దరు యువకులు ఈ రెండు వాహనాలను ధ్వంసంచేసారని, రాళ్లు రువ్వి అద్దాలను పగులకొట్టినట్లు గావో వెల్లడించారు. ఈ ఇద్దరు యువకులు మళ్లీ ఆప్రాంతానికి వెళ్లి ఐటిబిపి సిబ్బందితో సహా అక్కడ పరిశీలించారని, అక్కడ ఎలాంటి కనెక్టివిటీలేదని, వారు శనివారం తిరిగి వస్తారని రాగానే వివరాలిస్తామని కూడా మీడియాకు గావో వెల్లడించారు. అంతకుముందు ఈ ఇద్దరుయువకులు చెప్పిన వివరాలప్రకారం 600మీటర్ల రోడ్డును నిర్మించిందని, ఆగ్రూపులో చైనా సైనికులు కూడా లేనట్లు తెలిపారు. కేవలం నిర్మాణరంగ ప్రతినిధులు మాత్రమే ఉన్నారన్నారు. ఇదిలా ఉండగా ప్రధాని నరేంద్రమోడీ అరుణాచల్‌ప్రదేశ్ పర్యటన ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రధాని పొరుగుదేశానికి ఇక్కడినుంచే తీవ్రస్థాయి హెచ్చరికలు చేస్తారని అన్నారు. ప్రధాన మంత్రి పర్యటన చైనాకు సంబంధించినది కాదని, గడచిన ఏడాది కాలంగా బిజెపి ప్రభుత్వం అరుణాచల్‌లో ఏర్పడిన తర్వాత కూడా ఈ రాష్ట్రానికి ప్రధాని రాలేదు. ఎమ్మెల్యేలు ప్రధానిని తమరాష్ట్రంలో పర్యటించాలని కోరుతున్నారు. అందువల్లనే ప్రధాని వస్తున్నట్లు గావో వెల్లడించారు. జనవరి చివరిలో కానీ, ఫిబ్రవరి మొదటివారంలో కానీ ప్రధానమంత్రి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించనున్నారు.

పొదుపు ఖాతాలపై ఎస్‌బిఐ పునఃసమీక్ష

న్యూఢిల్లీ, జనవరి 5: ప్రభుత్వరంగ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వినియోగదారులకు ఊరట కల్గించే వార్త. పొదుపు ఖాతాల్లో కనీస నగదు నిల్వల మొత్తాన్ని తగ్గించేందుకు బ్యాంకు యోచిస్తోంది. ప్రస్తుతం మెట్రో నగరాల్లో ఈ నెలవారీ నగదు నిల్వ లక్ష్యం రూ.3000 ఉండగా, దీన్ని రూ.1000కి తగ్గించాలని బ్యాంకు భావిస్తోంది. పొదుపు ఖాతాల్లో తగినంత నిల్వలు నిర్వహించని ఖాతాదారుల నుంచి రూ. వేల కోట్ల ఛార్జీలు వసూలుచేసి ఎస్‌బిఐ లాభం పొందుతున్నట్లు ఇటీవల ఆరోపణలు రావడంతో బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐలో మొత్తం 40.5 కోట్ల పొదుపు ఖాతాలున్నాయి. నెలవారీ సగటు నిల్వ ఉంచని ఖాతాదారుల నుంచి ఛార్జీలు వసూలు చేయడాన్ని ఆరేళ్ల తరువాత, గత ఏప్రిల్‌లో ఎస్‌బిఐ పునఃప్రారంభించింది. మొదట మెట్రో నగరాల్లో రూ. 5000 కనీస నిల్వలు ఉండాలని నిర్ణయించినా ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో దాన్ని రూ.3000కు తగ్గించింది. మెట్రో, అర్బన్ నగరాల్లో రూ.3000, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.2000, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000 చొప్పున నెలవారీ నగదు నిల్వలు ఉండాలని స్పష్టం చేసింది. అలా లేకపోతే వారి నుంచి ఛార్జీలు వసూలు చేసింది. అలా తగినంత నిల్వలు నిర్వహించని ఖాతాదారుల నుంచి ఛార్జీల రూపంలో స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వసూలు చేసిన మొత్తం అక్షరాలా రూ.1,771.67 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి 8 నెలల్లోనే వసూలు చేసిన మొత్తమిది. ఈ బ్యాంకు రెండో త్రైమాసిక నికరలాభం రూ.1,581.55 కోట్లకంటే, ఈ మొత్తమే అధికం కావడం గమనార్హం. మెట్రో నగరాల్లో నెలవారీ సగటు నిల్వ రూ.3,000 కాగా, ఎస్‌బిఐ రూ.6 చొప్పున ఛార్జీలు వసూలు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ సగటు నిల్వ రూ.1000 కాగా ఎస్‌బిఐ రూ.2 చొప్పున ఆర్జించింది. అయితే ఇలా ఛార్జీలు తీసుకుంటూ ఎస్‌బిఐ లాభాలు పొందుతుందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో నగదు నిల్వల మొత్తాన్ని తగ్గించాలని బ్యాంకు యోచిస్తోంది. అయితే దీనిపై ఎస్‌బిఐ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.

రజనీకాంత్ తరపున ప్రచారం చేస్తా: హీరో విశాల్


రజనీతో విశాల్

చెన్నై, జనవరి 5, ప్రభాతవార్త : రజనీకాంత్ ఓ రాజకీయ నాయకుడిగా ప్రజలకు మంచి చేస్తారన్న నమ్మకం తనకు ఉందని హీరో విశాల్ అన్నారు. తను రాజకీయాల్లోకి వస్తున్నట్లు రజనీ గత డిసెంబర్ 31న ప్రకటించిన సంగతి తెలిసిందే. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లోగా పార్టీని స్థాపించి, 234 స్థానాల నుంచి పోటీ చేస్తానని చెప్పారు. దీనిపై పలువురు సినీ ప్రముఖులు స్పందిస్తూ...రజనీకి శుభాకాంక్షలు చెప్పారు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందంటూ ఆనందం వ్యక్తం చేశారు. రజనీ రాజకీయ రంగ ప్రవేశం గురించి విశాల్ తాజాగా స్పందించారు. 'తన రాజకీయ పార్టీ, జెండాను త్వరలో ప్రకటిస్తానని రజనీ చెప్పారు. మన తలైవా రాజకీయాల్లోకి వచ్చారు. రాజకీయ రంగం ప్రజలకు సేవ చేయడానికి ఉంది. ఇందులోకి ఎవరైనా రావొచ్చు. తమిళనాడు ప్రజల కోసం రజనీ మంచి మనులు చేస్తారనే నమ్మకం నాకు ఉంది. నేను ఆయన పార్టీలో ఓ వాలంటీర్‌గా ప్రజలలోకి వెళ్లి, ఆయన తరపున ప్రచారం చేస్తా' అని విశాల్ పేర్కొన్నారు. విశాల్ కూడా రాజకీయాల్లోకి వస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం ప్రకటించారు. ఆర్కే నగర్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ కూడా వేశారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆయన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది.

ఇండియన్ ఎకనమిక్ సంఘం అధ్యక్షుడిగా విఐటి ఛాన్సలర్


విఐటి ఛాన్సలర్ విశ్వనాథన్

చెన్నై, జనవరి 5, ప్రభాతవార్త : ఇండియన్ ఎకనమిక్ సంఘం అధ్యక్షుడిగా వేలూరు వీఐటీ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ జి.విశ్వనాథన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీఐటీ వర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో భాగంగా ఆంధ్రా, గుంటూరులో జరిగిన మహానాడులో 2018 సంవత్సరానికి గాను ఆయనను ఇండియన్ ఎకనమిక్ సంఘం అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు తెలిపింది. భారత ప్రభుత్వం ఎకనమిక్ విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా అవసరమైన సలహాలు, సూచనలతోపాటు సహాయ సహకారాలు అందించేందుకు ఇండియన్ ఎకనామిక్ సంఘం ఏర్పాటు చేసింది. ఇండియన్ ఎకనామిక్ మొదటి ప్రొఫెసర్ చెన్నై యూనివర్సిటీ ఎకనామిక్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్న గ్రీన్‌బ్రెట్ 1917వ సంవత్సరంలో ముంబైలో జరిగిన మహానాడులో ఎంపిక య్యారు. ఈ సంఘం మొదటి శతజయంతి వేడుకలు, మొదటి మహానాడు ఇటీవల నాలుగు రోజుల పాటు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరిగాయి. ఈ మహానాడులో వీఐటీ చాన్స్‌లర్ జి.విశ్వనాథన్‌ను సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ ప్రకటనలో తెలిపారు.

233 లక్షల కోట్ల డాలర్లకు చేరిన ప్రపంచ దేశాల రుణం

న్యూఢిల్లీ, జనవరి 4: ప్రపంచ దేశాల్లో రుణపరపతి భారీస్థాయిలో పెరిగింది. 2017 మూడో త్రైమాసికంలో మొత్తం ప్రపంచ దేశాల రుణమొత్తం 233 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. గత ఏడాది చివరి నాటికి 16 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న ఈరుణమొత్తంభారీగా పెరిగింది. అంతర్జాతీయ ఆర్థికసంస్థ నిర్వహించిన విశ్లేషణ నివేదికలో ఈ నిజాలు వెల్లడి అయ్యాయి. ప్రైవేటు, ఆర్థికేతర రంగం రుణం కూడా రికార్డుస్థాయికి పెరిగింది. కెనడా, ఫ్రాన్స్, హాంకాంగ్, దక్షిణకొరియా, స్విట్జర్లాండ్, టర్కీదేశాల్లో ఈ పెరుగుదల నమోదైంది. ఇక జిడిపికి రుణ నిష్పత్తిని చూస్తే వరుసగా నాలుగో త్రైమాసికంలో కూడా తగ్గినట్లు కనిపిస్తోంది. ఆర్థికవృద్ధి మరింతగాపెరుగుతుండటమే ఇందుకు మూలం. ఈ నిష్పత్తి ఇపుడు 318 శాతంగా ఉంది.

గత ఏడాది మూడో త్రైమాసికం నాటి గణాంకాలతో పోలిస్తే మూడు పర్సంటేజి పాయింట్లు తగ్గాయి. చైనా, టర్కీలలో ద్రవ్యోల్బణం పెరగడం, చైనా, కనడాల్లో రుణ పరపతిని తగ్గించేందుకు చేసిన ప్రయత్నాలు జిడిపితో రుణనిష్పత్తిని తగ్గేలా చేసాయని ఐఎంఎఫ్ ఆర్థికవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. రుణపరపతి మొత్తం పేరుకుపోతుండటంతో వీటిని కట్‌చేసేందుకు ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను పెంచేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇక ఎక్కువ రుణభారం మోస్తున్న సంస్థలకు ఈ రుణంతీర్చే అవకాశాలు ఎలా ఉన్నాయన్న అంశంపైకూడా సర్వేలు జరుగుతున్నాయి. అలాగే ఆయా ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై కూడా ఐఎంఎఫ్ విశ్లేషించింది.

మా జలవనరులు పాకిస్థాన్ దోపిడీ చేస్తోంది

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో నిరసన ప్రదర్శనలు


ముజఫరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్న అవామీ యాక్షన్ ఫోరమ్, ఇతర రాజకీయ పార్టీలు

ముజఫరాబాద్, జనవరి 5: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జలవనరులను పాకిస్తాన్ దోపిడీ చేయడాన్ని పాక్ ఆక్రమిత కాశ్మీర్ పౌరులు తీవ్రనిరసన వ్యక్తంచేసారు. అవామీ యాక్షన్ ఫోరమ్, ఇతర రాజకీయ పార్టీలు ముజఫరాబాద్‌లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఖోహాలా హైడ్రోపవర్‌ప్రాజెక్టు జలాలను పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి పాకిస్తాన్ తరలించుకుపోతున్నదని వారు నినాదాలుచేసారు. ముజఫరాబాద్ రావల్పిండి హైవేను స్తంభింపచేసి తమప్రదర్శనను కొనసాగించారు. నిరసనకారులు ఈప్రాజెక్టును ప్రజల అభిప్రాయాలు లేకుండా కొనసాగించవద్దంటూ డిమాండ్‌చేశారు. అవామి యాక్షన్ కమిటీ ప్రనతినిధి రాజా ముంతాజ్‌ఖాన్ మాట్లాడుతూ చైనా కంపెనీ అవామి యాక్షన్‌ఫోరమ్‌తో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, అంతేకాకుండాప్రజల అభిప్రాయాలను కూడా ఈప్రాజెక్టునిర్మాణంలో పరిగణనలోనికి తీసుకోలేదన్నారు. నరోల్లా, దర్భంగా ప్రనాంతాల్లో ఇప్పటికే జలవనరులు ఇంకిపోతున్నాయని ముంతాజ్ ఆరోపించారు. చైనాకు చెందిన త్రీగోర్జెస్ కార్పొరేషన్ సిటిజిసి ఈప్రాజెక్టు నిర్మాణానికి హక్కులు పొందింది. ప్రభుత్వరంగంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణ సంస్థగా నిలిచింది. 1100 మెగావాట్లప్రాజెక్టుతో చైనా భారీ పెట్టుబడులు పాకిస్తాన్‌లో పెడుతోంది. 2021నాటికి ఈప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జలవనరులను పాకిస్తాన్ తరలించుకుపోతున్నదని ఇటీవలి కాలంలో ఈప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు పెరిగిన సంగతి తెలిసిందే.

ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ఎన్‌డిఎ

మేఘాలయ సిఎం ముకుల్ సంగ్మా

షిల్లాంగ్, జనవరి 5: మేఘాలయలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోనికి వస్తుందని, బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు దేవుడి ప్రతినిదులు కాదని, దెయ్యాలకు ప్రతినిధులు వంటివని రాష్ట్ర ముఖ్యమంత్రిముకుల్ సంగ్మాశుక్రవారం విమర్శించారు. వచ్చే నెలలోనే జరగబోయే ఎన్నికల్లో తమపార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేసారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని మతవాద సంస్థలైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నడిపిస్తోందని, ఎవరు కేబినెట్‌లోనికి రావాలో, ఎవరిని తీసివేయాలో కూడా ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తోందన్నారు. ఎవరికి మంత్రిపదవి ఇవ్వాలో కూడా ప్రధాని మోడీకి అధికారం లేదని, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో కొనసాగుతోందని విమర్శించారు. ఎన్‌డిఎ పనితీరుకు ఇదే అద్దంపడుతుందని ఈ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు. ఇలాంటిశక్తుల కారణంగానేప్రభుత్వాలకు కొంతకాలం అస్థిరత కలుగుతోందన్నారు. సంగ్మా తన పార్టీ నాయకుల నుద్దేశించిప్రసంగిస్తూ పార్టీ పట్టుకు కొరత లేదన్నారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్‌మంత్రి సెలెస్టిన్ లింగ్డోను సత్కరించిన సందర్భంగాజరిగిన సభలో ఆయన మాట్లాడారు. లింగ్డో ఇటీవలనే మేఘాలయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బిజెపి అజెండా ఏమిటని, అలాగే కేంద్రంలోని ఎన్‌డిఎ అజెండా ఏమిటని ప్రశ్నించారు. ఎన్‌డిఎ ప్రభుత్వ అజెండా, బిజెపి అజెండా ఈ రెండూ కూడా ఆర్ఎస్ఎస్‌నిర్దేశిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆదేశిస్తుందని, ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మేఘాలయలో ఆర్ఎస్ఎస్ ఏజంట్లను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వీరంతా దెయ్యాలకు ప్రతినిధులు వంటివారన్నారు. వీరికిప్రజలను వేరుచేయడమే విభజించి పాలించు సూత్రమే కావాలని అన్నారు. క్రిస్టియన్ మిషనరీలపై ఇటీవల పెరిగిన దాడులను సంగ్మా ప్రస్తావించారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖకూడా రాసానన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న తమ పిల్లల భవిష్యత్తుపై ఇక్కడిప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లు కూడా తెలిపానన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన డిడి లపాంగ్, ప్రస్తుత డిప్యూటి సిఎం ప్రొఫెసర్ రాయ్‌టర్ క్రిస్టఫర్‌లూ, ఆరోగ్యకుటుంబసంక్షేమమంత్రి రోషన్ వార్జిలు ఎన్నికల రాజకీయాలనుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించారు. 2013 మార్చి ఒకటవ తేదీ 60మంది సభ్యులున్నమేఘాలయ అసెంబ్లీ కాలపరిమితి మార్చి 6తో ముగుస్తున్నది. అందువల్లనే ఈ రాష్ట్రంలో ఎన్నికల సందడి ప్రారంభమైంది.


మేఘాలయ సిఎం ముకుల్ సంగ్మా

హాజ్ కమిటీ గోడలకు కాషాయంరంగు యుపిలో ఉద్రిక్తత



యోగి ఆదిత్యనాథ్

లక్నో, జనవరి 5: రాష్ట్రంలో ప్రభుత్వభవనాలకు కాషాయం రంగును పెయింట్‌చేయించడంతో పలు వివాదాలకు దారితీసింది. అంతేకాకుండా యుపి స్టేట్ హాజ్ కమిటీ గోడలపై కూడా కాషాయం రంగును పెయింట్ చేయడంతో ప్రతిపక్ష పార్టీలు, ముస్లిం మతానికి చెందిన ఉలేమాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని ప్రభుత్వతీరును వారు విమర్శించారు. రాష్ట్రాన్ని మొత్తం కాషాయమయంచేస్తున్నారని, హాజ్‌కమిటీ కార్యాలయానికి కూడా కాషాయం పులిమే ప్రయత్నంచేస్తున్నారని విమర్శించారు.మైనార్టీ వెల్ఫేర్‌బోర్డు ఈ కార్యాచరణను చేపట్టి హాజ్‌కమిటీ ఆఫీస్ గోడలను కాషాయరంగుతో పెయింట్ వేసింది. కేవలం రాజధాని లక్నోకే పరిమితం కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకుసైతం ఈ కాషాయం పెయింటింగ్ విస్తరించింది. అంతకుముందు డిసెంబరులో సుమారు 100కిపైగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు కాషాయం రంగును పులిమారు. తదనంతరం తిరిగి వైట్‌వాష్‌తో వాటిని మార్చారు. ఈప్రభుత్వం మతపరమైన భావాలను సైతం రెచ్చగొట్టి ఉద్రిక్తతలను రేపుతోందని ముస్లిం ఉలామాలు పేర్కొంటున్నారు. అయితే హాజ్ మంత్రి మొహిసిన్‌రాజా మాటాడుతూ ఈ అంశానికి అనవసరప్రాధాన్యం ఇస్తున్నారని, కాషాయం శక్తి, పటుత్వానికి ప్రతీక అని, హాజ్‌కమిటీ భవనం కూడా కాషాయం రంగులో మంచిగా కనిపిస్తోందని అన్నారు. హాజ్‌కమిటీ కార్యదర్శి ఆర్‌పిసింగ్ కూడా కాషాయం రంగు వేయడాన్ని సమర్థించారు. ప్రభుత్వ భవనాలకు ఒకేరంగు వేయాలన్న భావనతో ఈ రంగు వేసినట్లు వివరించారు. కేవలం హాజ్‌కమిటీ ప్రహరీ గోడకు మాత్రమే వేసినట్లు వెల్లడించారు. అయితే సమాజ్‌వాదిపార్టీ నాయకులు ఈరంగులపై రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం రంగుల రాజకీయం చేస్తోందని అన్నారు. ఇప్పటివరకూ కేవలం ఆశ్రమాలకు మాత్రమే కాషాయం రంగును వేసారని, కానీ ప్రభుత్వ కార్యాలయాలకు కాదని అన్నారు. సమాజ్‌వాదిపార్టీకి చెందిన సునీల్‌సింగ్ సాజన్ మాట్లాడుతూ కొంతమంది అధికారులు ప్రభుత్వప్రాపకం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ నేతలనుప్రసన్నంచేసుకునేందుకే ఈ పాట్లు పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇటీవలి కాలంలో ఉత్తరప్రదేశ్‌లో రంగులరాజకీయం పెరిగింది. ప్రభుత్వ భవనాలకు రంగులు మార్చడం ద్వారా ప్రభుత్వం మొత్తం కాషాయమయంచేస్తోందని అన్నారు. బిఎస్‌పి హయాంలో కూడా అప్పటి ప్రభుత్వం తెలుపు, నీలిరంగు వినియోగిస్తే సమాజ్ వాది పార్టీ ఎరుపు, ఆకుపచ్చరంగులను వినియోగించింది. ఇపుడు యోగి ఆదిత్యనాథ్ కాషాయం రంగును వినియోగిస్తున్నారు.

వైద్య పరిశోధనలో అంతులేని అశ్రద్ధ

వైద్య పరిశోధనలో మనదేశం చాలా వెనుకబడి ఉంది. 2005 నుంచి 2014 కాలాన్ని అధ్యయనాకి తీసుకుని పరిశీలించగా దాదాపు 60 శాతం వైద్య సంస్థలు తమపరిశోధనలేవీ అందిచలేదు. సరికదా కనీసం ఒక్క పరిశోధనా పత్రాన్ని అయినా ప్రచురించలేదు. ప్రయివేటు మెడికల్ కాలేజీలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలైనా తమ పరిశోధన పత్రాలు అందించకపోవడం ఘోరం. మెడికల్ కైన్సిల్స్ ఆఫ్ ఇండియా నేషనల్ బోర్డు ఆఫ్ ఇండియా సంస్థ కేవలం 25(4.3) సంస్థలు మాత్రమే ఏడాదికి వందకు మించి పరిశోధనా పత్రాలు సమర్పించాయి. అలాగే దేశం మొత్తం మీద 50.3 శాతం మాత్రమే పరిశోధన జరుగుతోంది. 332 వైద్యకళాశాలల్లో కనీసం ఒక్క పరిశోధనా పత్రమైన సమర్పించలేదు. కర్ణాటక, కేరళల్లో ఎన్‌బిఐ అనుబంధ కళాశాల్లో 90 శాతం ఒక్కటి కూడా ప్రచురించలేదు. దేశంలోని 579 వైద్య సంస్థల్లో 2004 నుంచి 2005 కాలంలో 101,034 పరిశోధన పత్రాలు విడుదలకాగా ఏడాదికి సరాసరిన 14.5 పత్రాలు ఇచ్చినట్టు తేలింది. వైద్య విద్యా సంస్థలకు కొదవలేదు. వాటికి ఊతం ఇచ్చేనిధలకులోటు లేదు. కానీ ఆయా వైద్య విద్యాసంస్థల నుంచి ఎలాంటి పరిశోధనలు ఆవిష్కృతమవుతున్నాయో అగమ్యగోచరం. దాదాపు 60 శాతం వైద్య విద్యా సంస్థల నుంచి సుమారు దశాబ్ద కాలంలో పరిశోధణ జరిగినట్టు స్పష్టం కావడం లేదు.

వైద్యవిద్యాపై అజమాయిషీ లోపం వందకోట్లకుపైగా జనాభా కలిగిన ప్రజాస్వామ్య దేశంలో ఆరోగభద్రత, వైద్య, విద్య తదితర ముఖ్యరంగాలు ప్రభుత్వస్వయం అజమాయిషి సంక్రమంగా లేకపోవడం,వ్యయం భారం, అపారదర్శకంగా ఉండడం,అవినీతిమయం కావడం ఆశ్చర్యకరమైన అసంబద్ధమైన అంశం. అవినీతి బాగోతం బయట పడడంతో ప్రధాన పాలకవర్గాన్ని ఆరేళ్ల క్రితం తాతాత్కాలికంగా రద్దు చేశారు.మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) ను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని గత డిసెంబరులో కేంద్ర ప్రభుత్వం యోచించింది. ఎంసిఐ ఆచరణ అనేక విధానాలు వివాదాస్పదమయ్యాయి. చివరకు 2010 లో పాలకవర్గ అధ్యక్షుడు అవినీతి ఆరోపణలపై అరెస్టు కావడం పరిణమించింది. పార్లమెంటు ముందుంచిన ఈనివేదికలో విభ్రాంతిని వెలిబుచ్చింది. వైద్య వృత్తిలోని వారకి నైతిక నిబంధనలను రూపొందిచే ఎంసిఐ వంటి పాలకవర్గం అవినీతి పరుల ఆధ్వర్యంలో పని చేయడం, ఆ అధ్యక్షుడు అరెస్టు కావడంపై విస్తుపోయింది. ఈ నివేదిక కౌన్సిల్‌పైన, కేంద్రంపైన తీవ్ర దోషారోపణ చేసింది. ప్రయివేటు మెడికల్ కాలేజిల్లో సీట్ల అడ్మిషన్‌కు సంబంధించి రూ.50 లక్షల వరకు ఫీజు గుంజడాన్ని నిరోధించడంలో విఫలమయ్యారని తీవ్రంగా ఆరోపించింది. పారదర్శకతలో రాజీపడకూడదు. ప్రజలు ప్రయోజనాల దృష్ట్యా ఉన్నత విద్యా ప్రమాణాల దృష్ట్యా ఇందులో రాజీపడకూదు. ఎమ్‌సిఐలో సమగ్ర సంస్కరణలు విధుల విభజనతో ప్రారంభం కావాలి.వైద్యవిద్య,పోటీతత్వాన్ని సమీక్షించే నిబంధనలు రూపొందించడం, వైద్యవిద్య, ప్రమాణాలు విశ్వసనీయత పెంపొందించడం, వైద్య విద్యార్థుల్లో పోటీతత్వాన్ని సమీక్షించే నిబంధనలు రూపొందించడం నైతిక విలువలు నెలకొల్పడం వంటివి ఉండాలి. మార్గదర్శకాలను రూపొందించాలి. విద్యా విధానాన్ని నేషనల్ కమిషన్ రూపకర్త రంజిత్‌రాయ్ చౌదరి ఆధ్వర్యంలో నిపుణులతో కూడిన ప్రభుత్వ కమిటీ సూచించిన ప్రతిపానలను పరిగణించాలని యోచించడం అభినందనీయం. అంర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ల శిక్షణకు సంస్థలను వైద్య విలువలను సమీక్షించడానికి



2005 నుంచి 2014 కాలాన్ని అధ్యయ నాకి తీసుకుని పరిశీలించగా దాదాపు 60 శాతం వైద్య సంస్థలు తమపరిశోధనలేవీ అందిచలేదు. సరికదా కనీసం ఒక్క పరిశోధనా పత్రాన్ని అయినా ప్రచురించలేదు. ప్రయివేటు మెడికల్ కాలేజీలు అత్యధికంగా ఉన్న రాష్ట్రాలైనా తమ పరిశోధన పత్రాలు అందించకపోవడం ఘోరం. మెడికల్ కైన్సిల్స్ ఆఫ్ ఇండియా నేషనల్ బోర్డు ఆఫ్ ఇండియా సంస్థ కేవలం 25(4.3) సంస్థలు మాత్రమే ఏడాదికి వందకు మించి పరిశోధనా పత్రాలు సమర్పించాయి.

వేర్వేరు బోర్డులు ఏర్పాటు చేయాలన్న సూచన ప్రస్తుత ఎమ్‌సిఐ వ్యవస్తనే తిరిగి ఏర్పాటు చేయాలన్నది కేంద్రానికి ఆమోదయోగ్యం కాదు. ఇందులో స్వప్రయోజనాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. ఆమేరకు దీన్ని రూపొందించనుంది. వైద్యవృత్తితో సంబంధం లేని వారికి సామాజిక వైద్య నిపుణులను చేర్చుకుని పాలకవర్గాలు క్రమ బద్ధీ కరించడం ద్వారా ప్రజాప్రయోజనాలు నర వేర్చ డానికి వీవుతాంది. ఈ వ్యవహారంపై నిర్ణీత వ్యవధిలో దర్యాప్తు చేయాలన్న పార్లమెంటరీ కమిటీ డిమాండుపై 2014 లో పరిశీలకుల ఎంపిక జరిగినా స్పష్టమైన మార్గదర్శకాలు లోపించాయి. గుజరాత్, బీహార్‌ల నుంచి తక్కువ సంఖ్యలో ఇనస్పెక్టర్లను పంపించిన విషయంపై దర్యాప్తును ఎనడిఏ ప్రభుత్వం పూనుకోవడం మంచిపని . వైద్య వృత్తి వారిని ముఖ్యంగా పోస్టుగ్రాడ్యుయేట్లను తయారు చేయడానికి భారీఎత్తున ప్రక్షాళన, వ్యవస్థీకరణ లక్ష్యాలు తప్పనిసరి. అటు వంటి సంఖ్య వల్ల జనాభా నిష్పత్తి ప్రకారం వైద్యలను నియమించే విధానం అభివృద్ధి అవుతుంది. దేశం మొత్తం మీద వారు అందుబాటులోకి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. వైద్యకోర్సు పూర్తి చేసి ప్రాక్టీసు ప్రారంభించే ముందు రాష్ట్రాల్లో డాక్టరు అభ్యర్థులకు వీడ్కోలు పరీక్ష పెట్టాలన్న ప్రమాణాలు యోచించడం విలువైన చర్చనీయాంశం. వైద్య విద్య వాణిజ్యాన్ని వేగంగా పూడ్చిపెట్టడం తప్పనిసరి. ఈ పరిస్థితుల నేపథ్యంలో వైద్యవిద్యను పకడ్బందీ గా నిర్వహించే వ్యవస్థ అవసరం. నిధులు వెచ్చిండమే కాదు నిధులకు తగినట్లు విధులు నిర్వర్తిస్తున్నారా? లేదా అన్నదికూడా సమీక్షించుకోవాలి.పరిశోధనల్లో మన దేశం ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదని స్పష్టమవుతోంది. జన్యు మార్పిడి పంటలపై శాస్త్రీయ అధ్యయనం లోపించడాన్ని పార్లమెంటరీ స్థాయి సంఘం తన నివేదికలో తీవ్రంగా ఎత్తి చూపడం గమనించదగిన అంశం. మనుషుల ఆరోగ్యంపై జన్యు మార్పిడి (జిఎం) పంటల ప్రభావం ఎలా ఉందో మనదేశం లోని ఏ వ్యవస్థ శాస్త్రీయ అధ్యయనం చేయ లేదని నివేదికలో స్పష్టం చేసింది. ఎలాంటి అధ్యయనం లేకుండా జన్యు మార్పిడి పంటలను వాణిజ్యపరంగా ఆరోగ్య పరిశోధన విభాగం ఎలా అనుమతించిందని స్థాయి సంఘం ప్రశ్నించింది. జన్యు మార్పిడి పంటలను సాగు చేస్తున్న దేశాల అధ్యయనాలు ప్రస్తావించడంతో సరిపెడుతున్నారు తప్ప ప్రత్యేకంగా దీనిపై పరిశోధనలు చేపట్టడం లేదు. ఆ దేశాలతో కలిసి అధ్యయనం చేస్తే ఎన్నో విషయాలు వెలుగు లోకి వస్తాయి. జన్యుమార్పిడి పంటలు ఆహారంగా తీసుకున్న పశువుల్లో సంతాన సామర్థ్యం, రోగ నిరోధక శక్తి, వృద్ధాప్యం, ఇన్సులిన్ నియంత్రణ, కీలక అవయవాల్లో మార్పులు, జీర్ణ వ్యవస్థలో సమస్యలు వెలుగు చూశాయి. అయినా బీటీ పత్తిని ఆహారంగా తీసుకున్న పశువులపై పరిశోధనలు పరిమితంగా జరిగాయి. అలా కాకుండా పూర్తి స్థాయిలో శాస్త్రీయ అధ్యయనం సాగాలి. జన్యు మార్పిడి ఆవాలుకు సంబంధించిన అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉన్నప్పటికీ వాణిజ్య పరంగా అనుమతించడం ఆశ్చర్యం కలిగి స్తోంది.జన్యుమార్పిడి ఆవాలుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో ప్రయోగాలు చేయడానికి అనేక రాష్ట్రాలు అభ్యంతరం తెలుపుతున్నాయి. ఇక విద్యాలయాలు కూడా ప్రయోగాల పైనా పరిశోధనల పైనా ఆసక్తి చూపించడం లేదు. ప్రభుత్వం కూడా ప్రోత్సహించే చర్యలు చేపట్టడం లేదు. విశ్వవిద్యాలయాల నుంచి కళాశాలలు, పాఠశాలల్లో కూడా పరిశోధనలకు సంబంధించిన ప్రయోగాలు సరిగ్గా జరగడం లేదనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలిస్తే దాదాపు 1500 ప్రైవేట్ కాలేజీలు, 402 ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. సైన్సు గ్రూపులో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 2 లక్షల మంది వరకు ఉన్నారు. అయినా ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కెమిస్ట్రీ ప్రాక్టికల్స్‌కు సంబంధించి పరికరాలు ఏవీ విద్యార్థులకు తెలియక పోవడం విశేషం. కార్పొరేట్ కాలేజీల్లో ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నట్టు తెలుస్తోంది. రెండు మూడు బ్రాంచీలకు కలిపి ఒకే చోట చిన్న ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ఇంటర్‌బోర్డు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. మెజారిటీ కాలేజీల్లో అసలు ల్యాబ్‌లే లేవని అధికార వర్గాలు చెబుతున్నాయి.చిన్న ప్రైవేట్ కాలేజీల్లో ల్యాబ్‌లు ఉన్నప్పటికీ సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని అంటున్నారు. రాష్ట్రం లోని దాదాపు 1500 ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీల్లో 70 నుంచి 80 శాతం కాలేజీల్లో ప్రయోగశాలల సౌకర్యాలు అధ్వాన్నంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ప్రభుత్వ కాలేజీలు కూడా దీనికి ఏమాత్రం తీసిపోవడం లేదు. కళాశాల స్థాయి నుంచి ప్రయోగాలపై విద్యార్థులకు అవకాశం కల్పించకపోతే పరిశోధనలు చేయాలన్న ఆసక్తి వారికి ఎలా కలుగుతుందన్నది ప్రశ్నార్థకమే. **(వార్త రీసెర్చ్ డెస్క్)**

మహిళా చట్టాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి

రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునితారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 5 ప్రభాతవార్త : మహిళా చట్టలపై గ్రామ గ్రామన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని, జోగిని వ్యవస్థ నిర్మూలనకు మహిళలు పిడికిలి బిగించి ఎదిరిస్తూ పోరాడాల్సిన అవసరం ఎంతైన ఉందని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునితారెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్న అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేద్రంలోని అంబేద్కర్ భవనంలో రెండోరోజు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ తరతరలుగా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రభుత్వాలు ఎన్నిచట్టాలు తెచ్చిన ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని ఆందోళన వెలుబుచ్చారు. నాటి నుంచి నేటి వరకు మహిళలపట్ల లింగవివక్ష చూపుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదునిక యుగంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిన రకరకాలుగా చిన్నారుల నుంచి పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యా లయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవుటు సెక్టారుల్లో పని చేస్తున్న మహిళలపై ప్రతి రోజు ఏదో రకంగా దాడులు జరుగుతున్నాయని వాటిని ఎదిరించి నవారిపై యాసిడ్‌దారులు, ప్రేమ ఒప్పుకోలేదని గొంతు కోసి పారిపోయివడం లాంటి వార్తలను ప్రతి రోజు ప్రచార మాధ్యమాల్లో చూస్తునే ఉన్నామని మహిళాలకు రక్షణ, స్వేచ్ఛ కల్పిస్తున్నామ్ని చెప్పు కుంటూనే వారి స్వేచ్ఛకు కళ్యం వేస్తున్నారన్నారు. మూడ



మహిళాచట్టాల అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా చైర్‌పర్సన్ సునితారెడ్డి

చారాలను పూర్వీకులనుంచి వారసత్వంగా నేటికీ కొనసాగించం భాదకరమన్నారు. గ్రామాల్లో రచ్చ బడ్డతీర్పులు, కులపెద్దలు, గ్రామ పెద్దలు సమావేశాలు నిర్వహించి దేవాలయాల్లోనే మహిళలను జోగినిగా మార్చి దేవుడే నీ భర్త నీకు పుట్టిన పిల్లలకు దేవుడే తండ్రి అంటూ పిల్లలకు నూరిపోసే తంతూ నేటికీ కొనసాగడం విచిత్రమన్నారు. గ్రామం పెత్తందార్ల పెత్తనం చెలాయించి ఇలాంటి మూడచారాలను ముందు తరాలకు నడిపిస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేవుని పేరుతో మహిళను నాశనం చేయడం జోగిని అనే పేరుతో వారిని వాడుకోవడం జరుగుతుందన్నారు. ఆడవారిని రికార్డింగ్ డ్యాన్సులు, అసాంఘీగ దురాచారాలు చేయిస్తు కించపరుస్తున్నారంటున్నారు. మహిళలే కుంటే మనుగడలేదంటూ వేధికలపై మాటలు చెపుతూ స్త్రీలపైన దాడులు చేయడం కొంత మంది ఆచారాలుగా పెట్టుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి ఎదిరించి ఊచలు లెక్కపెట్టించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చట్టాలు ఉన్నా సమాజంలో అందరి ముందు చులకనైతమనే భావన చాలమంది నిరక్షరాస్యులే కుండా అక్షరాస్యులు కూడా ముందుకు రావడం లేదని పేర్కొన్నారు. మహిళలకు చట్ట సభల్లో, రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెపుతూనే వారిని వంటింటికే పరిమితం చేసి వారి హోదాల్లో భర్తలు పెత్తనం చెలాయిస్తు స్త్రీలకు వచ్చిన అవకాశాలను వారే వాడుకుంటున్నారన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు మంచి మంచి అవకాశాలు కల్పిస్తున్నామని పోలీసు వ్యవస్తలో మహిళ రక్షణ కోసం ప్రత్యేకంగా షీటీంలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం కొన్ని అరచకాలకు అడ్డుకట్ట వేడయం జరిగిందని తెలిపారు.

అంగన్‌వాడి, ఆశా కర్యకర్తలు, ఏఎన్‌లు, మహిళా సంగాల సభ్యులు గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి మహిలకు జరుగుతన్న అన్యాయాలపై భయాందోళన చెందవద్దని ప్రభుత్వాలు మనకు అనేక చట్టాలు కల్పించారని మహిళల్లో మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఎంపీపీ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రెండురోజుల పాటు జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న దాడులపై, ప్రభుత్వం కల్పించన చట్టాలపై ఎంతో నేర్చుకున్నామని గ్రామాల్లో కూడా అందరికి అర్థమయ్యేల చట్టాలపై అవగాహన తీసుకురావాలని మహిళలకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశుసంక్షేమ అధికారి జోష్న, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా, న్యాయవాడి విజేత, అంగన్‌వాడి కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసుల అభ్యున్నతికి ఎస్‌టి కమిషన్ కృషి

ఎస్‌టి కమిషన్ సభ్యురాలు మాయాచింతామన్ ఇవంతే



గోపన్‌పల్లి తండాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాయాచింతామన్ ఇవంతే

రంగారెడ్డిజిల్లా ప్రతినిధిహైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త దేశంలోని ఆదివాసులను అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎస్‌టి కమిషన్ అన్ని విధాల కృషిచేస్తుందని ఎస్‌టి కమిషన్ సభ్యురాలు మాయాచింతామన్ ఇవంతే అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా గోపన్‌పల్లితండాను ఎస్‌టి కమిషన్ సభ్యురాలు మాయా చింతామన్ ఇవంతే సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రజలు ఎక్కువ మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తారని పట్టణాలు అభివృద్ధి చెందటం వల్ల వారు భూములను కోల్పోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీరిని అన్ని విధాల ఆదుకోవాలని ఆమె కోరారు. గిరిజనుల పిల్లలకు విద్యను నేర్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని సంబంధిత అధికారులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధికి ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని వాటి గురించి కూడా తండావాసులకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏమైనా సమస్యలున్నట్లయితే జాతీయ ఎస్సీ కమిషన్‌కు నివేదికను సమర్పించాలని అట్టి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. అంతకు ముందు ఆమనగల్లు పాఠశాల విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనశాఖ డిప్యూటీ డైరెక్టర్ గిరిజ నశాఖ డిప్యూటీ డైరెక్టర్ కల్యాణ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మమత, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి, ఆర్డీఓ శ్రీనివాస్, ఎసిపి రవికుమార్, హైదరాబాద్ గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరి పాల్గొన్నారు.

అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యల బాట

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఏ మూల చూసిన ప్రతిరోజు ఎవరో ఒకరు ఆత్మహత్యలబాట పడుతున్నారు. కారణం ఏదైనా కావోచ్చు కాని రాష్ట్రంలో ఆత్మహత్యల మాట వినబడని రోజుండదు. చిన్న సమస్యలను తట్టుకోలేక ,క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. విద్యావంతులైన,చదువుకోని వారైనా,యువకులు,యువతులు,పిల్లలైన,దంపతులైన,ఎవరైనా సరే చిన్న చిన్న సమస్యలను తట్టుకోలేక సమిధలౌతున్నారు. ఉద్యోగం రాలేదనో ,తల్లిదండ్రులు మందలించారనో, ప్రేమలో విఫలమయ్యామనో, భార్య,భర్తల మధ్య గొడవలైన, తెచ్చిన అప్పులు తీర్చలేక, పిల్లలు తాము అడిగింది తల్లిదండ్రులుఇవ్వలేదనో ,చేసిన అప్పులు ఎలా తీర్చలో తెలియకో, వ్యాపారంలో నష్టాలు వచ్చాయనో, కళాశాల యాజమాన్యం వేధింపులతో, ప్రియుడు పెళ్లికి నిరాకరించాడని ఇలా రకరకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. నగరంలో అనుబంధాలు, అప్యాయతలుతగ్గిపోవడం, ఎదురింట్లో ఉన్నవారిని కూడా పలకరించుకోక పోవడం, తాము ఎదుర్కుంటున్నా సమస్య గురించి మిత్రులతో పంచుకోక పోవడం, భార్యా,భర్తలు ఒకరి నొకరు పట్టించుకోక పోవడం, పని ఒత్తిడిలో ఏం చేస్తున్నారో తెలియకపోవడం, వంటి వాటి వల్ల కూడ ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. యువత తమకు నచ్చింది చేయలేకపోతున్నామని బాధలో ప్రాణాలను తీసుకుంటున్నారు. నచ్చిన ఉద్యోగంరాలేదని, ఉద్యోగంలో ఒత్తిడి ఎక్కువగా ఉందని, ప్రతీ సమస్యకు చావే పరిష్కారం అనుకోని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఒక్క క్షణం ఆలోచించినా...ప్రతీ సమస్యకు చావే కారణం కాదు. ఒక్కక్షణం ఆలోచించిన నలుగురితో ఆ సమస్య గురించి చర్చించిన ఆత్మహత్య ఆలోచన నుండి బయటపడోచ్చు. చచ్చి సాధించేదేమిటి, పోరాడితే ఏ సమస్యనైన పరిష్యరించవచ్చు కాని ఇది ఆలోచించకుండా క్షణికావేశంలో నిర్ధాక్షిణ్యంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.సమస్య వచ్చినప్పుడు బెంబేలెత్తి పోకుండా పరిష్కారం కోసం పోరాడితే ఈ లాంటి ఆలోచన నుండి బయటపడోచ్చు.

ఆత్మహత్యలు చేసుకునే వారిలో విద్యావంతులే అధికం..చదువు బతకడం నేర్పాలి కాని ప్రస్తుతం చదువంటే ఓ వ్యాపారంగా మారిపోయింది, పిల్లలకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలి కాని నేడు పిల్లలు కూడా చిన్న సమస్యలకు కూడా ఆత్మహత్మలు చేసుకుంటున్నారు. ఉన్నత విద్య పూర్తి చేసి, చేతిలో డిగ్రి,పీజీ,పట్టాలుండి కూడా విద్యావంతులు సమస్యలను పరిష్కారించుకోలేక ఒత్తిడితో చావే పరిష్కారం అంటూ ఆత్మహత్యల బాట పట్టడం విస్మయానికి గురిచేస్తుంది. నేటి యువతరం చిన్న సమస్యను భూతద్దంలోచూస్తు ఆ సమస్యను పరిష్కరించుకోలేక పోతున్నారు..

స్థాయికి మించిన ఆలోచనలు కారణం...ఉన్నత చదువులు చదివిన యువకుల ఆలోచనలు కూడా ఉన్నతంగా ఉంటున్నాయి, చదివిన చదువుకు తగిన ప్రతిఫలం లబించ లేదంటూ, తమకంటే చిన్నవారికి మంచి ఉద్యోగం లబించి ఒదంటూ తల్లిదండ్రులు వారిని అవహేళన చేయడం,ఎవరో ఏదో అంటారని లోలోపల కుమిలి పోవడం, కష్టపడ కుండా ఒకేసారి ఉన్నతంగా ఎదాగాలనుకోవడం, అత్యాశతో ఏదో ఒకటి చేయడం,తీరా వచ్చాక సమస్యలలో ఇరుక్కుపోవడంవాటినుండి బయటకు రాలేక పోవడంవల్ల కూడా ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి.

చిన్నకారణాలకే ఆత్మహత్యల బాట...చదువులో వెనకబడ్డావంటూ తల్లిదండ్రులు మందలించడంతో ఓ యువకుడు హాస్టల్‌పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మరోఘటనలో మార్కులు తక్కువ వచ్చాయని హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకుంది.పహాడిషరీఫ్‌కు చెందిన ఓ యువకుడు అప్పులబాద బరించలేక అత్మహత్య చేసుకున్నాడు. మరోఘటనలో దుండిగల్‌కు చెందిన బాలిక కిటికి ఊచలకు ఉరేసుకుని ఆత్మహత్య చేసు కుంది.

కుటుంబ ఆత్మహత్యలు పెరిగిపోయాయి..ఈ మధ్య కొన్ని ఆత్మహత్యలు ప్రజలను కలిచి వేస్తున్నాయి, కుటుంబాలతో గ్రామంలో మొదిలన వారు కుటుంబంతో సహ ఆత్మహత్యలు చేసు కుంటు న్నారు. ఈక్విటి పెట్టుబడులలో నష్టాలు వచ్చా యని ఒ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది ,5 లక్షల అప్పులు తీర్చలేక అప్పుల భాద భరించలేక ఓ రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. యాద్రాది బువనగిరి జిల్లా రాజాపేట మండలం పాముకుంటలో ఒ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది.



అప్పుల భాదలు భరించలేక ఆత్మహత్యలు...రాష్ట్రంలో అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయి. పంట కోసం తెచ్చిన ఋణాలైన, పిల్లల చదువుల కోసం తెచ్చిన రుణాలైన, మరే ఇతర కారణాలతో తెచ్చిన రుణాలైన, వాటిని తీర్చలేక ఇక ఆత్మహత్యలే శరణ్యం అంటూ, కుటుంబాలతో సహ ఆత్మహత్యల బాట పడుతున్నారు.

ఈ మధ్య జరిగిన ఆత్మహత్యల వివరాలు..-5 లక్షల అప్పులు తీర్చులేక అప్పుల భాద భరించలేక, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం గ్రామపంచాయితికి చెందిన రైతు గ్రామ అద్యక్షుడు గుండబగవాన్ రెడ్డి, తనకున్న వ్యవసాయ భూమిలో వరిపంట సాగు చేశారు. అయితే పంటకు తెగు పట్టడంతో దిగుబడి సరిగాలేదు. పంటకోసం, పిల్లల చదువుకోసం తెచ్చిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది. మరోఘటనలో సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం మునిగడపకు చెందిన దుబ్బాసి బాలరాజ్ కొంతకాలంగా మూర్చవ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో అతడికి చికిత్స చేయించేందుకు అతని అత్త ,మామలు, వారితో పాటు మనుమలు,మనుమరాల్లు రావడంతో అందరు కలిసి ఇంటికి వాచ్చారు, కాగా వీరు కూడా అప్పుల బాధలు భరించలేక కుటంబంతో సహ ఆత్మహత్య చేసుకున్నారు.

మరో ఘటనలో వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ రెడ్డి షేర్‌మార్కెట్‌లలో పెట్టుబడులు పెట్టాడు,అతనితో పాటు ఊరి ప్రజలు కూడా పెట్టుబడులు పెట్టారు, కాగా షేర్ మార్కెట్‌లో నష్టాలతో ఆ కుటుంబం సర్వం కొల్పోయింది. అప్పుల కన్న వడ్డీలు పెరిగి పోవడంతో,అప్పులు ఇచ్చిన వారి బాదలు భరించలేక ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంది.

జాతీయ నేర రికార్డు బ్యూరో నివేదిక ప్రకారం.. జాతీయ నేర నివేదిక బ్యూరో నివేదిక ప్రకారం 2014 సంవత్సరంలో 1,31,666మంది ఆత్మహత్య చేసుకున్నారు,2015లో 1,33,623మంది ఆత్మహత్య చేసుకున్నారు,కాగా 2015లో ప్రతీ గంటకు 15 మంది ఆత్మహత్య చేసు కుంటన్నారు,అందులో అత్యదికంగా16,970మంది మహారాష్ట్ర, తమిళ నాడులో 15,777 మంది, పశ్చిమబెంగాల్‌లో 14, 602మంది, 2015లో తెలంగాణ చత్తీస్‌ఘడ్‌లో ఆత్మహత్యల 27.7శాతంగా నమోదైంది. కాగా కుటుంబ కల హాలతో, ఆరోగ్యసమస్యలతో, అప్పులబాధ బరించలేక, విద్యాసంభంద విషయాలతో ఎక్కువగా ఆత్మహత్యల బాట పడుతున్నారు.

ఆత్మహత్య నివారణ చర్యలు.. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో ఎక్కువ మంది ఉద్యోగులు, విద్యావంతులు, గృహినులు, రైతు కుటుంబాలకు చెందిన వారు ఉంటున్నారు, వీరికి వచ్చిన కష్టాన్ని పరిష్కారించుకునే ధైర్యం కోల్పోవడం, వంటి వాటి వల్ల ఆత్మహత్యల బాట పడుతున్నారు. కాగా ఇలాంటి సమస్యలు పెరుగుతూ పోవడం సమాజానికి ఎ మాత్రం మంచిది కాదు.

ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండటం కోసం స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్దలు, వ్యక్తిత్వ నిపుణులతో సదస్సులు ఏర్పాటు చేయాలి. వీటితో పాటు యోగా, మెడిటేషన్ ,ఒత్తిడిలో ఉన్నప్పుడు మంచి మ్యూజిక్ వినడం, భాదలను ఎప్పటికప్పుడు నలుగురితో పంచుకోవడం వంటివి చేయడం వల్ల కొంత వరు ఒత్తిడి నుండి బయటపడడానికి అవకాశం ఉంది. ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంటుంది. అంతె తప్ప చనిపోవడం వల్ల ఈ సమస్యలు పరిష్కారం కావు .తల్లిదండ్రులు కూడా ఒత్తిడితో బాదపడేవారిని ఇంకా ఒత్తిడి చేయకుండా ఆ సమస్య పరిష్కారాం ఆలోచించాలి. ఇలా చేయడం వల్ల కొంత వరకు ఒత్తిడినుండి ఉపశమనం కలిగి ఆత్మహత్మల బారి నుండి వారిని కాపాడవచ్చు.

రిపబ్లిక్ డే నాడు ఖైదీలకు క్షమాభిక్ష

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : రాష్ట్ర సచివాలయంలో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి రాజీవ్ త్రివేది సమక్షంలో శుక్రవారం నాడు ఖైదీల విడుదలపై ప్రత్యేక చర్చ జరిగింది. లా కమిషన్ చైర్మన్, రాష్ట్ర జైళ్ళ శాఖ డిజి వికె సింగ్, ఐజి ఆకుల నర్సింహ ఈ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు 3 గంటల పాటు జరిగిన చర్చలో ఖైదల విడుదలకు సంబంధించి విధి విధానాలను, మార్గదర్శనాలపై చర్చించారు. జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 5 సంవత్సరాల వాత్సవిక శిక్ష, రెండు సంవత్సరాల రెమిషన్ కలిపి క్షమాబిక్ష ప్రసాదించాలనే ప్రతిపాదన చర్చకు వచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్ర శేఖర రావు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ఉన్న తాదికారులు తెలిపారు, ఖైదీల విడుదలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడనున్నాయని సమాచారం

గంగిరెద్దులు ఆడించం : గంగిరెద్దుల సంఘం

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : పోలీసులు వైఖరి వల్ల తాము సంక్రాంతి పర్వదినం సందర్భంగా గంగిరెద్దులు ఆడించడం కష్టమవుతుందని గంగిరెద్దుల సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. తమ వృత్తిరిత్యా గ్రామ గ్రామం తిరిగి గంగిరెద్దులనాడించి పొట్ట పోసు కుంటుండే తమను కూడా బిచ్చగాళ్లలాగా భావించి పోలీసులు అరెస్టు చేస్తున్నారని వారు శుక్రవారం నాడు సచివాలయంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి హామి నిస్తూ ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని గంగిరెద్దుల వారికి ఇబ్బందులు లేకుండా చూస్తానని మంత్రి తెలిపారు. కొంత మంది బిక్షాటనను వృత్తిగా చేసుకొని గ్రామాల నుంచి కొంతమందిని తెచ్చి వ్యాపారం చేస్తున్నారని మంత్రి వారితో తెలిపారు. ప్రభుత్వం బిక్షమెత్తే వారికి పునరావాసం కల్పిస్తోందన్నారు. పని కూడా కల్పిస్తామని, వారికి శరణాలయాలు పెడ్తామన్నారు. అయితే బిక్షాటనకు గంగిరెరద్దుల వారికి ఎంతో తేడా ఉందని, గంగిరెద్దులు ఆడించడం వారి వృత్తి అని ఈ సంప్రదాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

దక్షిణ భారత దేశ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఏర్పాట్లు పూర్తి:జి.కిషన్

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: దక్షిణ భారత దేశానికి చెందిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి.కిషన్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు ఈ ప్రదర్శన సాగు తుందన్నారు. ప్రదర్శన కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

ప్రధానంగా ప్రదర్శనకు వచ్చే ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సికింద్రాబాద్‌లోని సెయింట్ ప్యాట్రిక్ స్కూల్ లో ఈ ప్రదర్శన సాగుతుందని తెలిపారు.

ప్రదర్శనకు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలకు గురికాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బెంగుళూరుకు చెందిన విశ్వేశ్వరయ్య టెక్నాలజీ మ్యూజియం వారి సహకారంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రదర్శనలో తమిళ నాడు, కర్ణాటక, మహారాష్ట్ర, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు హాజరవుతారని తెలిపారు.

సైన్స్, పర్యావరణం, సహజ వనరులు. నీటి సంరక్షణకు సంబంధించిన అంశాలు ఈ ప్రదర్శనలోని అంశాలన్నారు. ఈ అంశాలపై విద్యార్థులు రూపొందించిన వాటిని ప్రదర్శిస్తారని తెలిపారు. ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభిస్తారని తెలిపారు. ముగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

గవర్నర్ వ్యవస్థపై మరోసారి చర్చ

రాజ్‌భవన్‌లో కాంగ్రెస్ గరం గరం...బిజెపిలో కూడా ఇదే వేడి

ప్రభాతవార్త హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాతలు ఏ ఉద్దేశ్యంతో రాష్ట్రాలకు గవర్నర్ల వ్యవస్థను అంకురార్పణ చేశారో కానీ, పలు సందర్భాల్లో ఈవ్యవస్థ కేంద్రంలో ఉన్న అధికార పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదనే అపవాదును మూటగట్టుకుంటున్నది. ఈ స్థాయిలో కాకపోయినా శుక్రవారం నాడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నర్సింహన్ తాజాగా ఒక ప్రత్యేక వివాదంలో పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకొని గవర్నర్‌ను వినతి పత్రం అందించిన సమయంలో జరిగిన వాదోపవాదాలు చర్చనీయాంశమయ్యాయి. గవర్నర్ టిఆర్ఎస్ నాయకుడుగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తడం గమనార్హం. ఇప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో రాజ్‌భవన్ వెలుపల గవర్నర్‌పై విమర్శలు చేసిన సందర్భాలు అధికంగానే ఉన్నప్పటికీ తన సమక్షంలోనే తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగి, పెద్ద గొంతుతో మాట్లాడుకోవడం, అవి కేకలుగా మారేవరకు పోవడం దేశ చరిత్రలోనే దాదాపుగా మొదటిసారి అని చెబుతున్నారు. సమస్య ఏదైనా, బాధ్యులు ఎవరైనా రాజ్యాంగ నేతగానున్న గవర్నర్ ను నిలదీసేంతగా పరిస్థితి మారడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి సంప్రదాయం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాష్ట్ర స్థాయిలో అత్యున్నత పదవిగా గవర్నర్ వ్యవస్థ ఉండగా, ఆ రాజ్‌భవన్ కూడా వివాదాస్పదం కావడానికి కారణం ఏమిటి, కారకులు ఎవరనే విషయంపై మరింత లోతుగా చర్చ జరగాల్సి ఉంది. సాధారణంగా ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ విధానాలు కాని, ఇతర లోటుపాట్లు కానీ ప్రతిపక్షాలకు చెందిన వారు గవర్నర్‌కు వివరించి, తమ అభిప్రాయాలను చెప్పి, వాటిపై ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని కోరడం పరిపాటి. ఇదే విధంగా శుక్రవారం నాడు పిసిసి అధ్యక్షుడు ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఇటీవల బీజెపి నేతలు కొందరు కూడా గవర్నర్ వ్యవహారంపై రాజ్‌భవన్ బయట విమర్శలు చేయడం గమనార్హం. అయితే తెలంగాణ, ఏపి రాష్ట్రాల బీజెపి నేతలు కూడా గవర్నర్‌పై ఆరోపణలు చేయడం చర్చనీయాంశమవుతున్నది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు రెండు కీలక విషయాలపై గవర్నర్‌కి ఫిర్యాదు చేసేందుకు రాజ్‌భవన్‌కు వెళ్లారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా జరుగుతున్న వరుస హత్యలు వివరించడంతోపాటు ఇందులో పేరుకు పోయిన అవినీతిని గవర్నర్ దృష్టికి తెచ్చేలా వినతి పత్రం రూపొందించి గవర్నర్‌ను కలిశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్న మంద కృష్ణ అంశం కూడా ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఆయన వద్ద ప్రస్తావించారు. ఈ రెండు విషయాలపైనే కాంగ్రెస్ అధికారం దృష్టి సారించి ప్రభుత్వ పరంగా జరుగుతున్న లోటుపాట్లను గవర్నర్‌కు వివరించే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అయితే సాధారణంగా ఇలాంటి సందర్భాల్లో రాజ్‌భవన్‌లో ఎవరున్నా సమస్యలు విని, సమానుపితంగా మాట్లాడి రాజకీయ నేతలను పంపించివేయడం జరుగుతుంది. ఇక్కడ వాదోపవాదాలు తావుడడానికి. కానీ కాంగ్రెస్ నేతలు ఈ అంశాలను ప్రస్తావిస్తున్న సందర్భంగా గవర్నర్ కూడా జోక్యం చేసుకొని తన వాదనను ముందుకుతేవడంతోనే ఈ చర్చల సందర్భంగా కొంత వేడి వాతావరణం ప్రారంభమైందని విశ్వసనీయ సమాచారం. గవర్నర్ తాము వినతి పత్రంలో ప్రస్తావించిన సమస్యల పట్ల సానుభూతిగా మాట్లాడకుండా ప్రభుత్వ విధానం సరిగానే ఉన్నట్టు అనే విధంగా మాట్లాడటం వల్ల వాదోపవాదాల వేడి పెరిగిందని కాంగ్రెస్ నేతల ఒకరు తెలిపారు. ప్రభుత్వాల పనితీరు, విపక్షాల బాధ్యత అంశాలు అక్కడ వాదనలో రావడంతో అవి వాడివేడి వాదనకు దారితీసిందని అంటున్నారు. కాంగ్రెస్ నేత ఒకరు నేరుగా గవర్నర్‌ను పక్షపాతిగా, టిఆర్ఎస్ నేతగా మాట్లాడుతున్నారనే వరకు ఈ సంభాషణ పెరిగిందని తెలుస్తోంది. అయితే ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య సంప్రదాయాలకు వ్యతిరేకమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా గవర్నర్ల వ్యవహారశైలిని ప్రచారం ఉన్నప్పటికీ తెలంగాణ, ఏపి ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్‌పై బిజెపి నేతలు కూడా విమర్శలు చేయడం గమనార్హం. తెలంగాణ బిజెపి నేతలతోపాటు ఏపికి చెందిన బిజెపి నేత కూడా ఒక దశలో ఈ గవర్నర్‌పై ఆరోపణలు చేశారు. అయితే ఏపీ రాజకీయాలో కేంద్రంగా కాకుండా, ఏపీ పట్ల విమర్శలు చేశారు. అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం గవర్నర్ పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సమయంలో, రాష్ట్ర విభజన జరగక ముందు ఇదే గవర్నర్ వైఖరిపై టిఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేశారు. విభజనకు వ్యతిరేకంగా గవర్నర్ నాడు కేంద్రానికి వ్యతిరేకంగా రిపోర్టులు చేరవేస్తున్నారని కీలక నేతలు కూడా తీవ్రంగానే ధ్వజమెత్తారు. అయితే పరిస్థితి నేడు పూర్తిగా మారింది. టిఆర్ఎస్ అగ్రనేతలు గవర్నర్‌ను అధికంగానే గౌరవించడం వల్ల పాత విమర్శలు అన్నీ కొట్టుకుపోయాయి. ఇక ఏపికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నేతలు మాత్రం గవర్నర్ వైఖరిపై కొంత అసంతృప్తివ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కేంద్ర సర్కార్‌కు తాబేదార్లుగా గవర్నర్ల వ్యవరిస్తున్నారని, ఈ పదవిని రద్దు చేయాలని గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు పదవిపై తన అభిప్రాయాన్ని వెల్లడించేవారు. ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చెప్పుచేతల్లో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ రాంలాల్, ఎన్టీఆర్‌ను పదవీచ్యుతున్ని చేసి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును ముఖ్యమంత్రిగా నియమించిన సమయంలో రాష్ట్రంలో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తించి పోయేలా జరిగింది. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలోనూ ఇద్దరు గవర్నర్లు ఏదో ఒక కారణంతో విమర్శలకు గురి అయిన విషయం తెలిసిందే. రాజ్యాంగ నేతగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన గవర్నర్ల వ్యవస్థ పైనే గతంలో అనేకసార్లు చర్చ జరుగుతూనే వస్తున్నది. గవర్నర్లు రాగద్వేషాలకు అతీతంగా పనిచేస్తే ఈ పరిస్థితి ఉండదు కానీ, వారిపై ఒత్తిడిలు పెరిగిన సందర్భాల్లో కానీ, స్వంత నిర్ణయాల సమయంలో కాని వారి వైఖరి వల్ల ఈ వ్యవస్థ మొత్తంగా వివాదాస్పదమవుతున్నది. ఎన్టీఆర్ హయాంలో రాంలాల్ పై కూడా నేరుగా ఎలాంటి చర్చ రేకపోయినా, బహిరంగంగానే ఆయన పట్ల బొమ్మను దగ్ధం చేశారు. వ్యతిరేకంగా పెద్దయెత్తున ఊరేగింపులు జరిగాయి. చివరికి రాంలాల్‌కు ఉద్వాసన తప్పలేదు. కాగా ఎన్టీ తివారీ కూడా వ్యక్తిగత విమర్శలతోనే దిగాల్సి వచ్చింది. రాజ్‌భవన్‌లో రాసలీలలంటూ ప్రచారం జరగడంతో తివారికి తిరుగుబాటా తప్పలేదు. అయితే గతంలో జరిగిన రెండు సంఘటనలకు ప్రత్యేక వేరే ఉంది. రాజకీయ కారణాలతో ఎన్టీఆర్‌ను పదవి నుంచి దించి నందున గవర్నర్ కు అవమానం జరిగింది. కాగా తివారి విషయం ఆయన వ్యక్తిగత లోటుపాట్ల వల్ల జరిగింది.

గోపాలపురం మార్కెట్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటిని పునర్వ్యవస్థీకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీర వెంకట సత్య నారాయణ చైర్మన్‌గా నక్క చిట్టిబాబు వైస్ చైర్మన్‌గా ఏర్పాటుచేసిన ఈ కమిటీలో బి.నారాయణ మూర్తి, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, వీరాఘవులు, హేమలత, వరలక్ష్మి, అబ్బులు, జల్లూరి బాబ్జి, సత్య నారాయణ, ఆర్.బాల గంగా దర తిలక్, షేక్ సికిందర్, డి. వెంకటేశ్వర రావు, లింగాల పుల్లయ్య, అక్కిన సుబ్బారావు, ఏలూరు మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, కొవ్వూరు మార్కెట్ అసిస్టెంట్ డైరెక్టర్, గోపాలపురం గ్రామ సర్పంచి సభ్యులుగా నియమితులయ్యారు.

మహిళా శిశు సంక్షేమ శాఖలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త : మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేసే ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి) ని ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా, శిశు, వికలాంగుల, సీనియర్ సిటిజన్ శాఖ కార్యదర్శి కె.సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీకి అదనపు కార్యదర్శి టి.సూర్య కుమారి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. డిప్యూటీ సెక్రటరి భాస్కర్, ఎస్.కె వి.సాయి లత, ఎన్జీవోల్ ఎమ్‌జె సోషల్ సర్వీస్ సొసైటీ సభ్యులుగా ఉంటారు. కమిటీ సభ్యుల పదవీకాలం మూడేళ్ళకు మించకుండా ఉంటుంది. కమిటీ సభ్యులుగా నియమితులయ్యే ఎన్జీవోలు, ఇతర అసోసియేషన్ల ప్రతినిధులకు ప్రభుత్వం అలవెన్సు చెల్లించడం జరుగుతుంది.

గిరిజనులు దేశ వ్యాప్తంగా సమస్యలు ఎదుర్కొంటున్నారు

జాతీయ ఎస్టి కమిషన్ సభ్యురాలు మాయాచిత్తమన్

సైఫాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: గిరిజనుల సమస్యలను ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యురాలు మాయాచిత్తమన్ విచారం వ్యక్తం చేశారు. గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసమే జాతీయ ఎస్టీ కమిషన్ ఉందని ఆమె స్పష్టం చేశారు. శుక్ర వారం రాత్రి బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె వివిధ గిరిజన సంఘాల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన సందర్భంగా ప్రసంగించారు. శనివారం నగరంలో అన్ని శాఖలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో గిరిజనుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళతానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు నారాయణ అధ్యక్షత వహించారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ, సలహాదారు రామ్మోహనరావు తదితరులు మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులకు ప్రమోషనల్లో రిజర్వేషన్‌లు అమలు జరగడం లేదని తెలిపారు. అంతే, తెలంగాణ రాష్ట్రాలలో వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చరాదని ఆమెకు విజ్ఞప్తి చేశారు. గిరిజనాభివృద్ధి సంస్థ అంసపు డైరెక్టర్ సర్వేస్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా గిరిజనాభివృద్ధి సంస్థ అధికారి రమాదేవి, హైదరాబాద్ జిల్లా అధికారి రామేశ్వరి దేవి, బిజెపి నాయకుడు అమర్‌సింగ్‌తిలావత్ పాల్గొనగా, వివిధ గిరిజన సంఘాల నాయకులు లోకిని రాజు, రఘు, వాడాల భాస్కర్, అంజయ్య నాయక్, గిరిజనాభివృద్ధి సంస్థ ప్రతినిధులు కమాలాకర్‌రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, సుభాన్ పాల్గొన్నారు.

క్రిస్టియన్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

క్రిస్టియన్ కౌన్సెల్ ఆఫ్ తెలంగాణ సభలో హోంమంత్రి నాయిని



భారతదేశ ప్రార్థన దినోత్సవ సభలో పాల్గొన్న హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి తదితరులు

హైదరాబాద్,జనవరి 5 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో క్రిస్టయన్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మత బోధన ఎక్కడైనా స్వేచ్ఛగా చేసుకోవచ్చని హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో దాడులు జరిగితే సహించేదిలేదని, పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శుక్రవారం పెరేడ్ గ్రౌండ్‌లో క్రిస్టియన్ కౌన్సెల్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన భారతదేశ ప్రార్ధన దినోత్సవం సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగ కల్గకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నామని, కొందరు శక్తులు కెసిఆర్ పాలనపై బురద చల్లేందుకే కుట్రలు చేశారని వారి ఎత్తులు తిప్పికొట్టామన్నారు. క్రిస్మస్ పండగను మన ప్రభుత్వం మనరాష్ట్ర పండుగ గుర్తించి పేద క్రిస్టయన్లకు దుస్తులు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌క దక్కుతుందన్నారు. అదే విధంగా మహిళలపై దాడులు జరగకుండా ఉండేందుకు 100 షీటీమ్స్‌లను ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పిస్తు_మని చెప్పారు. క్రైస్తవులుంటే శాంతి కాముకులని ఏసుప్రభు పాపులను రక్షించాలని సందేశం ఇవ్వడం శాంతికి శుభసూచకమని, ప్రభువు ఆశీర్వాదం ఉన్నంతవరకు అందరం సుఖ సంతోషాలతో ఉంటామని వివరించారు. స్వచ్ఛ్ భారత్ ఉంటే శుభ్రంగా ఉండటం కాదు, మనస్సుంతా స్వేచ్ఛగా ఉండాలన్నారు. ప్రజాసేవకు క్రైస్తవ బోధకులు కృషి చేయాలని, ఇప్పటికే ఉచిత విద్య, ఆరోగ్యవంటి సేవలం దిస్తున్నారని కొనియాడారు. అదే విధంగా ప్రపంచ ప్రఖ్యాత సువార్తికులైన డా.బిల్లీగ్రాహం కుమార్తె ఆన్‌గ్రాహంలోట్జ్ అతిథిగా హాజరై ప్రపంచంలో శాంతి కోసం మనమంతా దేవుని ప్రార్దించాలని, భారతదేశంలో ఎన్నో సంప్రదాయాలకు నిలయమని, ఈదేశమంటే తనకు ఎంతో గౌరవమని, మానాన్న కూడా భారతదేశం గురించి పలు దేశాల్లో ప్రసంసించారని పేర్కొన్నారు. తాను ఈదేశానికి రావడంతో ఐదోసారి, జీసస్ కోసం ఎన్ని పర్యాయాల వస్తానిని చెప్పారు. దేవుని ఆశీస్సులు ఉనన్నంతవరకు అందరు సంతోషంతో జీవిస్తారని, సమాజంలో అందరిని గౌరవించికుంటూ పేదలకు సేవచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నగర మేయర్ బొంతు రామ్మోహన్ ప్రసంగిస్తూ సిఎం కెసిఆర్ క్రైస_్తవుల అభివృద్ధి కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవల జరిగిన కిస్‌మస్ వేడుకలను పురస్కరించుకుని పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారని, తెలంగాణ క్రిస్టయన్లు బంగారు తెలంగాణలో బాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషిచేయాలని కోరారు. చర్చ్‌లకు సంబంధించి సమస్య లుంటే తాను ముందుండి పరిష్కారిస్తానని హామీఇచ్చారు. పేదలకు మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. క్రిస్టియన్ కౌన్సెల్ చీఫ్ పార్టనర్, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో క్రిస్టయన్లపై ఎన్నో దాడులు జరిగాయని, అనేక ఇబ్బందులు ఎదుర్కొనమని, కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత క్రిస్టయన్లను గుర్తించి ప్రత్యేక పథకాలు అందజేస్తున్నారని ప్రసంసించారు. గతంలో చర్చిలు నిర్మించుకోవాలంటే కలెక్టర్ అనుమతి తీసుకోవాల్సి ఉండేదని, దానివల్ల ఏడాది వరకు కూడా చర్చి ఏర్పాటు చేయడానికి అనుమతి లభించేవికావు. కానీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చర్చిలు నిర్మించుకునేందుకు స్ధానిక గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీ ద్వారా అనుమతి తీసుకుని నిర్మించుకునే అవకాశం కల్పించడం ఎంతో గర్వ కారణమని కొనియాడారు. రాష్ట్రంలో క్రిస్టియన్ సోదరులు బంగారు తెలంగాణ కోసం దేవుని ప్రార్దనలు చేయాలని సూచించారు. మాజీ డిప్యూటీ సిఎం రాజయ్య, పార్ల మెంటు సభ్యులు మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, సాయన్న, పుడ్ కమిషన్ సభ్యులు ఆనంద్, మైనార్టీ కమిషన్ సభ్యులు రాజారం ప్రతాప్, డా. విద్యా స్రవంతి, గజ్జెల నాగేష్ పాల్గొన్నారు.

చర్చ్‌లకు ప్రభుత్వ స్ధలాలను కేటాయించాలి : మతబోధకులు సాల్మన్‌రాజు రాష్ట్రంలో క్రైస్తవుల చర్చిల కోసం కేటాయించే భూములు ప్రభుత్వ స్ధలం మాత్రమే ఇవ్వాలని, ఇతర స్ధలాలు ఇవ్వకూడదని మతబోధకులు సాల్మన్‌రాజు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా సమాధులకు కూడా భూములు కేటాయించాలని, సికింద్రాబాద్‌లో ఉన్న బైసన్‌పోల్ మైదానం యదావిధిగా ఉంచాలని కోరారు. స్వేచ్ఛ బారత్ అంటే వీధులు శుభ్రంగా ఉంచుకోవడం కాదు, మనుషులందరి మనస్సు కల్మిషాం లేకుండా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛ భారత్ అర్ధమని వివరించారు. డానియేల్, బిషప్ గొల్లపల్లి, మెహన్ బాబు, జాన్ ప్రసంగించారు.

నకిలీ ఆధార్‌కార్డు, ఓటర్ కార్డుతో

పాస్‌పోర్టు పొందిన మయన్మార్ దేశస్తుల ఆరెస్టు

సైదాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: నకిలీ ఆధార్‌కార్డు, ఓటరు కార్డుతో పాస్‌పోర్టు పొందిన ఇద్దరు మయన్మార్ దేశస్తులను వారికి సహకరించిన ఒక ఏజంటును కాంచన్‌బాగ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మయన్మార్ దేశస్తుడైన నజర్ ఉల్ ఇస్లాం అలియాస్ హాఫీజ్ ఉల్ హాఖ్(40) సికింద్రాబాద్‌లోని బావర్చి హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తు బాలాపూర్‌లోని ఇమాముద్దీన్ కాలనీలో నివాసముంటున్నాడు. నజర్ ఉల్ ఇస్లాం తనతో పాటు భార్య ప్రవీణ్ అక్తర్ పేరుపై నకిలీ ఆధార్‌కార్డులు, వోటర్ గుర్తింపు కార్డులు తయారు చేయించాడు. అంతేగాక వాటితో మయన్మార్ దేశస్తురాలైన తన భార్య ప్రవీణ్ పేరుపై ఏజంట్ సత్తర్ ఖాన్ సహాయంతో పాస్‌పోర్టును కూడా తీసుకున్నాడు. దీనిపై సమాచారం అందుకున్న స్పెషల్ బ్రాంచి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు కాంచన్‌బాగ్ పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి నిందితులు నజర్ ఉల్ ఇస్లాం, ప్రవీణ్ అక్తర్, సత్తర్‌ఖాన్‌లతో పాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న తలాబ్‌కట్ట భవానినగర్‌కు చెందిన మహ్మద్ జకెర్, బాలాపూర్ ఇమాముద్దీన్ నగంకు చెందిన మహ్మద్ జువేల్, ఓల్డ్ సంతోష్‌నగర్ కాలనీకి చెందిన ఇస్మాయిల్‌ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి నకిలీ ఆధార్‌కార్డులు, ఓటరు కార్డులు, పాస్టపోర్టును స్వాధీనం చేసుకున్నారు.

త్వరలో ఫ్రెంచ్ పెట్టుబడిదారుల బృందం రాక

కెటిఆర్‌తో ఫ్రెంచ్ రాయబారి భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి5: తెలంగాణ ప్రభుత్వ పనితీరు గురించి చాలా సానుకూల అంశాలు విన్నట్లు ఐటీ, పరి శ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావుతో భారత్‌లో ఫ్రెంచ్ రాయబారి అలెగ్జాండర్ జీగ్లర్ చెప్పారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి కెటిఆర్ నివాసంలో వీరిద్దరు సమావేశం అయ్యారు. ఫ్రెంచ్, భారత్‌ల మధ్య శతాబ్దాలుగా సాంస్కృతిక సంబంధాలున్నాయని ఇప్పటికీ చాలా మంది ఫ్రెంచ్ జాతీయులు హైదరాబాద్ నగరంలో ఉన్నారని జీగ్లర్ గుర్తు చేశారు. అనేక ఫ్రెంచ్ కంపెనీలు నగరంలో తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు కార్యకలాపాల్లోనూ ఫ్రెంచ్ కంపెనీ భాగస్వామిగా ఉందని జీగ్లర్ చెప్పారు. ఫ్రెంచ్ కంపెనీల నుంచి తెలంగాణ ప్రభుత్వం పనితీరు మీద సానుకూలమైన ఫీడ్ బ్యాక్ వచ్చిందని మంత్రి కెటిఆర్‌కు తెలిపారు. మూడేళ్లలో తెలంగాణ రాష్ట్రం చాలా డైనమిజం చూపించిందని, మూడేళ్లలో రాష్ట్రం సాధించిన ప్రగతికి రాయబారి అలెగ్జాండర్ అభినందనలు తెలిపారు. ఫ్రెంచ్ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రధాన కారణం ఇక్కడ ఉన్న ఇన్నోవేషన్ అని,, ఈ రంగంలో హైదరాబాద్ నగరం ముందు వరుసలో ఉందన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన టి హబ్‌ను ఆయన పొగడ_్తలతో ముంచెత్తారు. తమ దేశంలోని బోర్డో నగరంతో హైదరాబాద్ అనుబంధాన్ని రాయబారి జీగ్లర్ ఈ సమావేశంలో ప్రస్తావించారు. బోర్డో నగరంతో కలిసి హైదరాబాద్ నగరంలో మొబిలిటీ అంశంపైన పరస్పర సహకారం అందించుకునేందుకు ట్రామ్ రవాణా సౌకర్యం ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే 50 మంది ప్రసిద్ధ ఫ్రెంచ్ పెట్టు బడిదారుల బృందం ఇక్కడికి రానున్నదని వెల్లడించారు. ఫ్రెంచ్ కంపెనీలకు, పెటు బడి దారులకు అనుసంధాన కర్తగా పనిచేసేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని మంత్రి కెటిఆర్‌కు రాయబారిగా అలెగ్జాండర్ హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉన్న పెట్టుబడుల అవకాశాలను, ప్రభుత్వ విధానాలను రాయబారి అలెగ్జాండర్‌కు మంత్రి కెటిఆర్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రగతి శీల పారిశ్రామిక విధానం, అనుమతుల ప్రక్రియల ద్వారా ఇప్పటికే తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలుఫ్రెంచ్ కంపెనీల గురించి ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. తెలంగాణకు ఫ్రెంచ్ పెట్టుబడులు వచ్చేందుకు సహకరించాలన్న మంత్రి కెటిఆర్ విజ్ఞప్తికి రాయబారి జీగ్లర్ సానుకూలంగా స్పందించారు. ఫ్రెంచ్ నుంచి రానున్న పెట్టుబడిదారుల బృందానికి తెలంగాణ ప్రభుత్వ ఆతిథ్యం ఇస్తామని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా ఏరోస్పేస్, డిఫెన్స్, ఫార్మా రంగాల్లో ఫ్రెంచ్ పెట్టుబడులను ఆశిస్తోందన్నారు. ఫ్రెంచ్ కాన్సుల్ జనరల్ పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ పాల్గొన్నారు.

వీడిన హత్య కేసు మిస్టరీ

ప్రియుడి మోజులో పడి భర్తను హతమార్చిన భార్య


సంఘటన వివరాలను మీడియాకు వెల్లడించిన డిసిపి రామచంద్రారెడ్డి

ప్రభాతవార్త - నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం పరిధిలోని జిల్లేడుజెల్క గ్రామంలో గత డిసెంబర్ 31న లభ్యమైన గుర్తు తెలియని మృతదేహం కేసును చౌటుప్పల్ పోలీసులు ఛేదించారు. డిసెంబర్ 31న జిల్లేడుచెక్క వద్ద లభించిన గుర్తు తెలియని మృతదేహంను ఆ గ్రామానికి చెందిన పశువుల కాపరులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరిన పోలీసులు మృతదేహంను పరిశీలించారు. మృతుడి జేబులో కార్పెంటర్ వస్తువుల కొనుగోలు చిట్టీ లభించింది. చిట్టిపై ఉన్న చిరునామాతో పోలీసులు అక్కడికి వెళ్లి సమాచారం తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన వస్తువులకు మృతుడు ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించాడు. దీంతో పోలీసులు సునాయసంగా మృతుడి ఆచూకీ తెలుసున్నారు. ఈ విషయాన్ని మృతుడి భార్యకు వివరించారు. మృతదేహంను తీసుకెళ్లే క్రమంలో మృతుడి భార్య కదలికలు, మానసికంగా మార్పులపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో సైతం మృతదేహంకు గాయం అయినట్లు వచ్చిన ఆదారంతో పోలీసులు ఆ కోణంలో కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు సాగించారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో డిసిపి ఇ.రామచంద్రారెడ్డి మీడియాకు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన జ్యోతి(22) గత ఆరేళ్ల క్రితం హైద్రాబాద్‌లోని నాచారంలో మేనమామ తాలూకు వివాహానికి వచ్చింది. ఆ వివాహ వేడుకల్లో నాచారంకు చెందిన మహంకాళి కార్తీక్(22)తో ప్రేమలో పడింది. ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు(32)తో వివాహం చేశారు. వృత్తిరిత్యా నాగరాజు కార్పెంటర్‌గా హైద్రాబాద్‌కు వచ్చి జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. ఇదే సమయంలో ఇటీవల అదే ప్రాంతంలో ఉంటున్న కార్తీక్ ఫోన్ నెంబర్‌ను జ్యోతి కనిపెట్టింది. నిత్యం గత ప్రేమ వ్యవహారాలను కొనసాగిస్తూ అక్రమ సంబందాన్ని నడుపసాగింది. దీన్ని గమనించిన భర్త నాగరాజు భార్య జ్యోతిని మందలించాడు. ఎలాగైనా ప్రేమించిన కార్తీక్‌ను వివాహం చేసుకోవాలని జ్యోతి భావించింది. గత 15 రోజుల క్రితం మెడికల్ షాపులో నిద్రి మాత్రలు కొనుగోలు చేసింది. డిసెంబర్ 31వ తేదీన ఇంటికి వచ్చిన భర్త నాగరాజుకు పాలల్లో నిద్ర మాత్రలు కలిపి తాగించింది. దీంతో నిద్రలోకి వెళ్లిన భర్త నాగరాజును మెత్తదిండు సహాయంతో తలపై అణగబట్టి హత్య చేసింది. అనంతరం ప్రియుడు కార్తీక్‌కు విషయం తెలిపింది. వెంటనే కార్తీక్ తన స్నేహితులైన నాచారంకు చెందిన మహ్మద్ బిస్మిల్లాఖాన్(19), నబియల్ గౌరవ్ దీపక్(24) లాలాపేటకు చెందిన శివప్ప నరేష్(23)ల సహాయంతో కార్తీక్ తన మేనమామ కారు సహాయంతో మృతదేహంను కారులో వేసుకుని నిర్మానుష్యంగా ఉన్న జాతీయ రహదారి పక్కనే ఉన్న జిల్లేడుజెల్క గ్రామంలోని చెట్లల్లో పడవేసి వెళ్లిపోయారు. మృతదేహాన్ని కింద వేసే క్రమంలో తలకు గాయమైంది.

అదే రోజు సాయంత్రం పశువుల కాపరులు గుర్తు తెలియని మృతదేహాన్ని చూశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కాగా కేసును చాకచక్యంగా ఛేదించిన చౌటుప్పల్ పోలీసులను డిసిపి రామచంద్రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎసిపి రమేష్, సిఐ నవీన్‌కుమార్, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

మీనా,సురేష్‌చంద సెలవులపై వెళ్లే అవకాశం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి5:మూడు రోజుల క్రితం బదిలీ వేటుకు గురైన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సురేష్‌చంద, బిఆర్ మినా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. వారు సెలవులపై వెడుతారనే ప్రచారం కూడా జరుగుతుంది.

పశు సంవర్ధక శాఖలో ఉన్న ప్రభుత్వ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి సురేష్‌చందను రాష్ట్ర ఆర్థిక కమిషన్ సభ్య కార్యదర్శిగా, రెవెన్యూలో ఉన్న ప్రభుత్వ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి బిఆర్ మినాను నూతనంగా ఏర్పడిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ ఆదేశాలు జారీ చేశారు కూడా. ఇప్పటి వరకు పెద్ద పోస్టులు చేస్తూ వచ్చిన బిఆర్ మినా చిన్న పోస్టులోకి బదిలీ కావడంపై ఆవేదన చెందుతున్నారని అంటున్నారు. సురేష్ చంద సెలవుపై వెడతారనే అంటున్నారు. వీరిద్దరు సీనియర్ అధికారులు. వారితో పాటు 30కు పైగా జరిగిన ఐఎఎస్‌ల బదిలీల వెనుక రాజకీయ వత్తిడి బాగా పని చేసిందని ప్రచారం సాగుతోంది. ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరెడ్డి సొంత జిల్లాల కలెక్టర్ల నుంచే ఆరోపణలు ఎదుర్కొన్నారు. కానీ తర్వాత ఆ ఇద్దరి ఎమ్మెల్యేలు పెద్దల వద్ద చేసిన వత్తిడి కారణంగా సదరు కలెక్టర్లకు స్థాన భ్రంశం జరిగింది.

భారీ స్థాయిలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

పోలీసు శాఖకు కొత్త సంవత్సర కానుక

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: తెలంగాణలో భారీ సంఖ్యలో పోలీస్ కానిస్టేబుల్ నియామకాలకుకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడింది. కొత్త సంవత్సర కానుకగా 9,281 కానిస్టేబుళ్ళ భర్తీకి పోలీస్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 1,810 పోస్టులు సివిల్ విభాగంలో, 2,760 ఆర్మ్‌డ్, 56 ఎస్ఎఆర్సీపిఎల్, 4,065 టీఎఎస్ఎస్పీలో ఖాళీలున్నాయి. సివిల్ విభాగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన మూస నియామక పద్ధతులకు స్వస్తి చెప్పి ప్రిలిమినరీ, రాత పరీక్షలతో పాటు దేహ ధారుడ్య పరీక్షలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత మెయిన్ పరీక్షలను నిర్వహించి నియామకాలు చేపట్టనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. జనవరి 11 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోనే సంబంధిత వివరాలను చూడవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ పూర్ణచంద్రరావు తెలిపారు. బీసీ అభ్యర్థులకు 400 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 200 రూపాయలు ఫీజు ఉంటుందన్నారు. ఈ ఫీజును మీ సేవా, ఈ సేవా, ఎపీ ఆన్‌లైన్, టీఎస్ ఆన్‌లైన్, గేట్‌వే ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్ష ఏప్రిల్ 3న ఉదయం పది గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందన్నారు. పరీక్షలో ఓసీ అభ్యర్థులు 40 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 30 శాతం మార్కులు సాధిస్తేనే సాధారణ పరీక్షలకు అర్హత సాధిస్తారని తెలిపారు. కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి. హోంగార్డుల విషయంలో కొంత సడలింపును కల్పించారు. హోంగార్డులకు 18 నుంచి 33 ఏళ్ల వరకు ఉన్న వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

టిఇఇఐఎ డైరీని ఆవిష్కరించిన మంత్రి జగదీష్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: తెలంగాణ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం సెక్రటెరియట్‌లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ ఎజి రమణ ప్రసాద్, చీఫ్ అకౌంట్స్, ఆడిట్ ఆఫీసర్ భద్రినాథ్, సంఘం అధ్యక్షుడు మధు శ్రీనివాసరావు, సత్యనారాయణ రాజు, కాంతారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అండగా ప్రభుత్వం

మంత్రి కాలువ శ్రీనివాసులు



గెనిగెరలో గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

కణేకల్లు,అనంతపురం జిల్లా జనవరి5ప్రభాతవార్త,: బడుగు,బలహీన వర్గాల ప్రజల కు తే.దే.పా ప్రభుత్వం అన్నివేళల అండగా ఉంటుందని ప్రతి ఒక్కరు జీవితంలో ఆనందంగా ఉండేందుకు మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయిడు నిరంతరం కృషి చేస్తున్నాడని రాష్ట్ర గ్రామీణ గృహనిర్మాణశాఖ మంత్రి కాలువశ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జిల్లా కణేకల్లు మండలం గెనిగెర గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ ఎర్రమ్మ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే, గ్రామీణ గృహనిర్మాణశాఖమంత్రి కాలువముఖ్యఅతిదులుగా హాజరైయ్యరు. వేలాది మంది ప్రజలు రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి విదంగా ప్రత్యేకంగా చేయించిన ఘజమాలను మంత్రికి వేసారు.
జే.సి.బి తో ఘజమాలను తీసుకురాగ ఆహారం మద్యలో నుంచి మంత్రి ,మాజీ ఎమ్మెల్సీ లకు గోపాల్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం ఎర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలుచేస్తున్నదని అన్నారు. రైతులను అన్నివేళలా ఆదుకోవడంలో ముందుంటుందని రాజకీయాల కు, పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా రైతులు గురించి వ్యతిరేకంగా మాటాడినా, రైతులను ఇబ్బంది పెట్టినా, ఉరుకునే ప్రశక్తే లేదని ఇది రైతు ప్రభుత్వం రైతులు ఉంటేనే ప్రభుత్వాలు అని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతులు తరగతిగదులు, ప్రహరి గోడలు, వంటగదులు తదితర వాటికి ప్రభుత్వం రూ.42కోట్లు మంజూరు చేయబోతోందని త్వరలో పనులు చేపడుతామని అన్నారు. అలాగే ఎన్నోఎళ్ళ గా గెనిగెర, అబాపురం గ్రామాలకు రోడ్డు వసతి లేక ఇబ్బంది పడుతుండడంతో రూ.230 కోట్లు మంజూరు చేసామని త్వరలో రోడ్డు వేయిస్తానని మంత్రి పేర్కొన్నారు. ఆదర్శవంతమైన సమాజం దిశగా అడుగువేస్తాం అని అన్నారు. గత 20సంవత్సరాల్లో అనంతపురం జిల్లా 17 సంవత్సరాలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు కోరల్లో ఉన్నప్పటికి రైతులు అధైర్యపడకుండా గట్టిగా నిలబడ్డారని మంత్రి వివరించారు. ఇటీవల మహిళలు అన్ని రంగాల్లో రానిస్తూ మగువలకు దీటుగా స్వశక్తితో అడుగులు ముందుకేస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ మెట్టుగోవిందరెడ్డి మాట్లాడుతూ తే.దే.పా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని పేదల అభ్యున్నతికి నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.

స్వయంకృతాపరాధమే కుటుంబం ఉసురు తీసింది

రాజేశ్వరరెడ్డి కుటుంబం మృతి వెనుక కథనాలు

ప్రభాతవార్త ప్రతినిధి, విశాఖపట్నం: జీవితంలో తాను చేసే తప్పిదాలు ఒక్కొక్కసారి మెడకు చుట్టుకునే ప్రమాదాలు సంభవిస్తాయి. తెలిసి చేసినా తెలియక చేసినా శిక్ష మాత్రం అనుభవించాల్సిందే. ఆరిలోవలో వెలుగు చూసిన కుటుంబం ఆత్మహత్య వెనుక అనేక కోణాలు వెలుగు చూస్తున్నాయి. ఆర్థిక లావాదేవీల విషయంలో మృతుడు చేసిన పొరపాట్లు పీకకు బిగుసుకుపోవడంతో భార్య పిల్లలతోపాటు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాస్తవాలు ఏమైనప్పటికి నిండు నూరేళ్ళు జీవించల్సిన భార్యా పిల్లలను కూడా తనతోపాటు తీసుకుపోయాడు. ఆరిలోవ ప్రాంతంలో ఈ సంఘటన తీవ్ర సంచలనానికి దారి తీసింది. ఐటీఐ పూర్తి చేసిన రాజేశ్వరరెడ్డి కనిగిరి కొత్తపేట ప్రాంతంలో తండ్రి సూచన మేరకు ఓ దుకాణం ప్రారంభించాడు. వ్యాపారం సాఫీగానే సాగేది. అయితే స్నేహాలు ముడిపడడంతో తాగుడు, జూదం వంటి అలవాట్లకు లోనయ్యాడు. అటువంటి సమయంలో స్వతహాగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పదవీ విరమణ చేసిన తండ్రి జులాయిగా తిరిగే కొడుక్కి ఆస్తిలో వాటా ఇస్తే పూర్తిగా పాడు చేసే అవకాశం ఉంటుందని అదే అన్నను గార్డియన్‌గా చేసి రాజేశ్వరరెడ్డిలో మార్పు వచ్చిన అనంతరం అతని వాటాను అప్పగించే విధంగా నిర్ణయించుకున్నారు. అయితే ఈ నిర్ణయం రాజేశ్వరరెడ్డిలో కోపాన్ని కలిగించింది. తన స్నేహితులతో కలిసి అన్న కుమార్తెను కిడ్నాప్ చేసి పోలీసులకు అడ్డంగా బుక్ అయ్యాడు. దీంతో పోలీసు కేసు నమోదు కావడంతో అక్కడి నుంచి జెండా ఎత్తేసిన రాజేశ్వరరెడ్డి కొంత కాలం విశాఖలో తలదాచుకోవడానికి ఆరిలోవ ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. అయితే రెండు రోజుల ముందునుంచే భార్యాభర్తలు ఏదో విషయంలో గొడవ పడడం కారణంగానే భార్య సౌమ్య చెన్నైలోని తన అమ్మా నాన్నలతో ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలుస్తోంది. ఫోన్ చేసిన సమయానికి ముందే తన పిల్లలకు విషమిచ్చినట్టు చెప్పుకొచ్చిన సౌమ్య తాము కూడా ఆత్మహత్య చేసుకుంటున్నామని చివరి సారిగా మాట్లాడాలనిపించి మాట్లాడుతున్నానంటూ తల్లిదండ్రులకు చెప్పింది. వెనువెంటనే ఆమె తల్లిదండ్రులు నగర పోలీసులకు సమాచార మిచ్చారు. అనేక నింధనలు మోసినట్టు రాజేశ్వరరెడ్డి భార్య తన ఆవేదనను ఆమె తండ్రికి ఫోన్ ద్వారా తెలిపింది. అంటే వివాహం జరిగిన నాటి నుంచి ఆమె నరకాన్ని చూసింది తప్ప ఏనాటూ సంతోష జీవితాన్ని అనుభవించిన దాఖలాలు లేవన్నది స్పష్టం అవుతోంది. కిడ్నాప్ కేసులో తన భర్తకు శిక్ష పడితే తమ పరిస్థితి ఏంటన్నది కూడా పాపం వీరు ఆలోచించి ఉంటారు.

ప్రేమించాడు పెళ్లాడాడు.. పరారయ్యాడు...!

ఫేస్ బుక్ తెచ్చిన తంటా .. స్టీల్‌ప్లాంట్ పోలీసులకు పిర్యాదు

గాజువాక,జనవరి5,ప్రభాతవార్త: ఫేస్‌బుక్ మంచి చెడు రెండు చేస్తుందని ఓ ప్రేమికురాలకు తెలిసొచ్చింది. ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పరచుకుని ఆతరువాత ప్రేమ, సహజీవనం ,వివాహం చేసుకున్న భర్త ఢిల్లీలో విడిచిపెట్టిన సంఘటనపై స్టీల్‌ప్లాంట్ పోలీసులకు శుక్రవారం పిర్యాదందింది. స్టీల్‌ప్లాంట్‌లో జూనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న కిషన్‌పాల్ సింగ్ అనే ఉక్కు ఉద్యోగికి 2017 జనవరిలో ఢిల్లీ ప్రాంతానికి చెందిన కిరణ్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది . ఆపరిచయం ప్రేమకుదారితీసింది. ఫేస్‌బుక్‌లో చాటింగు సహజీవనానికి ,వివాహానికి దారితీసింది. గత ఏడాది జనవరినుంచి ఆగస్టువరకు పరిచయం ఆతరువాత ప్రేమాయణం ఇరువురు మధ్యసాగింది. ఇక ఇద్దరు వివాహం చేసుకోవాలని ఆగస్టునెలలో నిర్ణయించుకున్నారు. ఈక్రమంలో డిసెంబర్‌వరకు ఇరువురు సహజీవనం చేశారు. డిసెంబర్ 28న ఢిల్లీకు చెందిన కిరణ్‌సింగ్‌ను కిషన్‌లాల్ వివాహమాడాడు. అయితే స్టీల్‌ప్లాంట్‌లో జె.ఎంగా పనిచేస్తున్న సింగ్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఇరువురు ఢిల్లీ పయనమయ్యారు. అక్కడకు వెళ్లిన తరువాత కిరణ్‌సింగ్‌ను ఇంటివద్ద దింపి అక్కడనుంచి వెళ్లిపోయాడు. కంగారు పడ్డ అతడు భార్య ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంది. ఇక ఆఇంటి పెద్దలకు చెప్పి తన కట్టుకున్నవాడు మోసగించాడని నిర్ధారణ వచ్చిన ఆమె స్టీల్ ప్లాంట్ పోలీసులకు శుక్రవారం పిర్యాదు చేసింది.

పోలీస్ బృందానికి ఎట్టకేలకు బెయిల్ మంజూరు

ప్రభాతవార్త ప్రతినిధి, విశాఖపట్నం: ఏసీబీ కేసులో రాజస్థాన్‌లో పోలీసులకు పట్టు బడిన నగరానికి చెందిన పోలీసు బృందం రెండు నెలల పాటు జైలులో మగ్గి శుక్రవారం బెయిల్ మంజూరై బైట ప్రపంచాన్ని చూసే అవకాశాన్ని నోచుకున్నారు. అయితే శని, ఆది వారాలు సెలవు దినం కావడంతో సోమవారం వారిని జైలు నుంచి విడుదల చేసే అవకాశం ఉంది. అయితే ఏ కండీషన్‌లో వీరికి బెయిల్ మంజూరు చేశారన్నది స్పష్టంగా తెలియరాలేదు. రెండు నెలల పాటు జైలులో వారు బైట కుటుంభీకులు పడరాని పాట్లు పడ్డారు. దీనికి సంబంధించి పూర్వా పరాల్లోకి వెళ్లితే ఓ రోబరీ కేసులో నింధితుల నుంచి బంగారాన్ని రికవరీ చేసేందుకు రాజస్థాన్‌కు నార్త్ సబ్‌డివిజన్ సిఐ చౌదరి, మహారాణిపేట క్రైం ఎస్ఐ గోపాలరావు, పరవాడ క్రైం ఎస్ఐ షరీఫ్, వన్‌టౌన్ కానిస్టేబుల్ హరిప్రసాద్‌ల బృందం రెండు నెలల కిందట రాజస్తాన్ వెళ్ళారు. అయితే అనూహ్యారీతిలో నింధితుల నుంచి లంచం తీసుకుంటున్నారన్న అభియోగంపై అవినీతి నిరోధకశాఖకు అడ్డంగా బుక్కయ్యారు. విషయాన్ని తెలుసుకునేందుకు నగర పోలీసు కమిషనర్ యోగానంద్ డీసీపీ బాజ్‌పాయ్‌ను అక్కడికి పంపారు.

సచివాలయం స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అమరావతి, జనవరి5 ప్రభాతవార్త: సచివాలయం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2017విజేతలకు సచివాలయం 3వ బ్లాక్‌లోని సంఘం కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, టూరిజంశాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్‌మీనాల బహుమతులు అందజేశారు. క్రికెట్, రన్నింగ్, షెటిల్ తదితర పోటీలలో పురుష, మహిళా విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్‌మీనా మాట్లాడుతూ నూతన రాష్ట్రంలో మొదటి సారిగా నిర్వహించిన సచివాలయం ఉద్యోగుల క్రీడా పోటీలను విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. మరో అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విన్నర్స్‌గా, రన్నర్స్‌గా నిలవడం కంటే పాల్గొనడం ముఖ్యమన్నారు. క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్న మహిళా ఉద్యోగులను ఆయన అభినందించారు. సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఉప్పులూరి మురళీ కృష్ణ మాట్లాడుతూ వయసుతో సంబంధంలేకుండా ఉద్యోగులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఈ పోటీలలో పాల్గొన్నారన్నారు. ఆలిండియా సివిల్ సర్వీసెస్ స్విమ్మింగ్ 2016లో కాంస్య పతకం సాధించిన కె. వెంకట్రావు, సౌత్ ఏషియన్ వెటరన్ టేబుల్ టెన్నీస్‌లో రజత పతకం సాధించిన బి సుజాతలను సభకు పరిచయం చేశారు. నూతన రాష్ట్రంలో తొలి స్పోర్ట్స్ మీట్ విజయవంతంపట్ల ఆనందం వ్యక్తం చేశారు

విచారణ తంతుపై వెల్లువెత్తుతున్న సందేహాలు


విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో తీవ్ర సంచలనం కలిగించిన కనకదుర్గమ్మ ఆలయంలో క్షుద్రపూజల వ్యవహారంలో కొత్త కోణాలు వెలుగుచూస్తున్నాయి. అయినప్పటికి శుక్రవారం ప్రభుత్వం నియమించిన నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు ఇవ్వబోయే నివేదికలోని పలు అంశాలను వెల్లడించారు. వారి విచారణలో ఆలయంలో ఎటువంటి .తాంత్రిక పూజలు జరగలేదని స్పష్టం చేసే దిశగా సాగుతున్నట్లు భక్తులు అనుమానిస్తున్నారు. కానీ అసలు వీడియో ఫుటేజీలను ఆలయ అధికారులు సెన్సార్ చేసేశారనే విషయంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి పూజలు జరగలేదని స్పష్టం చేసేప్పుడు ఇప్పటివరకు మీడియాకు ఆలయంలోని మొత్తం వీడియో ఫుటేజిలను ఎందుకు ప్రదర్శించలేదని వారు ప్రశ్నిస్తున్నారు.
ఇప్పటివరకు ఎటువంటి పూజలు జరగలేదని ఇటు ప్రధానార్చకులు బద్రీనాద్ బాబు, దేవాలయ ఇఓ ఏ సూర్యకుమారి ప్రకటించగా, రెండు రోజుల క్రితం పోలీసుల అదుపులో వున్న ముగ్గురు నిందితులు పూజలపై చిక్కుముడి విప్పారు. ప్రధాన అర్చకుడి అనుమతితోనే డిసెంబర్ 26న పూజలు నిర్వహించామని ఆ ముగ్గురు నిందితులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం.

కొన్ని రోజులాగి.... ఈవో బదిలీ

మొత్తం రాష్ట్రమంతా సంచలనం కలిగించిన ఈ వ్యవహారంలో ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు భావిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఇఓను బదిలీ చేస్తే పూజలు జరిగిన మాట వాస్తవమని ఒప్పుకున్నట్లేనన్న భావనతో వున్నట్లు సమాచారం. ఇఓ పూజలు చేసినట్లు పలువురు చేసిన ఆరోపణల్లో నిజమేనని నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం ఈ వ్యవహారంలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సున్నితమైన అంశం కావడం తోపాటు హిందువుల మనోభావాలు దెబ్బతినిపోయే అవకాశముందని భావిస్తోంది.

టిడిపి మాజీ అధ్యక్షుడు రామన్నచౌదరి మృతి

శ్రద్ధాంజలి ఘటించిన మంత్రులు, ఎమ్మెల్యేలు



రమన్న చౌదరి ఫైల్ ఫోటో

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి: . తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఏడిసిసి బ్యాంకు అధ్యక్షులు రామన్నచౌదరి(80) గురువారం అర్థరాత్రి స్వర్గీయులైయ్యారు. ఆయన మృతితో బంధువులు, సానుభూతిపరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుఖఃసాగరంలో మునిగసాగారు. రామన్నచౌదరి భౌతికాయానికి శుక్రవారం మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళుల్పంచారు. ఆయన పార్టీకి, జిల్లాకు చేసిన సేవలను స్మరించుకుని కొనియాడారు. నగరంలోని కోర్టు రోడ్డులోనున్న స్వగృహానికి రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు, రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ పల్లెర ఘునాథ్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి ఛీఫ్‌విఫ్ పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, బి.కె. పార్థసారథి, జేసి. ప్రభాకర్‌రెడ్డి, హనుమంత్రి రాయ చౌదరి, వరదాపురంసూరి, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, జెడ్పీచైర్మన్ పులనాగరాజు, టీడీపీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్, మాజీ డిసిఎంఎస్ అధ్యక్షులు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, అనంతపురం సెంట్రల్ స్టోర్ మాజీ అధ్యక్షులు అనిల్‌కు మార్‌చౌదరి, టీడీపీ మాజీ ప్రచార కార్యదర్శి వీరాంజినేయులు, అనంతపురం మార్కెట్ యార్డు చైర్మన్ ఆదినారాయణ తదితర టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు వెళ్లి రామ న్నచౌదరి పార్థవదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు లక్ష్యం

మంత్రి శిద్దా రాఘవరావు

కురిచేడు, జనవరి 5, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖా మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని బయ్యవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాటాడుతూ ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలవద్దకు పాలన, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఉద్దేశ్యం ఒక్కటేనన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నేరుగా గ్రామాల్లోకి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. పింఛన్‌లు పెంచిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.

అనంతలో జన్మభూమి రచ్చరచ్చ

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలోని 19వ డివిజన్‌లో నిర్వహించిన గ్రామ సభ రచ్చ రచ్చ అయింది. మిస్సమ్మ స్థలాలను పేదలకు పంచాలని వామపక్ష పార్టీల నేతృత్వంలో బాధితులు గ్రామసభలోకే బ్యానర్ పట్టుకొని హాజరై ఎంఎల్‌ఏ ప్రభాకర్‌చౌదరి, మేయర్ స్వరూపను నిలదీశారు. మిస్సమ్మ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిని టిడిపిలోకి చేర్చుకొని ఇప్పుడు పట్టించుకోరా అంటూ ఆందోళనకారులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపి జెసి దివాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు బి.కె.పార్థసారధి, ప్రభాకర్‌చౌదరి తదితర టిడిపి నాయకులు మిస్సమ్మ స్థలాలను పేదలకు పంచుతామని గతంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సిపిఐ నాయకులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎంఎల్‌ఏ, మేయర్‌లను నిలదీశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, సిపిఐ నాయకుడు లింగమయ్య, నారాయణస్వామి తదితరులు ఈ నిరసనకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ మిస్సమ్మ స్థలాలను పేదలకు పంచే విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఇందులో పేదలకు అండగా ఒకపట్టణ వాసిగా, ఎంఎల్‌ఏగా శాయ శక్తులా కృషి చేస్తానన్నారు.

సత్ కర్మలతోనే జీవితాలు సార్థకం

లక్నో నుంచి శ్రావణ బెళగొళ ంహాపాదయాత్ర
ంిందూపురం చేరుకున్న జైన్ గురూజీ

హిందూపురం, జనవరి 5 ప్రభాతవార్త: జీవరాశుల్లో ఎంతో ఉన్నతమైన మానవజన్మను సత్కర్మలుతోనే సార్థకం చేసుకోవాలని దిగంబర జైన్ గురూజీ ఆచార్య శ్రీ 108 సుధర్మ సాగర్ మహరాజ్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ లక్నో నుంచి కర్ణాటకలోని బాహూబలి నిలయమైన శ్రావణబెళగోలకు కాలినడకన వెళ్తున్న గురూజీ మార్గమధ్యంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు హిందూపురం చేరుకున్నారు . హిందూపురం జైన్ సంఘం అధ్యక్షులు నాగేంద్రకుమార్, చారుకీర్తి, బాబులాల్ మొదలగువారితోపాటు మహిళలు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుర వీధుల్లో ఈ యాత్ర కొనసాగింది. పాండురంగనగర్‌లోని చారుకీర్తి నివాసంలో స్వామిజి బస చేశారు. సాయంత్రం జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో సుధర్మసాగర్ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. కర్మఫలాలను ఎవరు తప్పించుకోజాలరని అందుకే మనం చేసే పని సత్కార్యాలతో కూడినదిగా ఉండాలని హితవు చెప్పారు. మరలా పాదయాత్ర ప్రారంభమై రాత్రికి కర్ణాటక రాష్ట్రం గౌరిబి దనూ రుకుచేరుకుంటుందని జైన్‌ప్రతినిధులు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు

సిపిఎస్ నుచి విముక్తి కలిగించండి

సిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్

సిపిఎస్ అనేది ఉద్యోగుల పాలిట శాపం అని దీన్ని తొలగించాలని సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ బాజీ డిమాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 12న ట్రెజరీల వద్ద ధర్మయుద్ధం పేరిట ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నెల 17న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మాకు తీపికబురు చెబుతారని ఆశిస్తున్నామనాన్నరు. ఈ సమావేశంలో ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం అజిప్రసాదరావు, రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో శ్రీవారి నామాలు వినిపించండి

లక్కీడిప్‌లో టిక్కెట్లుకాలాన్ని తగ్గించండి
"డయల్‌యువర్ ఇఒ"కు భక్తుల ఫిర్యాదులు,సూచనలు

తిరుమల,జనవరి 5 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠంగా...ప్రసిద్ధ ఆధ్యాత్మికక్షేత్రం తిరుమలలో నిత్యం పవిత్రమైన శ్రీవారి నామాలు వినిపించేలా చూడాలని విజయవాడకుచెందిన ప్రశాంతి కోరారు. భక్తుల్లో మరింత భక్తిభావం పెంపొదించేందుకు చూడాలని సూచించారు. దీనిపై ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ సమాధానిమస్తూ ఈ సూచన బావుందని ఆదిశగా చర్యలు తీసుకుంటామన్నారు. వరంగల్‌నుంచి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తిరుమలలో నాదనీరాజనం వేదిక తరహాలో అఖండనామసంకీర్తన వేదికను అభివృద్ధిచేయాలని సూచించారు. ఇక్కడ భక్తులు అఖండహరినామసంకీర్తన చేయాలంటే మరీ ఇబ్బందిగా వుందన్నారు. ఇందుకు ఇవో మాట్లాడుతూ త్వరలో దీనిపై చర్చించి నిర్ణయంతీసుకుంటామని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో "డయల్‌యువర్ ఇవో"కార్యక్రమం జరిగింది. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ గంటపాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పలుప్రాంతాలనుంచి మొత్తం 24మంది తమ ఫిర్యాదులు, సూచనలు, సలహాలు ఇవోకు తెలియజేశారు. విజయవాడనుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమలలో సప్తగిరి అతిధిగృహం నిర్వహణ సరిగాలేదని, రథసప్తమికి ఆన్‌లైన్‌లో గదులుకేటాయించాలని కోరారు. దీనిపై ఇవో సింఘాల్ స్పందిస్తూ సప్తగిరి అతిధిగృహాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పర్వదినాల సమయంలో భక్తులు ఎక్కువగా వస్తున్నందున ఆన్‌లైన్‌లో గదులు కేటాయింపు వుండదన్నారు. చొప్పదండినుంచి లక్ష్మీకాంతం మాట్లాడుతూ అలిపిరినడకమార్గంలో గాలిగోపురం వద్ద కల్యాణకట్టను ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై ఇవో సమాధానమిస్తూ పరిశీలిస్తామన్నారు. తిరుమలలో భక్తులు వేచివుండాల్సిన అవసరం లేకుండా తలనీలాలు సమర్పించేలా చూస్తున్నామన్నారు. హైదరాబాద్‌నుంచి పెరుమాల్, బెంగుళూరునుంచి చంద్రశేఖర్ మాట్లాడుతూ కల్యాణం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో దొరకడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి ఇవో సమాధానమిస్తూ ప్రతినెలా మొదటిశుక్రవారం ఆన్‌లైన్‌లో శ్రీవారి ఆర్జితసేవల టిక్కెట్లు విడుదలచేస్తున్నామన్నారు. హైదరాబాద్‌కుచెందిన లక్ష్మీ మాట్లాడుతూ దాతలకు ఆన్‌లైన్‌లోకాకుండా పాస్‌పుస్తకాలను ఇవ్వాలని కోరారు. ఇందుకు సమాధానంగా ఇవో పరిశీలించి ఎంతవరకు సాధ్యమవుతోందో చూస్తామన్నారు. విశాఖపట్నంనుంచి రమణరావు మాట్లాడుతూ పరకామణిసేవకు వచ్చామని, సిబ్బంది ప్రవర్తన సరిగాలేదన్నారు. ఇవో సమాధానంగా సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడంద్వారా అలా జరగకుండా చూస్తామన్నారు. దాతలు శ్రీవారి దర్శనం చేసుకుంటేనే లడ్డుప్రసాదాలు పొందేలా వున్న నిబంధనలను సడలించాలని సూచించారు. దీనిపై ఇవో సింఘాల్ పరిశీలించి సాధ్యాసాధ్యమైనంతవరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

2018 ఏప్రిల్ కోటా ఆన్‌లైన్‌టిక్కెట్లు విడుదల

ఆన్‌లైన్‌లో 56,593టిక్కెట్లు



తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా వున్న భక్తులకు శ్రీవారి ఆర్జితసేవలలో పాల్గొనే అవకాశం కల్పించే ఒదుకు వీలుగా 2018 ఏప్రిల్‌నెలకు సంబంధించిన 56,593 వేల ఆర్జితసేవా టిక్కెట్లు శుక్రవారం విడుదలచేసినట్లు టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఇందులో లక్కీడిప్‌లో 10,6 58టిక్కెట్లుగాను సుప్రభాతం 7,878, తోమాల 120, అర్చన 120, అష్టదళ పాదపద్మారాధన 240, నిజపాద దర్శనం 2,300టిక్కెట్లు వున్నాయన్నారు. ఇక సాధా రణ కోటాలో ఆన్‌లైన్‌లో 45,935టిక్కెట్లకుగాను విశే షపూజ 1,875టిక్కెట్లు, కల్యాణోత్సవం 11,250,, ఊంజల్‌సేవ 3,000, ఆర్జితబ్రహ్మోత్సవం 5,805, వసంతోత్సవం 11,180, సహస్రదీపాలంకరణసేవ 12,825 టిక్కెట్లు వున్నాయి. ఈ టిక్కెట్లను శుక్రవారంవిడుదలచేశారు.

స్వామివారి సర్వదర్శనానికి 8గంటలు



తిరుమల,జనవరి 5 ప్రభాతవార్తప్రతినిధి: గతఐదురోజుల నుంచి అటూఇటూ పెరిగిన భక్తుల రద్దీ తిరుమలలో శుక్రవారం మళ్ళీపెరిగింది. పెరిగిన భక్తులతో సాయం త్రానికి 8గంటలు సమయం సర్వదర్శనానికి కేటాయి స్తున్నారు. సాయంత్రం 6గంటలకు 23కంపార్టు మెంట్లు నిండి 8గంటలు సర్వదర్శం సమయం కేటాయిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6గంటలవరకు సుమారు 37,716వేలమంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం 2.53కోట్ల రూపాయలు చేకూరింది.

ఎస్వీబిసి అక్రమాలపై విచారణ

టిటిడి ఇవో ఎకెసింఘాల్

తిరుమల,జనవరి 5 ప్రభాతవార్త: ప్రసిద్ధహిం దూధార్మికసంస్థ టిటిడిలో మతంతో సంబంధంలేకుండా 1989వసంవత్సరం వరకు ఉద్యోగనియామకాలు జరిగాయని, 2007వరకు టీచర్‌పోస్టులకు ఎవరైనా దరఖాస్తుచేసుకోవచ్చని, మిగిలిన అన్నిపోస్టులకు హిందువులుమాత్రమే అర్హులని టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ వెల్లడించారు. 1989నుంచి 2007వరకు 39మంది, 2007 తరువాత 5మంది అన్యమతస్థులు ఉద్యోగాలు పొందినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ 44మంది అన్యమతస్థులపై నివేదికల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ఇవో సింఘాల్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవన్‌లో జరిగిన "దయల్ యువర్ ఇవో "కార్యక్రమం అనంతరం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. టిటిడి ఉద్యోగుల్లో 44మంది అన్యమతస్థులు వున్నట్లు గుర్తించామని, వారికి నోటీసులు పంపామని తెలిపారు. ఎస్వీబిసిలో వచ్చిన ఆరోపణలపై సివిఎస్వో ఆకేరవికృష్ణ విచారణ చేపట్టి నివేదిక రూపొందించారని తెలిపారు. ఈ నివేదికను పరిశీలించి ఈ నెలాఖరులోపు తగిన చర్యలు తీసుకుంటామనఅనరు. ఈ మీడియా సమావేశంలో టిటిడి ,పిఆర్వో డాక్టర్ తలారి రవి, ఏపిఆర్వో నీలిమారావు పాల్గొన్నారు.



శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో క్రీడల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఫిబ్రవరిలో రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు

విజయవాడ సిటి, జనవరి 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 5వ స్థాయి రెవెన్యూ క్రీడలను ఫిబ్రవరి 9, 10, 11 తేదీల్లో కాకినాడలో నిర్వహిస్తామని ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్ప రాజు వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాటాడుతూ ఎంతో పనివత్తిడికి గురవుతున్న ఆంధ్రరాష్ట్ర రెవెన్యూ సిబ్బందికి ఈ క్రీడల తో కొంతమేర ఉపశమనం లభిస్తుందని ఆకాంక్షించారు. ఈ క్రీడోత్సవాల ప్రారంభంలో ఉపముఖ్య మంత్రులు కెఇ కృష్ణమూర్తి, చినరాజప్ప, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, భూపరిపాలన శాఖ కమీషనర్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, పాల్గొంటారని, చివరిరోజున సిఎం చంద్రబాబు పాల్గొంటారని ఆయన వివరించారు.

107, 121 జివోలు తక్షణం అమలు చేయాలి

విజయవాడ సిటి, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు గత సంవత్సరం జూన్, జూలై నెలల్లో 107 జిఓ గ్రాట్యూటి మంజూరుకు, ఫ్యామిలి పెన్షన్ ఇస్తూ 121 జిఓ ఆమోదించినప్పటికి ఇప్పటివరకు ఫైనాన్స్, ట్రెజరీ శాఖల అధికారుల నిర్లక్ష్యంతో అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యామిలీ పెన్షన్ ఆమోదించిన దేశంలోనే ప్రథమ రాష్ట్రంగా, గ్రాట్యూటి ఆమోదించిన ద్వితీయ రాష్ట్రంగా నిలిచిందన్నారు. కానీ ఇప్పటివరకు 253 మంది సిపిఎస్ ఉద్యోగులు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు ఈ ఫలాలు అందలేదని వాపోయారు. రెవెన్యూ సిబ్బంది ఎన్నో ఉద్యమాలు చేసి ఇంత కష్టపడి సాధించుకున్న ఈ జీవోలను తక్షణం అమలు చేయకుంటే

ఫలించిన పసుపు రైతుల స్వప్నం



భారతీయ సంస్కృతిలో భాగంగా ఉన్న పసుపు పంట ఇప్పుడు సంక్షోభంలో పడింది. రాష్ట్రంలో పసుపు ధర నానాటికీ తగ్గిపోతోంది. పెట్టుబడి వ్యయం మాత్రం భారీగా పెరుగుతోంది. దానికితోడు మార్కెట్‌లో పసుపు ధరలు పెరిగినప్పుడు దేశీయ పసుపు ఆధారిత పరిశ్రమల యాజమాన్యం లాబీయింగ్ ఫలితంగా కేంద్రం పసుపు ఎగుమతి పరిమాణంపై ఆంక్షలు విధించింది. ఈ అనాలోచిత నిర్ణయం పసుపు రైతులపైనే కాకుండా దేశీయ ధరలపై కూడా ప్రభావాన్ని చూపుతోంది.వ్యాపారులు సిండికేట్లుగా మారడంతో పసుపు ధరలు క్షీణిస్తున్నాయి.

తెలంగాణలో పసుపు కేంద్రం ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల ఇవ్వడం ఎంతయినా ముదావహం. ఈ విషయంలో ఎంపి కవిత కృషి ఫలించిందనే చెప్ప వచ్చు. కేంద్రవాణిజ్య శాఖమంత్రి సురేష్ ప్రభు ఫిబ్రవరిలో ఈ కేంద్రాన్ని ప్రారంభిం చడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ప్రారంభమయితే నాణ్యమయిన పసుపు వంగడాలు రైతులకు అందుతాయి. పంట ప్రాసెస్ చేసుకోడానికి నాబార్టు ద్వారా బాయిలర్లు అందుతాయి. రైతులు పండించే పసుపు పంటకు తగిన మద్దతు ధర లభిస్తుంది. నిజామా బాద్ జిల్లా బాల్కొండ నియో జకవర్గంలో స్పైస్ పార్కు ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వం 42 ఎకరాలు కేటాయించడంతోపాటు రూ. 30 కోట్లు మంజూరు చేసింది. దీనిపై కేంద్రప్రభుత్వం స్పైస్ పార్కుకు రూ. 20 కోట్లు ఇ వ్వడానికి సంసిద్దత వ్యక్తం చేసింది.

2012లో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీం కింద మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోళ్ల పేరిట రైతులకు మేలు చేయడానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పసుపు పంట పెట్టుబడి వ్యయం దిగుబడి పరిమాణం ఆధారంగా కొనుగోలు ధరను నిర్ణయించవలసి ఉన్నా మార్కెట్ సిండికేట్ అడ్డగోలుగా ధరలు ఖరారు చేయడంతో మార్క్‌ఫెడ్ కొను గోళ్లకు ఆటంకం ఏర్పడింది. కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలను మార్క్‌ఫడ్ ఏర్పాటు చేసినప్పటికీ సమర్థం గా సాగలేదు. చివరకు నిస్సహాయులైన రైతులు ఆత్మ హత్యలకు కూడా సిద్ధమయ్యే దుస్థితి ఏర్పడింది.ప్రపంచంలో అత్యధికంగా పసుపు పంట ను పండిస్తున్న దేశాల్లో భారత్ అగ్రభాగాన ఉంది ఉత్పత్తిలో 90శాతం మనదేశంలోనే ఉత్పత్తి అవుతుంది.రైతులు పసుపు పండించడం మానేస్తే 40శాతం తగ్గిపోతుంది. దేశ అవసరాలకు కూడా కటకటలాడాల్సి వస్తుంది.అయితే ప్రభుత్వాలు దూ రాలోచన చేయకుండా దురాలోచన చేయటం విచారించదగ్గ విషయం.ముందస్తు అంచనాల ప్రకారం 2011-12లో 2 లక్షల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పసుపు పంటను సాగుచేయడం జరిగింది. ఆ అంచనాల ప్రకారం 5 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్ధారించారు. కానీ ఫలితాలను బట్టి చూసే సరికి 3 లక్షల మెట్రిక్ టన్నులకు మించ లేదు. ఎగుమతుల వద్దకు వచ్చేటప్పటికి 60 వేల మెట్రిక్ టన్నులను ఎప్పుడూ దాటలేదు.దేశీయ అవసరాల పేరుతో ఎగుమతులు భారీగా కుంచించబడు తున్నాయి. దాంతో పసుపు నిల్వలు పేరుకుపోయి. అంతర్జా తీయ స్థాయి ధరలు దేశంలో రాకుండా రైతులకు నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి. రైతుల పట్ల ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని పై సూచికలు అద్దం పడు తున్నాయి.

భారతీయ సంస్కృతిలో భాగంగా ఉన్న పసుపు పంట ఇప్పుడు సంక్షోభంలో పడింది. రాష్ట్రంలో పసుపు ధర నానాటికీ తగ్గిపోతోంది. పెట్టుబడి వ్యయం మాత్రం భారీగా పెరుగుతోంది. దానికతోడు మార్కెట్‌లో పసుపు ధరలు పెరిగినప్పుడు దేశీయ పసుపు ఆధారిత పరిశ్రమల యాజమాన్యం లాబీయింగ్ ఫలితంగా కేంద్రం పసుపు ఎగుమతి పరిమాణంపై ఆంక్షలు విధించింది. ఈ అనాలోచిత నిర్ణయం పసుపు రైతులపైనే కాకుండా దేశీయ ధరలపై కూడా ప్రభావాన్ని చూపుతోంది.వ్యాపారులు సిండికేట్లుగా మారడంతో పసుపు ధరలు క్షీణిస్తున్నాయి.

ఈ పరిణామాలకు పూర్వమే 2011 డిసెంబర్‌లో స్వదేశీ జాగారణమంచ్ నేతృత్వంలో పసుపు రైతులు అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్‌పవార్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. అంతర్జాతీయ స్థాయి ధరలననుసరించి రాష్ట్ర మార్కెట్లో పసుపు ధరలు పలకడం లేదని, వ్యాపారుల సిండకేట్ల మూలంగా అవి మరింత దిగువకు పడిపోయాయని వారి కుట్రలకు విరుగుడుగా నాఫెడ్, మార్క్‌ఫెడ్ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా క్వింటాలు రూ.15000 ధరతో పసుపు కొనుగోళ్లు జరిపించాలని అభ్యర్ధించారు. ఆమేరకు ప్రతి పాదనలు పంపాలని అప్పటి కేంద్ర మంత్రి రాష్ట్ర ముఖ్య మంత్రికి సూచించారు.అదే సమయంలో 2012 జనవరిలో స్వదేశీ జాగరణ్ మంచ్ వేలాది పసుపు రైతులను సమీకరించి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద 48 గంటల పాటు మహాధర్నా నిర్వహించి రైతుల డిమాండ్‌ను ప్రభుత్వం ముందుంచింది.దాంతో ప్రతిపాదనల తయారీలో కదలిక వచ్చినా వాస్తవాలు చొప్పించ లేదు.అందు వల్ల ఆ ప్రతిపాదనల నివేదిక స్పష్టమైన రూపం ఇవ్వలేకపోయింది. 2012లో పసుపు పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగింది.ఇంత చేసినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్ధతు ధరను పెంచలేదు. ఈ పరిస్థితుల్లో రైతు పెట్టుబడి వ్యయం ఎక్కువై రాబడి తగ్గడంతో రాయలసీమలోని మైలవరం మండలంలో దన్నువాడ గ్రామంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ తరువాత రాయలసీమ పసుపు రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో పసుపు రైతులు కడప కేంద్రంలో రెండు రోజులపాటు దీక్షలు సాగించారు. అయితే అప్పటి మంత్రులు కొనుగోలు ధర పెంచుతామని నచ్చచెప్పి దీక్ష విరమింప చేశారు. అయినా ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన విధానాలు పాటించలేదు. ఇప్పుడు నిజామాబాద్‌లో పసుపు కేంద్రం ఏర్పాటు చేస్తే కనీసం తెలంగాణ పసుపు రైతులకైనా కష్టాలు గట్టెక్కుతాయన్న ఆశలు కలుగుతున్నాయి. -వార్త రీసెర్చ్ డెస్క్

'హెచ్1బి వీసా' నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత

-ఇండో-కాంగ్రెస్ సభ్యుల నిరసన గళం
-అర్ధంలేని నిర్ణయమంటూ విమర్శలు
-అమెరికా ఆర్ధిక గమనంపై వ్యతిరేక ప్రభావం



వాషింగ్టన్,జనవరి5,ప్రభాతవార్త: హెచ్1బి వీసాల గడువును పొడిగించ కూడదని కొత్త దరఖాస్తులను తీసుకోవద్దంటూ ఇటీవల ట్రంప్ ప్రభుత్వ అధికారులు వివిధ రాష్ట్రాలకు సర్క్యులెర్ జారీ చేసారు. దీంతో హెచ్1బి వీసాల గడువును పొడిగింపును అమెరికా రద్దు చేసినట్లైంది. సుమారు 5నుండి 7.5 లక్షల భారతీయులు ప్రత్యక్షంగా ట్రంప్ ప్రభుత్వ నిర్ణయం వల్ల నష్టపోవాల్సి వస్తోంది. ఇప్పుడు వారందరూ భారత్‌కు వెనక్కి రావాల్సి ఉంటుంది. ఎక్కువగా ఐటి పరిశ్రమకు చెందిన టెకీ న్షియన్లే ట్రంప్ ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రభావితం అవుతున్నారు. అంతేకాక అమెరికాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలంటే గ్రీన్ కార్డు కావాలి. ఇది శాశ్వత సభ్యంతో సమానం. గ్రీన్ కార్డును జారీ చేయాలంటే హెచ్1బి వీసాలు తప్పనిసరి. ఇలా ఒకదానిదో ఒకటి లింకు ఉన్నందువల్ల హెచ్1బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల అమెరికాలో గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారితో సహా లక్షలాది భారతీయులు వెనక్కి రావాల్సి వస్తుంది. అమెరికాలో తాత్కాలికంగా పనిచేసేందుకు హెచ్1బిను జారీచేస్తారు. దాన్ని ఎప్పటికప్పుడు పొడిగిస్తూ ఉంటారు. ఏ కారణం చేత అయినా పొడిగింపు రద్దు అయితే ఉద్యోంగం ఉన్నా వెనక్కి రావాల్సి వస్తుంది. ఇప్పుడు సమస్య అల్లా ఇదే. లక్షలాది మంది భారతీయులకు అక్కద ఉద్యోగం ఉన్నా.. ట్రంప్ వీసాను పొడిగించకపోవటం వల్ల అర్ధాంతరంగా ఉద్యోగాలను వదిలి భారత్ రావాలి. ఈ నిర్ణయంపై అమెరికాలోని భారతీయులతో బాటు ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమెరికాలోనే డెమొక్రటిక్ పార్టీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇలాంటి నిర్ణయం వల్ల అమెరికా కష్టాల్లో పడుతుందని వాపోతున్నారు. భారత సంతతికి చెందిన డెమొక్రటిక్ కాంగ్రెస్ సభ్యురాలు తులస్గీబ్బార్డ్ స్పందిస్తూ...ఈ నిర్ణయం కుటుంబాలను చీల్చినట్లైందని, అమెరికానుండి ప్రతిభా పాటవాలు వెళ్లిపోయినట్లు అవుతుందని అన్నారు. అంతేకాకా అమెరికా-భారత్ దౌత్య,వ్యాపార,ఆర్ధిక సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. సుమారుగా 7.5లక్షల మంది ప్రత్యక్షంగానో పరోక్షంగానో నష్టపోవాల్సి వస్తుంది. ఆర్ధాంతరంగా స్కిల్డ్ వర్కర్లు వెళ్లిపోవటం వల్ల అమెరికాలోని చిన్న, మధ్యతరగతి కంపెనీలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. పెద్ద కంపెనీలకు దీర్ఘకాలికంగా నష్టం కలుగుతుందని.. దీని వల్ల అమెరికా ఆర్ధికగమనంలో మార్పువస్తుందని వ్యాఖ్యానించారు. హిందూ అమెరికన్ ఫౌండేషన్ ప్రతినిధి శుక్లా స్పందిస్తూ..ఇది అర్ధంలేని నిర్ణయం, అకస్మాత్తుగా లక్షలాది నిపుణులను అమెరికా కోల్పోతుంది. ఇది అమెరికా ఆర్ధికవ్యవస్థపై ప్రభావితం చూపుతుంది అని వ్యాఖ్యానించారు. మరో ఇండో-అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి మాట్లాడుతూ. ఈనిర్ణయం వల్ల కంపెనీలు అమెరికా బయట ఉద్యోగాలను సృష్టించే అవకాశముంది. భారత్ స్కిల్డ్ డెవలెప్‌మెంట్‌లో ముందంజలో ఉంటే అవకాశాలను ఒడిసిపట్టవచ్చు అని అన్నారు. ఈ నిర్ణయం అమెరికాకు చాలా నష్టంచేస్తుందని.. వెంటనే ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేసారు. భారత ఉద్యోగుల ప్రజ్ఞా పాటవాలు లేకుండా అమెరికా అభివృద్ధిచెందిదని చెప్పగలరా అని ట్విట్టర్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రశ్నించారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారం నుండే హెఛ్1బి వీసాలపై నిప్పులు చెరుగుతున్నారు. అమెరికా వస్తువులనే కొనండి, అమెరికా పౌరులకే ఉద్యోగాలు ఇవ్వండి అన్న నినాదంతో ప్రచారంలో దూసకుపోయి విజయం సాధించారు. ఇప్పుడు తాను ప్రచారంలో ఏం చెప్పారో అదే చేసి చూపిస్తున్నారు. హెఛ్1బి వీసాల గడువును పొడిగించ కూడదని తీసున్న నిర్ణయం వల్ల అమెరికాకు తక్షణం తీవ్ర నష్టం జరుగుతుందని తెలిసినా వెనకడుగు వేయకుండా ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.

వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

సోలంకి స్పష్టంచేశారన్న చెన్నయ్య



సోలంకికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

సైఫాబాద్, జనవరి 5 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ఎస్సీలను వర్గీకరించరాదని పార్లమెంట్‌లో జాతీయ ఎస్సీ,ఎస్టీల సంక్షేమ కమిటి ఛైర్మన్ సోలంకి డా.కిరత్‌ప్రేమ్‌జీ స్పష్టం చేశారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో మాల మహానాడు జాతీయ కమిటి ప్రతినిధి బృందం సోలంకిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన సందర్భంగా పై విధంగా వ్యాఖ్యానించారని జి.చెన్నయ్య తెలిపారు. అనంతరం జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ రాజ్యాంగ చట్టబద్ధతలో, ప్రభుత్వాలపై అనైతికంగా వర్గీకరణ కోసం వత్తిడి చేస్తూ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. తెలంగాణ మాల, మాదిగల అభివృద్ధిపై ప్రభుత్వం ఒక కమిటిని వేసి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

అపరిశుభ్రంలో మగ్గుతున్న 'రోహింగ్యాలు'

-36వేల అనాథపిల్లల పరిస్థితి దుర్భరం
-కలరా,డిప్తీరియాలతో సతమతమవుతున్న పిల్లలు
-రోహింగ్యాల క్యాంపులలో 48వేల గర్భిణులు!
-వైద్యాన్ని అందిచడంలో ఇరుదేశాల నిర్లక్ష్యం



బంగ్లాదేశ్ సైనిక గుడారాల వద్ద ఆహారంకోసం వేచిఉన్న అనాథ పిల్లలు

ఢాకా(బంగ్లాదేశ్),జనవరి5,ప్రభాతవార్త: గత ఏడాది ఆగస్టు నెలలో 6.5లక్షలకు పైగా మయన్మార్ నుండి బంగ్లాదేశ్‌లోకి వలస వెళ్లిన రోహింగ్యాల పరిస్థితి సైన్యం గుడారాలలో దుర్భరంగా ఉంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన వారిలో సుమారు 48వేల మంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని వారందరూ కొద్దిరోజులలో గుడారాలలోనే ప్రసవిస్తారని ఒక హెల్త్ ఏజెన్సీ తెలిపింది. ఏజెన్సీ అధికార ప్రతినిధిని రేచల్ కుమ్మింగ్స్ మాట్లాడుతూ...సైనిక గుడారాలలో అపరిశుభ్రత రాజ్యం ఏలుతోందని.. కలరా,డిప్తీరియాలతో ఐదేళ్లలోపు పిల్లలు తీవ్రంగా బాధపడుతున్నారని అన్నారు. అక్కడ దేరాలలో సుమారు 36వేల అనాథ పిల్లలు ఉన్నారని .. వారందరి ఆరోగ్య స్థితి దయనీయంగా ఉందని ఆయన చెప్పారు.6.5లక్షలకు పైగా మయన్మార్ నుండి బంగ్లాదేశ్‌లోకి వలస వెళ్లిన రోహింగ్యాలలో దాదాపు 60శాతం పిల్లలే నని యునిసెఫ్ ఇప్పటికే తెలిపింది. పిల్లను గర్భిణీ స్త్రీలను తక్షణం కాపాడేందుకు ఇరు దేశాలు యుద్ధప్రాతిపదిక మీద చర్యలు చేపట్టాలి న అవసరం ఉందని రేచల్ కుమ్మింగ్స్ తెలిపారు.ఐక్యరాజ్యసమితితో సహా పలు సంపన్న దేశాలు రోహింగ్యాల సమస్యను తక్షణం శాంతియుతంగా మానవీయకోణంలో పరిష్కరించు కోమని ఇరు దేశాలకూ సూచించాయి. బంగ్లాదేశ్-మయన్మార్ ఇరు దేశాల మధ్య రోహింగ్యాలను వెనక్కి రప్పించేందుకు చర్చలుకూడా జరిగాయి. అయితే ఆచరణలో ఇరుదేశాలు నిర్లక్ష్యంచేస్తుండటంతో బంగ్లాదేశ్ సరిహద్దులలో రోహింగ్యాల పరిస్థితి దుర్భరంగా ఉంది. తినాటాని చాలినంత తిండి దొరకక, అర కొర వైద్య సదుపాయాలతో రోహింగ్యాలు బంగ్లాదేశ్ సైన్యం అధీనంలో ఉన్న గుడారాలలో మగ్గుతున్నారు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి గత ఏడాది డిసెంబరు 28లోపునే వలస వెళ్లిన రోహింగ్యాలను మయన్మార్ వెనక్కి రప్పించాల్సి ఉంది. చాలా మంది రోహింగ్యాలు వెనక్కి వెళ్లేందుకు ఇష్టపడకపోవటంతో సమస్యకు సత్వర పరిష్కారం లభించటంలేదు.

ఐదుకేజీల ఓపియమ్ పట్టివేత

కారు, 3సెల్‌ఫోన్‌లు స్వాధీనం



నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

హైదరాబాద్,జనవరి 5 ప్రభాతవార్త: నగరంలో మత్తు మందుల రవాణాదారులు రెచ్చిపోతున్నారు. తక్కువ దరకే నల్లమందును కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి ప్రయత్నిస్తున్న ముఠాను వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5కేజిల ఓపియం మత్తుమందును, వోక్స్ వాగన్‌కారు, మడు సెల్‌ఫోన్‌లను స్వాదీనం చేసుకోని, నలుగురు నిందితులను అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి రాదాకిషన్ రావు కథనం ప్రకారం అదిలాబాద్ జిల్లా లక్సేట్టిపేటకు చెందిన మోహ్మద్ మసూద్ ఆహ్మద్ అలియాస్ సిఎమ్ ఇతను పదోతరగవరకు చదువుకోని హైదరాబాద్‌కు వచ్చి కారు డ్రైవర్‌గా పనిచేస్తు, రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో సత్యవర్ధన్ అలియాస్ సత్యంతో పరిచయం ఏర్పడింది. ఇతను కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు వాసి. ఇతను హైదరాబాద్‌లో ఉంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు, కాగా రెండునెలల క్రితం ఇతను నల్లమందు వ్యాపారం గురించి వారికి తెలిపాడు. నల్లమందును తక్కువ ధరకే కొనుగోలు చేసి దానిని ఉపయోగించేవారికి ఎక్కువ ధరకు అమ్మడం ద్వారా భారీగా సంపాదంచవచ్చని చెప్పడంతో ,అతనికి నిందితు లందరు కలిసి 4లక్షలు రూపాయాలను ఇచ్చారు. సత్యం కొన్ని రోజుల తరువాత వారికి ఓపియమ్‌ను వారికి అందజేశాడు. మసుద్‌ఆహ్మద్ అతని మిత్రు లకు దాని గురించి తెలపడంతో వారు కూడా దాని ని కొనడానికి ఆసక్తి చూపించారు. ఆరీఫ్‌ఖాన్ కూడా 50వేలు ఇచ్చి కొనుగోలు చేసాడు, ఇతనితో పాటు మరో వ్యక్తి షేక్‌తాజ్ ఇంకోక వ్యక్తికి పరిచ యం చేయడంతో వారు కూడా కొనడానికి ముందు కు వచ్చారు. ఈ క్రమంలో గొల్కోండలోని టోలిచౌ క్ వద్ద విక్టోరియా హోటల్ వద్ద ఈ నల్ల మందును అమ్మడానికి ప్రయత్నిస్తుండగా వెస్ట్ జోన్‌టాస్క్ ఫోర్స్ పోలీసులు కారుతో సహ నిందితులను అరెస్టు చేశారు. ఈ ఓపియంను శుద్ధిచేస్తే దాని నుండి 300గ్రాముల హెరాయిన్‌ను ఉత్పత్తిచేయవచ్చని, దాని విలువ మార్కెట్లో 20లక్షల వరకు ఉంటుందని తెలిపారు. నిందితులను తదుపరి విచారణ నిమిత్తం వారిని గొల్కోండ పోలీసులకు అప్పగించనున్నట్లు తెలిపారు. సత్యం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

బౌన్సర్లతో బెదిరించి బలవంతంగా ఉద్యోగాలకు ఉద్వాసన!

మాదాపూర్‌లోని వెరిజాన్ సాఫ్ట్‌వేర్ సంస్థపై కేసు నమోదు

మాదాపూర్, జనవరి 5 ప్రభాతవార్త: ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేస్తూ సంస్థ అభివృద్ధికోసం పాటుపడుతున్న తమను నిర్దాక్షిణ్యంగా బయటకు పంపించారని పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వాపోయారు. ఒక్కరొక్కరిగా తమను ఓ గదిలోకి పంపించి ముందుగా తాయారు చేసివుంచిన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టించారని, ఇందుకోసం బౌన్సర్లతో తమను బెదిరించారంటూ పలువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉద్యోగుల ఫిర్యాదు మేరకు సదరు సాఫ్ట్‌వేర్ సంస్థపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘనటకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలావున్నాయి. మాదాపూర్‌లోని వెరిజాన్ డేటా సర్వీసెస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థలో పనిచేస్తున్న టిఎన్‌వి రంగబాబు (45)సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని ఇంపీరియ ల్ రెసిడెన్సిలో నివాసముంటున్నాడు. ఇదే సంస్థలో ఇతనితోపాటు మరికొంతమంది ఉద్యోగం చేస్తుండగా గత డిసెంబరు నెల 12,13వ తేదీల్లో సాఫ్ట్‌వేర్ సంస్థ హెచ్‌ఆర్ మేనేజర్ వీరిని ఒకరొ క్కరిగా ఓ గదిలోకి పిలిపించాడు. అప్పటికే అతని నవద్ద వీరి పేర్లపై ఉన్న స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పత్రాలపై సంతకం చేయాల్సిందిగా బలవంతం చేశాడు. అయితే ఇంత అకస్మాత్తుగా తమను తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని, తమకు కొంతకాలమైనా సమయమివ్వాల్సిందిగా ఉద్యోగులు వేడుకున్నారు. అయినా వీరి మాట వినని హెచ్‌ఆర్ మేనేజర్ అప్పటికే అక్కడ సిద్దంగా ఉంచిన ప్రయివేటు బౌన్సర్ల సహాయంతో ఉద్యోగులను బెదిరించాడు. వీరు కుర్చీలోంచి లేచి వెళ్లిపోయేందుకు యత్నించగా బలవంతంగా కుర్చీలోనే కూర్చుండబెట్టి సంతకం పెడితేనే బయటకు వెళ్తారని బౌన్సర్లు హెచ్చరించారు. దీంతో చేసేది లేక ఉద్యోగులు సదరు ఉద్యోగ విరమణ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం వీరు న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో గురువారం రాత్రి మాదాపూర్ పోలీసులను ఆశ్రించారు. వీరి ఫిర్యాదు మేరకు పోలీసులు వెరిజాన్ సాఫ్ట్‌వేర్ సంస్థ యాజమాన్యంపై ఐపిసి 341, 506సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు. అయితే తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పేర్కొన్నారు.

ట్రంప్ దెబ్బకు పాకిస్థాన్ విలవిల



న్యూఢిల్లీ,జనవరి5,ప్రభాతవార్త: కొత్త సంవత్సరం ప్రారంభంలోనే పాక్‌పై ట్రంప్ మండిపడి అమెరికా సాయాన్ని నిలిపి వేస్తుందని ప్రకటించి సంచలనం సృష్టించారు. అమెరికాను ఫూల్‌ని చేస్తూ సాయం పొందుతోందని, ఆ నిధులను ఉగ్రవాదులకు మళ్లిస్తోందని అరోపణలు చేసిని విదితమే. గురువారం ట్రంప్ అధికారులు అమెరికా సాయం నిలిపివేసింది అని ఒక పక్క ప్రకటిస్తూనే.. ఈ నిలుపుదల శాశ్వతం కాదని,తక్షణం స్తంభింప చేసామని మాట మార్చారు. ఆఫ్ఘనిస్థాన్‌లో తాలీబాన్లకు సాయం నిలిపివేస్తేనే అమెరికా పాక్‌తో ఆర్థిక బంధాన్ని కొనసాగిస్తుందని పాత పాటే పాడారు. అయితే పాక్‌లో పౌర అభివృద్ధికార్యక్రమాలకు అందించే నిధులకు ఈ నిలుపుదల వర్తించదని అన్నారు. ఉగ్రవాదుల పట్ల పాక్ కఠినంగా వ్యవవహరిస్తేనే, వారికి పాక్‌లో ఆశ్రయం కలిగించకుంటేనే సాయంపై పునరాలోచిస్తామని,తక్షణం 255మిలియన్ల సాయాన్ని నిలుపుదల చేసామని వైట్‌హౌస్ అధికారులు తెలిపారు.అయితే సాయంగా వచ్చిన నిధులను తాలీబాన్లకు మళ్లిస్తున్నారన్న ఆరోపణలను పాక్ గురువారం ఖండించింది. అమెరికా తక్షణం నిలిపివేసిన 1బిలియన్ డాలర్ల నేషనల్ సెక్యూరిటీ నిధులపై పాక్ అధికారుల శుక్రవారం స్పందించారు. వైట్‌హౌస్ అధికారులతో తాము సంప్రదిపులు జరుపుతున్నామని..సాయం నిలుపుదలపై ఇప్పుడే ఏమీ స్పందించలేమని అన్నారు.

రాష్ట్రంలో 'నిర్మాణ రంగాన్ని' బలోపేతం చేయాలి

త్వరలో జిఎస్టీ, రెరా చట్టం ఇబ్బందులపై దృష్టి పెడతాం: ఎపి మంత్రి లోకేష్

విజయవాడ, జనవరి5 ప్రభాతవార్త: రాష్ట్రంలో నిర్మాణ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ప్రాపర్టీ షోను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం ఈ షోలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ విభజనతో రాష్ట్రంలో కష్టాలు బహుముఖంగా వచ్చాయని, అయినా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాజధాని ఏర్పాటు చేయడం ఆయన ముందుచూపుకు నిదర్శనమనానరు. పాలన పారదర్శకంగా చేయడంతో పాటు ముఖ్యమంత్రి వికేంద్రీకరణ జరగాలని కోరుకుంటారన్నారు. ఉత్తరాంధ్రలో ఫార్మా, మెడికల్ డివైసెస్‌కు కేంద్రంగా, రాయలసీమ ఎలక్ట్రానిక్స్ రంగానికి కేంద్రంగా అమరావతి ఐటిలో ప్రముఖసంస్థలకు నిలయంగా చేయబోతున్నామన్నారు. అమరావతి రాజధానిలో చిన్న సంస్థలు వచ్చేలా కృషి చేస్తున్నామని దానికి తగిన స్పేస్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. తక్షణమే 60వేల ఉద్యోగాలు రాష్ట్రంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు స్పేస్ ఉంటే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. దీని ఐటీ కంపెనీలు ఏర్పాటుకు 60లక్షల చదరపు అడుగులు స్పేస్ అవసరమన్నారు. ఏ రాష్ట్రంలోలేని విధంగా రెంటల్ గ్యారంటీ విధానం(డిటిపి) తీసుకువచ్చామన్నారు. దీనివల్ల అద్దెలో కొంత మొత్తం ప్రభుత్వం చెల్లించే అవకాశం ఏర్పడిందన్నారు. సీఆర్డీఏ పరిధిలో హౌసింగ్ స్కీమ్ విస్తృతంగా చేపట్టాల్సి ఉందన్నారు. దానికి ప్రభుత్వం కూడా సహకరిస్తుందన్నారు. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చామని తెలిపారు. ప్రభుత్వం అవలంభిస్తున్న విదానాలపై ప్రముఖ కార్పొరేట్ సంస్థలు ఫీడ్‌బ్యాక్ ఇవ్వాల్సి ఉందని, అలా ఇస్తే ఆ సమస్యలను పరిష్కరించడానికిఅవకాశం ఉందన్నారు.

ఇంద్రకీలాద్రి, జనవరి 5, ప్రభాతవార్త: దుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు చేసిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వివరాలను శుక్రవారం అసంపూర్తిగా వెల్లడించింది.

విచారణ 'తంతు' కొనసాగుతోంది

- ❖ సిపి నివేదిక ఏం చెబుతోంది?
- ❖ ఆసక్తిగా ఎదురుచుస్తున్న భక్తులు
- ❖ పూజల కథ కంచికేనా?

ఈ కమిటీ తమ నివేదికను దేవాదాయ శాఖ కమీషనర్ అనురాధకు పంపుతామని వివరించారు. నిజనిర్ధారణ కమిటీ సభ్యులు రఘురాం సుమారు 40 మందిని విచారించామని, వివరాలను కమీషనర్‌కు పంపుతామన్నారు. అంతరాలయ పరిశీలన కూడా చేశామని నివేదికను సమర్పిస్తామన్నారు. మరో రెండు గంటల పాటు విచారణ జరుగుతుందన్నారు.

చైర్మన్, పాలకమండలి సభ్యుల కోసం తాము ఎదురుచూస్తున్నట్లు నిజనిర్ధారణ కమిటీ సభ్యులు వెల్లడించారు. పాలకమండలి సభ్యులు శుక్రవారం వస్తే నివేదిక వెంటనే నివేదిక ఇస్తామని లేదంటే శనివారం సమర్పిస్తామన్నారు. సిసి టివి ఫుటేజీల్లో గుమ్మడికాయలున్నట్లు ఆధారాలు తమకేమీ లభించలేదని వారు స్పష్టం చేశారు. కానీ కొబ్బరికాయలున్నట్లు తెలిపారు. ఆలయం మూసివేసిన తరువాత కొబ్బరికాయలు కొడతారని తమ విచారణలో తేలిందన్నారు. రెండు గంటల పాటు సిసి టివి ఫుటేజీలను పరిశీలించామని, మరో రెండుగంటల ఫుటేజిని చూడాల్సి వుందని తరువాత తాము నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఏపి ఆగమ శాస్త్ర సలహాదారుడు శ్రీరాం శర్మ మాట్లాడుతూ అమ్మవారి వద్ద తాంత్రిక పూజలు చేసే ధైర్యం ఎవరికీ లేదన్నారు. అమ్మ శక్తి ముందు ఎవరూ నిలువలేరని వ్యాఖ్యానించారు. ఆలయ శుద్ధి ఎప్పుడైనా చేసుకోవచ్చని, దుర్గాదేవి, మహిషాసుర మర్ధని రూపం ఒకటే అన్నారు. ఇదిలా వుండగా విజయవాడ పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్ ఇవ్వబోయే నివేదికకోసం పలువురు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

కథ కంచికేనా?: ఈ కమిటీ సభ్యులు వెల్లడించిన వివరాలను బట్టి తాంత్రిక పూజల వ్యవహారం త్వరగా ముగించి కథను కంచికి పంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు దుర్గమ్మ భక్తులు ఆరోపిస్తున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో రాజ్యసభ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు

ఫ్లెక్సీలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి కెటిఆర్

జరిమాననా విధించాలని జిహెచ్‌ఎంసి అధికారులకు ఆదేశం

హైదరాబాద్ (మలక్‌పేట), జనవరి 5 ప్రభాతవార్త: మలక్‌పేట నియోజకవర్గంలోని మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని లూయిస్‌బ్రెయిల్ జాతీయ ఉద్యానవనం, మూసారాంబాగ్‌లోని శ్రీపురంకాలనీ షటిల్ ఇండోర్‌స్టేడియంలను ప్రారంభించాడినికి విచ్చేస్తున్న ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్, ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, మంత్రులు నాయిని నర్సింహ్మారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి,ఎంపి అసాసుద్దీన్‌ఓవైసిన, గ్రేటర్ మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్యే బలాలకు స్వాగతం పలకడం కోసం నాయకులు, కార్యకర్తలు పోటీలు పడ్డారు. మంత్రులకు స్వాగతం పలకడం కోసం పెద్దఎత్తున్న ఫ్లెక్లిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఫ్లెక్లిను ఏర్పాటు చేయడాన్ని గమనించిన మంత్రి కెటిఆర్ ఫ్లెక్సిలను ఏర్పాటు చేసిన వారికి జరిమాన విధించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు ఆదేశించారు. దీంతో ఫ్లెక్లిలను ఏర్పాటు చేసిన కార్పోరేటర్ తీగల సునరితరెడ్డికి రూ.50వేల జరిమాన, మాజీ కార్పోరేటర్ మహ్మద్ అస్లాంలకు రూ.25వేల జరిమానను జిహెచ్‌ఎంసి అధికారులు విధించడం జరిగిందని సౌత్‌జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

అతను విఆర్‌ఎ కాదు..! ప్రజలను తప్పదోవ పట్టించొద్దు!

కెటిఆర్ సమక్షంలో టిఆర్‌ఎస్‌లో చేరిన బాన్సువాడ నాయకులు

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: పిట్లం ఘటనలో మృతి చెందిన వ్యక్తి వీఆర్‌ఏ కాదని.. సంచలనాల కోసం మీడియా ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి కేటిఆర్ కోరారు. ఈఘటనపై కామారెడ్డి కలెక్టర్ స్పందిస్తూ మృతిచెందిన సాయిలు వీఆర్‌ఏ కాదని, సంఘటన జరిగిన కాకివాగులో అసలు ఇసుక లభ్యత లేదన్నారు. సాయిలు మృతికి ఇసుక రవాణాకు సంబంధం లేదని వెల్లడించారన్నారు. కుమార్తె ఇంటికి వెళ్తుండగా సాయిలు ప్రమాదానికి గురై మృతి చెందారని, సాయిలును ఢీకొటింది ఇసుక ట్రాక్టర్ కాదని..ఇటుకలతో వెళ్తున్న ట్రాక్టర్ అని పోలీసులు కూడా నిర్ధారించారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ టిడిపి నేతలు..టిఆర్‌ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో మంత్రులు కేటిఆర్, పోచాం సమక్షంలో వీరంతా గులాబీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. బాన్సువాడ నియోజకవర్గ టిడిపి నేత బజ్యానాయక్, గాంధారి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తాన్‌సింగ్‌తో పాటు పలువురు కాంగ్రెస్, టిడిపి కార్యకర్తలు గుబాబీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా బజ్యానాయక్ మాట్లాడుతూ ఇంటిపార్టీ టిఆర్‌ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు.

కాలభైరవునికి పూజలా!

క్షుద్రపూజలా?

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కలకలం రేపుతున్న వివాదం



శ్రీకాళహస్తీశ్వరాలయం(ఫైల్)

శ్రీకాళహస్తి,జనవరి 5ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ఆలయాల్లో నేడు క్షుద్ర పూజల వివాదం కల కలం రేపుతుంది. రాష్ట్ర రాజధానికి సమీపంలోని విజయవాడ దుర్గగుడిలో సంచల నంసృష్టించిన క్షుద్రపూజలతో అక్కడ పని చేస్తున్న ఇఓను ఇరకాటంలో పడేయగా విచారణ కు ప్రభుత్వం కమిటి నియమించింది. అయితే సిఎం సొంత జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కాలభైరవుని ఆల యంలో ఆలయానికి చెందిన సూపరింటెండెంట్‌యే క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గుప్పు మంది. అయితే విజయవాడ వివాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ఇఓ తనకు ఇబ్బంది లేకుండా ఆ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేసి చేతులు దులుపు కున్నారు. అయితే ఏదో క్లిప్పింగ్ వచ్చి నంత మాత్రాన దానిని ఆధారం చేసుకొని నిర్ణయం తీసుకోవటం ఎంత వరకు సమంజసమనే చర్చ చోటు చేసుకుంది. అయితే సస్పెండ్ అయిన సూపరింటెండెంట్ ఎకె ధనపాల్ స్థానికుడు కాబట్టి అతనికి రాజకీయ నాయకులతో సత్సంబంధాలు,దీంతో వర్గపోరు రాజకీయాల్లో వివాదాలు చోటుచేసుకున్నాయి. అంతేకాక ఆ ఉద్యోగి ప్రవర్తన కూడా ఇందుకు దోహదపడిందని చెప్పవచ్చు,అయితే అక్కడ పూజలు జరిపినపుడు 'వీడియో క్లిప్పింగ్‌లు' ఇఓకు ఎవరు పంపారు? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి ఆల యంలో ఉద్యోగుల మధ్య వర్గపోరు. ఈ అంశం ఇటీవలే ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి, ఎఇఓ మధ్య జరిగిన చరవాణి సంభాషణల ద్వార బహిర్గతమైంది.

ధనపాల్ ఏంపూజలు జరిపారు: శ్రీకాళహస్తీశ్వరాల యంలో ప్రస్తుతం సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ధనపాల్ ఆలయానికి సుమారు 8 కిలో మీటర్ల దూరంలోని దక్షిణ కాళిమాత ఆలయానికి తూర్పున కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన కాలభైరవుని ఆలయంలో ఏం పూజలు చేసా రన్నది నేడు పట్టణంలోనూ భక్తుల్లో ఆసక్తికరమైన చర్చకు అవకాశం కల్పించింది. ఎకె ధన పాల్‌ను 2016లో ఇప్పటి అప్పటి కమిషనర్ వివి అనూరాధ శ్రీశైలంకు బదలీచేశారు, అయితే ధనపాల్ దేవాదాయశాఖలో తనకున్న పలుకు బడిని ఉపయోగించి తన బదిలి ఉత్తర్వుల్ని రద్దు చేయించుకున్నారు. ఈమేరు అదేమాసం 29న ఉత్తర్వులు ఇచ్చిన కమిషనరే మళ్లీ ఉత్తర్వులు రద్దు చేస్తూ అనుమతించారు. అయితే ఇక్కడి అధికారులు ఆతన్ని చేర్చుకోలేదు. అయితే ధనపాల్ అప్పటి ధర్మకర్తల మండలిలోని సభ్యులతో పైరవీలు చేయించి రాజకీయవత్తిడితో చేర్చుకునేటట్లుచేశారు. చేరిన తరువాత ప్రస్తుత ఇఓకు అణిగి మణిగి విధులు నిర్వర్తించసాగారు. కానీ 2017మే 14న ఆలయ ఇఓ రాహుకేతు పూజా టిక్కెట్లు విక్రయ కౌంటర్‌ను తనికీ చేయగా రూ.5వేలు ధనం తక్కువగా ఉండగా విచారణ జరిపి సిసి స్టేట్ మెంట్ ఆధారంగా కౌంటర్ గుమాస్తాల వాగ్మూలంతో సూపరింటెం డెంట్ ధనపాల్ నిబంధనలకు వ్యతిరేకంగా సొమ్ములు తీసుకున్నారని సస్పెండ్ చేశారు.మళ్ళీ ఉత్తర్వులు రద్దు చేస్తూ అనుమతించారు. అ యితే ఇక్కడి అధికారులు ఆతన్ని చేర్చు కోలేదు. అయితే ధనపాల్ అప్పటి ధర్మకర్తల మండలిలోని సభ్యులతో పైరవీలు చేయించి రాజకీయవత్తిడితో చేర్చుకునేటట్లుచేశారు. చేరిన తరువాత ప్రస్తుత ఇఓకు అణిగి మణిగి విధులు నిర్వర్తించసాగారు. కానీ 2017మే 14న ఆలయ ఇఓ రాహుకేతు పూజా టిక్కెట్లు విక్రయ కౌంటర్‌ను తనికీ చేయగా రూ.5 వేలు ధనం తక్కువగా ఉండగా విచారణ జరిపి సిసి స్టేట్ మెంట్ ఆధారంగా కౌంటర్ గుమాస్తాల వాగ్మూలంతో సూపరింటెండెంట్ ధనపాల్ నిబందనలకు వ్యతిరేకంగా సొమ్ములు తీసుకున్నారని సస్పెండ్ చేశారు. అయితే ఆతను సస్పెండ్ అయినపుడు బదిలి అయి విధుల్లో చేరక ముందు పట్టణానికి 8 కిలో మీటర్ల దూరంలోని కాల భైరవ ఆలయంలో ప్రతిరోజూ రాత్రి వేళల్లో పూజలు జరపటం ఆనవాయితీగాఉందనేది జగమెరిగిన సత్యం. సూపరింటెండెంట్ ధనపాల్ కాలభైరవ ఆల యంలో పూజలు చేస్తున్నారనే అంశంపై గతంలో కొందరు ప్రశ్నించగా ఇఓల కోసం చేస్తు న్నట్లు చెప్పుకున్న సందర్భాలు లేకపోలేదు. ఈ వాస్తవాలు ఇఓకు తెలియనివి కాదు. కానీ ప్రస్తుతం క్షుద్రపూజల అంశం సంచలనం సృష్టించటంతో ముందుజాగ్రత్తగా ఇఓయే ఓ కారణం చేపారు.

అసలేం పూజలు జరిపారు?: సాధారణంగా కాలభైరవునికి రాత్రి వేళల్లోనే పూజలు జరపటం ఆనవాయితి అని స్థానికులు చెబుతున్నారు. మరి ధనపాల్ ఏం పూజలు జరిపారు. అనేది విచారణలో తేలాల్సి ఉంది.శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల అధికారి ఉద్యోగులపై సస్పెన్డ్ చేయటం పరిపాటి అయి ంది,శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టూ 20 కిలో మీటర్ల కైలాసగిరి పర్వత పంక్తులు విస్తరించి ఉన్నాయి.ఈ గిరుల్లో ఎన్నో ఆలయాలున్నాయి. ముఖ్యంగా పూజలు, రాత్రి వేళల్లో తంత్రాలు జరపటానికి అనుకూలంగా పనస కోన, వేయిలింగాల కోన, బైరవ కోనలు అనుకూలంగా ఉన్నాయి. ఆలయానికి అను బంధ ఆలయాలున్నాయి కానీ వాటి పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఏ ఆలయంలో ఎవరు ఉంటున్నారు? అక్కడ ఏం జరుగుతుందనే పరిశీలన లేదు. ఏదైనా సమస్య వచ్చినపుడు అధికారి ఎవరినో ఒకరిని బాధ్యుల్ని చేసి సస్పెండ్ చేసి చేతులు దులుపు కోవటం పరిపాటిగా మారింది.ఆలయానికి దక్షిణాన వెలసిన కాలభైరవుని ఆలయంలో ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా పూజల్ని సాక్షాత్తు బాధ్యత కల్గిన సూపరింటెండెంట్ నిర్వహించటం చర్చనీయాంశంగా మారింది.పౌర్ణమి నాడు కాలభైరవ ఆలయంలో హోమాలు నిర్వహించినట్లు ఫోటో క్లిపింగ్‌లు కనబడుతున్నాయి. మరి వాటికి సంబంధించి ఇఓ విచారించారా? అనేది బహిర్గతం కావటం లేదు. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు భోళాశంకరుడు కోరిన,కోరని, తన వద్దకు వచ్చి మొకరిల్లిన భక్తులకు కొంగుబంగారంగా వరాలిస్తుంటే ఇక్కడ పని చేస్తున్న అధికారి వివాదం వచ్చినపుడు విచారణలు కూడా లేకుండా చర్యలు తీసుకోవటం పరిపాటిగామారింది. ఇక్కడ అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఏ తప్పులు చేసినా సమర్థనమే కానీ రెగ్యూలర్ ఉద్యోగులపై ఆరోపణలువస్తే చాలు వెంటనే చర్యలు అన్నట్లు మారింది. ఆలయాధికారి తీరుతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనిచేసే ఉద్యోగులకు 'అభద్రతా భావం' చోటు చేసుకుంది. మొన్న అర్చకులు, నిన్న ఉద్యోగులు మరి ఇలా అన్ని వర్గాలు భయం భయంతో పని చేసే పరిస్థితి చోటు చేసుకుంది. అసలు సూపరింటెండెంట్ కాలభైరవ ఆలయంలో ఏం పూజలు జరిపారని నిజ నిర్ధారణ చేయాల్సిన అధికారి ఏం చర్యలు తీసుకున్నారో కూడా బహిర్గతం చేయలేదు.

జనవరి 22 నుంచి వన్యప్రాణుల గణన

- ❑ అటవీ శాఖ సన్నాహాలు, ఏర్పాట్లపై సమీక్ష
- ❑ హరితహారం నర్సరీలు, మొక్కల రక్షణకు ప్రాధాన్యత
- ❑ అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ
- ❑ జిల్లా అధికారులతో ఉన్నతాధికారుల విడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్ జనవరి 5, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా పులులు, వన్యప్రాణుల గణన లో భాగంగా జనవరి 22 నుంచి తెలంగాణ రాష్ట్రంలో వన్యప్రాణుల గణన చేపడుతున్నట్లు అటవీ సంరక్షణ ప్రధానాధికారి పికె ఝా వెల్లడించారు. అడవులు, వన్యప్రాణుల రక్షణతోనే పర్యావరణ సమతుల్యత ఉధారపడి ఉందని అందుకే నాలుగేళ్ళకోసారి ఈ రకమైన సర్వేను కేంద్రం నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారి పులుల లెక్కింపు జరుగుతోందన్నారు. సర్వేకు సంబంధించి అటవీ శాఖ సన్నాహాలు, మానవ వనరులు, సాంకేతిక సౌకర్యాలపై శుక్రవారం సచివాలయం నుంచి జిల్లా అటవీ అధికారులతో ఉన్నతాధికారులు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సిబ్బంది కొరత ఉన్నచోట్ల ఔత్సాహికులు, విద్యార్థులు, వాలంటీర్ల సహకారం తీసుకోవాలని సూచించారు. నైపుణ్యం ఉన్న అటవీ అధికారి పర్యవేక్షణలో సర్వే కొనసాగించాలన్నారు. హరితహారంలో భాగంగా ఈ ఏడు నాటిన మొక్కల రక్షణ చర్యలపై సమీక్షించారు. మొక్కలు బతికే శాతం పెంపు, తీసుకుంటున్న చర్యలపై జిల్లాల వరిగా ముఖ్యమంత్రి కార్యాలయం నిరంతరం సమీక్షిస్తోందని వెల్లడించారు. నర్సరీల నిర్వహణలో కొన్ని చోట్ల నిర్లక్ష్యం కనిపిస్తోందని వచ్చే ఏడాది హరిత హారం కోసం పెద్ద మొక్కలు పెంచాలని ఆదేశించారు. నర్సరీల నిర్వహణలో వైఫల్యం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని పిసీసీఎఫ్ తెలిపారు. రోడ్ల వెంట ఎవెన్యూ ప్లాంటేషన్ తో అటవీ శాఖకు మంచి గుర్తింపు వస్తోందని, దీనిని మరింతగా చేపట్టాలని నిర్ణయించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని పట్టణ ప్రాంతాలు, మున్సిపాలిటీలు, ప్రధాన రోడ్ల వెంట జిల్లాకు వంద కిలోమీటర్లకు తక్కువ గాకుండా ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని చెప్పారు. ఇక అర్బన్ పార్కుల ఏర్పాటుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, అన్ని జిల్లాల్లో కనీసం ఒకటి చొప్పున కొత్త అర్బన్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పట్టణ ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉండే అటవీ బ్లాకుల్లో ఈ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అటవీ గిరిజన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు, రోడ్లు, విద్యుత్ సదుపాయం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు స్థానిక అటవీ యంత్రాంగం పూర్తిగా సహకరించాలని సూచించారు. కొత్త ఏడాదిని అగ్ని ప్రమాదాల నివారణ సంవత్సరంగా అటవీ శాఖ పాటిస్తోందని, కొత్తగా పచ్చదనం పెంచటం ఒక ఎత్తైతే ఉన్న అడవిని అగ్నిప్రమాదాల బారిన పడకుండా కాపాడడం ఒక ఎత్తని అన్నారు. తెలంగాణలో సుమారు 440 గ్రామాలు అటవీ అగ్నిప్రమాదాలకు అవకాశం ఉన్న వాటిగా గుర్తించామని అక్కడ ప్రత్యేక చర్యల ద్వారా ఈఏడు ప్రమాదాలను నివారించాలన్నారు. అటవీ ఉత్పత్తులు, బీడీ ఆకుల సేకరణ లాంటి వాటికోసం అడవికి నిప్పుపెట్టేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తప్పవన్న విషయాన్ని బాగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి నుంచి మే నెల ఆఖరుదాకా అగ్ని ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఉప గ్రహాల సహకారంతో అడవుల్లో అగ్ని ప్రమాదాల గురించి తక్షణం గుర్తించి, ఆర్పే చర్యలు తీసుకోవచ్చన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ లాంటి అభయారణ్యాల్లో అగ్ని ప్రమాదాల నివారణ పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులకు సూచించారు. ఉద్దేశ్యపూర్వకంగా, నిర్లక్ష్యంగా అడవిలో అగ్నిప్రమాదాలకు కారణం అయ్యే వారిపట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

10న అటవీ అధికారుల కాళేశ్వరం పర్యటన: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాంతంలో జనవరి 10న ఐఎఫ్‌ఎస్ అటవీ అధికారుల బృందం పర్యటించనుంది. సుమారు 50 మంది అధికారులు హైదరాబాద్ నుంచి బయలు దేరి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న పంప్ హౌజ్‌లు, టన్నెల్, బ్యారేజీల నిర్మాణ ప్రాంతాల్లో పర్యటిస్తారు. అటవీ భూముల బదలాయింపు, ప్రత్యామ్నాయ భూముల్లో అడవుల పెంపకం పనులను కూడా ఈ బృందం పరిశీలిస్తుంది. కాళేశ్వరం పరిధిలోకి వచ్చే 14 అటవీ డివిజన్ల అధికారులు కూడా ఈ పర్యటనలో పాల్గొంటారు.

తెలంగాణలో కల్తీల నిరోధానికి ప్రత్యేక బృందాలు

ఐపిఎంలో అత్యాధునిక ల్యాబ్ పరికరాలు

ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు యోచనలో ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 5, ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీల నిరోధానికి ప్రభుత్వం ప్రత్యేక బృందాలను నియమించనుంది. ఈమేరకు ఇప్పటికే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో (ఐపీఎం)లో ప్రత్యేక విభాగాన్ని సైతం ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతీ రోజూ ఏదో ఒక చోట కల్తీ ఆహార పదార్థాలు, కల్తీ మందులు, కల్తీ వినియోగవస్తువులు లభ్యమవుతూనే ఉన్నాయి. ప్రముఖ బ్రాండ్లకు నకిలీలను తయారు చేసి వాటిని అసలైన బ్రాండ్లుగా మార్కెట్లో చలామణి చేస్తున్నారు. దీంతో అసలు వస్తువులు ఏవో, నకిలీవి ఏవో గుర్తు పట్టలేనంతగా ఇవి ఉంటున్నాయి. కాదేది నకిలీకనర్హం అన్నట్లుగా ప్రతీ రోజు వాడే కూరగాయలు మొదలు, ప్రాణాపాయ స్థితిలో రక్షించే మందుల వరకు సమస్తం నకిలీమయంగా మారిపోయాయి. నకిలీ వ్యాపారులపై పోలీసులు దాడులు చేస్తున్న సమయంలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగుచూస్తున్నాయి. నకిలీకి పాల్పడుతున్న వారు ఏకంగా అసలైన బ్రాండ్లకు ఉండే ఐఎస్‌ఐ, అగ్‌మార్క్, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐ వంటి లోగోలను సైతం ఆయా బ్రాండ్లపై ముద్రిస్తున్నట్లు వెల్లడవుతోంది. ఇందుకు గాను అత్యాధునిక ప్రింటింగ్ మిషన్లను వినియోగిస్తున్నారు. కల్తీకి కారణమవుతున్న వ్యాపారులపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ వారు తప్పించుకు తిరుగుతున్నారు. దీనికి తోడు కొన్ని ప్రాంతాలలో అధికారులు సైతం కల్తీకి పాల్పడుతున్న వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో కల్తీ నిరోధానికి వ్యాపారులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు దాడులు నిర్వహిస్తున్నప్పటికీ ఎలాంటి ఫలితం ఉండటం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కల్తీని అరికట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఇప్పటికే ఏర్పాటు చేసింది. దీంతో పాటు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వంలోని సీనియర్ అధికారి నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన పక్షంలో అన్ని విభాగాలను సమన్వయం చేసి పనిచేసే అవకాశం ఉంటుందనీ, అప్పుడు రాష్ట్రంలో కల్తీని అరికట్టవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, ఇప్పటికే రాష్ట్రాన్ని కల్తీ సరుకులు ముంచి వేస్తుండటంతో పోలీసుల దాడులలో స్వాధీనం చేసుకున్న వస్తువులలో ఏవి నకిలీవో, ఏవి అసలైనవో నిర్ధారించడానికి ప్రభుత్వం ఇటీవలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో (ఐపీఎం)లో అత్యాధునిక పరికరాలు సైతం ఏర్పాటు చేసింది. పోలీసులు దాడులలో స్వాధీనం చేసుకున్న వస్తువుల శాంపిల్స్‌ను ముందుగా ఐపీఎంకు పంపిస్తారు. అక్కడ అధికారులు తమ వద్ద ఉన్న పరికరాల ద్వారా వాటిని పరీక్షించి అవి అసలైనవో, నకిలీవో తేలుస్తారు. తద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారు. దీని ఆధారంగానే ప్రభుత్వం నకిలీ వస్తువుల తయారీదారులపై చర్యలు తీసుకునేందుకు వీలు కలుగుతుంది. కాగా, ఐపీఎంలో ఉద్యోగుల ఖాళీలు సైతం రాష్ట్రంలో కల్తీ నిరోధానికి అడ్డంకిగా మారినట్లు తెలుస్తోంది. ఐపీఎంలో తగినంత స్థాయిలో ఉద్యోగులు లేకపోవడంతో పోలీసులు దాడులు జరిపి స్వాధీనం చేసుకుని ఐపీఎంకు పంపిన సమయంలో అవి నకిలీవా, అసలైనవా అని తేల్చే పరిక్షలు నిర్వహించేందుకు ఉద్యోగులు అందుబాటులో లేక వీటి నివేదికలు రావడం కూడా ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వం వెంటనే నకిలీ వస్తువుల తయారీ దారులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి.


భువనేశ్వర్ కుమార్

పాతికేళ్ల రికార్డును సమం చేసిన భువనేశ్వర్

కేప్‌టౌన్: భారత ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ టెస్టుల్లో పాతికేళ్ల అరుదైన రికార్డును సమం చేశాడు. కేప్ టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టుమ్యాచ్‌లో ఇన్నింగ్స్ మొదటి ఓవర్ బౌలింగ్ వేసిన భువీ మూడో బంతికే ఓపెనర్ డీన్ ఎల్గర్‌ని డకౌట్‌గా పెవిలియన్‌కి పంపాడు. టెస్టుల్లో విదేశీ గడ్డపై ఇలా ఓ భారత బౌలర్ తొలి ఓవం లోనే వికెట్ తీయడం 1992 నుంచి ఇదే తొలిసారి. గతంలో 1992-93లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ కపిల్‌దేవ్ ఇన్నింగ్స్ తొలి బంతికే జిమ్మీ కుక్ వికెట్ తీశాడు. ఆ తర్వాత ఎవరూ ఈ రికార్డును చేరుకోలేకపోయారు. కేప్‌టౌన్ టెస్టులో తొలి ఓవర్‌లోనే డీన్ ఎల్గర్‌ని పెవిలియన్‌కు పంపిన భువనేశ్వర్ తాను వేసిన మూడో ఓవర్‌లో మక్రమ్ (5), ఐదో ఓవర్‌లో హాసీమ్ ఆమ్లాని ఔట్ చేసి సఫారీలను 12/3తో ఒత్తిడిలోకి నెట్టాడు. భువీ వేసిన ఔట్ స్వింగర్ బంతులకి ఈ బ్యాట్స్‌మెన్‌నుంచి సమాధానమే లేకపోయింది. ఎల్గర్,ఆమ్లా వికెట్ కీపర్ సాహాకి క్యాచ్‌లు ఇవ్వగా మక్రమ్ వికెట్ల ముందు దొరికిపోయాడు.


కెప్టెన్ కోహ్లీ చేతుల మీదుగా టెస్ట్ క్యాప్‌ను అందుకుంటున్న బూమ్రా

జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత

కేప్‌టౌన్: మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య కేప్ టౌన్ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లోకి ఆరంగేట్రం చేశాడు. కెప్టెన్ కోహ్లీ చేతుల మీదుగా టెస్ట్ క్యాప్ తీసుకున్నాడు. బుమ్రా అరంగేట్రంతో ఇప్పటివరకు భారత్ తరుపున టెస్టులాడిన ఆటగాళ్ల సంఖ్య 290కి చేరింది. తొలి టెస్టును కోహ్లీసేన ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇషాంత్ శర్మను పక్కన పెట్టి అతడి స్థానంలో బుమ్రాకి చోటు కల్పించాడు. కాగా,సఫారీ గడ్డపై ఇప్పటివరకు ముగ్గురు పేస్ బౌలర్లు టెస్టుల్లో అరంగేట్రం చేశారు. 1997లో కేప్‌టౌన్‌లో దొడ్డ గణేష్. 2010లో సెంచూరియన్‌లో జయదేవ్ ఉనద్కత్ ఇప్పుడు కేప్‌టౌన్‌లో జస్ప్రీత్ బుమ్రా అరంగేట్రం చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రాణిస్తోన్న బుమ్రా దక్షిణాఫ్రికా పర్యటన కోసం ఎంపిక చేసిన టెస్టు జట్టులో తొలిసారి స్థానం దక్కించుకున్న సంగతి తెలిసిందే. తొలిసారి టెస్టు సిరీస్‌కు ఎంపికైన బుమ్రా తొలి టెస్టులోనే జట్టులో చోటు దక్కించుకున్నాడు.

సఫారీలకు కోహ్లీసేన షాక్

తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను 286కే కుప్పకూల్చిన భారత్

సత్తా చాటిన టీమిండియా బౌలర్లు -తొలి రోజు వెంట వెంటనే మూడు వికెట్లు కోల్పోయిన భారత్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికా పర్యటన ఆరంభంలోనే భారత బౌలర్లు సత్తాచాటారు. కేప్ టౌన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో పేసర్లకు స్వర్గధామంగా భావించే పిచ్‌పై పరిస్థితులని సద్వినియోగం చేసుకొని తొలి రోజే సఫారీలకు షాక్ ఇచ్చారు. ఆతిథ్య దక్షిణాఫ్రికాని తొలి ఇన్నింగ్స్‌లో 286పరుగులకే కుప్పకూల్చారు. ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ (4/87) మ్యాచ్ తొలి సెషన్‌లోనే వరుస ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టి సఫారీలను ఒత్తిడిలోకి నెట్టేయగా, చివరి సెషన్‌లో అశ్విన్ (2/21) ఆజట్టుని ఉక్కిరి బిక్కిరి చేశారు. ఎబి డివిలియర్స్ (84బంతుల్లో 11ఫోర్లతో 65పరుగులు), డుప్లెసిస్ (104బంతుల్లో 12 ఫోర్లతో 62పరుగులు) అర్ధ శతకాలతో సఫారీ పరువు నిలపగా దూకుడతో డికాక్ (40బంతుల్లో 7ఫోర్లతో 43పరుగులు) కాసేపు స్కోరు బోర్డుని పరుగులు పెట్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో మొత్తం 73.1ఓవర్లు ఆడిన దక్షిణాఫ్రికా 286పరుగుల వద్ద ఆలౌటైంది. తర్వాత తొలిఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ మొదటి రోజుపూర్తయ్యే సమయానికి 11ఓవర్లలో3వికెట్లు కోల్పోయి 28పరుగులు చేసింది.

రాణించిన భారత బౌలర్లు: పేస్ స్వర్గధామమైన పిచ్‌పై భారత బౌలర్లు ఎలాంటి ప్రదర్శన చేస్తారోనని ఆసక్తిగా ఎదురు చూసిన అభిమానులకి ఆరంభంలోనే భువనేశ్వర్ కుమార్ వరుస వికెట్లతో ఉత్సాహం నింపాడు. మ్యాచ్ ఆరంభమైన 30 నిమిషాల్లోనే ముగ్గురు టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లను పెవిలియన్‌కు పంపి భారత్‌కు శుభారంభం అందించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ డీన్ ఎల్గర్‌ని డకౌట్‌గా పెవిలియన్‌కి పంపిన భువనేశ్వర్....తర్వాత తానేసిన మూడో ఓవర్‌లో మరో ఓపెనర్ మక్రమ్ (5)ని, ఐదో ఓవర్‌లో హాసీమ్ ఆమ్లా (3)ని వరుసగా పెవిలియన్ బాట పట్టించాడు. భువీ వేసిన అవుట్ స్వింగర్ బంతులకి సఫారీ ఓపెనర్ల వద్ద సమాధానమే లేకపోయింది. దీంతో ఆ జట్టు ఆదిలోనే 12/3తో ఒత్తిడిలో పడింది. ఈ దశలో డుప్లెసిస్‌తో కలిసి ఎబి డివిలియర్స్ దక్షిణాఫ్రికా జట్టుని శతక భాగస్వామ్యంతో ఆదుకున్నాడు. ముఖ్యంగా 9ఓవర్‌లో 4ఫోర్లు బాది డివిలియర్స్ 17 పరుగులు రాబట్టాడు. వైవిధ్య బంతులను ఎదుర్కొంటూ ఎబిడి, డుప్లిసెస్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. క్రీజులో కుదురుకునే వరకు నెమ్మదిగా ఆడినా...ఈ జోడి మహ్మద్ షమీ బౌలింగ్‌ని లక్ష్యంగా చేసుకుని వరుస బౌండరీలు బాదేసింది. సఫారీ సారథి డుప్లెసిస్ సహకారంతో దూకుడుగా ఆడిన డివిలియర్స్ కెరీర్‌లో 41వ అర్ధశతకం సాధించాడు. లంచ్ విరామం తర్వాత ఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఈజోడీ ఈ క్రమంలోనే నాలుగో వికెట్‌కి అభేద్యంగా 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో సఫారీ జట్టు కోలుకుంది. ప్రమాదకరంగా మారిన ఈ జోడిని టెస్టుల్లో అరంగేట్రం చేసిన జస్ప్రీత్ బుమ్రా విడదీశాడు. కెరీర్‌లో తొలి టెస్టు ఆడుతున్న బుమ్రా విసిరిన బంతిని అడ్డుకునే ప్రయత్నంలో ఎబి డివిలియర్స్ క్లీన్ బౌల్డయ్యాడు. అప్పటివరకు ఎవరికీ చిక్కకుండా ఆడిన ఎబిడిని ఔట్ చేసి బుమ్రా ప్రశంసలందుకున్నాడు. క్రీజులో అడుగుపెట్టింది మొదలు నిలకడగా ఆడుతూ వచ్చిన డుప్లెసిస్ ఈ క్రమంలో కెరీర్‌లో 16వ అర్ధశతకం నమోదు చేశాడు. అనంతరం కొద్దిసేపటికి కెప్టెన్ డుప్లెసిస్‌ని హార్థిక్ పాండ్యా 142 పరుగుల వద్ద ఔట్ చేయడంతో మళ్లీ ఆతిథ్య జట్టులో తడబాటు మొదలైంది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన డికాక్ (40బంతుల్లో 7ఫోర్లతో 43 పరుగులు), ఫిలాండర్ (35బంతుల్లో 4ఫోర్లతో 23 పరుగులు) కొంతసేపు పరుగులు వరద సారించారు. వీరిద్దరూ చాలా వేగంగా 60 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జస్‌ప్రీత్‌బుమ్రా బౌలింగ్‌లో హాట్రిక్ ఫోర్లతో డికాక్ మెరుపులు మెరిపించినా, ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. అతడ్ని భువనేశ్వర్ తన అవుట్ స్వింగ్‌తో పెవిలియన్ బాట పట్టించాడు. చివర్లో మహారాజ్(47బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35పరుగులు) అశ్విన్ బౌలింగ్‌ని లక్ష్యంగా చేసుకుని భారీషాట్లు ఆడినా లేని పరుగు కోసంప్రయత్నించి అశ్విన్‌చేతిలో రనౌటయ్యాడు. రబాడ (26), స్టెయిన్ (16), మోర్నీ మోర్కెల్ కాసేపు భారత బౌలర్లని ప్రతిఘటించే ప్రయత్నం చేశారు. ఇన్నింగ్స్ ఆఖర్లో రబాడ, మోర్కెల్‌ను అశ్విన్ ఔట్ చేశాడు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో భువనేశ్వర్‌నాలుగు, అశ్విన్ రెండు, షమీ, బుమ్రా,పాండ్యాతలో వికెట్ దక్కించుకున్నారు.


సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్


ఇండియా బౌలింగ్

తొలి ఇన్నింగ్స్‌లో వెంటవెంటనే వికెట్లు కోల్పోయిన భారత్: దక్షిణాఫ్రికా ఆలౌటయిన తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ వెంటవెంటనే మూడు వికెట్లు కోల్పోయింది. 4.4ఓవర్ బంతికి జట్టు స్కోరు 16 పరుగుల వద్ద మురళీ విజయ్(1) ఫిలాండర్ బౌలింగ్‌లో ఎల్గర్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత 5.2ఓవర్ బంతికి శిఖర్ ధావన్ (16)స్టెయిన్ బౌలింగ్‌లో అతనికే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. 8.1ఓవర్ బంతికి జట్టుస్కోరు 27 పరుగుల వద్ద విరాట్ కోహ్లీ (5)మోర్కెల్ బౌలింగ్‌లో డికాక్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆట ముగిసే సమయానికి భారత్ 11 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 28 పరుగులు చేసింది. ఛతేశ్వర్ పుజారా (5), రోహిత్ శర్మ (0) క్రీజులో ఉన్నారు.

ఆస్ట్రేలియా ఓపెన్‌కు సెరెనా, ఆండీ ముర్రే దూరం


ఆండీ ముర్రే


సెరెనా విలియమ్స్

ఫ్లోరిడా: టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి అమెరికా టెన్నిస్ స్టార్, డిఫెండింగ్ చాంపియన్ సెరెనా విలియమ్స్ వైదొలిగింది. తాను పూర్తి స్థాయిలో ప్రాక్టీస్ చేయకపోవడంతో ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించింది. గతేడాది సెప్టెంబర్‌లో బిడ్డకు జన్మనిచ్చిన సెరెనా అబుదాబి ఎగ్జిబిషన్ టోర్నీ తొలి రౌండ్‌లోనే ఓటమిపాలు కావడం కూడా ఆమె తాజా నిర్ణయానికి ఒక కారణం. నేను వ్యక్తిగా కారణాలతోనే ఆస్ట్రేలియా ఓపెన్‌కు దూరమవుతున్నా. నాకు ఆడాలని ఉంది. కాకపోతే కేవలం ఆడామన్న పేరుకే గ్రాండ్‌స్లామ్ సిద్ధం కావాలనుకోవడం లేదు. ఈ నిర్ణయం నా కోచ్ సలహా మేరకే తీసుకున్నా. నేను పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి ఇంకా సమయం కావాలి. దాంతో ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి వైదొల గాలని నిర్ణయించుకున్నానని సెరెనా తెలిపింది.

అదే విధంగా టెన్నిస్ తొలి గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రే లియా ఓపెన్ నుంచి ప్రపంచ మాజీ నంబర్ వన్ ఆండీ ముర్రే వైదొలిగాడు. తుంటి గాయం నుంచి ఇంకా కోలుకోలేకపోవడంతో తానీ నిర్ణయం తీసు కున్నానని ముర్రే తెలిపాడు. 30 ఏళ్ల ఈ బ్రిటన్ స్టార్ ఐదుసార్లు (2010, 2011, 2013, 2015, 2016) ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఫైనల్‌కు చేరుకున్నా ఐదుసార్లు రన్నరప్‌ట్రోఫీతోనే సరిపెట్టుకు న్నాడు. మణికట్టు గాయం కారణం జపాన్ స్టార్ నిషికోరి కూడా ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి వైదొలిగాడు.

బిగ్ బాష్ లీగ్‌లో క్రిస్‌లిన్ వంద సిక్స్‌ల రికార్డు

సిడ్నీ: పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు తానెంత ప్రమాదకరమైన ఆటగాడినో మరోసారి నిరూపించాడు. భుజం సర్జరీ నుంచి క్రికెట్‌లోకి తిరిగొచ్చి తర్వాత తనదైన శైలిలో బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. బిగ్ బాష్ లీగ్ టోర్నీలో భాగంగా శుక్రవారం గబ్బా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో 15బంతుల్లో 31పరుగులు చేశాడు. అంతేకాదు బిగ్ బాష్ లీగ్‌లో 100 సిక్సులు బాదిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్‌లో క్రిస్ లిన్ బ్రిస్బేన్ హీట్ తరుపున ఆడుతున్న సంగతి తెలిసిందే. పెర్త్ షాకర్స్ బౌలర్ మైకేల్ క్లింగర్ వేసిన బంతిని అమాంతం స్టాండ్స్‌లోకి తరలించి బిగ్ బాష్ లీగ్‌లో వందో సిక్సుని నమోదు చేశాడు. తద్వారా ఈ టోర్నీలో 100 సిక్సులు బాదిన ఆటగాడిగా క్రిస్ లిన్ నిలి చాడు. బిగ్ బాష్ లీగ్‌ల అత్యధిక సిక్సులు బాదిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్‌లిన్ తర్వాత ఆరోన్‌ఫించ్ (58), బ్రాడ్‌హాడ్జ్ (51), క్రిస్‌గేల్ (51),నిక్ మాడిన్సన్ (45), కామెరూన్ వైట్ (44)లు ఉన్నారు.


క్రిస్ లిన్

యాషెస్ సిరీస్ చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 346 ఆలౌట్


రెండో రోజు దీటుగా ఆడిన ఆసీస్ బ్యాట్స్‌మెన్ ఖవాజా, స్మిత్ - గారీ సోబర్స్ రికార్డును సమం చేసిన స్మిత్

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టు సిడ్నీ వేదికగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ టెస్టు రెండో రోజైన శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 193/2తో నిలిచింది. ప్రస్తుతం క్రీజులో ఉస్మాన్ ఖవాజా (204బంతుల్లో 7ఫోర్లు, ఒక సిక్సర్‌తో 91 పరుగులు), స్టీవ్ స్మిత్ (88బంతుల్లో 3ఫోర్లతో 44 పరుగులు) ఉన్నారు. అంతకుముందు ఈ టెస్టులో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ జట్టు తొలిఇన్నింగ్స్‌లో 346 పరుగులు చేసి ఆలౌటైంది. ఇంగ్లాండ్ జట్టులో జో రూట్ (83), డేవిడ్ మలాన్ (62) హాఫ్ సెంచరీలతో మెరిశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఇంకా 153 పరుగులు తొలి ఇన్నింగ్స్‌లో వెనుకబడి ఉంది. శుక్రవారం 233/5 తొలి ఇన్నింగ్స్‌ని కొనసాగించిన ఇంగ్లండ్‌జట్టు తొలి సెషన్‌లోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గురువారం అర్థ సెంచరీ తో రాణించిన డేవిడ్ మలాన్ జట్టు స్కోరు 251 వద్ద మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మొయిన్ అలీ (30), టామ్ (39), స్టువర్ట్ బ్రాడ్ (31) ఫర్వాలేదనిపించారు.దీంతో ఇంగ్లండ్‌జట్టు 112.3ఓవర్లలో 346 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా బౌలర్లలో పాట్ కమిన్స్ 4 వికెట్లు, మిచెల్ స్టార్క్, హేజిల్‌వుడ్ చెరో రెండువికెట్లు పడగొట్టారు. ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ని ఇప్పటికే ఆస్ట్రే లియా 3-0తో ఇప్పటికే చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే.


స్మిత్, ఖవాజా

గారీ సోబర్స్ రికార్డును సమం చేసిన స్టీవ్ స్మిత్: ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ రికార్డుల మీద రికార్డులు నమోదు చేసుకుంటూ వెళ్తున్నాడు. సిడ్నీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న చివరి టెస్టులో మరో రికార్డుని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో టెస్టులో వెస్టిండీస్‌దిగ్గజం గ్యారీ సోబర్స్ రికార్డుని సమం చేశాడు. ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న చివరి టెస్టు రెండో రోజైన శుక్రవారం స్టీవ్‌స్మిత్ టెస్టుల్లో 6వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈఘనత సాధించడానికి గాను స్టీవ్ స్మిత్ 111 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. ఈ జాబితాలో ఆసీస్ క్రికెట్ దిగ్గం డాన్ బ్రాడ్‌మన్ (68 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉన్నాడు. సిడ్నీ టెస్టుకు ముందు స్టీవ్ స్మిత్‌కు ఈ మైలురాయిని అందుకోవడానిక 26 పరుగులు అవసరమ య్యాయి. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 53వ ఓవర్ వేసిన లెగ్ స్పిన్నర్ మాసన్ క్రేన్ బౌలింగ్‌లో సింగిల్ తీయడంతో టెస్టుల్లో 6వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. స్టీవ్ స్మిత్ ప్రస్తుతం తన కెరీర్‌లో 61వ టెస్టు మ్యాచ్‌ఆడుతున్నాడు.

భారత్‌తో క్రికెట్ ఆడటం గురించి మర్చిపోండి: జావేద్ మియందాద్


జావేద్ మియందాద్

లాహోర్: భారత్‌తో క్రికెట్ ఆడటం గురించి మర్చిపోండి. దానికి బదులుగా స్వదేశ ఆటపై దృష్టిపెడితే మనమే ఇంకాస్త మెరుగయ్యేందుకు అవకాశాలున్నాయి అంటున్నాడు పాకిస్థాన్ మాజీ కెప్టెన్, మాజీ కోచ్ జావేద్ మియందాదా. ఇంకా ఆయన మాట్లాడుతూ భారత దేశం ఇప్పట్లో లేదా భవిష్యత్తులో కానీ పాకిస్థాన్‌తో ఆడేందుకు సుముఖత చూపించట్లేదు. దానికోసం ప్రతి సారి పాకిస్థాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు భారత్‌ను అడుక్కోవాల్సిన అవసరంలేదని నొక్కి చెప్తున్నాడు. పది సంవత్సరాల నుంచి భారత్ మనతో ఆడట్లేదు. అయితే మాత్రం ఏంటి? మన ఆట స్థాయి ఏమైనా తగ్గిపోయిందా? లేదే. దీనికి మనం గెలుచుకున్న చాంపియన్స్‌ట్రోఫీ ఒక ఉదాహరణ. భారత్,పాక్‌ల మధ్య రాజకీయ ఒత్తిడుల కారణంగా కొన్ని 2012నుంచి ఆడటంలేదు. దాదాపు 2008లో జరిగిన ముంబై టెర్రర్ దాడుల తర్వాత నుంచి ఈ పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం పిసిబి ఆర్థికంగా బాగానే ఉంది.ఐసిసి ద్వారా వచ్చే నిధులను సరిగ్గానే సమకూర్చుకుంటుందని తేల్చిచెప్పేశాడు.


క్రికెట్‌లో స్పిన్నర్ల అరుదైన ఘనత



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: క్రికెట్ మ్యాచ్ గెలిస్తే పరుగులే గుర్తుకొస్తాయ్ అందరికీ. కానీ, ఓడినప్పుడు మాత్రమే బౌలింగ్, ఫీల్డింగ్‌లు కనబడతాయి. సరిగ్గా గడిచిన రెండేళ్ల నుంచి అదే జరుగుతుంది. పరుగుల వరద పారిస్తున్న కోహ్లీ, స్మిత్‌లతో పాటుగా స్పిన్నర్ల పేర్లు సైతం తెరమీదకు వస్తున్నాయి. భారత్ అయితే ముమ్మాటికీ ప్రతి విజయంలోనూ బౌలర్ల ప్రత్యేక పాత్ర ఉందని చెప్తూనే ఉంది. ఖచ్చితంగా చెప్పాలంటే గతేడాది స్పిన్నర్‌కు సూపర్ ఇయర్‌గా నిలిచింది. టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా స్పిన్నర్లు రెచ్చిపోయి వికెట్లు సాధించారు. అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఆరు వందలకు పైగా వికెట్లు సాధించిన ఘనతను స్పిన్నర్లు మొదటిసారి తమ ఖాతాలో వేసుకున్నారు. 2017లో స్పిన్నర్లు సాధించిన టెస్టు వికెట్లు 638. ఫలితంగా గతేడాది స్పిన్నర్లు సాధించిన అత్యధిక వికెట్ల రికార్డు (584)ను బద్దలు కొట్టారు. ఓవరాల్‌గా స్పిన్నర్లు ఐదు వందలకు పైగా వికెట్లు సాధించింది కేవలం ఐదు సార్లు మాత్రమే. 2001లో 521 టెస్టు వికెట్లు తీసిన స్పిన్నర్లు 2004లో 577 వికెట్లు సాధిం చారు. ఇక 2015లో 554టెస్టు వికెట్లను తమ ఖాతాలో వేసుకున్నారు.గతేడాది అత్యధిక వికెట్లు సాధించిన స్పిన్నర్ల జాబితాలో నాథన్ లయాన్ (63), అశ్విన్ (56)లు తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

జాతీయ సీనియర్ కబడ్డీ మహిళా విజేత హిమాచల్‌ప్రదేశ్ జట్టు

ఫతేమైదాన్,జనవరి 5ప్రభాతవార్త: తెలంగాణ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో గత 6 రోజుల నుంచి జరుగుతున్న 65వ కాసాని క్రిష్ణ స్మారక జాతీయ సీనియర్ ఛాంపియన్‌షిప్‌లో మహిళా విజేతగా హిమచల్ ప్రదేశ్ జట్టు టైటల్ కైవసం సాధించుకుంది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో హిమాచల్ ప్రదేశ్ జట్టు 38-25 స్కోర్‌తో భారత రైల్వే జట్టుపై విజయం సాధించింది. హిమచల్ ప్రదేశ్ జట్టులో నందిత శర్మ, పుష్పాదేవీ అద్భుతంగా ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో ఎట్టకేలకు రైల్వే జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ జట్టు గెలుపొందింది. రైల్వేజట్టులో పయల్ చౌదరి, సునాలీ మంచిగా ఆడినప్పటికి మిగితా క్రీడాకారులు వారికి సహకరించక పోవడంతో రైల్వేజట్లు ఓటమి పాలైంది. అంతకు ముందు జరిగిన సెమీఫైనల్‌లో భారత రైల్వే జట్టు 30-23 స్కోర్‌తో పంజాబ్‌పై గెలు పొందగా, మరో సెమీఫైనల్‌లో హిమచల్ ప్రదేశ్ 30-26తో హరా ్యన జట్టుపై విజయం సాధించింది. పురుషుల ఫైనల్‌లో మహారాష్ట్ర సర్వీసెస్, పురుషుల సెమీఫైనల్‌లో జరిగిన మ్యాచ్‌లో మహా రాష్ట్ర కర్ణాటక జట్టుపై గెలుపొందింది. హోరా హోరీగా జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు కేవలం ఒకే ఒక్క పాయింట్‌తో అతి కష్టం మీద కర్ణాటకపై విజయం సాధించింది. మరో సెమీ ఫైనల్‌లో సర్వీసెస్ జట్టు 32-28 స్కోర్‌తో హర్యాన జట్టుపై గెలుపొందింది.


జాతీయ సీనియర్ కబడ్డీ మహిళా మ్యాచ్‌లో తలపడుతున్న రైల్వే, హిమచల్ జట్ల క్రీడాకారిణిలు

పురుషుల విజేత మహారాష్ట్ర

తెలంగాణ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 65వ జాతీయ సీనియర్ కబడ్డీ ఛాంపియన్‌సిప్‌లో పురుషుల విజేతగా మహారాష్ట్ర నిలిచింది. శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు 34-29 స్కోర్‌తో సర్వీసెస్ జట్టుపై విజయం సాధించింది. ఆట ప్రారంభం నుంచే మహార్ష్ట జట్టు దూకుడుగా ఆడుతూ జట్టును ముందుకు తీసుకుపోయింది. వెంటనే తేరుకున్న సర్వీసెస్ జట్టు కూడా మహారాష్ట్ర జట్టుకు గట్టి పోటీ ఇచ్చినప్పటికి ఓటమి చెందింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో మహారాష్ట్ర జట్టు కేవలం 5 పాంట్ల తేడాతో అతి కష్టంమీద సర్వీసెస్‌పై నెగ్గి టైటల్ సాధించింది. గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, శాట్స్‌చైర్మన్ ఏ.వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ప్రధానకార్యదర్శి కె.జగదీశ్వర్ యాదవ్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.